అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
గురువారం 14-3-2024
సంపుటి : 10 సంచిక : 73
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar
14 పేజీలు వెల : 6.50



బేర్ పంజా

- రూ.21 లక్షల కోట్లు ఆవిరి
- మూడు సెషన్లలో దలాల్ స్ట్రీట్ ఇన్వెస్టర్లకు నష్టం
- సెన్సెక్స్ మరో 906 పాయింట్ల పతనం వివరాలు 5లో
- అదానీ షేర్లకు గడ్డుకాలం
- ఎన్నికల బాండ్ల దెబ్బకు విలవిల..!

22,217 బాండ్లు జారీ

22,030 బాండ్లను నగదుగా మార్చుకున్న పార్టీలు

- సుప్రీంకోర్టులో ఎస్‌బీఐ అఫిడవిట్
- రెండు పీడీఎఫ్ ఫైల్స్‌ను పెన్‌డ్రైవ్‌లో ఇచ్చామని వివరణ
- యూనిక్ కోడ్‌పై మౌనం



న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన తర్వాత ఎస్‌బీఐ ఎట్టకేలకు మంగళవారం సాయంత్రం ఎన్నికల బాండ్లకు సంబంధించిన సమాచారాన్ని ఎన్నికల కమిషన్‌కు అందజేసింది. ఈ విషయాన్ని బుధవారం సుప్రీంకోర్టుకు అఫిడవిట్ రూపంలో తెలియజేసింది. ఓ పెన్‌డ్రైవ్‌లో ఎన్నికల కమిషన్‌కు వివరాలు ఇచ్చానని అందులో తెలిపింది. ఈ సమాచారం రెండు పీడీఎఫ్ ఫైల్స్‌లో ఉన్నదని, వాటికి పాస్‌వర్డ్ రక్షణ ఉన్నదని వివరించింది.

2019 ఏప్రిల్ నుంచి ఈ సంవత్సరం ఫిబ్రవరి 15వ తేదీ వరకూ (ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమంటూ సుప్రీంకోర్టు ...13లో

చరిత్రను వక్రీకరించడమే..

విమోచన దినోత్సవంపై కేంద్రం నోటిఫికేషన్‌ను ఉపసంహరించాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం జరపాలంటూ కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్‌ను జారీ చేయటాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఇది చరిత్రను వక్రీకరించడమేనని విమర్శించింది. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా దీన్ని జారీ చేయటం స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమేనని తెలిపింది. ఆ నోటిఫికేషన్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంతో అణువంత సంబంధం కూడా లేని వారు ఇది విమోచన దినం అంటున్నారని విమర్శించారు. భూమి కోసం, భుక్తి కోసం, జమీందారీ వ్యవస్థ నుంచి విముక్తి కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సారథ్యంలో పోరాటం సాగిందని గుర్తు చేశారు. పుచ్చలపల్లి సుందరయ్య, రావి నారాయణరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు లాంటి నాయకులు నడిపిన పోరాటమని తెలిపారు. ఆ పోరాట సమయంలో నెహ్రూ-పటేల్ ప్రభుత్వం, నరహంతక నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్‌తో యధాతథ ఒప్పందం చేసుకున్నదని పేర్కొన్నారు. హైదరాబాద్ రాజ్యాన్ని స్వతంత్ర రాజ్యంగా గుర్తించిందని తెలిపారు. సాయుధ రైతాంగ పోరాటాన్ని అణచలేక, నిజాం రాజు చేతులెత్తేసే సమయంలో నెహ్రూ-పటేల్ ప్రభుత్వ సైన్యాలు తెలంగాణలోకి ప్రవేశించాయని పేర్కొన్నారు. ఎలాంటి ప్రతిఘటన లేకుండా నిజాం రాజు లొంగిపోయాడని తెలిపారు. హైదరాబాద్ రాజ్యాన్ని ఇండియన్ యూనియన్‌లో విలీనం చేస్తూ సెప్టెంబర్ 17న సంతకం చేశాడని గుర్తు చేశారు. అందువల్ల అది ఇండియన్ యూనియన్‌లో హైదరాబాద్ రాజ్యం విలీనమైన రోజని పేర్కొన్నారు. మరోవైపు పటేల్ సైన్యాలు నరహంతక రజాకార్ నాయకుడు కాశీం రజ్వీని అరెస్టు చేసి మరణశిక్ష విధిస్తారని రైతాంగం ఆశించిందని తెలిపారు. కానీ సకల సౌకర్యాలతో పాకిస్తాన్‌కు పంపించారని తెలిపారు. అంతేకాదు, నరహంతక నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్‌ను కూడా అరెస్టు చేయలేదనీ, ఆనాటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆయన్ను రాజప్రముఖ్‌గా నియమించారని పేర్కొన్నారు. నిజాం రాజుతో కుమ్మక్కైన ఇండియన్ యూనియన్ సైన్యాలు రైతాంగం మీద ...13లో



సంక్షోభంలో వస్త్రపరిశ్రమ

పెండింగ్‌లో రూ.485.89 కోట్ల బకాయిలు



ఈ ఫొటోలోని పవర్‌లూమ్ కార్మికుడి పేరు ఎర్రగుంట అశోక్. సిరిసిల్ల వస్త్రపరిశ్రమలో నెలకొన్న సంక్షోభంతో పని లేకుండా పోయింది. కుటుంబ భారాన్ని మోసేందుకు మిర్చిసెంటర్ పెట్టుకుని కాలం వెళ్లదీస్తున్నాడు.

- సిరిసిల్లలో నెలలుగా ఉపాధి కరువు
- రోడ్డునపడ్డ నేతన్నల కుటుంబాలు
- తిలా పాపం..తలా పిడికెడుగా బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు



ఈ ఫొటోలో ఉన్న వార్పిన్ కార్మికుని పేరు సర్గం శ్రీనివాస్. మూడు నెలలుగా ఉపాధి లేకుండాపోయింది. రోజువారీ జీవితం గడవడమే కష్టంగా తయారైంది. ఎటూపాలుపోలేని స్థితిలో కూరగాయలు అమ్ముకుంటూ కుటుంబాన్ని నెట్టుకొచ్చేందుకు అష్టకష్టాలు పడుతున్నాడు.

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సిరిసిల్లలోని 15 వేల మంది పవర్‌లూమ్ కార్మికుల కుటుంబాల పరిస్థితి దారుణంగా ఉన్నది. ఒకరు తట్టాపనికి పోతుంటే...మరొకరు సుతారి(భవన నిర్మాణ రంగంలో) పనికి పోతున్నారు. కొందరు హోటళ్లలో పనికి కుదురుతున్నారు. ఉపాధిలేక వలసబాట పడుతున్నారు. అనారోగ్య సమస్యలు, ఇతర పనులు చేయలేని వారి పరిస్థితి మరింత అగమ్యగోచరంగా తయారైంది. ఓవైపు ఉపాధిపోయి పెండ్లీడుకొచ్చిన ఇద్దరు ఆడబిడ్డలను పోషించలేక..మరోవైపు అనారోగ్య సమస్య తీవ్రమవ్వడంతో తడక శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకోవడం సమస్య తీవ్రతను ఎత్తిచూపుతున్నది. ఈ పరిస్థితికి కారణం ఎవరు అని మూలాల్లోకి వెళ్లి పరిశీలిస్తే తిలా పాపం.. తలా ...6లో

సీఈసీల నియామకంపై అత్యవసర విచారణ

15న విచారించేందుకు సీజేఐ డివై చంద్రచూడ్ నిర్ణయం

- సీఈసీల నియామకానికి సెలక్షన్ కమిటీ సమావేశంపై అధిర్ రంజన్ చౌదరి లేఖ



వివరాలు 5లో

లోక్‌సభ ఎన్నికలకు సిద్ధం

- ఎలక్టోరల్ బాండ్ల వివరాలు గడువులోగా వెల్లడిస్తాం : సీఈసీ రాజీవ్ కుమార్ వివరాలు 5లో

బరిలో ఎవరు..?



స్థానిక నేతలతో అభిప్రాయ సేకరణ.. అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ కసరత్తు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎంపీ అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ అచితూచి అడుగులేస్తున్నది. ఎన్నికల్లో బలమైన అభ్యర్థులను రంగంలోకి దించేందుకు ఆ పార్టీ వేట మొదలు పెట్టింది. అందుకు పార్టీ నేతలే కావాల్సిన అవసరం లేదు. ఎన్నికల రణరంగంలో తలపడే రేసు గుర్రమైతే చాలు అనే విధంగా కాంగ్రెస్ వ్యూహరచన చేస్తున్నది. రాష్ట్రంలో హస్తం అధికారంలో ఉండటంతో అధిష్టానం కూడా టీపీసీసీకి పెద్ద కర్తవ్యాన్ని నిర్దేశించింది. దీంతో ఇప్పటికే బీజేపీ ప్రకటించిన అభ్యర్థులకు ధీటైన నేతలను ఎంపిక చేసే పనిలో రేవంత్ బృందం పడింది. ఈసారి 14 ఎంపీ స్థానాలకు తక్కువ కాకుండా ఎన్నికల్లో విజయం సాధించాలనే లక్ష్యంతో ఆ టీమ్ ఉన్నది. ఈ నేపథ్యంలో పార్టీ అధ్యక్షులు, ఇన్‌చార్జీలు ఏ మాత్రం ఏమరుపాటు వహించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధిష్టానం సూచించింది. ఇతర పార్టీలకు చెందిన నేతలను చేర్చుకునే విషయంలోనూ స్థానిక నేతల అభిప్రాయాలకే పెద్ద పీట వేస్తున్నది. 'మీ నియోజకవర్గంలో ఎవరు పోటీ చేస్తే విజయం సాధిస్తారు. ఎవర్ని రంగంలో దించితే బాగుంటుంది. అక్కడ బీఆర్ఎస్, బీజేపీ పరిస్థితి ఏంటి? ఆ పార్టీలకు చెందిన అభ్యర్థుల బలాబలాలేంటి?' అభ్యర్థిగా ఎవరుండాలి? వారికి క్షేత్రస్థాయిలో ఉన్న ప్రజాదరణ, నాయకుల సహకారం తదితర అనేక విషయాలపై రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాస్‌మున్షి... బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షుల అభిప్రాయాలను సేకరించింది. అయితే ఇప్పటికే తమ అభ్యర్థిత్వం పరిశీలించాలంటూ 800 మందికిపైగా నేతలు హైకమాండ్‌కు దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే. అందులో నుంచి ప్రతి నియోజకవర్గానికి ముగ్గురి పేర్ల చొప్పున కేంద్ర కాంగ్రెస్ ఎన్నికల కమిటీకి పీసీసీ పంపించిన సంగతి విదితమే. కాగా, వారం రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ రాబోతున్న తరుణంలో అభ్యర్థుల కోసం దీపాదాస్ మున్షి అభిప్రాయ సేకరణ చేయడం పట్ల పార్టీ నేతల్లో ఆందోళన మొదలైంది. ఇప్పటికే తొలి జాబితా వచ్చింది. అందులో జహీరాబాద్ - సురేష్‌కుమార్ షెట్కర్, నల్లగొండ - రఘువీర్‌రెడ్డి, మహబూబ్‌నగర్-చల్లా వంశీచంద్ రెడ్డి, మహబూబాబాద్ (ఎస్టీ) -బలరాం నాయక్ పేర్లు ప్రకటించిన సంగతి విదితమే. మిగిలిన 13 స్థానాల్లో అభ్యర్థుల ఎంపికపై తీవ్ర కసరత్తు నడుస్తోంది. ఒక్కో పార్లమెంట్ స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు, పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులు, డీసీసీ అధ్యక్షులు తమ అభిప్రాయాలను అధిష్టానం ప్రతినిధుల ముందు వెల్లడిస్తున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవేళ్ల నియోజకవర్గాలకు చెందిన నాయకుల నుంచి ఇప్పటికే అభిప్రాయ సేకరణ పూర్తయినట్టు తెలిసింది.

బీఆర్ఎస్ హయాంలో పది రెట్ల అప్పుల భారం

- కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం
- రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్‌తో బీడు భూములు సస్యశ్యామలం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

వివరాలు 3లో

కాంగ్రెస్ నారీ న్యాయ్ గ్యారంటీ

- ఏడాదికి లక్ష రూపాయల నగదు బదిలీ
- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 50 శాతం కోటా
- లోక్‌సభ ఎన్నికలకు ముందు మహిళలకు ఐదు వాగ్దానాలు




న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మహిళలకు ఐదు హామీలను ప్రకటించింది. వీటిలో దేశంలోని పేద కుటుంబాల్లోని ప్రతి ఒక్క మహిళకూ వార్షికంగా రూ. 1 లక్ష నగదు బదిలీ, కేంద్రం ప్రభుత్వ ఉద్యోగాల్లో అన్ని కొత్త రిక్రూట్‌మెంట్లలో 50 శాతం కోటా వంటివి ఉన్నాయి. పార్టీ "నారీ న్యాయ్" హామీని ప్రకటించిందనీ, దీని కింద దేశంలోని మహిళల కోసం కొత్త అజెండాను ఏర్పాటు చేయబోతున్నామని 'ఎక్స్'లో ఒక ...13లో

పెంబర్తి వద్ద హైడ్రామా

మాజీ మంత్రి ఎర్రబెల్లితో హైదరాబాద్‌కు మాజీ ఎమ్మెల్యే ఆరూరి పయనం

- పెంబర్తి వద్ద అడ్డుకున్న బీజేపీ నాయకులు,
- ఇరు పార్టీల మధ్య తోపులాట చిరిగిన రమేష్ చొక్కా.
- ఆ తర్వాత బీఆర్ఎస్ మీటింగ్‌కు హాజరు



నవతెలంగాణ-జనగామ/హన్మకొండ

బీఆర్ఎస్ సీనియర్ నేత, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ బీజేపీలో చేరికపై బుధవారం హైడ్రామా నడిచింది. ఆయన కోసం బీజేపీ నేతలు చేజింగ్ పాలిటిక్స్ నడిపారు. కొంతకాలంగా బీఆర్ఎస్‌లో అసంతృప్తిగా ఉంటూ వరంగల్ పార్లమెంట్ స్థానానికి అధిష్టానం ఆమోదం తెలుపకపోవడంతో బీజేపీలోకి వెళ్లాలని ప్రయత్నం చేస్తున్న వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. విషయం తెలిసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి ఆరూరిని బుజ్జగించే ప్రయత్నంలో బుధవారం హైదరాబాద్‌కు తీసుకెళుతుండగా జనగామ జిల్లా పెంబర్తి వద్ద బీజేపీ నాయకులు అడ్డుకొన్నారు. వాహనం నుంచి ఆరూరిని బయటకు లాగుతున్న క్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకున్నారు. దాంతో ఇరుపార్టీ నాయకుల మధ్య జరిగిన తోపులాటలో ఆరూరి రమేష్ చొక్కా చినిగింది.

హన్మకొండ హరిత హోటల్లో కొందరు బీజేపీ అధినాయకులను కలిసిన ఆరూరికి వరంగల్ పార్లమెంట్ టికెట్‌పై హామీ రావడంతో బుధవారం ఉదయం తన నివాసంలో బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరాలని ప్రకటించడానికి ఆరూరి రమేష్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. దాంతో బీఆర్ఎస్ అధిష్టానం కేసీఆర్, హరీశ్ రావు అప్రమత్తమై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య మరికొంత మంది సీనియర్ నాయకులను విలేకరుల సమావేశానికి ముందే ఆరూరి రమేష్ నివాసానికి పంపించారు. వారిని చూసి ఆరూరి ఉద్వేగానికి గురయ్యారు. గతంలో మాదిరిగానే మళ్లీ మన పార్టీ నాయకులే నన్ను ఓడించడానికి ప్రయత్నం చేస్తారని కన్నీరు పెట్టుకున్నారు. ఆరూరిని బలవంతంగా తమ వాహనాల్లో ...13లో

కలెక్టర్లూ... బడులను తనిఖీ చేయాల్సిందే

- వారానికి రెండు పాఠశాలలు తిరిగి నివేదిక ఇవ్వాలి : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను జిల్లా కలెక్టర్లు ఆకస్మిక తనిఖీలు చేయాల్సిందేనని ప్రభుత్వం ఆదేశించింది. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును వారు ప్రత్యేకంగా పరిశీలించాలని సూచించింది. పాఠశాలల పర్యవేక్షణపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా దృష్టిసారించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. వారానికి రెండు పాఠశాలలను తిరిగి ప్రభుత్వానికి నివేదికను సమర్పించాలని కోరారు. ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యార్థుల ఇబ్బందులను తెలుసుకుని నివేదికను రూపొందించాలని తెలిపారు. ముఖ్యంగా అమ్మాయిలకు ప్రత్యేకంగా టాయ్‌లెట్లు ఉన్నాయా? లేదా? అనే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం ...13లో



హీట్ పెంచుతున్న ఎంపీ సీట్లు..

బీఆర్ఎస్‌లో అలకలు.. బుజ్జగింపుల పర్వం...

అధినేత నచ్చజెప్పినా ఆగని నేతలు

- పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి కోనేరు కోనప్ప రాజీనామా
- కూతురికి టిక్కెట్ దక్కటంతో అలక వీడిన కడియం
- ఎట్టకేలకు మెత్తబడ్డ మాజీ ఎమ్మెల్యే ఆరూరి
- ఈ పరిణామాల మధ్యే మరో నాలుగు ఎంపీ సీట్లకు అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్
- చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్, జహీరాబాద్- గాలి అనిల్ కుమార్, నిజామాబాద్ -బాజిరెడ్డి గోవర్థన్, వరంగల్ -డాక్టర్ కడియం కావ్య పేర్లు ఖరారు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మూలిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు... అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన బీఆర్ఎస్‌కు, ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల రూపంలో మరిన్ని కష్టాలు ఎదురవుతున్నాయి. కొన్ని నియోజకవర్గాల్లో అసలు అభ్యర్థులే దొరక్క ఇబ్బందులు పడుతుంటే, మరికొన్ని చోట్ల సీటు దక్కని నేతలు పార్టీని వీడేందుకు రంగం సిద్ధం చేసుకోవటంతో అధినేతల్లో సైతం ఆందోళన మొదలైంది. వరంగల్ జిల్లాలో సీనియర్ నేత, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ తదితరులు బీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పనున్నారనే వార్తలు బుధవారం ఉదయం నుంచి సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టాయి. దీంతో పరిస్థితిని చక్కదిద్దేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆరే స్వయంగా రంగంలోకి సమావేశాల మీద సమావేశాలు ...13లో

వందేండ్ల కల నెరవేరింది

పెరిక కార్పొరేషన్ ఏర్పాటుపై ముత్తినేని

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పెరిక కుల కార్పొరేషన్ ఏర్పాటు వల్ల వందేండ్ల కల నెరవేరిందని పెరిక కుల కార్పొరేషన్ సాధన సమితి చైర్మెన్ ముత్తినేని వీరయ్య హర్షం వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గడప గడపకి తిరిగి కాంగ్రెస్‌ను గెలిపిస్తామన్నారు.

నిజం చెప్పితే కేసీఆర్ తలపగిలి చచ్చిపోతారు

కాంగ్రెస్ సీనియర్ నేత మృత్యుంజయ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

నిజాలు చెప్పితే మాజీ సీఎం కేసీఆర్ తలపగిలి చచ్చిపోతారనీ, అందుకే ఆయన ఎప్పుడూ నిజాలు చెప్పరని కాంగ్రెస్ సీనియర్ నేత మృత్యుంజయ్ ఎద్దేవా చేశారు. కేసీఆర్ మాటలకు అడ్డూఅదుపు లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కేసీఆర్ పాలనలో పంటలు పచ్చగా ఉన్నట్టు సిగ్గు లేకుండా చెబుతున్నారని విమర్శించారు. ఆ సమయంలో ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. తక్కువ సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి అనేక ప్రజాసంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన అభినందించారు.

18 నుంచి ఏఈఈ అభ్యర్థులకు ధ్రువపత్రాల పరిశీలన : టీఎస్‌పీఎస్సీ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో వివిధ శాఖల పరిధిలోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ల (ఏఈఈ) పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు ఈనెల 18 నుంచి 22 వరకు హైదరాబాద్‌లోని జేఎన్టీయూ కూకట్‌పల్లి ప్రాంగణంలో ధ్రువపత్రాల పరిశీలన జరగనుంది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) కార్యదర్శి నవీన్ నికోలస్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ధ్రువపత్రాల పరిశీలనకు ఎంపికైన అభ్యర్థుల జాబితా టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందని తెలిపారు. చెక్‌లిస్ట్‌ను డౌన్‌లోడ్ చేసుకుని రెండు జతల జిరాక్స్ ప్రతులను తేవాలని సూచించారు. అందులో పేర్కొన్న అన్ని డాక్యుమెంట్లను తెచ్చుకోవాలని కోరారు. ఒరిజినల్ ధ్రువపత్రాలను తీసుకురాకపోతే తర్వాత వాటిని పరిశీలించే అవకాశం ఇవ్వబోమని స్పష్టం చేశారు. ధ్రువపత్రాల పరిశీలనకు ఎవరైనా అభ్యర్థి గైర్హాజరైతే వారికి తర్వాత అవకాశం ఉండబోదని వివరించారు. 163 పోస్టుల భర్తీ కోసం 2022, సెప్టెంబర్ మూడో తేదీన ఏఈఈ నోటిఫికేషన్‌ను టీఎస్‌పీఎస్సీ విడుదల చేసిన సంగతి తెలిసిందే.

ప్రభుత్వానికి శ్రీవాసవీమాత దర్శిని కృతజ్ఞతలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం పట్ల ప్రభుత్వానికి శ్రీవాసవీమాత దర్శిని కృతజ్ఞతలు తెలిపింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులకు శ్రీవాసవీమాత దర్శిని మాసపత్రిక ఎడిటర్ వల్లంభొట్ల శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి అనుగుణంగా క్యాబినెట్‌లో అన్ని కులాల కార్పొరేషన్లతోపాటు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించిందని పేర్కొన్నారు.

ఆర్యవైశ్య సంఘం హర్షం

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ఆర్యవైశ్య సంఘం హర్షం ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆ సంఘం ప్రతినిధులు బుధవారం హైదరాబాద్‌లో కలిసి ధన్యవాదాలు తెలిపారు.



వికలాంగ మహిళల సాధికారతకు కృషి

సంక్షేమ శాఖ డైరెక్టర్ బి.శైలజ

నవతెలంగాణ - బంజారా హిల్స్

మహిళా వికలాంగులకు సంక్షేమం, సాధికారత కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ బి.శైలజ తెలిపారు. ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఈ నెల 23, 24 తేదీల్లో జరగనున్న మహిళావికలాంగుల రాష్ట్ర సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం హైదరాబాద్ ఎర్రమంజిల్‌లోని కమిషనర్ కార్యాలయంలో ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళా వికలాంగులు అన్ని రంగాల్లోనూ ముందుకు వెళ్తున్నారని తెలిపారు. వైకల్యం శరీరానికే తప్ప మనస్సుకు కాదన్నారు. సమాన అవకాశాలు కల్పిస్తే వికలాంగులు అన్ని రంగాల్లోనూ ముందుకు వెళ్తారని చెప్పారు. వికలాంగులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మహిళా వికలాంగులపై వేధింపుల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వికలాంగుల సంక్షేమం కోసం అనేక చట్టాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగించుకోవాలని కోరారు. ప్రత్యేకంగా మహిళా వికలాంగులతో సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షులు కె.వెంకట్ మాట్లాడుతూ.. దేశంలో మహిళలు, మహిళా వికలాంగులపై రోజురోజుకూ వేధింపులు, లైంగికదాడులు పెరుగుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. మహిళల రక్షణ కోసం రాజ్యాంగంలో ఉన్న అంశాలు అమలుకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో సుమారు 4లక్షల మంది మహిళా వికలాంగులు ఉన్నారన్నారు. మహిళా మానసిక వికలాంగులు లైంగిక వేధింపులకు గురవుతున్నారని చెప్పారు. గృహహింస చట్టంలోని సెక్షన్ 3(బి), (డి)లను మహిళా వికలాంగులు వినియోగించుకోవడం లేదని.. వారు హక్కులు, రక్షణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. మహిళావికలాంగుల రాష్ట్ర సదస్సుకు 33 జిల్లాల నుంచి 500మంది ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ హైదరాబాద్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేందర్, ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కోశాధికారి ఆర్.వెంకటేష్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి.శశికల, టీఏఎస్-ఎల్‌పీఏ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కె.నాగేందర్, డాక్టర్ ఈమద్ ఖాన్ రుమాని, కోశాధికారి డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ గంగరాజు, ఎన్‌పీఆర్‌డీ గ్రేటర్ హైదరాబాద్ మహిళా నాయకులు రేణుక, విజయలక్ష్మి పాల్గొన్నారు.

మూడు జిల్లాల్లో డీసీఏ దాడులు

- డ్రగ్ లైసెన్స్ లేని మెడికల్ షాప్ మూసివేత
- అధిక ధరలకు మందుల అమ్మకాలపై దాడి
- తప్పుడు ప్రకటనలతో మోసగిస్తున్న తీరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారుల దాడులు కొనసాగుతున్నాయి. తాజాగా రంగారెడ్డి, భూపాలపల్లి, జగిత్యాల జిల్లాల్లో నిబంధనలకు విరుద్ధంగా ఔషధాల అమ్మకాలు జరుపుతున్న షాపులపై దాడి చేసి సీజ్ చేశారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ శివరాంపల్లిలో తప్పుదారి పట్టించేలా ప్రకటించిన ఔషధాన్ని రామయ్య ఆస్పత్రి ప్రాంగణంలోని రామయ్య మెడికల్ అండ్ జనరల్ స్టోర్ నుంచి స్వాధీనం చేసుకున్నారు.

తెలంగాణ ప్రభుత్వం

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వారి కార్యాలయం, సెంట్రల్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్.

"ఇ" ప్రొక్యూర్‌మెంట్

ఎన్ఐటి నెం.051/ఇఇ (ఆర్&బి)/సిబిడి/డిబి/హెచ్‌డి/ఇ-ప్రొక్యూర్‌మెంట్/23-24/1109 తేది:13-03-2024

దిగువ సంతకందారు దిగువ పేర్కొన్న హైదరాబాద్‌లోని (4) భవనాల యొక్క మెయింటెనెన్స్ పనుల నిర్వహణ నిమిత్తం మొత్తం అంచనా వ్యయం (ఇసివి) రూ.11,68,714/-తో బిడ్లను కోరుతున్నారు. 1. టి-1/4, కుందన్‌బాగ్, రూ.4,08,314/- 2. ఆర్ అండ్ బి కార్యాలయం, ఏసి గార్డ్స్, రూ.2,98,789/- 3.క్వార్టర్ బిహెచ్-6/4, బంజారాహిల్స్, రూ.82,599/- 4.ఆర్ అండ్ బి, ఏసి గార్డ్స్, రూ.3,79,012/- బిడ్ సమర్పణ ప్రారంభ తేది:13-03-2024, మ.గం.3-45 నుంచి, బిడ్ సమర్పణకు చివరి తేది:16-03-2024, మ.గం.3-45. పూర్తి వివరాల కోసం దయచేసి https://tender.telangana.gov.in వద్ద సందర్శించగలరు..

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఆర్&బి), సెంట్రల్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్.

DIPR R.O.No.3001-DP/CL/ADVT/1/2023-24, Dt: 13.03.2024

సవరణ

ICICI Bank

బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్ళి హోసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూర్-560068.

తేది: 07-03-2024న ఈ దినపత్రికలో ప్రచురించబడిన 22-12-2023 తేదీ గల డిమాండ్ నోటీసులో క్ర.సం.13లోని "శ్రీనివాస్ రావు కోగంటి"కి సంబంధించి లోన్ అకౌంట్ నెంబర్లను "LBHYD00005353340/ LBHYD00004898800/ LBHYD00004898686"కు బదులుగా "LBHYD00004907904/ LBHYD00005353340/ LBHYD00004898800/ LBHYD00004898686"గా చదువుకోగలరు. తదుపరి వివరాలన్నియు యథాతథంగా ఉంటాయి. అసౌకర్యానికి చింతిస్తున్నాము.

తేది: 14, మార్చి, 2024
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

ఫారం-జి

అసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానంలో మార్పులు

కెఎస్‌కె వాటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు

(తేది.23.08.2021నాటి ఫారం-జి అనుసరించి చదవగలరు)

ఛత్తీస్‌ఘడ్ వద్ద ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇండస్ట్రీలో ఆపరేటింగ్

సమాచారం నిమిత్తం మాత్రమే

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టీ బోర్డుఆఫ్ ఇండియా (ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 36ఎ(1)తో చదవగల రెగ్యులేషన్ 36బిలోని సబ్-రెగ్యులేషన్ (6) క్రింద)

సంబంధిత వివరాలు

1.	కార్పొరేట్ డెటార్ పేరు PAN మరియు CIN/ LLP నెం.తోసహా	కెఎస్‌కె వాటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ PAN: AADCK6247P CIN: U41000TG2009PTC062890
2.	రిజిస్టర్డు ఆఫీసు చిరునామా	8-1-293/82/ఎ/431/1, రోడ్ నెం.22, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033
3.	వెబ్‌సైట్ యొక్క యూఆర్ఎల్	https://kskwater.co.in/
4.	స్థిర ఆస్తులు మెజారిటీ ఉన్న స్థలం వివరాలు	ఛత్తీస్‌ఘడ్
5.	ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల ఇన్‌స్టాల్‌చేసిన సామర్థ్యం	1. పంపింగ్ స్టేషన్లు-(1) ఆపరేషనల్, 2) ఇంకా కమీషన్ చేయలేదు. 2) ఛత్తీస్‌ఘడ్‌లోని సరియాన వద్ద బసంత్‌పూర్ నుండి కెఎస్‌కె మహానది పవర్ ప్లాంట్ వరకు 60 కిలోమీటర్ల పైప్‌లైన్ ప్రారంభం
6.	చివరిఆర్థిక సంవత్సరంలో విక్రయించిన ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల పరిమాణం& విలువ	రూ.204.02 కోట్లు
7.	ఉద్యోగులు/ కార్మికుల సంఖ్య	5
8.	రెండు సంవత్సరాల అందుబాటులోఉన్న ఆర్థిక నివేదికలు (షెడ్యూల్స్‌తో)సహా తదుపరి వివరాలు, రుణదాతల జాబితా యుఆర్ఎల్ వద్ద లభించును.	తదుపరి వివరాలను దిగువ ఇమెయిల్ ఐడి పై అభ్యర్థన ద్వారా రిజొల్యూషన్ ప్రొఫెషనల్ నుండి పొందవచ్చును E-mail – ip.kskwipl@ibcprofessionalsolutions.com
9.	కోడ్‌లోని సెక్షన్ 25(2) (హెచ్) క్రింద రిజల్యూషన్ దరఖాస్తులకు అర్హత యుఆర్ఎల్ వద్ద లభించును	తేది.23.08.2021నాటి వివరణాత్మక ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానంతో అనుసరించి అర్హతగల రిజొల్యూషన్ దరఖాస్తు దారులు గుర్తించబడినారు. ఇక్కడ లభించును: https://kskwater.co.in/
10.	ఆసక్తి వ్యక్తీకరణకు స్వీకరణకు చివరి తేది	07.09.2021. IA 522/2022, తేది:05.06.2023లో గౌరవ ఎన్‌సిఎల్‌టి వారిఉత్తర్వు కాకుండా తదుపరి పొడిగింపు ఇవ్వబడలేదు. (క్ర.సం.11-14లో పర్యవసాన మార్పులు)
11.	నిర్దిష్ట రిజల్యూషన్ దరఖాస్తుదారుల ప్రొవిజనల్ జాబితా జారీ తేది	ప్రారంభ ప్రొవిజనల్ జాబితా: 13.09.2021 సవరించినది ప్రొవిజనల్ జాబితా: 31.07.2023
12.	ప్రొవిజనల్ లిస్ట్ అభ్యంతరాలను సమర్పించుటకు చివరి తేది	ప్రారంభంలో: 18.09.2021 సవరించినది: 05.08.2023
13.	నిర్దిష్ట రిజల్యూషన్ దరఖాస్తుదారుల తుది జాబితా జారీ తేది	ప్రారంభ తుది జాబితా: 28.09.2021 సవరించిన తుది జాబితా: 14.08.2023
14.	నిర్దిష్ట రిజల్యూషన్ దరఖాస్తుదారులకు రిజల్యూషన్ ప్లాన్ కొరకు ఇన్ఫర్మేషన్ మెమోరాండం, ఎవల్యూషన్ మ్యాట్రిక్స్ మరియు అభ్యర్థన జారీ తేది	ప్రారంభంలో: 18.09.2021 సవరించినది: 05.08.2023
15.	రిజల్యూషన్ ప్లాన్స్ సమర్పించుటకు చివరి తేది	13-04-2024 (14-03-2024 ఐదవలి తేది నుండి పొడిగించబడినది)
16.	ఆసక్తి వ్యక్తీకరణ దాఖలుకు ప్రాసెస్ ఇమెయిల్ ఐడి	ip.kskwipl@ibcprofessionalsolutions.com

కెఎస్‌కె వాటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున

సం/- వి.వెంకటాచలం, రిజొల్యూషన్ ప్రొఫెషనల్
Reg No.: IBBI/IPA-002/IP-N00267/2017-18/10780
రిజిస్టర్డు చిరునామా: నెం.12-13-205, స్ట్రీట్ నెం.2, తార్నాక, సికింద్రాబాద్-500017.

తేది: 14-03-2024
ప్రదేశం: హైదరాబాద్

ZEN TECHNOLOGIES LIMITED

being there...

Regd. Off.: B-42, Industrial Estate, Sanathnagar, Hyderabad-500018, Telangana, INDIA
Phone: +91 40 23814894, Fax: +91 40 23813694 | Email id: cosec@zentechnologies.com
Website: www.zentechnologies.com | CIN: L72200TG1993PLC015939

పోస్టల్ బ్యాలెట్ ప్రకటన ("ద నోటీసు") మరియు ఇ-ఓటింగ్ సమాచారం

ఇందుమూలంగా జెన్ టెక్నాలజీస్ లిమిటెడ్ ("ద కంపెనీ") యొక్క సభ్యులకు తెలియజేయునది ఏమనగా ద కంపెనీస్ యాక్ట్,2013 ("ద యాక్ట్")లోని సెక్షన్ 108 మరియు 110కు అనుగుణంగా, కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్,2014లోని ("ద రూల్స్") రూల్ 20 మరియు 22 ప్రకారం మరియు వీటితో పాటుగా చదువదగిన కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా జారీ చేయబడిన ("ఎంసిఏ సర్క్యులర్స్") సంబంధిత సర్క్యులర్‌ను మరియు సెక్యూరిటీ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్ 44 ప్రకారం పోస్టల్ బ్యాలెట్ విధానం ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ ప్రకారం సభ్యుల యొక్క సమ్మతి కొరకు పోస్టల్ బ్యాలెట్ నోటీసు తేది:24, ఫిబ్రవరి,2024లో పొందుపర్చిన వివరాల ప్రకారం నిర్వహించబడును. పోస్టల్ బ్యాలెట్ యొక్క వివరాలు దిగువ చూపబడినవి.

ఓటింగ్ యొక్క అర్హత నిర్ధారణ కోసం కటాఫ్ తేదీ	శుక్రవారం, 8, మార్చి, 2024
నోటీసు పంపబడిన తేది	బుధవారం, 13,మార్చి,2024 ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా
ఇ-ఓటింగ్ సర్వీస్ ప్రొవైడర్	కెఫిన్ టెక్నాలజీస్ టెక్నాలజీస్ ("కెఫిన్")
ఇ-ఓటింగ్ కొరకు సర్వీస్ ప్రొవైడర్ (కెఫిన్) యొక్క వెబ్‌సైట్	https://evoting.kfintech.com/
ఇ-ఓటింగ్ కాలపరిమితి	గురువారం, 14 మార్చి, 2024 ఉ.గం.9-00 (ఐఎస్‌టి) నుండి 12 ఏప్రిల్, 2024, సా.గం.5-00 (ఐఎస్‌టి)
ఫలితాల వెల్లడి యొక్క తేది	మంగళవారం, 16 ఏప్రిల్, 2024, సా.గం.5-00 (ఐఎస్‌టి)నాటికి లేదా అంతకంటే ముందుగా
పోస్టల్ బ్యాలెట్ యొక్క స్క్రూటినైజర్	శ్రీ డి.ఎస్ రావు, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రెటరీ
ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఫిర్యాదుల పరిష్కరణ చేపట్టనున్న మరియు బాధ్యతాయుతమైన వ్యక్తి యొక్క పేరు, హోదా, ఇ-మెయిల్ ఐడి మరియు ఫోన్ నెంబర్	శ్రీ మొహమ్మద్ షనూర్, కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్, సెలీనియం టవర్-బి, ప్లాట్ నెం.31-32, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్‌గూడ, హైదరాబాద్-500032, తెలంగాణ, ఫోన్ నెంబర్:+91 4067161630. Toll-free No.: 1800-309-4001, E-mail: einward.ris@kfintech.com శ్రీ ఎం.రాఘవేంద్ర ప్రసాద్, కంపెనీ సెక్రెటరీ అండ్ కాంప్లియన్స్ ఆఫీసర్, జెన్ టెక్నాలజీస్ లిమిటెడ్, టెలిఫోన్:040-23813281, e-mail : cosec@zentechnologies.com

ఎంసిఏ సర్క్యులర్స్‌కు అనుగుణంగా,కంపెనీ యొక్క అర్హులైన సభ్యులందరికీ నోటీసుతో పాటుగా వివరణాత్మక స్టేట్‌మెంట్‌ను ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా ఎవరైతే వారి యొక్క ఇ-మెయిల్ ఐడీలను డిపాజిటరీ/కంపెనీ/ఆర్టీఏ వద్ద కలిగి ఉన్నారో వారందరికీ పంపించడం జరిగింది మరియు దీనికి సంబంధించిన సమాచారం కంపెనీ యొక్క వెబ్‌సైట్ https://www.zentechnologies.com/general-notices వద్ద కూడా అందుబాటులో ఉంటుంది మరియు స్టాక్ ఎక్స్ఛేంజెస్ యొక్క వెబ్‌సైట్ (అనగా బిఎస్ఇ మరియు ఎన్ఎస్ఇ యొక్క వెబ్‌సైట్) వద్ద అందుబాటులో ఉంటుంది.

బోర్డు వారి ఆదేశాల మేరకు
For Zen Technologies Limited
సం/-
ఎం.రాఘవేంద్ర ప్రసాద్
కంపెనీ సెక్రెటరీ అండ్ కాంప్లియన్స్ అధికారి
M. No. A41798

ప్రదేశం : హైదరాబాద్
తేది : 13 మార్చి,2024

VINTAGE COFFEE AND BEVERAGES LIMITED

Regd Off: 202, Oxford Plaza, 9-1-129/1, SD Road, Secunderabad-500003, Telangana
CIN: L15100TG1980PLC161210

అసాధారణ సర్వసభ్య సమావేశం(ఇఓజిఎం) ప్రకటన యొక్క సవరణ

వింటేజ్ కాఫీ అండ్ బేవరేజెస్ లిమిటెడ్ (ద కంపెనీ) యొక్క అసాధారణ సర్వసభ్య సమావేశం (ఇఓజిఎం) సోమవారం, 18, మార్చి, 2024 ఉ.11.30 గం.లకు వీడియో కాన్ఫరెన్సింగ్ మరియు ఇతర దృశ్య శ్రవణ మాధ్యమాల (వీసి) ద్వారా నిర్వహించబడును.

కంపెనీ యొక్క ఇఓజిఎం నోటీసు వాటాదారులందరికీ కంపెనీల చట్టం,2013లోని నిబంధనలకు మరియు ఇతర రూల్స్‌కు అనుగుణంగా, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ద్వారా జారీ చేయబడిన సర్క్యులర్స్ మరియు 23,ఫిబ్రవరి, 2024 తేదీన డిస్పాచ్ చేయబడింది.

సదరు నోటీసులో సవరణలు/ అదనపు సమాచారాన్ని జోడించే ప్రక్రియలో భాగంగా ఈ సవరణ ప్రకటన జారీ చేయబడింది, సెబీ సర్క్యులర్‌లోని నిబంధనలకు అనుగుణంగా (క్యాపిటల్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్ జారీకి అనుగుణంగా) రెగ్యులేషన్స్, 2018 మరియు ఇతర వర్తింపదగిన కంపెనీల చట్టం,2013లోని నిబంధనలకు అనుగుణంగా మరియు ఇతర నిబంధనల ప్రకారం మరియు ఎంసిఏ సర్క్యులర్స్‌కు అనుగుణంగా జారీ చేయడమైనది.

వివరణాత్మక స్టేట్‌మెంట్ నెం.2లోని పాయింట్ నెంబర్ 19(30) ప్రకారం దిగువ సవరణ చేయబడింది.

19. ప్రతిపాదిత అలాటీల యొక్క గుర్తింపు (ఈక్విటీ వాటాదారుల యొక్క లబ్ధిదారులు అనగా సహజమైన వ్యక్తులతో కలుపుకొని ప్రతిపాదిత కేటాయింపు మరియు/ లేదా ఎవరైతే నియంత్రిస్తున్నారో వారిని కలుపుకొని) పోస్ట్ ప్రిఫరెన్షియల్ ఇష్యూ క్యాపిటల్ యొక్క శాతం వారి ద్వారా కేటాయించబడుతుంది మరియు నియంత్రణలో మార్పు, ఒకవేళ ఉన్నట్టయితే, ఉద్దిష్టమైన ప్రిఫరెన్షియల్ ఇష్యూకు అనుగుణంగా మరియు ప్రతిపాదిత అలాటీల యొక్క స్టేటస్ పోస్ట్ ప్రిఫరెన్షియల్ ఇష్యూస్, ప్రమోటర్ లేదా నాన్ ప్రమోటర్.

క్ర. సం.	ప్రతిపాదిత అలాటీ యొక్క పేరు	ప్రీ ఇష్యూ కేటగిరి	లబ్ధిదారులైన యజమానుల యొక్క సహజమైన వ్యక్తుల పేరు	ప్రీ-ఇష్యూ కేటాయింపు		జారీ చేయాల్సిన ఈక్విటీ వాటాల సంఖ్య	ఈక్విటీ వాటాల సంఖ్య వాటాల యొక్క కేటాయింపు		పోస్ట్ ఇష్యూ కేటగిరి
				ఈక్విటీ వాటాల సంఖ్య	కలిపిన్న వాటి యొక్క శాతం		ఈక్విటీ వాటాల సంఖ్య	కలిపిన్న వాటి యొక్క శాతం	
30	పైలట్ కన్సల్టెంట్స్ ప్రయివేట్ లిమిటెడ్	నాన్ ప్రమోటర్	భవ్య లఖాని	-	-	1,50,000	1,50,000	0.12	నాన్ ప్రమోటర్

వాటాల యొక్క జారీ చేయబడిన విధానం పైన పేర్కొన్న విధంగా లెక్కించబడింది మరియు ఈక్విటీ వాటాలు & వారంట్స్ యొక్క మొత్తం వారంట్స్ యొక్క కన్వర్షన్‌ను ఈక్విటీ వాటాలుగా విభజించబడింది.

దీనికి అనుగుణంగా, ఇ-ఓటింగ్ నిమిత్తం నియమితులైన సంబంధిత వాటాదారులు, స్టాక్ ఎక్స్ఛేంజెస్, డిపాజిటరీలు,రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్స్, ఏజెన్సీలు, ఇతర అధికారులు, రెగ్యులేటర్లు, మరియు ఇతర సంబంధిత వ్యక్తులకు తెలియజేయునది ఏమనగా వారంతా పైన పేర్కొన్న మార్పులను గమనించాలి.

ఇజిఎం నోటీసులో పేర్కొన్న ఇతర అంశాలు, సేవ్ చేయబడినవి మరియు సవరించబడినవి లేదా ఈ సవరణ ప్రకటన ద్వారా మాడిఫై చేయబడినవి, వాటిలో ఎలాంటి మార్పు లేదని గమనించగలరు.

ఈ సవరణ ప్రకటన ఇంగ్లీష్ మరియు తెలుగు భాషల్లోని వార్తా పత్రికల్లో ప్రచురితమైనవి మరియు స్టాక్ ఎక్స్ఛేంజెస్ యొక్క అనగా బిఎస్ఇ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్‌తో పాటుగా కంపెనీ యొక్క వెబ్‌సైట్ https://vcbl.coffee/product/intulin/# వద్ద మరియు ఎన్ఎస్‌డిఎల్ యొక్క వెబ్‌సైట్ www.evoting.nsdl.com వద్ద కూడా అందుబాటులో ఉంటుంది.

దయచేసి గమనించండి:

ఇఓజిఎం యొక్క నోటీసులో కీలక భాగంగా ఇఓజిఎం నోటీసులో చేసిన సవరణను భావించాల్సి ఉంటుంది. సదరు నోటీసును కంపెనీ యొక్క వాటాదారులందరికీ సర్క్యులేట్ చేయడమైనది మరియు ఇఓజిఎం నోటీసుతో పాటుగా కలుపుకొని ఈ ప్రకటన యొక్క సవరణను చదువుకోవాల్సిందిగా కోరడమైనది.

ఇఓజిఎం నోటీసులోని క్యాపిటలైజ్ చేయబడిన పదాలు మరియు భావాలను ఇక్కడ అర్థవంతంగా పేర్కొనబడలేదు, వీటి యొక్క అర్థంలో కొంత నిగూఢార్థం ఇమిడి ఉన్నదని తెలియజేయనైనది.

బోర్డు తరఫున మరియు కొరకు
For Vintage Coffee and Beverages Limited
సం/-
బాలకృష్ణ కాటి
హోల్ టైమ్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్
DIN: 02181095

ప్రదేశం: సికింద్రాబాద్
తేది:12, మార్చి, 2024

హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

CIN U65922TN2015PLC10093

కార్పొరేట్ కార్యాలయం: 167-169, రెండో అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా. ప్రాంతీయ కార్యాలయం: రెండో అంతస్తు, టి19 టవర్స్, కర్బలా మైదాన్, రాణిగంజ్, సికింద్రాబాద్, హైదరాబాద్-తెలంగాణ-500003. www.hindujahousingfinance.com

డిమాండ్ నోటీసు

మీరు అనగా దిగువ రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు హెచ్‌హెచ్ఎఫ్ఎల్ నుండి మీ స్థిరాస్తుల తాకట్టుపెట్టే ఆస్తి వసతు(ల)పై హోమ్ లోన్స్/ ఆస్తి(ల)పై లోన్‌ను పొందియున్నారు. మీరు తిరిగి చెల్లించుటలో విఫలం అయ్యారు. మీ రుణం/రుణాలు నాన్ పర్ఫార్మింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. చివరిగా తెలిసిన చిరునామాలకు బాకీపడిన బకాయిల రికవరీ కొరకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 క్రింద డిమాండ్ నోటీసు పంపబడినది అయితే అది చేరకుండానే వెనుదిరిగింది. కావున మీకు ప్రత్యామ్నాయ సర్వీస్‌గా మరియు ద సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదవగల చట్టం యొక్క సెక్షన్ 13(2) ప్రకారం విషయాలను ప్రచురించబడుతున్నది. రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, హామీదారు, సెక్యూరిటీస్, బాకీపడిన బకాయిలు, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లెయించేసిన మొత్తం దిగువ ఇవ్వబడినది.

క్ర. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు/ఎల్ఏఎన్	ఎన్‌పిఏ తేది	డిమాండ్ నోటీసు తేది & బకాయి ఉన్న మొత్తం
1	1) శ్రీ వసీమ్ మొహమ్మద్ అబ్దుల్ (రుణగ్రహీత), 2.శ్రీమతి నస్రీన్ బేగం (సహ-రుణగ్రహీత), నివాసం: ఇంటి నెం.11-3-354/13, శబాష్‌గూడ, పార్సీగుట్ట, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500061. LAN:.AP/HDB/HYDB/A000000409 & AP/HDB/ECIL/A000000093 and CO/CPC/CPOF/A000001804.	30/11/2023	19-02-2024 & రూ.41,43,821/- (రూపాయలు నలభై ఒకటి లక్షల నలభై మూడు వేల ఎనిమిది వందల ఇరవై ఒకటి మాత్రమే)
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరాలు: ఆస్తి సంబంధించి గుంటూరు జిల్లా, గుంటూర్ సబ్ డిస్ట్రిక్ట్, ప్రస్తుతం కొరిటిపాడు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నల్లపాడు గోరంట్ల గ్రామం, డోర్ నెం.476, ఎ.10.06 సెంట్లు, ఎ.1.50సెంట్లు, ప్లాట్స్ ప్లాన్‌తో విభజించబడినవి, ప్లాట్ నెం.ఎ-727, విస్తీర్ణం 200 చ.గ. సైట్, సదరు సైట్ యొక్క హద్దులు: తూర్పు: డోర్ నెం.497-33-4"కు చెందిన సైట్, పడమర: 33" అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.ఎ-728-54'-0" యొక్క సైట్, దక్షిణం: ప్లాట్ నెం.ఎ-726-54'-0" యొక్క సైట్.		

పై పేర్కొన్న రుణగ్రహీతలను సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ తేది నుండి 60 రోజుల కాలవ్యవధిలోపు బాకీపడిన మొత్తాలను చెల్లించమని కోరుతున్నారు, విఫలం చెందితే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 నియమాల ప్రకారం పై పేర్కొన్న తేదిన సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ తేది నుండి 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు చేపట్టబడును.

తేది:14-03-2024, ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయాన్ని ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి మార్చేందుకు ప్రకటన

ఫామ్ నెం.ఐఎన్‌సి-26

(కంపెనీస్(వ్యవస్థాపన) రూల్స్,2014లోని రూల్ 30కు అనుగుణంగా)

రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, హైదరాబాద్ ఎదుట

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్13లోని సబ్-సెక్షన్(4) విషయంలో మరియు కంపెనీ (వ్యవస్థాపన) రూల్స్, 2014లోని రూల్30లోని క్లాజ్-ఎ సబ్ రూల్ (5) విషయంలో

మరియు

అమ్‌థాన్ఇ ప్రయివేట్ లిమిటెడ్ విషయంలో (ఇంతకుముందు ఆర్ఏకె టెక్ కన్సల్టెన్సీ ప్రయివేట్ లిమిటెడ్) ("కంపెనీ" లేదా "పిటిషనర్ కంపెనీ") (సిఐఎన్: యు74999టిజి2021పిటిసి154243) దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: డి1, ఫ్లాట్ నెం.645, రోడ్ నెం.36, వైష్ణవి బిల్డింగ్, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033, తెలంగాణ.

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13 ప్రకారం కంపెనీ వారు కంపెనీ యొక్క మెమోరాండమ్ ఆఫ్ అసోసియేషన్‌లోని మార్పుల నిమిత్తం మరియు ధ్రువీకరణ కోసం రీజినల్ డైరెక్టర్,సౌత్ ఈస్ట్ రీజియన్, హైదరాబాద్ వారికి దరఖాస్తు చేసుకోవాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం, 09, ఫిబ్రవరి,2024 తేదీన నిర్వహించిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో ప్రత్యేక తీర్మానంలోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ తమ రిజిస్టర్డ్ కార్యాలయాన్ని "తెలంగాణ రాష్ట్రం" నుంచి "తమిళనాడు రాష్ట్రం" నకు మార్చాలని తీర్మానించింది.

మెమోరాండమ్ ఆఫ్ అసోసియేషన్‌లో కంపెనీ ప్రతిపాదించిన రిజిస్టర్ కార్యాలయం మార్పుకు సంబంధించిన ప్రతిపాదన పట్ల ఎవరికైనా ఇబ్బంది కలిగినట్లయితే ఎంసిఏ-21 (www.mca.gov.in) పోర్టల్‌లో సంప్రదించి ఇన్వెస్టర్ కంప్లయింట్ ఫామ్‌ను నింపాలి లేదా అతడు/ ఆమె తమ అభ్యంతరాలను అఫిడవిట్ ను జతచేసి రిజిస్టర్డ్ పోస్టు ద్వారా రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ రాష్ట్రం చిరునామాకు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 14 (పద్నాలుగు) రోజుల్లోపు ఆసక్తి మరియు ప్రతిపాదనను వ్యతిరేకించే కారణం ఏమైనా ఉంటే తెలియజేయవచ్చును. దీనితో పాటు ఒక ప్రతిని జతచేసి పిటిషనర్ కంపెనీకి దిగువ పేర్కొన్న రిజిస్టర్డ్ కార్యాలయానికి కూడా పంపాలి.

అమ్‌థాన్ఇ ప్రయివేట్ లిమిటెడ్ (ఇంతకుముందు ఆర్ఏకె టెక్ కన్సల్టెన్సీ ప్రయివేట్ లిమిటెడ్)
డి1, ఫ్లాట్ నెం.645, రోడ్ నెం.36, వైష్ణవి బిల్డింగ్, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033, తెలంగాణ.

అమ్‌థాన్ఇ ప్రయివేట్ లిమిటెడ్ కొరకు మరియు తరఫున (ఇంతకుముందు ఆర్ఏకె టెక్ కన్సల్టెన్సీ ప్రయివేట్ లిమిటెడ్)
సం/-
కృష్ణ గుప్తా,
డైరెక్టర్, డిఐఎన్: 09178665.

ప్రదేశం: హైదరాబాద్
తేది:13, మార్చి, 2024

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్

IDFC FIRST Bank

(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడినది)

CIN : L65110TN2014PLC097792

రిజిస్టర్డు ఆఫీసు: కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హారింగ్టన్ రోడ్, చెట్‌పేట్, చెన్నై-600031.

TEL: +91 44 4564 4000 | FAX: +91 44 4564 4022.

అనుబంధం IV (రూల్ 8(1))

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడినది) యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, తేది:26-08-2023 నాటి డిమాండ్ నోటీసు జారీచేసి రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు: 1) పిల్లి రమాదేవి, 2) పిల్లి శ్రీరాంబాబు వారిని సదరు డిమాండ్ నోటీసు స్వీకరణ తేది నుండి 60రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు 22.08.2023 నాటికి రూ.6,22,047.01/- (రూపాయలు ఆరులక్షల ఇరవైరెండువేల నలభైఏడు & ఒకపైసలు మాత్రమే)లను తిరిగి చెల్లించవలసిందిగా కోరినారు.

రుణగ్రహీతలు మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా క్రింది సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని 11 మార్చ్, 2024న లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకున్నారు.

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏ విధంగానూ లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడినది) వారికి రూ.6,22,047.01/- (రూపాయలు ఆరులక్షల ఇరవైరెండువేల నలభైఏడు & ఒకపైసలు మాత్రమే) మరియు దానిపై వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది.

సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలను రుణగ్రహీతలు శ్రద్ధ వహించగలరు.

స్థిరాస్తుల యొక్క వివరణ:

నల్లబండగూడెం గ్రామం పంచాయతీ, కోదాడ మండలం, సూర్యాపేట్ జిల్లా, తెలంగాణ-508204 యొక్క ఆర్.ఎస్.నెం.416, డోర్ నెం.2-157తో 420చ.అ.ల నిర్మితమైన ఏరియాతో 100చ.అ.ల విస్తీర్ణంలో ఆస్తి పత్రం నెం.4/2021 యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: తూర్పు: గ్రామ పంచాయతీ రోడ్డు, పడమర: బల్లెం రంగయ్య సైటు, ఉత్తరం: బల్లెం రంగయ్య సైటు, దక్షిణం: పిల్లి బాబు & పిల్లి నాగమణి ఇల్లు.

సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడినది)

తేది : 11 మార్చ్, 2024
ప్రదేశం: సూర్యాపేట్
రుణ ఖాతా నెం: 42444853.

ఫామ్-సి

బహిరంగ ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టీ (బ్యాంక్రప్టీ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారంటర్స్ టు కార్పొరేట్ డెటార్స్ యొక్క అడ్జుడికేటింగ్ అథారిటీ యొక్క అప్లికేషన్) రూల్స్,2019లోని రూల్ 9(1) ప్రకారం)

ఎం.రాజ్యలక్ష్మి, మెసర్స్ చదలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు యొక్క క్రెడిటార్ల శ్రద్ధ వహించడం కోసం

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వారు కోడ్‌లోని సెక్షన్ 60 ప్రకారం శ్రీమతి ఎం.రాజ్యలక్ష్మి భర్త ఎం.హరినాథ్ బాబు, నివాసం: 4వ వీధి, విద్యా నగర్,కొత్తపేట్,వినుకొండ,గుంటూరు జిల్లా,ఆంధ్రప్రదేశ్-522647 (రుణాలు చెల్లించలేని వ్యక్తి యొక్క చివరిగా తెలిసిన చిరునామా) వారి యొక్క దివాలాకోరుతనం ప్రారంభమైనట్టు సిపి(ఐబి) నెం.107/121/హెచ్‌డిబి/2023లో తేది:12-03-2024న ఆదేశాలు జారీ చేయడమైనది.(కాపీ అందుబాటులో ఉన్న తేది:13-03-2024)

ఇందుమూలంగా ఎం.రాజ్యలక్ష్మి యొక్క క్రెడిటార్లకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా వారి యొక్క క్లెయిమ్‌లను తేది:21-03-2024 తేదీన లేదా అంతకంటే ముందుగా సమర్పించాల్సిందిగా కోరడమైనది (ఈ ప్రకటన జారీ చేసిన తేదీ నుండి ఏడు (07) రోజుల్లోపు సమర్పించాలి) బ్యాంక్రప్టీ ట్రస్టీ యొక్క చిరునామా: ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034 (ఇ-మెయిల్: irppgchadalavada@gmail.com) క్రెడిటార్ల యొక్క క్లెయిమ్స్ సమర్పణకు చివరి తేది:21-03-2024. క్రెడిటార్లు వారి యొక్క క్లెయిమ్స్‌ను ఎలక్ట్రానిక్ రూపంలో లేదా కొరియర్, స్పీడ్ పోస్టు లేదా రిజిస్టర్డ్ లెటర్ ద్వారా లేదా స్వయంగా సమర్పించవచ్చును. అదనపు వివరాలు దిగువ విధంగా చూపబడినవి:

క్ర. సం.	రుణాలు చెల్లించలేని వ్యక్తి యొక్క వివరాలు	
1.	అప్పులు చెల్లించలేని వ్యక్తి యొక్క పేరు	శ్రీమతి ఎం.రాజ్యలక్ష్మి
2.	అప్పులు చెల్లించలేని వ్యక్తి యొక్క చిరునామా	4వ వీధి, విద్యానగర్, కొత్తపేట్,వినుకొండ,గుంటూరు జిల్లా,ఆంధ్రప్రదేశ్-522647. 12-03-2024
3.	దివాలాకోరుతనం ప్రారంభ తేది	12.03.2024 (కాపీ అందుబాటులోకి వచ్చిన తేది:13-03-2024)
4.	క్లెయిమ్స్ సమర్పణకు చివరి తేది	21.03.2024
	బ్యాంక్రప్టీ ట్రస్టీ యొక్క వివరాలు	
6.	బ్యాంక్రప్టీ ట్రస్టీగా వ్యవహరిస్తున్న ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ యొక్క పేరు మరియు రిజిస్టర్డ్ నెంబర్	ఎం.మధుసూధన్ రెడ్డి Reg.No. IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427 AFA No. AA1/11427/02/291024/106193 Valid up to 29-10-2024
7.	బోర్డు వద్ద రిజిస్టర్ చేయబడిన బ్యాంక్రప్టీ ట్రస్టీ యొక్క పేరు మరియు ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034 Email: mmreddyandco@gmail.com Mob. No. 9848271555
8.	బ్యాంక్రప్టీ ట్రస్టీతో సంప్రదింపులు జరిపేందుకు ఉపయోగించాల్సిన చిరునామా మరియు ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. E-mail: irppgchadalavada@gmail.com

గమనిక: ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టీ కోడ్,2016 మరియు ఇతర నిబంధనల ప్రకారం తప్పుడు లేదా తప్పుదోవ పట్టించే విధంగా క్లెయిమ్‌లను సమర్పించినట్లయితే జరిమానాలు విధించబడును లేదా శిక్షించబడును.

మలిగి మధుసూధన్ రెడ్డి
బ్యాంక్రప్టీ ట్రస్టీ
ఎం.రాజ్యలక్ష్మి, మెసర్స్ చదలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు విషయంలో
Reg.No:IBBI/IPA-001/IP-P00843/2017- 2018/11427
AFA No. AA1/11427/02/291024/106193 చెల్లుబాటు తేది:29-10-2024
మొబైల్ నెంబర్: 9848271555
తేది:14-03-2024, ప్రదేశం : హైదరాబాద్

ఫారం-జి

ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానంలో మార్పులు

రాయ్‌గర్ చంపా రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు

(తేది.24.08.2021నాటి ఫారం-జి అనుసరించి చదవగలరు)

ఛత్తీస్‌ఘడ్ వద్ద ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇండస్ట్రీలో ఆపరేటింగ్

సమాచారం నిమిత్తం మాత్రమే

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టీ బోర్డుఆఫ్ ఇండియా (ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్‌కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 36ఎ(1)తో చదవగల రెగ్యులేషన్ 36బిలోని సబ్-రెగ్యులేషన్ (6) క్రింద)

సంబంధిత వివరాలు

1.	కార్పొరేట్ డెటార్ పేరు PAN మరియు CIN/ LLP నెం.తోసహా	రాయ్‌గర్ చంపా రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ PAN: AADCK6757C CIN: U60300TG2009PTC063665
2.	రిజిస్టర్డు ఆఫీసు చిరునామా	8-1-293/82/ఎ/431/1, రోడ్ నెం.22, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033
3.	వెబ్‌సైట్ యొక్క యూఆర్ఎల్	https://rcrinfra.co.in/
4.	స్థిర ఆస్తులు మెజారిటీ ఉన్న స్థలం వివరాలు	ఛత్తీస్‌ఘడ్
5.	ప్రధాన ఉత్పత్తులు/సర్వీసుల ఇన్‌స్టాల్‌చేసిన సామర్థ్యం	అకల్తార రైల్వేస్టేషన్ నుంచి కెఎస్‌కె మహానది పవర్ ప్లాంట్ వరకు రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్
6.	చివరి ఆర్థిక సంవత్సరంలో విక్రయించిన ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల పరిమాణం& విలువ	రూ.101.41 కోట్లు
7.	ఉద్యోగులు/ కార్మికుల సంఖ్య	3
8.	రెండు సంవత్సరాల అందుబాటులోఉన్న ఆర్థిక నివేదికలు(షెడ్యూల్స్‌తో)సహా తదుపరి వివరాలు, రుణదాతల జాబితా యుఆర్ఎల్ వద్ద లభించును.	తదుపరి వివరాలను దిగువ ఇమెయిల్ ఐడి పై అభ్యర్థన ద్వారా రిజల్యూషన్ ప్రొఫెషనల్ నుండి పొందవచ్చును E-mail – ip.rcripl@ibcprofessionalsolutions.com
9.	కోడ్‌లోని సెక్షన్ 25(2) (హెచ్) క్రింద రిజల్యూషన్ దరఖాస్తులకు అర్హత యుఆర్ఎల్ వద్ద లభించును	తేది.24 ఆగస్టు, 2021నాటి వివరణాత్మక ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానంతో అనుసరించి అర్హతగల రిజల్యూషన్ దరఖాస్తుదారులు గుర్తించబడినారు. ఇక్కడ లభించును: https://rcrinfra.co.in/
10.	ఆసక్తి వ్యక్తీకరణకు స్వీకరణకు చివరి తేది	చివరి తేది: 08.09.2021. ఐఏ 523/2022, తేది:05-06-2023 లో గౌరవ ఎన్‌సిఎల్‌టి వారి ఉత్తర్వు కాకుండా తదుపరి పొడిగింపులు ఇవ్వబడలేదు. (క్ర.సం.11-14 లో పర్యవసాన మార్పులు)
11.	నిర్దిష్ట రిజొల్యూషన్ దరఖాస్తుదారుల ప్రొవిజనల్ జాబితా జారీ తేది	ప్రారంభ ప్రొవిజనల్ జాబితా: 13.09.2021 సవరించినది ప్రొవిజనల్ జాబితా: 31.07.2023
12.	ప్రొవిజనల్ లిస్ట్ అభ్యంతరాలను సమర్పించుటకు చివరి తేది	ప్రారంభంలో: 18.09.2021 సవరించినది: 05.08.2023
13.	నిర్దిష్ట రిజొల్యూషన్ దరఖాస్తుదారుల తుది జాబితా జారీ తేది	ప్రారంభ తుది జాబితా: 28.09.2021 సవరించిన తుది జాబితా: 14.08.2023
14.	నిర్దిష్ట రిజొల్యూషన్ దరఖాస్తుదారులకు రిజొల్యూషన్ ప్లాన్ కొరకు ఇన్ఫర్మేషన్ మెమోరాండం, ఎవల్యూషన్ మ్యాట్రిక్స్ మరియు అభ్యర్థన జారీ తేది	ప్రారంభంలో: 18.09.2021 సవరించినది: 05.08.2023
15.	రిజొల్యూషన్ ప్లాన్స్ సమర్పించుటకు చివరి తేది	13-04-2024 (13-03-2024 ఐదవలి తేది నుండి పొడిగించబడినది) (అనుమతించదగిన పొడిగింపులకు లోబడి)
16.	ఆసక్తి వ్యక్తీకరణ దాఖలుకు ప్రాసెస్ ఇమెయిల్ ఐడి	ip.rcripl@ibcprofessionalsolutions.com

రాయ్‌గర్ చంపా రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున

సం/- వి.వెంకటాచలం, రిజల్యూషన్ ప్రొఫెషనల్
Reg No.: IBBI/IPA-002/IP-N00267/2017-18/10780
రిజిస్టర్డు చిరునామా: నెం.12-13-205, స్ట్రీట్ నెం.2, తార్నాక, సికింద్రాబాద్-500017.

తేది: 14-03-2024
ప్రదేశం: హైదరాబాద్

నవతెలంగాణ క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "నవతెలంగాణ" పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఫామ్ నెం.ఐఎన్‌సి-26

(కంపెనీస్(వ్యవస్థాపన) రూల్స్,2014లోని రూల్ 30కు అనుగుణంగా)

రీజినల్ డైరెక్టర్ ఎదుట, సౌత్ ఈస్ట్ రీజియన్ కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్13లోని సబ్-సెక్షన్(4) విషయంలో మరియు కంపెనీ (వ్యవస్థాపన) రూల్స్, 2014లోని రూల్30లోని క్లాజ్-ఎ సబ్ రూల్ (5) విషయంలో

మరియు

ఎపోక్జెన్ ప్రయివేట్ లిమిటెడ్ విషయంలో (సిఐఎన్:యు29308టిజి2020పిటిసి146125) దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: 8-3-324, ఎల్లారెడ్డిగూడ, 5బి పెంట్ హౌస్, బి-బ్లాక్, కృష్ణా అపార్ట్‌మెంట్స్, అమీర్‌పేట్, హైదరాబాద్, హైదరాబాద్-500073, తెలంగాణ, ఇండియా

....పిటిషనర్/ ద కంపెనీ

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13 ప్రకారం కంపెనీ వారు/పిటిషనర్ వారు కంపెనీ మెమోరాండమ్ ఆఫ్ అసోసియేషన్‌లోని మార్పుల నిమిత్తం మరియు ధ్రువీకరణ కోసం కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో 05, మార్చి, 2024 తేదీన నిర్వహించిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో (ఇజిఎం) ప్రత్యేక తీర్మానంలోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ తమ రిజిస్టర్డ్ కార్యాలయాన్ని "తెలంగాణ రాష్ట్రం" నుంచి "కర్ణాటక రాష్ట్రం" నకు మార్చాలని తీర్మానించింది.

మెమోరాండం ఆఫ్ అసోసియేషన్‌లో కంపెనీ ప్రతిపాదించిన రిజిస్టర్ కార్యాలయం మార్పుకు సంబంధించిన ప్రతిపాదన పట్ల ఎవరికైనా ఇబ్బంది కలిగినట్లయితే ఎంసిఏ-21 (www.mca.gov.in) పోర్టల్‌లో సంప్రదించి ఇన్వెస్టర్ కంప్లయింట్ ఫామ్‌ను నింపాలి లేదా అతడు/ ఆమె తమ అభ్యంతరాలను అఫిడవిట్ ను జతచేసి రిజిస్టర్డ్ పోస్టు ద్వారా రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ రాష్ట్రం, ఇండియా చిరునామాకు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 14 (పద్నాలుగు) రోజుల్లోపు ఆసక్తి మరియు ప్రతిపాదనను వ్యతిరేకించే కారణం ఏమైనా ఉంటే తెలియజేయొచ్చు. దీనితో పాటు అప్లికెంట్ కాపీని జతచేసి దిగువ పేర్కొన్న రిజిస్టర్డ్ కార్యాలయానికి కూడా పంపాలి.

ఎపోక్జెన్ ప్రయివేట్ లిమిటెడ్ విషయంలో
(సిఐఎన్: యు29308టిజి2020పిటిసి146125)
దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: 8-3-324, ఎల్లారెడ్డిగూడ, 5బి పెంట్ హౌస్, బి-బ్లాక్, కృష్ణా అపార్ట్‌మెంట్స్, అమీర్‌పేట్, హైదరాబాద్, హైదరాబాద్-500073, తెలంగాణ, ఇండియా.
ఎపోక్జెన్ ప్రయివేట్ లిమిటెడ్ కొరకు మరియు తరఫున
కేసనపల్లి రవి సుబ్రహ్మణ్య
రావు కృష్ణ, మేనేజింగ్ డైరెక్టర్
డిఐఎన్: 07200618
ప్రదేశం: చెన్నై తేది:14-03-2024

ఫారం నెం.ఐఎన్‌సి-26

(కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014లోని రూల్ 30ను అనుసరించి)

కేంద్ర ప్రభుత్వం రీజినల్ డైరెక్టర్, సౌత్‌ఈస్ట్ రీజియన్, హైదరాబాద్‌వారి సమక్షంలో

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13యొక్క సబ్-సెక్షన్ (4) మరియు కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014లోని రూల్ 30 యొక్క సబ్-రూల్(5) క్లాజు (ఎ) విషయంలో

మరియు

హెచ్ఎక్స్‌సిఓ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (CIN: U74999TG2017PTC110761) దీని రిజిస్టర్డు ఆఫీసు:67/ఎ, వెస్ట్ మారేడుపల్లి, రోడ్ నెం.2, సికింద్రాబాద్-500026, తెలంగాణ కలిగియున్న విషయంలో ....పిటిషనర్

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా, "తెలంగాణ రాష్ట్రం" నుండి "స్టేట్ ఆఫ్ హర్యానా"కు కంపెనీ రిజిస్టర్డు ఆఫీసును మార్చు ఉద్దేశ్యంతో 09 మార్చి, 2024న నిర్వహించబడిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన ప్రత్యేక తీర్మానపు నియమాలలో కంపెనీ యొక్క మెమోరాండం ఆఫ్ అసోసియేషన్‌లో మార్పు నిర్ధారణ కోరుతూ కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్13(4) క్రింద కేంద్ర ప్రభుత్వానికి కంపెనీ దరఖాస్తు చేయుటకు ప్రతిపాదిస్తున్నది.

కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు ప్రతిపాదిత మార్పుకు సంబంధించి ప్రభావితం అయ్యే అవకాశమున్న ఎవరైనా వ్యక్తి, అతని/ఆమె ఆసక్తి స్వభావం మరియు అభ్యంతరాలుగల కారణాలు చూపుతూ అఫిడవిట్ మద్దతు ద్వారా అతని/ ఆమె అభ్యంతరాలను దిగువ పేర్కొన్న చిరునామా వద్ద దరఖాస్తుదారైన కంపెనీకి దీని రిజిస్టర్డు ఆఫీసు వద్ద ఒక కాపీతో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 14 (పద్నాలుగు) రోజుల్లోగా రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్ చిరునామా: 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ వారికి రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపవచ్చును లేదా ఇన్వెస్టర్ ఫిర్యాదు ఫారం దాఖలు చేయుట ద్వారా ఎంసిఏ-21 పోర్టల్ (www.mca.gov.in) పై బట్వాడా చేయవచ్చును.

కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు చిరునామా : హెచ్ఎక్స్‌సిఓ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,67/ఎ, వెస్ట్ మారేడుపల్లి, రోడ్ నెం.2, సికింద్రాబాద్-500026, తెలంగాణ

దరఖాస్తుదారు తరఫున మరియు కొరకు
హెచ్ఎక్స్‌సిఓ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
సం/-
హరీష్ నటరాజన్
(డైరెక్టర్)
డిఐఎన్ నెం: 01968100

తేది:13.03.2024
ప్రదేశం: సికింద్రాబాద్

ఎఫ్ఇజిఎల్ డబ్ల్యుఆర్‌పిఎల్ ఎంహెచ్ ప్రయివేట్ లిమిటెడ్

రిజిస్టర్ ఆఫీస్ : ఫ్లాట్ నెం. ఎస్-16/ సర్వే నెం. 1009, కెపిహెచ్‌బి ఫేజ్ VI కూకట్‌పల్లి, హైదరాబాద్, టిజి-500072

Email: accounts@sunviron.com
CIN: U40108TG2020PTC143303

ఫామ్ నెం.ఐఎన్‌సి-26

(కంపెనీస్(వ్యవస్థాపన) రూల్స్,2014లోని రూల్ 30కు అనుగుణంగా)

కంపెనీ యొక్క రిజిస్టర్ కార్యాలయాన్ని ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి మార్చేందుకు ప్రకటన

కేంద్ర ప్రభుత్వం (సౌత్ ఈస్ట్ రీజియన్), హైదరాబాద్, తెలంగాణ ఎదుట

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్13లోని సబ్-సెక్షన్(4) విషయంలో మరియు కంపెనీ (వ్యవస్థాపన) రూల్స్, 2014లోని రూల్30లోని క్లాజ్-ఎ సబ్ రూల్ (5) విషయంలో

మరియు

ఎఫ్ఇజిఎల్ డబ్ల్యుఆర్‌పిఎల్ ఎంహెచ్ ప్రయివేట్ లిమిటెడ్ విషయంలో, దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: ఫ్లాట్ నెం.ఎస్-16, సర్వే నెం.1009, కెపిహెచ్‌బి ఫేజ్-6, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500072.

....అప్లికెంట్

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13 ప్రకారం కంపెనీ వారు కంపెనీ యొక్క మెమోరాండమ్ ఆఫ్ అసోసియేషన్‌లోని మార్పుల నిమిత్తం మరియు ధ్రువీకరణ కోసం రీజినల్ డైరెక్టర్/ సెంట్రల్ గవర్నమెంట్ వారికి దరఖాస్తు చేసుకోవాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం, 13,మార్చి,2024 తేదీన నిర్వహించిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో ప్రత్యేక తీర్మానంలోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ తమ రిజిస్టర్డ్ కార్యాలయాన్ని "తెలంగాణ రాష్ట్రం" లోని హైదరాబాద్ నగరం నుంచి "మహారాష్ట్ర రాష్ట్రం" లోని ముంబయి నగరానికి మార్చాలని తీర్మానించింది.

మెమోరాండం ఆఫ్ అసోసియేషన్‌లో కంపెనీ ప్రతిపాదించిన రిజిస్టర్ కార్యాలయం మార్పుకు సంబంధించిన ప్రతిపాదన పట్ల ఎవరికైనా ఇబ్బంది కలిగినట్లయితే ఎంసిఏ-21 (www.mca.gov.in) పోర్టల్‌లో సంప్రదించి ఇన్వెస్టర్ కంప్లయింట్ ఫామ్‌ను నింపాలి లేదా అతడు/ ఆమె తమ అభ్యంతరాలను అఫిడవిట్ ను జతచేసి రిజిస్టర్డ్ పోస్టు ద్వారా రీజినల్ డైరెక్టర్ (సౌత్ ఈస్ట్ రీజియన్), కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ రాష్ట్రం చిరునామాకు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 14 (పద్నాలుగు) రోజుల్లోపు ఆసక్తి మరియు ప్రతిపాదనను వ్యతిరేకించే కారణం ఏమైనా ఉంటే తెలియజేయొచ్చు. దీనితో పాటు అప్లికెంట్ కాపీని జతచేసి దిగువ పేర్కొన్న రిజిస్టర్డ్ కార్యాలయానికి కూడా పంపాలి. రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: ఫ్లాట్ నెం.ఎస్-16, సర్వే నెం.1009, కెపిహెచ్‌బి ఫేజ్-6, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500072.

ఎఫ్ఇజిఎల్ డబ్ల్యుఆర్‌పిఎల్ ఎంహెచ్ ప్రయివేట్ లిమిటెడ్ కొరకు మరియు తరఫున
సం/-
మంజేష్ సదాశివ్ నాయక్,
డైరెక్టర్,
DIN: 08336495

ప్రదేశం: ముంబయి
తేది:13, మార్చి,2024

'400 ప్లస్' వెనుక సీక్రెట్...!

అంబేద్కర్ రాజ్యాంగంపై సంఘ్ పరివార్ అక్కసు

- దానిని తిరగరాసేందుకు ప్రయత్నం
- అందుకే మూడింట రెండొంతుల మెజారిటీ కోసం తంటాలు



న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికల్లో సొంతంగా 370 స్థానాలు, కూటమిగా 400 స్థానాలు గెలుచుకుంటామని బీజేపీ నేతలు జోస్యం చెబుతున్నారు. అయితే సెఫాలజిస్టుల విశ్లేషణ ఆధారంగా కమలనాధులు ఈ అంచనాలు వేయడం లేదు. కేవలం రాజకీయ కారణాలతోనే ఈ విధంగా ప్రచారం చేసుకుంటున్నారు.

'400కు పైమాటే' అనే నినాదాన్ని కర్నాటకకు చెందిన బీజేపీ ఎంపీ అనంతకుమార్ హెగ్డే సమర్థించుకున్నారు. ఆ సంఖ్యకు చేరుకోవాల్సిన అవసరం ఉన్నదని ఆయన చెప్పారు. రాజ్యాంగాన్ని సవరించాలని పార్టీ భావిస్తోందని, అలా చేయాలంటే మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరమని తెలిపారు. 'ఈసారి 400 కంటే ఎక్కువ స్థానాలు గెలవాలని మోడీ చెప్పారు. 400 స్థానాలు ఎందుకు గెలవాలి? ప్రస్తుతం లోక్‌సభలో మాకు మూడింట రెండు వంతుల మెజారిటీ ఉంది.



అయితే రాజ్యసభలో మాకు అంత బలం లేదు. అక్కడ మాకు మెజారిటీ తక్కువగా ఉంది. అదీకాక రాష్ట్ర ప్రభుత్వాలలో కూడా మాకు కావాల్సిన మెజారిటీ లేదు' అని చెప్పుకొచ్చారు. రాజ్యాంగ సవరణ చేయాలన్నా, రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలను మార్చాలన్నా ప్రస్తుతం ఉన్న మెజారిటీ సరిపోదని ఆయన గుర్తు చేశారు. అణచివేతల నుండి హిందువులను కాపాడడానికి రాజ్యాంగాన్ని తిరగరాయాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు.

అయితే హెగ్డే ప్రకటనతో ఏకీభవించడం లేదని, దానిని తాము సమర్థించడం లేదని బీజేపీ నాయకత్వం చెబుతోంది. రాబోయే ఎన్నికల్లో ఆయనకు టిక్కెట్ నిరాకరించే అవకాశం ఉన్నదని కూడా వార్తలు వస్తున్నాయి. ఈ కారణంతోనే ఆయనకు మొండిచేయి చూపుతారా లేదా అనే విషయాన్ని అటుంచితే ఒక విషయం మాత్రం సుస్పష్టంగా ఉంది. అలాంటి ప్రకటనలపై బీజేపీ ఎన్నడూ విముఖత ప్రదర్శించలేదు. 2017లో కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడు కూడా హెగ్డే ఇదే విషయాన్ని చెప్పారు. అయినా ఆయనకు 2019 ఎన్నికల్లో పోటీ చేసేందుకు పార్టీ టిక్కెట్ ఇచ్చారు.

రహస్య అజెండాలో భాగమే : రాహుల్

రాజ్యాంగాన్ని మార్చాలంటే తమకు 400 స్థానాలు కావాలంటూ బీజేపీ ఎంపీ బహిరంగంగా చేసిన ప్రకటన ప్రధాని నరేంద్ర మోడీ, సంఘ్ పరివార్ రహస్య అజెండాలో భాగమేనని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. మోడీ, బీజేపీల అంతిమ లక్ష్యం బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడ మేనని ఆరోపించారు. వారు న్యాయాన్ని, సమానత్వాన్ని, పౌర హక్కులను, ప్రజాస్వామ్యాన్ని ద్వేషి స్తారని తెలిపారు. సమాజాన్ని విభ జించడం, భావ ప్రకటనా స్వేచ్ఛను పరిమితం చేయడం, స్వతంత్ర సంస్థలను అణచివేయడం ద్వారా గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థను సంకుచిత నియంతృత్వంగా మార్చాలని ప్రయత్నిస్తు న్నారని, ప్రతిపక్షాన్ని నిర్మూలించాలని కుట్ర పన్నుతున్నారని రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాజ్యాంగంపై ఆర్ఎస్ఎస్ అక్కసు

భారత ప్రజాస్వామ్య విలువలను కాలరాసేందుకు బీజేపీ రెండంచెల వ్యూహాన్ని అమలు చేస్తోంది. బీజేపీ మాతృసంస్థ అయిన ఆర్ఎస్ఎస్ మొదటి నుండీ రాజ్యాంగ హక్కులను వ్యతిరేకిస్తూనే ఉంది. 1998లో ఎన్డీఏలో భాగంగా బీజేపీ అధికారంలోకి వచ్చినప్పుడు అది చేసిన మొట్టమొదటి పనుల్లో ఒకటి...రాజ్యాంగ సమీక్ష కోసం కమిటీని నియమించడం. అయితే వెంకటా చలయ్య కమిషన్ నివేదికను అమలు చేయలేదు. రాజ్యాంగాన్ని సవరించేందుకు జరుపుతున్న ప్రయత్నాలపై తీవ్ర ప్రతిఘటన ఎదురు కావడంతో దాని అమలును పక్కన పెట్టారు.

2000వ సంవత్సరంలో ఆర్ఎస్ఎస్ అధిపతిగా కె.సుదర్శన్ నియమితులైనప్పుడు భారత రాజ్యాంగం పశ్చిమ దేశాల విలువలపై ఆధారపడిందని, కాబట్టి దానిని మత గ్రంథాల ఆధారంగా తిరగరాయాలని చెప్పారు. 'ఈ రాజ్యాంగం వల్ల దేశ ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదు. దీనిని 1935వ సంవత్సరపు భారత ప్రభుత్వ చట్టం ఆధారంగా రాశారు. కాబట్టి రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చేయడానికి పోరాడే విషయంలో మనం ఏ మాత్రం సిగ్గు పడకూడదు' అని అన్నారు.

అంతా నాటకమే

2014లో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాజ్యాంగ ఉపోద్ఘాతం, రాజ్యాంగంలో లౌకికతత్వం, సోషలిస్ట్ అనే పదాల వినియోగం వివాదాస్పద అంశాలుగా మారాయి. దేశానికి నూతన రాజ్యాంగం అవసరమని ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చీఫ్ వివేక్ దేవ్‌రాయ్ అభిప్రాయం వ్యక్తం చేసి ఎక్కువ కాలం కాలేదు. అప్పుడు కూడా ప్రధాని మోడీ ఆయన వ్యాఖ్యలతో అధికారికంగా విభేదించారు. బీజేపీ నేతల నుండి, ప్రభుత్వ అధికారుల నుండి ఇలాంటి వివాదాస్పద ప్రకటనలు వస్తుంటే మరోవైపు వాటితో తమకేమీ సంబంధం లేదని బీజేపీ నుండి లేదా దాని నేతృత్వంలోని ప్రభుత్వం నుండి వివరణలు వస్తున్నాయి. అయితే ఇదంతా నాటకమేనని విమర్శకులు అంటున్నారు.

స్వేచ్ఛకు విఘాతం

దేశంలో భావ ప్రకటనా స్వేచ్ఛ ఆచూకీ కన్పించడం లేదు. ప్రధాన స్రవంతి మీడియా ఇప్పటికే ప్రభుత్వ అనుకూల కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లిపోయింది. అది సర్కారు వాణిగా మారిపోయింది. ప్రముఖ టీవీ ఛానల్స్, వార్తా పత్రికలు ప్రభుత్వ బాకాలుగా తయారయ్యాయి. స్వతంత్ర గళాల పరిధి తక్కువగా ఉండడంతో అవి తమ అభిప్రాయాలను పూర్తి స్థాయిలో వినిపించ లేకపోతున్నాయి. ఇక దేశంలో మత స్వేచ్ఛకు కూడా విఘాతం కలుగుతోంది. అనేక అంతర్జాతీయ సూచికలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఏ మత జాతీయతావాద సంస్థ అయినా ప్రజాస్వామిక స్వేచ్ఛలను వ్యతిరేకిస్తుంది. బీజేపీ-ఆర్ఎస్ఎస్ కూటమి ఇందుకు మినహాయింపు కాదు. ఆ దిశగానే రాజ్యాంగాన్ని తిరగ రాయాలని ఆ కూటమి భావిస్తోంది. పాకిస్తాన్, శ్రీలంకలో ప్రజాస్వామ్యం ఏ విధంగా అణచివేతకు గురవుతోందో మన దేశంలో కూడా అలాగే జరుగుతోంది. మన దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందని బీజేపీ వృద్ధ నేత ఎల్కే అద్వానీ వ్యాఖ్యానించి ఎక్కువ కాలం కాలేదు. దేశంలోని ప్రజాస్వామ్య అంగాలన్నీ హిందూ జాతీయ తావాదులకు దాసోహమయ్యాయి. మైనారిటీల ప్రజాస్వామిక హక్కులకు భంగం కలిగించేందుకు, సమాజంలోని బలహీన వర్గాలపై దాడి చేసేందుకు పాలకులు తమకు పూర్తి అధికారం కట్టబెట్టారని వారు జబ్బలు చరుచుకుంటున్నారు.

బీజేపీ చేసిందేమిటి?

బీజేపీ అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు గడిచాయి. ఈ కాలంలో రాజ్యాంగంలోని ముఖ్యమైన, విలువలైన ప్రజాస్వామ్యం, సమానత్వం కోసం ఆ పార్టీ చేసిందేమిటి? ప్రజాస్వామ్య వ్యవస్థకు చెందిన మూల స్తంభాలను, ఈడీ, సీబీఐ, ఐటీ, ఈసీ వంటి రాజ్యాంగ సంస్థలను ప్రభుత్వం తన చెప్పుచేతల్లో ఉంచుకుంది. ఆ ప్రభుత్వంలో సైతం కేవలం ఒకే ఒక వ్యక్తి హవా నడుస్తోంది. న్యాయ వ్యవస్థను వివిధ స్థాయిల్లో వేర్వేరు యంత్రాంగాలు బలహీనపరుస్తున్నాయి. హక్కుల కార్యకర్త ఖయిద్ నిర్బంధమే దీనికి ఉదాహరణ. ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ గత నాలుగు సంవత్సరాలుగా విచారణకు కూడా రాలేదు.



రాజ్యాంగాన్ని రక్షించుకోవటమే కమ్యూనిస్టుల కర్తవ్యం

- సమస్యలపై పోరాటాల ద్వారానే ప్రజా మద్దతును పొందగలుగుతాం : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-ఖమ్మం

మతోన్మాద శక్తుల నుంచి రాజ్యాంగాన్ని రక్షించుకోవటమే నేడు కమ్యూనిస్టుల ప్రధాన కర్తవ్యంగా ఉండాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొమ్ము శ్రీను అధ్యక్షతన జరిగిన పాలేరు నియోజకవర్గం జనరల్ బాడీ సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. దేశంలో మతోన్మాదశక్తులు రాజ్యాంగాన్ని మార్చేందుకు, అసలు రాజ్యాంగమే లేకుండా మనువాదాన్ని అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని, దాన్ని తిప్పికొట్టడం కమ్యూనిస్టుల ప్రధాన కర్తవ్యంగా ఉండాలన్నారు. ఒకవైపు మతోన్మాద శక్తులను ఎదుర్కొంటూనే మరోవైపు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని, పోరాటాలతోనే ప్రజా మద్దతును పొందగలుగుతామని స్పష్టంచేశారు. ప్రస్తుతం జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా కార్యకర్తలు అహర్నిశలు పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశాన్ని దోచుకుంటున్న బీజేపీ.. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా పక్కదారి పట్టించేందుకు అనేక రకాలుగా మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నదని, ఆ రాజకీయాల్లో పడి దేశ ప్రజలు మోసపోవద్దన్నారు. ఇచ్చిన వాగ్దానాలు అమలు చేశాకే ఓటు అడగాలని ప్రజా ప్రతినిధులను ప్రశ్నించాలని తెలిపారు. వేసవి తీవ్రతతో నీళ్ళు లేక పంటలు ఎండిపోతున్నందున ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీల అమలులో అవకతవకలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుగ్గవీటి సరళ, జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, నండ్ర ప్రసాద్, ఊరడి సుదర్శన్ రెడ్డి, గొడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి ఎడవల్లి రమణారెడ్డి, మండల నాయకులు అంగిరేకుల నరసయ్య, వళపొంగు వీరన్న, తుళ్లూరు నాగేశ్వరరావు, దాసరి మహేందర్, బింగి రమేష్, మల్లెల సన్మతరావు, తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్స్-1 దరఖాస్తుకు నేడే ఆఖరు

- ఇప్పటి వరకు 2.7 లక్షల దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గ్రూప్-1కు దరఖాస్తు చేసే గడువు గురువారం సాయంత్రం ఐదుగంటలతో ముగియనుంది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) కార్యదర్శి నవీన్ నికోలస్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటి వరకు గ్రూప్-1కు 2.7 లక్షల దరఖాస్తులొచ్చాయని తెలిపారు. 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి గతనెల 19న గ్రూప్-1 నోటిఫికేషన్‌ను టీఎస్‌పీఎస్సీ జారీ చేసిన విషయం తెలిసిందే. 503 గ్రూప్-1 పోస్టుల భర్తీకి 2022, ఏప్రిల్ 26న ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేసింది. అయితే పాత నోటిఫికేషన్‌లో దరఖాస్తు చేసిన అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిందేననీ, అయితే ఫీజు మాత్రం మినహాయింపునిస్తున్నట్టు టీఎస్‌పీఎస్సీ స్పష్టం చేసింది. గ్రూప్-1 ప్రిలిమినరీ రాతపరీక్షను జూన్ తొమ్మిదిన, మెయిన్స్ రాతపరీక్షను అక్టోబర్ 21న నిర్వహించనుంది.



బీఆర్ఎస్ హయాంలో పది రెట్ల అప్పుల భారం

- కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం
- రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్‌తో బీడు భూములు సస్యశ్యామలం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అప్పుల భారాన్ని 10రెట్లు పెంచిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కోదాడ మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామంలో రూ.47.54 కోట్లతో ఏర్పాటు చేయనున్న లిఫ్ట్ ఇరిగేషన్ పథకం, రూ.5.30 కోట్లతో ఉత్తమ్ పద్మావతి శాంతినగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పునరుద్ధరణ కార్యక్రమాలకు మంత్రులు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా శాంతినగర్, రెడ్లకుంట్ల గ్రామాల్లో పదివేల ఎకరాల వరకు పంటలు సాగు చేసే అవకాశం ఉందని తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తుందన్నారు. ఆయకట్టు చివరి భూములకు సాగు నీరందించడమే తమ లక్ష్యమన్నారు. ప్రతి శాసనసభ నియోజకవర్గంలో 3,500 మంది నిరుపేదలకు గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు అందివ్వనున్నట్టు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం మార్చి ఒకటో తేదీ నుంచి తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తున్నామన్నారు. కోదాడలో పట్టణంలో రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు, నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, పాండు రంగారావు, యెర్నేని బాబు, రామారావు, పార సీతయ్య సాధినేని అప్పారావు, గంగావరపు లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లు లేని నిరుపేదలకు న్యాయం చేయాలి

- అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్
- భూ సాధన కమిటీ ఆధ్వర్యంలో పేదలు నిర్మించుకున్న ఇండ్లకు గృహ ప్రవేశం

నవతెలంగాణ-భిక్కనూర్

ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వెంకట్ తెలిపారు. బుధవారం కామారెడ్డి జిల్లా భిక్కనూర్ మండలం జంగంపల్లి గ్రామంలో భూ సాధన కమిటీ ఆధ్వర్యంలో పేదలు ఇండ్లు నిర్మించుకున్న 'మల్లు స్వరాజ్యం కాలనీ'లో నూతన ఇండ్లకు గృహప్రవేశం చేశారు. అనంతరం సభ జరుగుతున్న స్టేజిపైనే నుంచే రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు వెంకట్ ఫోన్‌చేసి మల్లు స్వరాజ్యం కాలనీలో నివసిస్తున్న వారికి ఇల్లు కట్టుకోవడానికి రూ.5లక్షలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో వెంకట్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన రూ.5లక్షలను జంగంపల్లి గ్రామస్తులైన మల్లు స్వరాజ్యం కాలనీలో నివసిస్తున్న వారికి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ హయాంలో కొనుగోలు చేసిన భూమిని 2008లో ఎర్రజెండా పోరాట ఫలితంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్ల పట్టాలిచ్చి స్థలాలు చూపించిందన్నారు. వాటిలో రెండు సంవత్సరాలుగా జంగంపల్లి ప్రజలు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎర్రజెండా



నీడన ఇండ్లను నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. భూ పోరాటాలకు ఎల్లవేళలా వ్యకాస ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.

రైతుబంధు పథకంలా కూలీబంధు పథకాన్నీ ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు మాట్లాడుతూ.. పట్టాలు ఉండి ప్రభుత్వం చూయించిన స్థలాల్లోనే నివాసం ఉంటున్న వారి జోలికి రావద్దని హైకోర్టు ఆర్డర్ ఉందన్నారు. పేద ప్రజల జోలికి వస్తే ఎర్రజెండా ఊరుకోదని స్పష్టంచేశారు. ఇప్పటికే రాష్ట్రంలో అనేక గ్రామాల్లో ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలను రాష్ట్ర ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురిచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పద్మ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్‌గౌడ్, సీఐటీయూ జిల్లా నాయకులు సురేష్ గొండ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నర్సింలు, నాయకులు పేరం నరసభ, నారాయణ, రుద్ర బోయిన నర్సింలు, ప్రవీణ్, దేవరాజ్, జయ పాల్గొన్నారు.



కేవీఆర్ డంపింగ్ యార్డు ఎన్నికల్లో సీఐటీయూ విజయం

- కార్మికులకు అభినందనలు : సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

కేవీఆర్ డంపింగ్ యార్డు ఎన్నికల్లో సీఐటీయూ ఘన విజయం సాధించింది. సీఐటీయూ 167 ఓట్ల మెజార్టీతో గెలుపొందింది. బుధవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని జవహర్‌నగర్ కేవీఆర్ డంపింగ్ యార్డ్ కంపెనీలో ఎన్నికలు నిర్వహించారు. మొత్తం 269 ఓట్లకుగాను సీఐటీయూకు 218, బీఆర్‌టీయూకు 51 ఓట్లు వచ్చాయి. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. ఈ విజయం కార్మికులదని, కార్మికులందరికీ అభినందనలు తెలియజేశారు. కార్మికుల ఐక్యమత్యాన్ని చూపించిందని, రాబోయే కాలంలో కూడా కార్మికుల సంక్షేమం, హక్కుల కోసం అందరినీ ఐక్యం చేస్తూ, సీఐటీయూ పోరాటం చేస్తుందని చెప్పారు. యూనియన్ గౌరవాధ్యక్షులు డిజి.నర్సింహారావు మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల కోసం సీఐటీయూ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి జె.చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమం, కార్మికుల హక్కుల కోసం యాజమాన్యంతో రాజీలేని పోరాటం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్, వీఆర్ యూనియన్ కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, రత్నం, సుభాన్, రామకృష్ణ, హరినాథ్, సురేష్, సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎ.అశోక్, ఉపాధ్యక్షులు పి.గణేష్, లింగస్వామి, జి.శ్రీనివాసులు, అప్రాక్ యూనియన్ కార్యదర్శి బీవీ సత్యనారాయణ పాల్గొన్నారు.

రెచ్చిపోతున్న సైబర్ మోసగాళ్లు

- మూడ్రోజుల్లో రూ.5 కోట్లు స్వాహా
- ముగ్గురు నిందితుల అరెస్ట్

నవతెలంగాణ-సిటీబ్యూరో

వేర్వేరు కేసుల్లో మూడ్రోజుల్లో రూ.5కోట్లు మోసం చేసిన ముగ్గురు సైబర్ నిందితులను సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. సీసీఎస్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ట్రేడింగ్ పేరుతో ఓ డాక్టర్‌ను నమ్మించిన నిందితులు తాము చెప్పిన విధంగా పెట్టుబడులు పెడితే అధిక లాభాలొస్తాయని సూచించారు. ఇలా మాయమాటలతో డాక్టర్‌ను బోల్తాకొట్టించిన సైబర్ నిందితులు రూ.2.5కోట్లకుపైగా దండుకున్నారు. తీరా మోసపోయినట్టు గుర్తించిన బాధితుడు సీసీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. ఇదిలావుండగా ఓ కంపెనీ ఈ మెయిల్‌ను హ్యాక్ చేసిన సైబర్ మోసగాళ్లు రూ.22 లక్షలు దండుకున్నారు. కంపెనీ ప్రతినిధుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న సీసీఎస్ పోలీసులు లక్నోకు చెందిన ఓ నిందితున్ని అరెస్టు చేశారు. మరో ఘటనలో ఇద్దరు నిందితులు ఫెడెక్స్ కొరియర్ పేరుతో బాధితున్ని పరిచయం చేసుకున్నారు. కొరియర్‌లో నిషేధిత వస్తువులున్నాయని, నీ ఫోన్‌కు వచ్చిన ఓటీపీ చెప్పాలంటూ బెదిరించారు. ఆందోళనకు గురైన బాధితుడు ఓటీపీ చెప్పడంతో బాధితుని ఖాతాల్లో నుంచి రూ.2.5 కోట్లు దండుకున్నారు. ఈ కేసుకు సంబంధించి వెస్ట్ బెంగాల్‌కు చెందిన ఇద్దరు సైబర్ నిందితులను సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు.

మరో ఆరు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ

- రెండో జాబితాలోనూ మాజీ బీఆర్ఎస్ నేతలకు ప్రాధాన్యత
- మొత్తం 72 మందితో రెండో జాబితా విడుదల

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణలోని మరో ఆరు లోక్‌సభ స్థానాలకు బీజేపి అభ్యర్థులను ప్రకటించింది. మహబూబ్ నగర్-డీకే అరుణ, మెదక్-రఘునందన్ రావు, ఆదిలాబాద్ -గోడెం నగేష్, మహబూబాబాద్-సీతారాం నాయక్, నల్లగొండ -సైదిరెడ్డి, పెద్దపల్లి-గోమాసె శ్రీనివాస్‌కు అవకాశం కల్పించారు. తెలంగాణలో మొత్తం 17 స్థానాలుండగా...తొలి జాబితాలో తొమ్మిది స్థానాలకు, తాజా జాబితాలో ఆరు స్థానాలకు బీజేపి అభ్యర్థులను ప్రకటించింది. కాగా ఖమ్మం, వరంగల్ స్థానాలను పెండింగ్‌లో పెట్టింది. బుధవారం ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ మొత్తం 72 మందితో కూడిన రెండో జాబితాను విడుదల చేశారు. కర్ణాటక 20, మహారాష్ట్ర 20, గుజరాత్ 7, హర్యానా 6, తెలంగాణ 6, మధ్యప్రదేశ్ 5, హిమాచల్ ప్రదేశ్ 2, ఢిల్లీ 2, ఉత్తరాఖండ్ 2, త్రిపుర 1, దాద్రానగర్ హవేలీ 1 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. లోక్‌సభలో మొత్తం 543 స్థానాలు ఉండగా... బీజేపి ఇప్పటి వరకు సొంతగా 267 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. మొదటి జాబితాలో 195, తాజా జాబితాలో 72 మంది అభ్యర్థుల పేర్లను విడుదల చేసింది.

రెండో జాబితాలో కీలక నేతలు

రెండో జాబితాలో హర్యానా మాజీ సీఎం మనోహర్ లాల్ ఖట్టర్, కర్ణాటక మాజీ సీఎం బసవరాజ్ బొమ్మై, కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, అనురాగ్ ఠాకూర్, పియూష్ గోయల్, సిట్టింగ్ ఎంపీ తేజస్వీ సూర్యలకు బీజేపీ అవకాశం కల్పించింది.

తెలంగాణ అభ్యర్థులు

1. మహబూబ్ నగర్ - డీకే అరుణ
2. మెదక్ - రఘునందన్ రావు
3. మహబూబాబాద్ (ఎస్టీ) - సీతారాం నాయక్
4. నల్లగొండ - సైదిరెడ్డి
5. ఆదిలాబాద్ -నగేష్
6. పెద్దపల్లి (ఎస్సీ) - గోమస శ్రీనివాస్

రెండో జాబితాలోనూ మాజీ బీఆర్ఎస్ నేతలకు ప్రాధాన్యత

రెండో జాబితాలోనూ మాజీ బీఆర్ఎస్ నేతలకు బీజేపి ప్రాధాన్యతనిచ్చింది. మొత్తం ఆరు స్థానాలను ప్రకటించగా... ఇందులో ముగ్గురు బీఆర్ఎస్ మాజీలే కావడం గమనార్హం. తొలి జాబితాలోనూ మొత్తం తొమ్మిది మందికి అవకాశం కల్పించగా... బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన ఐదుగురికి అవకాశం ఇచ్చింది. ఇందుల్లో సిట్టింగ్ ఎంపీలు పోతుగంటి రాములు, బీబీ పాటిల్ ఉన్నారు. అయితే సిట్టింగ్ ఎంపీగా రాములు బీజేపీలో చేరగా ఆయన కుమారుడు పోతుగంటి భరత్‌కు నాగర్‌కర్నూల్ సీటు కేటాయించింది. మొదటి జాబితాలో మాదిరిగానే... రెండో జాబితాకు రెండు రోజుల ముందు పార్టీలో చేరిన నేతలకు అవకాశం కల్పించింది. బీజేపీ పార్లమెంటరీ పార్టీ బోర్డు మీటింగ్ (సీఈసీ)కి ముందు బీఆర్ఎస్ మాజీ ఎంపీలు సీతారాం నాయక్, జి నగేశ్, మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి, కాంగ్రెస్ నేత శ్రీనివాస్ గోమాసే పార్టీలో చేరారు. వీరితో పాటు ఖమ్మం సీటు ఆశిస్తూ... బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావ్ కూడా పార్టీ కండువా కప్పుకున్నారు. అయితే జలగం వెంకట్రావ్‌కు మినహా మిగిలిన నలుగురు పేర్లను బీజేపీ రెండో జాబితాలో ప్రకటించింది. మరోవైపు గాయకుడు, రచయిత మిట్టపల్లి సురేందర్‌కు పెద్దపల్లి అభ్యర్థిగా చివరి వరకు ఆశ చూపి... జాబితాలో మాత్రం శ్రీనివాస్ గోమస్‌కు అవకాశమిచ్చింది.

మహబూబ్ నగర్ సీటు అరుణకే

ఎట్టకేలకు మహబూబ్ నగర్ స్థానాన్ని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ దక్కించుకున్నారు. తొలి నుంచి ఈ స్థానానికి అరుణ, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నేత శాంతి కుమార్‌లు పోటీ పడగా... కోర్ గ్రూప్ మీటింగ్‌లో స్వయంగా అమిత్ షా అరుణ, జితేందర్‌ల పేర్లను పక్కన పెట్టారు. అయితే మొదటి జాబితా లోనూ వీరి పేర్లు లేకపోవడంతో... ఆ సీటు తమకే దక్కుతుందని



ఇద్దరు నేతలు ధీమా వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ గడ్డ... జితేందర్ రెడ్డి అడ్డ అంటూ మాజీ ఎంపీ బలంగా తన వాయిస్ వినిపించారు. ఢిల్లీ పెద్దలను కలిసి ఆ సీటు తనకే కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అయితే... అసెంబ్లీ ఎన్నికలకు దూరంగా ఉండడం, ప్రచారంలో తన వంతు పాత్ర పోషిస్తూ వస్తోన్న డీకే అరుణకు అధిష్టానం జై కొట్టింది. మరోవైపు మెదక్ స్థానంపై కూడా భిన్న స్వరాలు వినిపించాయి. తొలి నుంచి ఈ స్థానానికి దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందర్ రావు పోటీ పడుతున్నారు. అందుకు తగ్గట్టుగానే మొదట్లో ఆయన పేరే వినిపించినా... మధ్యలో అంజిరెడ్డి పేరు తెరపైకి రావడంతో చర్చ మొదలైంది. బుధవారం ప్రకటించిన రెండో జాబితాలో రఘునందన్‌కే మెదక్ సీటు కట్టబెట్టింది.

సంపాదకీయం

ఎట్టకేలకు...



ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని స్పష్టమైన తీర్పునిచ్చిన సర్వోన్నత న్యాయస్థానం ఆ బాండ్లకు సంబంధించిన వివరాలన్నింటినీ మూడు వారాల్లో (మార్చి 6 లోగా) ఎన్నికల కమిషన్‌కు అందజేయాలని ఆదేశించిన విషయం విదితమే. దీన్ని ఎస్‌బిఐ అమలు చేయకుండా తాత్సారం చేసింది. డేటా అందుబాటులో లేదని తప్పించుకునే ప్రయత్నం చేసింది. మరో మూడు నెలలకు పైగా (జూన్ 30 వరకు) సమయం కావాలని కోరింది. అయితే ఈ అభ్యర్థనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.ఆ సమాచారాన్ని ఎన్నికల సంఘానికి మొన్న మంగళవారం సాయంత్రానికి అందజేయాల్సిందేనని ఆదేశించింది. దీంతో చేసేదేమిలేక ఎస్‌బిఐ ఆ సమాచారాన్ని గడువు ముగిసిన ఆరు రోజులకు ఎట్టకేలకు ఈసికి అందజేసింది. ఎస్‌బిఐ అందించిన సమాచారాన్ని ఈ నెల 15న వెబ్‌సైట్‌లో ప్రజలకు బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘాన్ని కూడా కోర్టు ఆదేశించింది. మొదటి నుంచి వివాదస్పదంగా మారిన ఎన్నికల బాండ్ల వ్యవహారం రాజ్యాంగ విరుద్ధం. ఈ బాండ్ల ద్వారా రాజకీయ పార్టీలు పొందినది ముమ్మాటికీ అక్రమ సొమ్ము. అయితే ఈ అక్రమాలు బయటపడకుండా చేసే ప్రయత్నంలో కేంద్రం పాత్ర ఉన్నదనే విషయం తెలియనిది కాదు. పాలకుల కనుసన్నల్లో పనిచేయకుండా ఈ సమాచారాన్ని వెనువెంటనే ఇవ్వడం ఎస్‌బిఐ చట్టబద్ధ బాధ్యత. కానీ దాన్ని విస్మరించడం ప్రజల విశ్వాసాన్ని వంచించడమే.

ఇచ్చిన మూడు వారాల గడువులోగా పూర్తి చేయడం మాని ఇంకా గడువు పెంచాలనడం న్యాయ స్థానాన్ని, దేశ ప్రజలనూ మభ్యపుచ్చడానికే. జూన్ 30కల్లా సమాచారమంతా అందచేస్తామనడం ఎన్నికలు ముగిసేవరకు ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించకుండా వుండేందుకు పన్నాగమే! ఎన్నికల బాండ్లకు సంబంధించిన సమాచారం, పత్రాలు దేశంలోని వివిధ ఎస్‌బిఐ శాఖలలో ఉన్నాయని, వీటన్నింటినీ డీకోడింగ్ చేయడం కష్టమైనపనని, కొంత సమయం అవసరమవుతుందని ఎస్‌బిఐ కోర్టుకు తెలపడం ఆశ్చర్యకరం. ఎన్నికల బాండ్ల నిర్వహణ కోసం ఎస్‌బిఐకి ఇప్పటికే ఐటీ వ్యవస్థ కూడా ఉంది. తన సకల కార్యకలాపాలనూ డిజిటలైజ్ చేసిన ఎస్‌బిఐ ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలను మూడు వారాల్లో ఇవ్వలేక పోవడం నమ్మశక్యం కాదు. బాండ్లకు సంబంధించిన సమాచారాన్ని పూర్తిగా, త్వరగా తెలుసుకోవచ్చునంటూ 2019 మార్చి 15న కేంద్ర ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌కు ఇప్పటి ఎస్‌బిఐ వైఖరి పూర్తి భిన్నమైనది. ఎన్నికల బాండ్లను తెచ్చిన ఏలినవారి ఒత్తిళ్ల కారణం గానే ఎస్‌బిఐ ఇలా వ్యవహరిస్తోందన్నది జనవాక్యం. తమ రాజకీయ ప్రయోజనాల కోసం అధికార పార్టీ బ్యాంకులను ఉపయోగించుకోవడం గర్హనీయం.

ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించడంలో విఫలమైన భారతీయ స్టేట్ బ్యాంకు (ఎస్‌బిఐ)పై అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్ (ఎడిఆర్), కామన్‌కాజ్ సంస్థలు కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశాయి. గడువు పొడిగించాలంటూ ఎస్‌బిఐ సమర్పించిన దరఖాస్తు దురుద్దేశ పూరితంగా ఉన్నదని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు విఘా తం కలిగించేందుకు ఆ బ్యాంక్ ప్రయత్నిస్తోందన్న ఎడిఆర్ వాదన సబబైనదే! రాజకీయ పార్టీలకు ఎవరు విరాళాలు అందజేశారు, ఎంత మొత్తంలో ఇచ్చారు అనే సమాచారాన్ని తెలుసుకునే ప్రాథమిక హక్కు రాజ్యాంగంలోని 19 (1) (ఎ) ప్రకారం ప్రజలకుంది. 2017-18 నుండి 2022-23 వరకు రూ.12,008 కోట్ల విలువ కలిగిన ఎన్నికల బాండ్లను విక్రయించగా వీటిలో బీజేపీకి రూ.6,564 కోట్లు (సుమారు 55శాతం) అందాయి.


రాజ్యాంగ విరుద్ధమైన ఎన్నికల బాండ్ల ద్వారా రాజకీయ పార్టీలు పొందిన సొమ్మును స్తంభింపజేయాలని మాజీ ఐఏఎస్ అధికారి ఇఎఎస్ శర్మ ఎన్నికల కమిషన్‌ను కోరడం సముచితమైనది. బాధ్యతగల పౌర సమాజం ఈ రీతి లోనే స్పందించాలి. ఎన్నికల బాండ్లను తొలినుంచీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సీపీఐ(ఎం) ఒక్క రూపాయి కూడా తీసు కోలేదు సరికదా వాటిని నిర్వహించడానికి చట్టరీత్యా అవసరమైన బ్యాంకు అకౌంట్ సైతం తెరవలేదు. సుప్రీంకోర్టులో బాండ్లకు వ్యతిరేకంగా కేసు దాఖలు చేసింది కూడా! అన్ని వైపులనుంచి ఒత్తిడి రావడంతో ఎస్‌బిఐ ఎట్టకేలకు వివరాలు సమర్పించింది.

రాజ్యాంగ విరుద్ధమైన ఎన్నికల బాండ్ల ద్వారా రాజకీయ పార్టీలు పొందిన సొమ్మును స్తంభింపజేయాలని మాజీ ఐఏఎస్ అధికారి ఇఎఎస్ శర్మ ఎన్నికల కమిషన్‌ను కోరడం సముచితమైనది. బాధ్యతగల పౌర సమాజం ఈ రీతిలోనే స్పందించాలి. ఎన్నికల బాండ్లను తొలినుంచీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సీపీఐ(ఎం) ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు సరికదా వాటిని నిర్వహించడానికి చట్టరీత్యా అవసరమైన బ్యాంకు అకౌంట్ సైతం తెరవలేదు.

అయితే ఈ వివరాలు వెబ్‌సైట్‌లో పెడితే అసలు భాగోతం బయటపడుతుంది. కానీ దానికి సాంకేతిక పరమైన చిక్కులున్నాయనేది ఈసి వాదన. ఎస్‌బిఐ అందజేసిన వివరాలు 'ముడి' ఫార్మట్‌లో ఉన్నదని, దాన్ని రెండు,మూడు రోజుల్లో అప్‌లోడ్ చేయడం సాధ్యం కాదని ఈసి చెబుతోంది. ఏది ఏమైనా ఎస్‌బిఐకి సమయం ఇవ్వకుండా సుప్రీంకోర్టు పట్టుదలతో వివరాలు అందజేసేలా చేసిన ప్రయత్నం ఆహ్వానించదగినది.

ఇప్పటికైనా దామాషా ప్రాతినిధ్య ఎన్నికలు, రాజకీయ పార్టీలకు ప్రభుత్వమే నిధులు సమకూర్చడం, పారదర్శకత పెంపు వంటి ఎన్నికల సంస్కరణల కోసం ప్రజాఉద్యమం సాగాలి. తద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతమవ్వాలి. లేకపోతే జమిలి ఎన్నికలు, ఆ తరువాత అధ్యక్ష తరహా పాలన వంటి వినాశకర విధానాలను పరివార్ శక్తులు ముందుకు తెస్తూనే ఉంటాయి.

ఎవరి ప్రయోజనాల కోసం ఈ కాళేశ్వరం?





దొంతిరెడ్డి నరసింహారెడ్డి
9010205742

గోదావరి నదీజలాలను మెరుగైన సమర్థవంతమైన వినియోగానికి దారితీసే ప్రభుత్వ విధానం ఇప్పటివరకు రాలేదు. ప్రాథమిక, అనిశ్చిత సాంకేతిక సమాచారం ఆధారంగా కోట్ల రూపాయల పెట్టుబడులు ఉంటాయి గనుక ప్రభుత్వ విధానం అవసరం. మూడు నాలుగు రకాల ప్రత్యామ్నాయ వ్యూహాలుండే విధంగా ప్రాజెక్టుల రూపకల్పన జరగాలి. సాంకేతిక, ఆర్థిక, పర్యావరణ కోణాలతో ముడిపడిన అధ్యయన ఫలితాలతో కూడిన ప్రాజెక్టు రిపోర్టులతో మొదలు కాకుండా రాజకీయ నాయకులు, వారికి అనుకూలంగా వ్యవహరించే ఇరిగేషన్ ఇంజినీర్ల సంకుచిత ఆలోచనలు పునాదులుగా సాగునీటి ప్రాజెక్టులు కట్టడంతో కోట్ల రూపాయల పెట్టుబడులు మృగ్యమవుతున్నాయి. తొందరపాటు నిర్ణయాల వల్ల విపరీత ఆర్థిక, పర్యావరణ నష్టం వస్తున్నది. అప్పుల భారం మిగులుతున్నది. కాళేశ్వరం ప్రాజెక్టు ఈ తరహా వ్యవహారాల నుంచి ఉట్టిపడినదే. ఆర్థిక ఒత్తిళ్లు, నీటిపారుదల అభివృద్ధికి మూలధన వ్యయాలు పెరగడం, కాలువల వ్యవస్థ గురించి ఆలోచించకపోవడం, నీటిపారుదల నిర్మాణాల నిర్వహణ లేకపోవడం, పర్యవసానంగా నీరందకపోవడం వంటి కారణాల వల్ల నీటిపారుదల ప్రాజెక్టుల స్థిరత్వం ప్రశ్నార్థకమతున్నది.

తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు పరిపాలనా ఆమోదం ఇవ్వలేదని కాగ్ తేల్చింది. ప్రాజెక్ట్ మొత్తం బదులుగా విడిగా 73 పరిపాలనా అనుమతులు రూ.1,10,248.48 కోట్ల వ్యయానికి జారీ చేసింది. ఇట్లా ఎందుకు చేయవలసి వచ్చింది?ప్రాజెక్ట్ నిధుల గురించి ప్రభుత్వంలో ఒక ఉత్తర్వు లేదు, రిపోర్ట్ లేదు. మరి ప్రాజెక్టు సంబంధించిన కూడికలు, తీసివేతలు ఎక్కడ జరిగాయి, ప్రభుత్వంలో కాకుండా ప్రాజెక్టులు కట్టాలని ముందు నిర్ణయించి తరువాత ప్రాజెక్టులు అనుమతులు తీసుకునే ఆనవాయితీ వేళ్లూనుకునిపోయింది. భారీ ప్రాజెక్టుల వల్ల భౌగోళికంగా, ఆర్థికంగా, పర్యావరణానికి, సమాజంలో మార్పులుంటాయి గనుక అనేక అనుమతుల ప్రక్రియలు ఏర్పాటు చేశారు.అయితే, రాజకీయ నాయకులు ఏ అనుమతి తీసుకోకుండా స్వార్థ రాజకీయ లక్ష్యం కోసం, ముందు నిర్మాణాలు మొదలు పెట్టి ఆనక అనుమతులు తీసుకుంటున్నారు. కోర్టుకు పోతే ఫలితాలు రావడం లేదు. 'ప్రాజెక్టులు ముందు, అనుమతులు తరువాత' ఒక సూత్రంగా పెట్టుకుని గత తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టింది. పర్యవసానంగా కోట్ల రూపాయల పెట్టుబడి నీటిపాలైంది. రాజ్యాంగంలో నీరు రాష్ట్రాలకు సంబంధించిన అంశం కాబట్టి రాష్ట్రాధినేతలు తమ సొంత పద్ధతిన పోతున్నారు. కేంద్రం పారదర్శకంగా వ్యవహరించడం లేదు. మొత్తానికి పార్టీలకతీతంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాధినేతల మధ్య వర్గ ప్రయోజనాల సారూప్యం ఉన్నది. రాజ్యాంగ ప్రక్రియలు తుంగలో తొక్కడం, ప్రజా ప్రయోజనాలకు మసి పూయడం, స్వార్థపర లక్ష్యాలకు బహుళార్థసాధక లేపనం పూసి ఒక స్వప్నంగా మార్చి, ప్రజాధనం దండుకోవడం.

బాహ్య చర్చ అంతా నీటి లభ్యత (ఎక్కడ, ఎంత) చుట్టూ ఉంటున్నది. నల్లాలలో నీళ్లు ఎన్ని పారుతున్నాయో ఇదమిత్తంగా చెప్పలేని రాజకీయ, అధికార, న్యాయవ్యవస్థ నదులలో ప్రవహించే నీటికి 'కచ్చితమైన' లెక్కలు ఇవ్వడం ఆశ్చర్యం కలిగిస్తుంది. విస్తృత చర్చ జరగడం లేదు. నీటి లభ్యత గురించిన అంకెలున్నా, తమ లక్ష్యాన్ని బట్టి వాటిని మారుస్తున్నారు. అధికార ప్రతిపక్ష పార్టీలు ఒక రకంగా మాట్లాడితే, ఇంజినీర్లు తమ రాజకీయ సానుభూతి ప్రకారం మాట్లాడుతున్నారు. ప్రభుత్వ అధికార్లు అయితే సమాచారం ఇవ్వడానికే ఇష్టపడరు. ఇస్తే కాంట్రాక్టరుకు నష్టం అని భావిస్తారు. ప్రామాణికంగా సెంట్రల్ వాటర్ కమిషన్ లెక్కలు వాడకుండా అవసరమైన మేరకు అంకెలు మారుస్తూ, వాదనలు చేస్తున్నారు. సెంట్రల్ వాటర్ కమిషన్ కూడా నీటి ప్రవాహ లెక్కలను సమీక్ష చేస్తున్న దాఖలాలు లేవు. కేంద్రం ఇస్తున్న నదులలో నీటి లభ్యత లెక్కలలో విశ్వసనీయత ఎంత?

వర్షం పడితేనే నదిలో నీళ్ళు వస్తాయి. వర్షం ప్రకృతి పరిస్థితులను బట్టి పడతాయి. నది పరివాహక ప్రాంతం విస్తృతంగా ఉంటుంది కనుక ఎక్కడ, ఎంత పడుతుంది అనేది ఎప్పుడైనా అంచనాలు మాత్రమే. పడిన వర్షం పిల్ల కాలువల నుంచి వాగుల ద్వార నదికి చేరతాయి. ఈ పిల్ల కాలువలు, వాగు నీటిని లెక్కగట్టే యంత్రాంగం లేదు. నదిలో అక్కడక్కడ పెట్టిన సెన్సార్లను బట్టి CWC నీటి ప్రవాహం అంచనా వేస్తారు. ఒక సంవత్సరం తీసుకుంటే అంచనా పరిపూర్ణం కాదు అని భావించి దాదాపు వందేండ్లు లెక్క అని చెబుతారు. వంద సంవత్సరాల క్రితం నది ప్రవాహాన్ని ఎవరు లెక్కగట్టారు? అప్పటికి నది ప్రవాహం పరిమాణం చెప్పడానికి పరికరాలు ఉన్నాయా? ఇటువంటి అనుమానాలకు సరైన సమాధానం రాదు. ఈ 100 సంవత్సరాల లెక్కలు కూడా 75 శాతం విశ్వసనీయతతో తీసుకుంటారు. అంటే వంద లీటర్లు అని లెక్క వస్తే, దానిలో 75 శాతం మాత్రమే నది ప్రవాహంగా ప్రామాణికం చేస్తారు. అంటే 25 శాతం error కింద పరిగణించి తీసివేస్తారు. ఇంత మొత్తంలో errorని శాస్త్రీయంగా ఆమోదించవచ్చా?

నీటిపారుదలని బహుళ-రంగాల అభివృద్ధితో అనుసంధానించకుండా విడిగా చూడలేము. వాతావరణ మార్పుల నేపథ్యంలో, పుడమి వేడి పెరుగుతున్న తరుణంలో నీటి కొరత పెరుగుతున్న ఆందోళన అర్థవంతమైన ప్రభుత్వ పెట్టుబడులకు దారి తీస్తే బాగుండేది. కాని, రాజకీయ నాయకుల స్వార్థంతో ప్రజలతో సంప్రదింపులు జరిపి తీసుకోవాల్సిన నిర్ణయాలు ఒక గదిలో కొందరు తీసుకున్నారు. కాళేశ్వరంలో జరిగింది అదే. CAG నివేదిక ప్రకారం కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం రూ.1,47,427.41 కోట్లు దాటే అవకాశం ఉంది. అప్పట్లో CWCకి ఇచ్చిన అంచనా రూ.81,911.01 కోట్లు. ఇంకా పని పూర్తి కాలేదు. లక్షన్నర కోట్ల పైన పెట్టుబడి విస్తృత సంప్రదింపులు లేకుండా చేయడం ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య. దానిని ఫలితంగానే దు:ఖం, నష్టం, అవినీతి, గుదిబండలు ప్రజలకు మిగిలాయి. రైతులకు, వ్యవసాయానికి తీరని నష్టం తెలంగాణాలో జరిగింది.

నీటి స్వావలంబన కోసం తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున లేచింది. తెలంగాణా వచ్చింది. పదేండ్ల తరువాత వేల కోట్ల రూపాయల పెట్టుబడి తరువాత నీటి వనరుల స్వావలంబన కలగానే మిగిలింది. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో వివిధ ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వాల ప్రాధాన్యతలలో నీటిపారుదల లేదు అంటూ, నీటిపారుదల రంగంలో "అస్థిర" ప్రణాళికల గురించి ఏరులుగా పారించిన విమర్శలు ఇప్పుడు కొత్త రూపం తీసుకున్నాయి.అప్పుడు చేసిన తప్పులను సరిదిద్ది సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి ఒక పారదర్శక నిర్ణయ వ్యవస్థ నిర్మాణం చేయకుండా అంతకంటే ఘోరంగా ప్రాజెక్ట్‌ను చేపట్టిన ఉదాహరణ కాళేశ్వరం ప్రాజెక్ట్. నీళ్లకోసం రాజ్యం వచ్చింది. పాలకులను ప్రజలు మార్చారు. నీళ్ల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది అనే కంటే దిగజారింది అని చెప్పవచ్చు.

నీటి స్వావలంబన కోసం తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తు లేచింది. తెలంగాణా వచ్చింది. పదేండ్ల తరువాత వేల కోట్ల రూపాయల పెట్టుబడి తరువాత నీటి వనరుల స్వావలంబన కలగానే మిగిలింది. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో వివిధ ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వాల ప్రాధాన్యతలలో నీటిపారుదల లేదు అంటూ, నీటిపారుదల రంగంలో "అస్థిర" ప్రణాళికల గురించి ఏరులుగా పారించిన విమర్శలు ఇప్పుడు కొత్త రూపం తీసుకున్నాయి. అప్పుడు చేసిన తప్పులను సరిదిద్ది సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి ఒక పారదర్శక నిర్ణయ వ్యవస్థ నిర్మాణం చేయకుండా అంతకంటే ఘోరంగా ప్రాజెక్ట్‌ను చేపట్టిన ఉదాహరణ కాళేశ్వరం ప్రాజెక్ట్. నీళ్లకోసం రాజ్యం వచ్చింది. పాలకులను ప్రజలు మార్చారు. నీళ్ల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది అనే కంటే దిగజారింది అని చెప్పవచ్చు.

పూర్వపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో దాదాపు నీటిపారుదల ప్రాజెక్టులు వాటి ప్రణాళికలు, అందులో లోటుపాట్లు లోతుగా అధ్యయనం చేయలేదు. ప్రాజెక్టుల వలన కలిగే నిర్వాసిత సమస్యతో సహా పర్యావరణ, సామాజిక, భౌగోళిక, సాంకేతిక సమస్యలను పరిష్కరించడానికి సరైన సమాచారం సేకరించకుండా, ప్రభావిత అంశాల మీద అధ్యయనం లేకుండా చేపట్టడం ఘోర తప్పిదం. అందుకే అంచనాలు తప్పి, దుష్ఫలితాలు మిగులుతున్నాయి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత తొమ్మిదేండ్లలో రిడిజైనింగ్, పునరుద్ధరణ, సంస్కరణలు, అద్భుతాలు అంటూ మొదలు పెట్టిన సాగునీటి ప్రాజెక్టులలో అధ్యయనం, లోతైన పరిశీలన, పారదర్శకత, జవాబుదారీతనం లేవు. గోదావరి ప్రాజెక్ట్‌కి నివేదికలు తయారు ఒక తంతుగా మారాయి అనడానికి ప్రధాన నిదర్శనం వాటి నిర్మాణ సమయంలో తరచూ చేసిన మార్పులు. 2016-17 బడ్జెట్‌లో నీటిపారుదల కోసం రూ.25వేల కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రభుత్వం ధైర్యంగా ప్రకటించినప్పటికీ, అప్పటి బడ్జెట్లో దాదాపు 25 శాతం ఉన్న ఈ ముఖ్యమైన అంశంపై రాష్ట్ర శాసనసభ ఒక్కనిమిషం కూడా చర్చించలేదు. ఆ తరువాత కాలంలో కూడా శాసనసభ బంగారు తెలంగాణకు నాందిగా చూపెట్టిన ప్రాజెక్ట్ గురించి చర్చించకపోవడం, ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయకపోవడం వలన ప్రస్తుత దుస్థితి దాపురించింది.

అప్పటికే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుపై అయిన రూ.9వేల కోట్ల వ్యయం నిర్లక్ష్యం చేశారు. భారీపెట్టుబడులు ప్రజాధనంతో పెడుతున్నప్పుడు అటువంటి మౌలికసదుపాయాల సమగ్రత, సుస్థిరత, భవితవ్యానికి సంబంధించి సంపూర్ణ చర్చ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. అప్పటి ముఖ్యమంత్రి ప్రాజెక్టుల మీద ఇచ్చిన ప్రజెంటేషన్ అనేక విషయాలు ప్రస్తావించలేదు. విద్యుత్ అవసరాలు, నిర్వహణ వ్యయం, పంటల విధానం మొదలైనవాటి గురించి ఆలోచించలేదు. ఆ ప్రెజెంటేషన్ కేవలం డిజైన్, కొన్ని సాంకేతిక అంశాలపై మాత్రమే కేంద్రీకతమైంది.ప్రజల భాగస్వామ్యంతో కూడిన సంపూర్ణ ప్రణాళిక రచనకు ప్రజాస్వామిక ప్రభుత్వం సిద్ధంగా లేకపోవడం అనేకులు ఆనాడే ఎత్తిచూపారు.

నీటిపారుదల ప్రాజెక్టులలో రైతుల భాగస్వామ్యం అత్యంత ఆవశ్యకం. ప్రణాళికా దశనుండి అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు, అందుబాటులోకి వచ్చే నీరు, విద్యుత్ ఉపయోగం సమర్థంగా ఉండడానికి తగిన పంటల విధానం ఉద్భవించడానికి రైతులతో సంప్రదింపులు చేసి ఉండాల్సింది. అది చేయలేదు. ప్రాజెక్టులు కొంత మేర పూర్తి కాగానే ఒకసారి వరి వేసుకోమని, ఇంకొకసారి వద్దని కేసీఆర్ పరస్పర విరుద్ధ పిలుపు ఇవ్వడంతో రైతులలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ప్రాజెక్టుల ద్వారా వచ్చే నీటి వినియోగం గురించి సమగ్ర ప్రణాళికలు తయారుచేయలేదు. రైతులకు అసంపూర్ణ సమాచారం, అసందర్భంగా ఇచ్చి మోసం చేసింది. ముఖ్యమంత్రి పిలుపు మేరకు భారి ఎత్తున వరి వేసిన రైతులకు నిరాశే మిగిలింది.

ఇప్పటికైనా, ప్రస్తుత తెలంగాణా ప్రభుత్వం రైతులు, గుర్తించిన ఇతర ప్రాజెక్టు లబ్ధిదారులతో సమావేశాలు ఏర్పాటు చేసి, పారదర్శకంగా పరిస్థితి వివరించి, ఉన్న నీటిపారుదల వ్యవస్థను గరిష్టంగా ఉపయోగించే లక్ష్యంతో బహుళ-రంగాల అభివఅద్ధి విధాన ప్రణాళికను తయారు చేయాలి. విస్తృతమైన సంప్రదింపులు జరపాలి.కరువు, వరదల వల్ల నీటిలభ్యత తగ్గి తీవ్రమైన నీటిసంక్షోభానికి దారితీయవచ్చు. గ్లోబల్‌వార్మింగ్, వాతావరణ మార్పు వివిధ రూపాలలో వ్యక్తమవుతున్నందున, నీటిభద్రత సాధించడం అత్యవసరంగా మారింది. ఇది ఆహార భద్రతతో ముడిపడి ఉంటుంది. సమానత్వం, సామాజిక న్యాయం ఆదేశిక సూత్రాలుగా భావించే నీరు, ఆహార ఉపయోగ వ్యవస్థ చాలా కీలకంగా మారుతున్నది.జలవనరుల నిర్వహణలో అనేక సవాళ్లున్నాయి. విభిన్నమైన సంక్లిష్టమైన సమస్యలున్నాయి. మానవ వనరుల కొరత ఉన్నది. నిర్వహణ ఖర్చుల భారం ఉండనున్నది. చేపడుతున్న అభివృద్ధి వల్ల జల వనరులు మాయమవ్వడం, కలుషితం అవ్వడం చూస్తున్నాము. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకునేందుకు ఒక విధానం లేకపోవడంతో ఇష్టానుసారం ప్రభుత్వం చర్యలుంటున్నాయి.

రాజకీయ, పర్యావరణ, ఆర్థిక, సామాజిక, సాంకేతిక అంశాలను మిళితంచేసే నీటి(నదులు, వాగులు, చెరువులు, ప్రాజెక్టులు) నిర్వహణ వ్యవస్థ నిర్మాణానికి వినూత్న ఆలోచనలను ప్రేరేపించే సుపరిపాలన పద్ధతులు అవలంబించాలి. ప్రస్తుతం ఉపయోగిస్తున్న నీటివనరుల సంభావ్య అంచనాలు చాల పాతవి. భూవినియోగం, భూవిస్తీర్ణం, భూవినియోగ విధానంలో గణనీయమైన మార్పులు వచ్చాయి. నీటి కొరత పెరుగుతున్నదని అధ్యయనాలు చెబుతున్నాయి. క్లైమేట్ చేంజ్ ప్రభావాన్ని తట్టుకునే నీటి వనరులను పెంపొందించాలి.ప్రస్తుత నీటివిధానాలను మూల్యాంకనం చేయాలి.

బరువు తగ్గనున్న బడి పుస్తకాలు



బడులకు వెళ్తున్న విద్యార్థుల స్కూల్ బ్యాగులు చూస్తుంటే తల్లిదండ్రులుగా మనకు చాలా బాధేస్తుంది. ప్రతిరోజు ఇన్ని పుస్తకాలు మోసుకుంటూ బడికి వెళ్లాలా, ఇవన్నీ ప్రతిరోజు వాడుతారా, కొన్ని పుస్తకాలు తగ్గించుకోండి అని తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాలను, విద్యార్థులను కోరుతున్న సందర్భాలను మనం చూస్తుంటాం.బ్యాగులో పాఠ్యపుస్తకాలతో పాటు నోటు పుస్తకాలు పెట్టుకొని ప్రతి విద్యార్థి ఉదయం బడికి వెళ్తారు. ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులతో పోల్చుకుంటే ప్రయివేటు బడులకి వెళ్లే విద్యార్థుల స్కూల్ బ్యాగుల బరువు ఎక్కువగా ఉంటుంది. బరువు గల పుస్తకాలను మోస్తూ విద్యార్థులు రెండు, మూడంతస్తులు ప్రతిరోజు ఎక్కాల్సి వస్తుంది. అధిక బరువు గల పుస్తకాలను మోస్తూ విద్యార్థులు శారీరక , మానసిక ఇబ్బందులకు గురవుతున్నారు. అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటు న్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్‌లతో కూడిన స్కూల్ బ్యాగ్ గరిష్ట బరువు 1,2 తరగతులకు 1.5 కిలోలకు మించ కూడదు. 3 నుండి 5 తరగతులకు 2-3 కిలోలు, 6, 7 తరగతులకు 4 కిలోలు, 8, 9 తరగతులకు 4.50 కిలోలు, పదో తరగతి విద్యార్థులకు 5 కిలోలు మాత్రమే ఉండాలి. కాని ప్రాథమిక స్థాయిలో 7 కిలోల నుంచి 15 కిలోల వరకు, హైస్కూల్ స్థాయిలో 19 కిలోల వరకు బరువున్న బ్యాగులను బడి పిల్లలు ప్రతిరోజు బడికి మోసుకెళ్తున్నారని సమాచారం. పుస్తకాల బరువు పెరగడంపై తల్లిదండ్రులు, డాక్టర్లు, ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు, మేధావి వర్గాలు ఆందోళన వ్యక్తం చేశాయి. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన పభుత్వం పుస్తకాల బరువును తగ్గించే చర్యలు చేపట్టింది. లోపలి పేజీలకి 70 జిఎస్ఎం కాగితం, కవర్ పేజీలకి 200 జిఎస్ఎం మందం ఉండే కాగితం వాడి పాఠ్యపుస్తకాలు ప్రింట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల రాబోయే విద్యా సంవత్సరంలో పుస్తకాల బరువు తగ్గనుంది.

రాష్ట్రంలో ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు 58,98,686 మంది విద్యార్థులు చదువు తున్నారు. సర్కారు బడుల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందిస్తుంది, ప్రయివేటు బడుల్లో చదివేవారు మాత్రం మార్కెట్లో పాఠ్య పుస్తకాలు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. రాష్ట్రంలో ఒకటి నుంచి 5వ తరగతి వరకు ప్రభుత్వ బడుల్లో ప్రభుత్వం నిర్దేశించిన పాఠ్యపుస్తకాలే వాడాలి, ప్రయివేటు బడుల్లో ప్రభుత్వం రూపొందించిన పాఠ్యపుస్తకాలు కాకుండా ప్రయివేటుగా రూపొందించిన పాఠ్యపుస్తకాలు వాడుతున్నారు.ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో పనిచేసే ప్రభుత్వ, ప్రయివేటు బడుల్లో ప్రభుత్వం ఇచ్చిన సిలబస్‌ని తప్పనిసరిగా చదవాల్సి ఉంటుంది. ప్రభుత్వ పాఠ్యపుస్తకాలే వాడాల్సి ఉంటుంది. రాబోయే విద్యా సంవత్సరం 1.90 కోట్ల పాఠ్య పుస్త కాలు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయ నుందని అంచనా. పాఠ్య పుస్తకాల బరువు పెరగడా నికి ప్రధాన కారణం పుస్తకాలు తయారీలో మందం కాగితం వాడడమే.లోపలి పేజీల్లో 90 జిఎస్ఎం (గ్రామ్ ఫర్ స్క్వేర్ మీటర్), కవర్ పేజీలకు 220 జిఎస్ఎం కాగితాన్ని ఇప్పటి వరకు వాడుతు న్నారు. ఇలా కాగితం అందం పెంచడం వల్ల సుమారుగా ఒక్కొక్క తరగతికి ఒక కిలోగ్రామ్ వరకు బరువు పెరిగింది. పైగా ప్రభుత్వానికి రూ.50 కోట్ల అదనపు భారం.

ప్రస్తుతం ఒకటో తరగతి విద్యార్థి పాఠ్య పుస్తకాలు బరువు 1.991 కి.గ్రా ,5 వ తరగతి పార్టీ పుస్తకాల బరువు 2.253 కి.గ్రా,10 వ తరగతి 5.373 కి.గ్రాలుండగా, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల వచ్చే విద్యా సంవత్సరంలో నూతన పాఠ్యపుస్తకాల బరువు ఒకటవ తర గతికి 1.408 కి.గ్రా, ఐదో తరగతి కి 1.759 కి.గ్రా, పదవ తరగతి కి 4.19 కి.గ్రా లుగా ఉండనున్నాయి.ప్రభుత్వ నిర్ణయం వల్ల విద్యా ర్థులకు పుస్తకాల బరువు 25శాతం నుంచి 30శాతానికి తగ్గనుంది. 3వేల మెట్రిక్ టన్నుల పేపర్ వినియోగం కూడా ఆదా అవనుంది. గతేడాది11వేల మెట్రిక్ టన్నుల పేపర్ వాడగా, ఈసారి 8వేల మెట్రిక్ టన్నులు మాత్రమే వాడనున్నారు. తక్కువ పేపర్ వాడడం వల్ల పర్యావరణానికి కూడా మేలు. ప్రభుత్వం ఇంకా ప్రతిరోజు అన్ని పాఠ్యపుస్తకాలు కాకుండా రోజువారిగా కొన్ని పాఠ్య పుస్తకాలు ఉండేలా ప్రణాళికలు రూపొందించి అమలుచేయాలి. ప్రాథమిక స్థాయిలో ప్రభుత్వ బడుల్లో మాదిరిగా ప్రయివేటు బడుల్లో కూడా ప్రభుత్వం నిర్దేశించిన పాఠ్యపుస్తకాలే ఉపయోగించేలా చర్యలు తీసుకుంటే ప్రయివేటు బడుల్లో చదివే విద్యార్థుల స్కూల్ బ్యాగుల బరువు మరింత తగ్గే అవకాశం ఉంటుంది.

- పాకాల శంకర్ గౌడ్,
9848377734.

దేశానికి ప్రత్యామ్నాయ విద్య ఎందుకు?



ఆర్ఎల్ మూర్తి
8247672658

నూతన జాతీయ విద్యా విధానం భారతదేశ భవిష్యత్ నిర్మాణానికి తొలి అడుగు అని ప్రధాని మోడీ అంటున్నారు. ఇప్పటివరకు 'ఏం ఆలోచించాలి?' అనే విషయంపైననే దృష్టి పెట్టారని, తాజా ఎన్ఈపీ 'ఎలా ఆలోచించాలి? అనే విషయానికి ప్రాదాన్యత ఇస్తుందని మోడీ ఎన్ఈపీ గురించి గొప్పగా చెపుతున్నారు. ఇంత గొప్ప విద్యా విధానంపై పార్లమెంటులో ఎందుకు చర్చించలేదనేది ప్రశ్నకు సమాధానం లేదు? అయితే ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు ఎన్ఈపిని అసలు అమలు చేయమని బహిరంగంగానే ప్రకటించాయి. తమిళనాడు ప్రభుత్వం ఏకంగా అసెంబ్లీలో తీర్మానం కూడా చేసింది. బీజేపీయేతర రాష్ట్రాలు కర్నాటక, కేరళ, బెంగాల్ ఎన్ఈపీని వ్యతిరేకిస్తున్నాయి. వీటికి గల కారణాలు తెలిస్తే ఎన్ఈపి వెనుకున్న అసలు ఎజెండా మనకు అర్థమవుతుంది..

ఈ విద్యా విధానం ఇస్రో మాజీ చైర్మన్ డాక్టర్ కస్తూరి రంగాన్ కమిటీ సిఫార్స్ చేసింది.2020 జూలై 29 నుండి ఈ విద్య విధానం అమలు చేస్తున్నట్లు కేంద్ర మంత్రి మండలి ప్రకటించింది. అప్పటి నుంచి కేంద్ర విద్యశాఖ నుండి ఎన్ఈపి నీ అమలు చేయాలని అన్ని రాష్ట్రాల మీద ఒత్తిడి తెస్తోంది. 1976లో 42వ రాజ్యాంగ సవరణతో విద్య కేంద్ర, రాష్ట్రాల ఉమ్మడి జాబితాలోకి చేర్చారు. అయితే ఈ విద్యా విధానాన్ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను సంప్రదించకుండా ఏకపక్షంగా అమలు చేయాలని రాష్ట్రాల మీద బలవంతంగా రుద్దుతున్నారు. ఈ విధానంలో ప్రధానమంత్రి నేతృత్వంలో గల రాష్ట్రీయ శిక్ష అయోగ్ (ఆర్ఎస్ఎ) కింద స్థానిక యూనిట్స్‌గా రాష్ట్రాలు పని చేయాల్సి ఉంటుంది.దీంతో రాష్ట్రాలకు తమ అనుకూలంగా నిర్ణయించుకునే వెసులుబాటు, స్వతంత్రత ఉండదు. వైవిధ్య భరితమైన దేశంలో సిలబస్ నిర్వహణలో, పరీక్షల తయారీలో వివిధ సాంస్కృతిక జీవన విధానం ప్రతిబింబించేటట్లు విద్య ఉండాలి. కానీ అది ఇందులో కొరవడుతోంది.ఈ విద్యా విధానం అమలు చేయని రాష్ట్రాలకు నిధుల కోత పెడుతామంటోంది. స్వయం ప్రతిపత్తి కలిగిన యూజీసీ లాంటి సంస్థలు రేపు ఉండవు గనుక బీజేపీ పాలిత రాష్ట్రాల పట్ల చూపే ప్రేమ ఇతర రాష్ట్రాలపై ఉండదనేది సుస్పష్టం. రాజ్యాంగం ప్రీయంబుల్‌లో పేర్కొన్న లౌకిక, సామ్యవాద అంశాలకు ఈ విద్యావిధానంలో ఎక్కడ తావులేదు. దీన్ని బట్టి ఈ విద్యావిధానం రాజ్యాంగ స్ఫూర్తి తేటతెల్లమవుతుంది.

సామాజిక న్యాయానికి చోటేది?

మొత్తం ఎన్ఇపిలో సామాజిక న్యాయాన్ని గురించి ఎటువంటి ప్రస్తావన చేయలేదు.సమాజంలో అట్టడుగున ఉన్నవారు చదువు నేర్చుకుని, నైపుణ్యాన్ని సాధించి ఆర్థికంగా, సామాజికంగా పైస్థాయికి చేరుకోడానికి కుల వ్యవస్థలోని ఆధిపత్య స్వభావం, పితృస్వామ్య భావజాలంలోని ఆంక్షలు కారణాలుగా ఉన్నాయి. ఇవి ఏవిధంగా ఆటంకంగా వ్యవహరించాయో ఎన్ఇపి వీటిని పరిగణనలోకి తీసుకోవడంలో విఫలమైందని చెప్పవచ్చు.. ఈ వివక్షతను, అణచివేతను నిర్మూలించాలన్న అంశం కానీ రిజర్వేషన్ల విధానం గురించి ఎక్కడ పేర్కొనలేదు. సమాజంలో శతాబ్దాల తరబడి వివక్షతను ఎదుర్కొంటూ అవకాశాలకు దూరంగా నెట్టి వేయబడిన వర్గాలు, మహిళలు, మైనార్టీలు గిరిజన తెగల విద్యార్థులు ఇతరులతో సమాన స్థాయికి ఎదగాలంటే వీరికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం వలన సాధ్యమవుతుందనేది వాస్తవం.ఇది మన రాజ్యాంగం కల్పించిన హక్కు.ఇంత కీలకమైన అంశాన్ని ఎన్ఈపి పట్టించుకోలేదంటేనే ఆ వర్గాల పట్ల ప్రభుత్వ నైజాన్ని అర్థం చేసుకోవచ్చు.ఈ విద్యావిధానం అమలుతో సామజిక వెనకబాటు గురైన వర్గాల విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకమే?

కులవృత్తులకే పరిమితమా?

వృత్తి విద్యా పేరుతో కుల వృత్తులను పాఠశాల విద్యలో ప్రవేశపెట్టనున్నారు. ఈ కులవృత్తుల్ని ప్రోత్సహించడం అంటే తిరిగి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయడమే అవుతుంది. ఆరోవతరగతి నుంచి వృత్తి విద్యా కోర్సులు అమలు చేయనున్నారు.శాస్త్రీయ దృక్పథం, విమర్శనాత్మక దృష్టి, సృజనాత్మకత వంటి ధోరణులను పెంపొందించే బదులు తక్కువ వేతనాలకే పనిచేసే కార్మికులను తయారు చేయడానికి రేపు ఒకేషనల్ కోర్సుల పేర వృత్తి విద్యలను నేర్పుతారు. మన దేశంలో పేదరికం, సామజిక వివక్షత వలన విద్యను కింది వర్గాలు దూరమయ్యారు.

ఇప్పుడిప్పుడే ఉన్నతవిద్య వైపు అడుగులు వేస్తున్నారు. దేశంలో ఉన్నత విద్యా చదువుతున్నా వారు కేవలం 36శాతం మాత్రమే.స్కూల్ ఎడ్యుకేషన్‌లో వృత్తి విద్యా అమలు చేస్తే ఉన్నత విద్యను చదివే వారి సంఖ్య మరింత తగ్గనున్నది. కులవృత్తులు నేర్పి సర్టిఫికెట్ ఇస్తామని చెబుతుంది.వృత్తి నేర్చుకొన్న విద్యార్థులు ఉపాధి కోసం మార్కెట్‌బాట పడతరనేది వాస్తవం. బాల కార్మికుల చట్టాలు అమలులో ఉన్నా కూడా బాలలు కార్మికులుగా మగ్గుతున్నారు.రేపు ఇది అమలైతే వారి బంగారు భవిష్యత్తు మరింత బుగ్గిపాలు కానున్నది.

పరిశోధనకు సంకెళ్లు

ఈ నూతన జాతీయ విద్యా విధానంలో (ఎన్.అర్.ఎఫ్) నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ పేరుతో పరిశోధనలను నియంత్రించనున్నది. పరిశోధనలు చేయాలంటే ఎన్.అర్.ఎఫ్ సూచనలకు అనుగుణంగా చేయాల్సిందే. వాటికి మాత్రమే గుర్తింపు ఇస్తుంది ఫెలోషిప్ సౌకర్యాన్ని కల్పిస్తుంది. ఈ ఎన్అర్ఎఫ్ కూడా (రాష్ట్రీయ శిక్ష అయోగ్)అర్ఎస్ఏకు జాతీయ సంస్థగా పనిచేస్తుంది. ఇది సామాజిక పరిశోధనల కన్నా వాణిజ్యపరమైన పరిశోధనకు ప్రాధాన్యతను ఇస్తుంది. ఇప్పటికే దేశంలో పరిశోధన విద్య ప్రోత్సాహకాన్ని తగ్గించింది. దీని వలన మన రాష్ట్ర విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీంతో పాటు ఎన్ఈపిలో భాగంగా దేశవ్యాప్తంగా ఎంఫిల్ కోర్స్ రద్దు చేశారు.శాస్త్రీయ దృక్పథం లేని కోర్సులులో పరిశోధనకు పెద్దపీట వేయనున్నారు.ఇప్పటికే యోగా, జ్యోతిష్యం, వాస్తు శాస్త్రం, కర్మశాస్త్రం, భూత వైద్యశాస్త్రాలను బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారు.

ఈ విద్యా విధానం మాతృభాషలో విద్యాబోధన ప్రాధాన్యత గురించి తెలపలేదు. అంతేకాక అదనంగా ఒక ప్రాచీన భాషను అంటే సంస్కృతంను ఉన్నత విద్య దశతో సహా అన్ని స్థాయిలలోనూ నేర్చుకోవాలని నిర్దేశించింది. సంస్కృతానికి పెద్దపీట వేసి ఇతర ప్రాచీన భాషలైన తమిళం, పాళీ, పర్షియన్ భాషలను చిన్న చూపు చూసింది. ఇతర దేశాల భాషలను సైతం నేర్చుకోవాలని చెప్పి ఫ్రెంచి, జపనీస్, కొరియన్, వంటి భాషలను ప్రస్తావించిన ఎన్ఇపి ఈ దేశ భాష ఉర్దూను, అంతర్జాతీయ భాష ఇంగ్లీష్ గురించి పక్కనబెట్టింది.

దీంతోపాటు ఎన్‌టిఎ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) పేరుతో జాతీయస్థాయి అర్హత పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఈ సంస్థకు హేతుబద్ధత లేదనేది వాస్తవం. దీని నిర్వహణ, పరీక్ష పాత్రల తయారీలో జవాబుదారీతనం లేదనేది కనపడింది. ఈ విద్యా విధానం అమల్లో జీడీపీలో ఆరు శాతం నిధులు కేటాయిస్తామని చెప్తున్నారు.ఇది మంచి నిర్ణయమే కానీ ఈ పదేండ్లలో నాలుగు శాతం కూడా నిధులు కేటాయించలేనివారు రేపు ఆరు శాతం కేటాయించడం సాధ్యమా? దీనిలో పిలంత్రపిక్ సంస్థల పేరిట నిధులు కేటాయించి ప్రభుత్వ అనుకూల భావజాలాన్నీ, మూఢవిశ్వాసాలు విద్యలో పెంచి పోషించనున్నారు. ముఖ్యంగా సామ్రాజ్య వాద దేశాలకు మన మేదస్సును తాకట్టుపెట్టే లాగా ఉంది. విదేశీ విశ్వవిద్యాలయాలకు ఉన్నత విద్యను వ్యాపారం చేసుకునేలా రెడ్ కార్పెట్‌తో స్వాగతం పలకనున్నది ఎన్ఈపి. అందుకే ఈ దేశానికి ఆధునిక ప్రత్యామ్నాయ విద్య కావాలి. తిరోగమన, సనాతన, మనుధర్మ విద్యా విధానం పోవాలి. అందుకు మహనీయుల స్ఫూర్తితో ఉద్యమించాలి.



ఈ విద్యా విధానం అమల్లో జీడీపీలో ఆరు శాతం నిధులు కేటాయిస్తామని చెప్తున్నారు.ఇది మంచి నిర్ణయమే కానీ ఈ పదేండ్లలో నాలుగు శాతం కూడా నిధులు కేటాయించలేనివారు రేపు ఆరు శాతం కేటాయించడం సాధ్యమా? దీనిలో పిలంత్రపిక్ సంస్థల పేరిట నిధులు కేటాయించి ప్రభుత్వ అనుకూల భావజాలాన్నీ, మూఢవిశ్వాసాలు విద్యలో పెంచి పోషించనున్నారు. ముఖ్యంగా సామ్రాజ్యవాద దేశాలకు మన మేదస్సును తాకట్టుపెట్టే లాగా ఉంది. విదేశీ విశ్వవిద్యాలయాలకు ఉన్నత విద్యను వ్యాపారం చేసుకునేలా రెడ్ కార్పెట్‌తో స్వాగతం పలకనున్నది ఎన్ఈపి. అందుకే ఈ దేశానికి ఆధునిక ప్రత్యామ్నాయ విద్య కావాలి. తిరోగమన, సనాతన,మనుధర్మ విద్యా విధానం పోవాలి. అందుకు మహనీయుల స్ఫూర్తితో ఉద్యమించాలి.

సీఈసీల నియామకంపై అత్యవసర విచారణ

15న విచారించేందుకు సీజేఐ డివై చంద్రచూడ్ నిర్ణయం

ఈసీల నియామకానికి సెలక్షన్ కమిటీ సమావేశంపై అధీర్ రంజన్ చౌదరి లేఖ



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ సీఈసీ, ఈసీల నియామకాల అంశం మరోసారి వివాదానికి దారితీసింది. ప్రధాన ఎన్నికల అధికారి (సీఈసీ), ఎన్నికల కమిషనర్ల (సీఈ) నియామకాల కోసం కొత్తగా తీసుకొచ్చిన చట్టాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్ల అత్యవసర విచారణ చేపట్టాలని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ (ఏడీఆర్) తాజాగా అభ్యర్థించింది. ఇందుకు అంగీకరించిన సర్వోన్నత న్యాయస్థానం.. శుక్రవారం (మార్చి 15న) విచారణ జరుపుతామని వెల్లడించింది. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ)లో ఖాళీ అయిన కమిషనర్ల పోస్టులను ఈ నెల 15వ తేదీలోగా భర్తీ చేసేందుకు కేంద్రం సిద్ధమవుతున్న వేళ.. ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. గత నెల ఒక కమిషనర్ అనూప్ చంద్ర పాండే పదవీ విరమణ చేశారు. ఇటీవల మరో కమిషనర్ అరుణ్ గోయెల్ అనూహ్యంగా రాజీనామా చేశారు. దీంతో ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఒక్కరే మిగిలారు. ఈ క్రమంలోనే ఖాళీ అయిన స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్రం కసరత్తు మొదలుపెట్టింది. ప్రధాని మోడీ, కాంగ్రెస్ లోక్‌సభాపక్ష నేత అధీర్ రంజన్ చౌదరి, కేంద్ర మంత్రి సభ్యులుగా ఉన్న ఎంపిక కమిటీ మార్చి 15లోగా కొత్త కమిషనర్ల పేర్లను ఖరారు చేయనుంది. తాజా నియామకాలను సవాల్ చేస్తూ ఇటీవల కాంగ్రెస్ నేత సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. దీన్ని కూడా శుక్రవారం విచారించనుంది.

కొత్త చట్టం

ఎన్నికల కమిషనర్ల నియామకాలపై పార్లమెంటులో చట్టం చేసేవరకు.. ప్రధానమంత్రి నేతృత్వంలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) కలిసి సీఈసీ, ఈసీ నియామకాలు చేపట్టాలని 2023 మార్చిలో అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. అయితే, ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్ల (ఈసీ) నియామకం, వారి సర్వీసు నిబంధనలకు సంబంధించి గతేడాది డిసెంబర్‌లో కేంద్రం కొత్త చట్టం అమల్లోకి తెచ్చింది. దాని ప్రకారం ఈసీల నియామక బాధ్యతలను సెర్చ్, ఎంపిక కమిటీలు నిర్వహించనున్నాయి. ఈ ఎంపిక కమిటీలో సీజేఐ స్థానంలో ప్రధాని సూచించిన కేంద్రమంత్రిని చేర్చింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి.

ఈసీల నియామకానికి సెలక్షన్ కమిటీ సమావేశంపై అధీర్ రంజన్ చౌదరి లేఖ

త్వరలో ఎన్నికల కమిషన్‌లో ఇద్దరు కొత్త కమిషనర్లు నియామకమయ్యే అవకాశం ఉన్నది. ఈనెల 15న ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన సెలక్షన్ కమిటీ సమావేశం జరుగనున్నది. కమిషనర్ల నియామకం తరువాత సార్వత్రిక ఎన్నికల నగారా మోగనున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఎన్నికల నోటిఫికేషన్‌కు మరో ఐదారు రోజులు పడుతుందని పేర్కొన్నాయి. సెలక్షన్ కమిటీ సమావేశానికి ముందు లోక్‌సభలో ప్రతిపక్ష నేత అధీర్ రంజన్ చౌదర్ న్యాయశాఖ మంత్రిత్వ శాఖకు లేఖ రాశారు. ఎలక్షన్ కమిషనర్ పదవికి ఎంపిక చేసిన అభ్యర్థుల బయోడేటాతో వివరాలను పంపాలని మంత్రిత్వ శాఖను కోరారు.

ఈ నెల 14న మధ్యాహ్నం 12 గంటలకు ఇద్దరు ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేసేందుకు హైపవర్ ప్యానెల్ సమావేశం జరుగుతుందని సమాచారం.

ఇదెక్కడి న్యాయం..?

- న్యాయమూర్తి పదవి ఇవ్వొద్దనడానికి రాజకీయ నేపథ్యం తగిన కారణం కాదు
- మనోజ్ పులంబి మాధవన్ సీపీఐ(ఎం) సానుభూతిపరుడనే కేంద్రం అభ్యంతరం
- తిరస్కరించిన సుప్రీంకోర్టు కొలీజియం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కేరళ హైకోర్టు న్యాయమూర్తి నియామకంపై కేంద్ర ప్రభుత్వ అభ్యంతరాన్ని సుప్రీంకోర్టు కొలీజియం తిరస్కరించింది. న్యాయమూర్తి పదవి ఇవ్వొద్దనడానికి రాజకీయ నేపథ్యం తగిన కారణం కాదని పేర్కొంది. న్యాయవాది మనోజ్ పులంబి మాధవన్‌ను కేరళ హైకోర్టు న్యాయమూర్తిగా నియమిస్తూ సుప్రీంకోర్టు కొలీజియం ప్రతిపాదించింది. అయితే కొలీజియం ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. "మాధవన్ సీపీఐ(ఎం) సానుభూతిపరుడు. ఆయన ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం హయాంలో 2010, 2016-2021లో గవర్నమెంట్ ప్లీడర్‌గా కూడా పని చేశారు" అనే కారణంతో ఆయన అభ్యర్థిత్వాన్ని కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకించింది. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు కొలీజియం "మాధవన్ సీపీఐ(ఎం) సానుభూతి పరుడిగా పరిగణిస్తారనే వాదన చాలా అస్పష్టంగా ఉంటుంది. ఆయనకు రాజకీయ నేపథ్యం ఉందనే వాస్తవం అన్ని సందర్భాల్లోనూ తగిన కారణం కాకపోవచ్చు" అని కేంద్రం సూచనను తిరస్కరిస్తూ కొలీజియం తన తీర్మానంలో పేర్కొంది. వాస్తవానికి, మాధవన్ గవర్నమెంట్ ప్లీడర్‌గా పనిచేయడం వల్ల ఆయన వివిధ న్యాయ శాఖలలో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉన్న కేసులను వాదించడంతో తగినంత అనుభవం సంపాదించి ఉంటాడని కొలీజియం తీర్మానం నొక్కి చెప్పింది. "ఉదాహరణకు ఇటీవల కాలంలో ఒక న్యాయవాది హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అయితే ఆమె ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ముందు ఆమె ఒక రాజకీయ పార్టీకి ఆఫీస్ బేరర్‌గా ఉన్నారు" అని తీర్మానంలో పేర్కొంది.

మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ ఎల్ విక్టోరియా గౌరీ నియామకాన్ని కొలీజియం గుర్తు చేసింది. జస్టిస్ గౌరీ మద్రాసు హైకోర్టుకు న్యాయమూర్తిగా నియామకం కాక ముందు న్యాయవాదిగా ఉన్నప్పుడు బీజేపీలో ఉన్నారు. న్యాయమూర్తి పదవికి అనర్హులంటూ చేసే రాజకీయ నేపథ్యం ఆధారిత వాదనలను కొలీజియం తిరస్కరించింది. కేరళ హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించేందుకు మాధవన్‌తో పాటు ఆరుగురు న్యాయవాదుల పేర్లను మార్చి 12న కొలీజియం సిఫారసు చేసింది. మాధవన్ షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. ఆయన 35 తీర్పులను నివేదించారు. అయితే, కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఆయన నియామకంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం అభ్యంతరాన్ని సుప్రీంకోర్టు తిరస్కరించింది. న్యాయమూర్తులలో కొందరికి ఆయన పనితీరును నేరుగా అంచనా వేయడానికి అవకాశం లేదని, కానీ మొత్తం అభిప్రాయం సానుకూలంగా ఉందని కొలీజియం పేర్కొంది.

ఆదివాసులకు వసతులు కల్పించాలి

- కలెక్టరేట్ ఎదుట బైటాయింపు



నవతెలంగాణ- ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కుమురం భీం కాలనీలో నివాసముంటున్న ఆదివాసులకు పట్టాలతో పాటు మౌలిక వసతులు కల్పించాలని తుడుం దెబ్బ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు గోడం గణేష్ అన్నారు. బుధవారం ఆదివాసులు నోటికి నల్లగుడ్డలు కట్టుకొని ర్యాలీగా కలెక్టరేట్ వరకు వచ్చారు. ప్రధాన గేటు ఎదుట బైటాయించి నినాదాలు చేశారు. వీరి ఆందోళనకు బీజేపీ రాష్ట్ర నాయకులు చిట్యాల సుహాసినిరెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గోడం గణేష్ మాట్లాడుతూ.. ఏండ్లుగా కుమురం భీం కాలనీ ఆదివాసులు పట్టాలు, మౌలిక వసతుల కోసం ఉద్యమాలు చేస్తున్నా అధికారుల నుంచి ఎలాంటి స్పందనా రావడం లేదన్నారు. ఇలానే నిర్లక్ష్యం చేస్తే ఆదివాసులు మరో మిలిటెంట్ ఉద్యమం చేయాల్సి వస్తుందన్నారు. కాలనీలో నివాసం ఉంటున్న వారికి జీవో 58 ప్రకారం పట్టాలు జారీ చేయడంతో పాటు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు చిట్యాల సుహాసినిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆదివాసుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క స్పందించి ఆదివాసులకు మౌలిక సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

గోడం నగేష్‌కు బీజేపీ టికెట్..!

- సిట్టింగ్ ఎంపీ సోయంకు తప్పని నిరాశ
- త్వరలోనే నా నిర్ణయం వెల్లడిస్తా : బాపురావు

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఆదిలాబాద్ లోక్‌సభ స్థానంలో బీజేపీ నుంచి గోడం నగేష్ బరిలో దిగనున్నారు. బీఆర్ఎస్ నుంచి ఇటీవల కమలం పార్టీ తీర్థం పుచ్చుకున్న ఆయనకు ఆ పార్టీ అధిష్టానం బుధవారం టికెట్ ఖరారు చేసింది. దీంతో ఆ పార్టీ తరపున ప్రస్తుతం ఎంపీగా ఉన్న సోయం బాపురావుకు నిరాశ ఎదురైంది. ఒకటి, రెండ్రోజుల్లో ఆయన భవిష్యత్ కార్యాచరణ ప్రకటించే అవకాశం ఉందని తెలిసింది. ఆయన కాంగ్రెస్‌లోకి వెళ్తారనే ప్రచారం జరుగుతోంది. "నా వ్యూహం నాకుంది. ప్రస్తుతం బీజేపీలో ఉన్నాను. త్వరలోనే నా నిర్ణయాన్ని వెల్లడిస్తాను" అని సోయం బాపురావు తెలిపారు.

ఉద్యోగ సంఘాలతో నేడు మంత్రివర్గ ఉపసంఘం భేటీ

- 317 జీవో సమస్యలపై చర్చ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఉద్యోగ సంఘాలతో గురువారం సాయంత్రం ఐదు గంటలకు హైదరాబాద్‌లోని సచివాలయంలో 317 జీవోపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సమావేశం కానుంది. ఉపసంఘం చైర్మెన్ దామోదర రాజనర్సింహ,సభ్యులు మంత్రులు డి శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌తోపాటు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొంటారు. 317, 46 జీవోల వల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రధానంగా చర్చ జరగనుంది. ఇదే విషయంపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో మంత్రి వర్గ ఉపసంఘం మంగళవారం సమావేశమై పలు అంశాలను చర్చించిన విషయం తెలిసిందే. 317 జీవోలోని లోటుపాట్లు, పలు అంశాలపై లోతుగా అధ్యయనం చేయాలని నిర్ణయించారు. ఫిర్యాదులను స్వీకరించడానికి గ్రీవెన్స్ సెల్‌ను ఏర్పాటు చేయాలనీ, రాష్ట్ర సర్వీసెస్ శాఖ సెక్రెటరీ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని ప్రకటించారు.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	65,840	▼	420
22 క్యారెట్లు	60,350	▼	390
కిలో వెండి	78,500	▼	1000



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ.	114
రిటైల్ (లైవ్)	రూ.	136
స్కిన్‌తో	రూ.	197
స్కిన్‌లెస్	రూ.	224

తాగునీటి కోసం కర్నాటక సీఎంని కలుస్తాం

అధికారులు, కౌన్సిలర్లు బాధ్యతగా పనిచేయాలి

తాగునీటి, విద్యుత్ అధికారుల సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ -నల్లగొండ టౌన్

రాష్ట్రానికి తాగునీటి కోసం ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో త్వరలోనే కర్నాటక ముఖ్యమంత్రిని కలుస్తామని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని బుధవారం నల్లగొండ మున్సిపాలిటీలో తాగునీరు, విద్యుత్ సరఫరాలపై కౌన్సిలర్లు, అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా 3 నెలల పాటు మున్సిపల్, మిషన్ భగీరథ, ట్రాన్స్‌కో అధికారులు, కౌన్సిలర్లు బాధ్యతగా పని చేయాలని సూచించారు. వర్షాలు లేక ఈ సంవత్సరం బోర్లన్నీ ఎండిపోయాయని, ఉన్న నీటిని జాగ్రత్తగా వాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

25 ఏండ్లలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ రాలేదని, అందువల్ల నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని అందరూ బాధ్యతగా పని చేయా లని చెప్పారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నచోట తక్షణమే పరిష్కరించాలని, విద్యుత్ లైన్లు మార్చా ల్సిన చోట, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర మెటీరియల్ అవస రమైతే బడ్జెట్ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ.. కొన్ని వార్డులలో తాగునీటికి ఇబ్బందిగా ఉందని, పట్టణంలో రోజు విడిచి రోజు 20 నుంచి 30 నిమిషాలు తాగు నీరు సరఫరా అవుతోందని, కొన్నిచోట్ల లీకేజీలు అవుతున్నాయని, వాటిని అరికట్టాలని అన్నారు. జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన మాట్లాడుతూ.. తాగునీటి సమస్యలు ఉంటే అవసరమైతే అదనపు ట్యాంకర్లను పంపించి సరఫరా చేస్తామని, అయితే నీటిని పొదుపుగా.. జాగ్రత్తగా వినియోగించుకోవాలని అన్నారు. అంతకుముందు మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటేశ్వర్లు జిల్లాలో ప్రస్తుతం తాగునీటి సరఫరాపై వివరించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డీఆర్‌ఓ డి.రాజ్యలక్ష్మి, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్, ట్రాన్స్‌కో ఎస్ఈ చంద్రమోహన్, ఆర్డీఓ రవికుమార్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ పాల్గొన్నారు.

యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్ రంగాల్లో 250 స్టార్టప్‌లు

- 2029 కల్లా 50 వేల కొత్త ఉద్యోగాల కల్పన
- ఎవిజిసి-ఎక్స్ఆర్ విధానాన్ని ఆమోదించిన కేరళ క్యాబినెట్

తిరువనంతపురం : యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, ఎక్స్‌టెండెండ్ రియాల్టీ (ఎవిజిసి-ఎక్స్ఆర్) విధానాన్ని కేరళ కాబినెట్ బుధవారం ఆమోదించింది. ఈ విధానం కింద ఇటువంటి 250 కంపెనీలను నెలకొల్పి, విస్తరించాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా వుంది. 2029 నాటికల్లా ఈ రంగంలో కొత్తగా 50వేల ఉద్యోగాలను సృష్టించాలని భావిస్తున్నారు. దీని ద్వారా ఎవిజిసి-ఎక్స్ఆర్ పరిశ్రమలో భారతదేశ ఎగుమతి ఆదాయాల్లో 10శాతం వాటా రాష్ట్రానికి వుండాలని ప్రభుత్వం భావిస్తోంది.

ఈ రంగంలో అభివృద్ధి సాధించేందుకు కేరళ స్టార్టప్ మిషన్, కేరళ రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్, కేరళ డిజిటల్ యూనివర్శిటీ, కేరళ రాష్ట్ర చలనచిత్రాభివృద్ధి సంస్థ, కేరళ టెక్నికల్ యూనివర్శిటీ, కేరళ ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్, సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఇమేజింగ్ టెక్నాలజీ, కేరళ డెవలప్‌మెంట్ ఇన్నొవేషన్ స్ట్రాటజీ కౌన్సిల్, కేరళ నాలెడ్జ్ ఎకనామీ మిషన్‌లు సంయుక్తంగా కృషి చేయనున్నాయి. స్టార్టప్ మిషన్ ప్రారంభిస్తున్న టెక్నాలజీ హబ్‌ను కూడా విస్తరించనున్నారు. ఈ రంగానికి సంబంధించిన సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ (సీఓఈ)ని కూడా తిరువనంతపురంలో ప్రారంభిస్తారు. నైపుణ్యాల అభివృద్ధికి, కొత్త కొత్త ఆవిష్కరణలు, వినూత్న పరిశోధనలు, అభివృద్ధికి ఈ సెంటర్ ఒక చుక్కానిలా వ్యవహరిస్తుంది.

ఎవిజిసి-ఎక్స్ఆర్ ల్యాబ్‌ల డిజిటల్ పోస్ట్ ప్రొడక్షన్‌కు ఈ సిఓఇ అవసరమైన మౌలిక సదుపాయాలను అందచేస్తుంఇ. మోషన్ కేప్చర్, 2డి, 3డి యానిమేషన్ వంటి పోస్ట్ ప్రొడక్షన్ సాంకేతికతలను, హై స్పీడ్ రెండరింగ్‌తో పాటూ ఇతర సదుపాయాలను అందచేస్తుంది. కొత్తగా తలెత్తే ధోరణులపై దృష్టి పెడుతూ పరిశ్రమలోని నిపుణులతో భాగస్వామ్యం కలిగి పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలు చేపడుతుంది. ఈ రంగంలో పారిశ్రామికా భివృద్ధికి రూ.200కోట్ల నిధులు కేటాయిస్తారు. పరిశోధనకు రూ.50కోట్లను అందచేయనుంది. ఈ రంగంలోని కళాకారులతో సహకార సంస్థలను కూడా ఏర్పాటు చేయనున్నారు.

బేర్ పంజా

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలుతున్నాయి. బుధవారం బీఎస్ఈ సెన్సెక్స్ భారీ పతనాన్ని చవి చూసింది. అమ్మకాల ఒత్తిడితో 906 పాయింట్లు లేదా 1.23 శాతం క్షీణించి.. 72,762కు దిగజారింది. ఇంట్రాడేలో 1300 పాయింట్లు మేర పతనమయ్యింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 338 పాయింట్లు లేదా 1.5 శాతం కోల్పోయి 21,998 వద్ద ముగిసింది. ఒక్క పూటలోనే రూ.14 లక్షల కోట్ల మదుపర్ల సంపద ఆవిరయ్యింది. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. 11 గంటల తర్వాత ఒక్క సారిగా నష్టాల వైపు జారుకున్నాయి. ఆ తర్వాత ఏ స్థాయిలోనూ కోలుకోలేకపోయాయి. గడిచిన మూడు సెషన్లలో బీఎస్ఈ మార్కెట్ కాపిటలైజేషన్ రూ. 20.69 లక్షల కోట్లు హరించుకుపోయి.. రూ.372 లక్షల కోట్లకు పరిమితమయ్యింది. అంటే దాదాపు రూ.21 లక్షల కోట్లు మదుపర్లు నష్టపోయారు.

ఎన్నికల బాండ్ల వివరాలను వెల్లడించాల్సిందేనని సుప్రీంకోర్టు ఆదేశించినప్పటి నుంచి దలాల్ స్ట్రీట్‌లో సెగలు మొదలయ్యాయి. ఏఏ కార్పొరేట్ కంపెనీలు ఏ ప్రధాన పార్టీకి కొమ్ముగాశాయనే వివరాలు వెల్లడి కానున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు ముందు జాగ్రత్తగా అమ్మకాలకు దిగుతున్నారు. కాగా.. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈ పరిణామం చోటు చేసుకోవడం బీజేపీ వర్గాలను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోన్నాయని విమర్శకులు అభిప్రాయ పడుతున్నారు. అదానీ షేర్లు భారీ పతనాన్ని చవి చూస్తున్నాయి. పేటీఎం, అదానీ పవర్ సహా 1,010 స్టాక్స్ లోహర సర్క్యూట్‌ను తాకడం గమనార్హం.

బుధవారం సెషన్‌లో బీఎస్ఈలో 290 షేర్లు మాత్రమే రాణించగా.. 3,202 స్టాక్స్ పతనాన్ని చవి చూశాయి. మరో 38 సూచీలు యథాతథంగా నమోదయ్యాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్ ఏకంగా 6.81 శాతం క్షీణించి రూ.2,909.80కి దిగజారింది. గడిచిన ఐదు సెషన్లలో ఈ సూచీ 11.52 శాతం నష్టాన్ని చవి చూసింది. ఒక్క పూటలోనే అదాని గ్రీన్ ఎనర్జీ సూచీ 8.33 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 9.14 శాతం, అదానీ పవర్ 5 శాతం, అదానీ పోర్ట్స్ 6.47 శాతం చొప్పున పతనమయ్యాయి. సెన్సెక్స్ 30లో ఐటీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, కొటాక్ మహీంద్రా బ్యాంక్, నెస్లే ఇండియా ఇండియా షేర్లు లాభపడ్డాయి. మరోవైపు పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టీపీసీ, టాటా స్టీల్, టాటా మోటార్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ నష్టాలను చవి చూశాయి. అన్ని రంగాల సూచీలు నేల చూపులు చూశాయి. రియాల్టీ, మీడియా, పిఎస్‌యు బ్యాంక్, టెలికాం, పవర్, ఆయిల్ అండ్ గ్యాస్, మెటల్స్ రంగాలు 4-6 శాతం పతనమయ్యాయి. సెబీ చీఫ్ వ్యాఖ్యల నేపథ్యంలో స్మాల్, మిడ్ క్యాప్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కొనసాగింది. బీఎస్ఈ స్మాల్‌క్యాప్, మిడ్ క్యాప్ సూచీలు 5 శాతం, 4 శాతం చొప్పున పడిపోయాయి. మార్కెట్ల వరుస పతనం నేపథ్యంలో రిటైల్ ఇన్వెస్టర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

15న ఎల్బీ స్టేడియంలో సీఎం ఇఫ్తార్ విందు

ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పవిత్ర రంజాన్ మాసంలో తొలి శుక్రవారమైన ఈ నెల15న ఎల్బీ స్టేడియంలో ఇఫ్తార్ విందును రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ విందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా, రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరు కానున్నారు. ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ బుధవారం సంబంధిత అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇఫ్తార్ విందులో ముస్లీం సోదరుల నమాజ్ కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరికీ భోజన ఇతర సదుపాయాలు అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు.

లోక్‌సభ ఎన్నికలకు సిద్ధం

- ఎలక్టోరల్ బాండ్ల వివరాలు గడువులోగా వెల్లడిస్తాం :సీఈసీ రాజీవ్ కుమార్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఎలక్టోరల్ బాండ్ల వివరాలను గడువు లోగా బహిర్గతం చేస్తామని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) రాజీవ్ కుమార్ అన్నారు. దీనికి సంబంధించిన అన్ని వివరాలు సుప్రీం కోర్టు గడువులోగా వెల్లడిస్తామని తెలిపారు. బుధవారం జమ్మూ కాశ్మీర్‌లో మీడియాతో ఆయన అన్నారు. ఎస్‌బీఐ నుంచి ఆ సమాచారం అందిన విషయాన్ని ధ్రువీకరించారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. దేశ వ్యాప్తంగా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చూస్తామని చెప్పారు. జమ్మూ కాశ్మీర్‌తో సహా దేశవ్యాప్తంగా ఉన్న ఓటర్లు ఈ ప్రజాస్వామ్య పండగలో ప్రతిఒక్కరూ ఎంతో ఆసక్తిగా పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నామని సీఈసీ రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. తప్పుడు వార్తలపై ఎప్పటికప్పుడు స్పందించేందుకు గాను ప్రతీ జిల్లాలో ఒక సోషల్ మీడియా సెల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అభ్యర్థులందరికీ సరైన భద్రత సమకూర్చడంతోపాటు కేంద్ర బలగాలను దించుతామన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో ఆన్‌లైన్ నగదు బదిలీపైనా పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. 'మార్చి 12 నాటికి ఎస్‌బీఐ ఎలక్టోరల్ బాండ్ల డేటా అందించాల్సి ఉండగా, ఆ వివరాలు మాకు అందాయి. ప్రజలకు అన్ని వివరాలు వెల్లడిస్తాం. కమిషన్ అనేది పారదర్శకతకు ఎప్పుడూ అనుకూలమే. గడువులోగా దాన్ని బహిర్గతం చేస్తాం' అని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడించారు.

నేడు కిసాన్ మజ్దూర్ మహాపంచాయత్

- దేశవ్యాప్తంగా వేలాది మంది హాజరు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

నేడు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) నేతృత్వంలో కిసాన్ మజ్దూర్ మహాపంచాయత్ ఢిల్లీలోని చారిత్రాత్మక రాంలీలా మైదాన్‌లో జరిగింది. ఈ మహా పంచాయత్‌లో పాల్గొనేందుకు వేలాది మంది రైతులు, రైతు కూలీలు, గ్రామస్తులు ఢిల్లీకి చేరుకున్నారు. మహాపంచాయతీ జరిగే ప్రాంతంలో సన్నాహాలు పూర్తయ్యాయి. పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాల నుంచి వందలాది ట్రాక్టర్లు, ట్రాలీలు ఢిల్లీకి చేరుకున్నాయి. రైళ్లలో కూడా వేలాది మంది ఢిల్లీకి చేరుకున్నారు. ఎస్కేఎంకు చెందిన ఆయా సమన్వయ కమిటీలు, సబ్‌కమిటీలు బుధవారం సమావేశమై అన్ని సన్నాహాలు, ఏర్పాట్లను పూర్తి చేశాయి. కేంద్ర కార్మిక సంఘాల ఉమ్మడి వేదిక, వ్యవసాయ కార్మిక సంఘాలు, మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు, ప్రజాస్వామిక సంఘాల వంటి ఎస్కేఎం సమన్వయ సంఘాలతో సహా దేశంలోని రైతులు, వ్యవసాయ కార్మికులు, సామాన్య ప్రజలకు సంయుక్త కిసాన్ మోర్చా విజ్ఞప్తి చేస్తుంది. ఈ చారిత్రాత్మక మహాపంచాయత్‌ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది.

నేటితో ముగియనున్న ఇంటర్ ప్రధాన పరీక్షలు

- 22,409 మంది విద్యార్థుల గైర్హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్మీడియెట్ ప్రధాన పరీక్షలు గురువారంతో ముగియనున్నాయి. గతనెల 28 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈనెల 19 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. గురువారం ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు కెమిస్ట్రీ, కామర్స్ పేపర్-2 పరీక్షలు కొనసాగుతాయి. రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు కెమిస్ట్రీ, కామర్స్ పేపర్-1 పరీక్షను నిర్వహించామని ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు 5,14,400 మంది దరఖాస్తు చేయగా, 4,91,991 (95.7 శాతం) మంది విద్యార్థులు హాజరయ్యారని వివరించారు. 22,409 (4.3 శాతం) మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. కరీంనగర్‌లో ఒకరు, జగిత్యాలలో ఎనిమిది మంది, నిజామాబాద్‌లో ఇద్దరు, వికారాబాద్‌లో ఒకరు కలిపి మొత్తం 12 మంది విద్యార్థులపై మాల్‌ప్రాక్టీస్ కేసులను నమోదు చేశామని తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం మ్యాథమెటిక్స్, బాటనీ, పొలిటికల్ సైన్స్ పేపర్-1 పరీక్షకు సెట్ సీ ప్రశ్నాపత్రాన్ని ఎంపిక చేశామని వివరించారు. జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్ జిల్లాల్లో ఇంటర్ బోర్డు నుంచి పరిశీలకులు వెళ్లి పరీక్షను పరిశీలించారని పేర్కొన్నారు. ఈ పరీక్ష ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా జరిగిందని తెలిపారు.

పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ ఇన్‌చార్జి ఈఎన్సీగా కనకరత్నం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి -హైదరాబాద్

పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ విభాగం ఇన్‌చార్జి ఈఎన్సీగా వి. కనకరత్నం నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత ఈఎన్సీ బి. సంజీవ రావు ఎక్స్టెన్షన్‌ను రద్దుచేయడంతో కొత్త ఈఎన్సీ నియామకం అవసరమైంది. కణకరత్నం కు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించింది. 1989 లో కనకరత్నం సర్వీసులో చేరారు. ఇప్పటివరకు ఇంజినీరింగ్ చీఫ్ ఇంజినీర్ (టెక్నీకల్) హెూదాలో పనిచేశారు. మరో ఏడాది పాటు సర్వీసులో కొనసాగనున్నారు. మహబూబ్ నగర్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో విధులు నిర్వర్తించారు. ఈ మేరకు కనకరత్నం బాధ్యతలు స్వీకరించారు. సంజీవరావుకు ఇంజినీర్లు, ఉద్యోగులు, సిబ్బంది వీడ్కోలు పలికారు. కనక రత్నంకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో సీఈలు అశోక్ , శివకుమార్ , ఎస్ ఈ సురేష్ చంద్రా రెడ్డి , ఇంజినీర్లు ముజీబ్ , సంజీవ రెడ్డి , శ్రీనివాసు , రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

చేనేత కార్మికుల ఆత్మహత్యలు నివారించండి

- సీఎంకు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చేనేత కార్మికుల ఆత్మహత్యల నివారణకు చర్యలు తీసుకోవాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన బుధవారం లేఖ రాశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆ కార్మికులకు రంగు, రసాయనాలు, బతుకమ్మ చీరల బిల్లులను చెల్లించాలని తెలిపారు. సిరిసిల్లలో తడుక శ్రీనివాస్ అనే పవర్‌లూం కార్మికుడు ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఆ కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. గతంలో మాదిరిగా ఆకలి చావులు, ఆత్మహత్యలు జరగకుండా పవర్‌లూం పరిశ్రమ, చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించేలా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరారు. ఆ కార్మిక సంఘాలతో చర్చలు జరపాలని సూచించారు. 50 శాతం నూలు సబ్సిడీని పునరుద్ధరించాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు.

థ్యాంక్స్ ఈబీసీ సంక్షేమ సంఘం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఈబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చారిత్రాత్మక నిర్ణయమనీ, అగ్రవర్ణ పేదల తరపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఈబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు వీ రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వంలో ఈబీసీ సంక్షేమ శాఖను కూడా ఏర్పాటు చేస్తే అన్ని రంగాల్లోని అగ్రవర్ణ పేదల అభ్యున్నతికి ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో తొలిసారిగా ఇలాంటి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం చారిత్రాత్మకమని అన్నారు.

గాంధీ మెడికల్ కాలేజీలో టీచింగ్ స్టాఫ్ నియామకం

- 16న వాక్ ఇన్ ఇంటర్వ్యూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గాంధీ మెడికల్ కాలేజీలోని వివిధ విభాగాల్లో బోధనా సిబ్బంది నియామకానికి ఈ నెల 16న వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్టు ఆ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రమేశ్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 23 విభాగాల్లో జరిపే ఈ నియామకాల్లో ముగ్గురు ప్రొఫెసర్లు, 73 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఎనిమిది మంది ట్యూటర్లు, 37 మంది సీనియర్ రెసిడెంట్లను తీసుకోనున్నట్టు పేర్కొన్నారు. అభ్యర్థులు శనివారం ఉదయం 9 గంటల 10 గంటలలోపు గాంధీ మెడికల్ కాలేజీకి రావాలనీ, ఉదయం 10 గంటల నుంచి వాక్ ఇన్ ఇంటర్వ్యూ ఉంటుందని తెలిపారు.

సంక్షోభంలో వస్త్రపరిశ్రమ

(మొదటిపేజీ తరువాయి)

పిడికెడు అన్నట్టు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం..గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం..ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు పాత్ర స్పష్టమవుతున్నది. కాగా, ఇప్పుడు రాష్ట్రంలో బీజేపీ-కాంగ్రెస్ ఒక్కటే అని బీఆర్ఎస్ ఆరోపిస్తుంటే... బీఆర్ఎస్-బీజేపీ ఒక్కటని కాంగ్రెస్ విమర్శలు ఎక్కుపెడుతుంటే... బీఆర్ఎస్-కాంగ్రెస్ ఒక్కటని బీజేపీ గొంతుచించుకుంటున్నది. రాజకీయ విమర్శలు ఎన్ని చేసుకున్నా..కార్మికులకు అన్యాయం చేయడంలో మాత్రం అన్ని పార్టీల విధానాలూ ఒక్కటేనని సిరిసిల్ల నేత కార్మికుల కష్టాలు స్పష్టం చేస్తున్నాయి.

బీజేపీకి ఓట్లు తప్ప నేతన్న వ్యథలు పట్టవా?

కరీంనగర్ పార్లమెంటరీ స్థానంలో సిరిసిల్ల ఉంది. ప్రస్తుతం అక్కడ ఎంపీగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఉన్నారు. ఆ నియోజకవర్గంలో వస్త్రపరిశ్రమపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి జీవించే వారు లక్షమందికిపైనే ఉంటారనేది నిజం. కరీంనగర్ పార్లమెంట్ స్థానంలో గెలుపోటముల్లోనూ వారి పాత్ర కీలకం. అలాంటి వారి సంక్షేమం కోసం ఎవ్వరూ ముందుకు రావడం లేదు. సమస్యను మాత్రం రాజకీయంగా వాడుకోవాలని చూస్తున్న పరిస్థితి కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. బండి సంజయ్ పార్లమెంట్‌లో తన ఎంపీ పరిధిలోని నియోజవర్గ పరిధిలోని సిరిసిల్ల పవర్‌లూమ్ కార్మికుల పక్షాన గొంతెత్తింది ఏనాడూ లేదు. పైగా, కేంద్రంలోని మోడీ సర్కారు వస్త్రపరిశ్రమను దెబ్బతీసి కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తూ పోతున్నా తనకేం పట్టనట్టు వ్యవహరించారనే విమర్శ ఉంది. నేత కార్మికుడు చనిపోతే మహాత్మాగాంధీ బునకర్ బీమా యోజన పథకం కింద లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని గతంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చేది. నేతన్నలకు ఐసీఐసీఐ లాంబాడ్ హెల్త్ స్కీమ్ ఉండేది. హౌస్ కమ్ వర్క్‌షెడ్ పథకం కింద చేనేత కార్మికునికి లక్షా 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందేది. కేంద్రంలోని మోడీ సర్కారు వీటన్నింటి రద్దు చేస్తు పోతున్నా నేతన్నల పక్షాన బండి ఏనాడూ నిలబడి కొట్లాడలేదు. గతంలో ఉన్న 22 రకాల రిజర్వేషన్లను 11 రకాలకు కుదించినా తనకేం పట్టనట్టు ఆయన వ్యవహరించారు. చేనేత రంగానికి ఏటేటా నిధులను తగ్గిస్తూ పోతున్నా..తన నియోజకవర్గంలో పవర్‌లూమ్ కార్మికుల పక్షాన పార్లమెంట్‌లో సంజయ్ ఏనాడూ మాట్లాడలేదు. పదేండ్ల కాలంలో వస్త్రపరిశ్రమ ముడిసరుకుల ధరలు రెట్టింపు అయ్యాయి. దీనికితోడు పట్టుపై 12 శాతం, నూలుపై ఐదు శాతం, రంగులు, రసాయనాలపై ఐదు నుంచి 12 శాతం, తయారైన వస్త్రం అమ్మే సమయంలో ఐదు శాతం ఇలా జీఎస్టీ మీద జీఎస్టీ వేస్తూ పోతున్నా ఏనాడూ అయ్యో సిరిసిల్ల నేతన్నలకు దెబ్బ మీద దెబ్బ తగిలి అన్యాయం జరుగుతుందనే సోయే ఆయనకు లేకుండా పోయింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ భారాలతో నేతన్నలు మనుగడ సాగించలేని పరిస్థితి. జాతీయ చేనేత బోర్డును రద్దు చేసి చేనేత కార్మికుల గొంతును నొక్కేస్తున్నా బండిసంజయ్ తనకేం పట్టనట్టు వ్యవహరించడంపై కార్మికులు కోపంతో ఉన్నారు.

ఆర్డర్లిచ్చినా..బిల్లుల పెండింగ్‌తో బీఆర్ఎస్ అన్యాయం

బీఆర్ఎస్ ప్రభుత్వం తన హయాంలో పవర్‌లూమ్ కార్మికులకు బతుకమ్మ చీరల ఆర్డర్‌ను ఇచ్చింది. అదే సమయంలో టెస్కో ద్వారా వివిధ ప్రభుత్వ శాఖలకు, వెల్ఫేర్ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలోని విద్యార్థులకు అవసరమైన వస్త్ర తయారీ ఆర్డరునూ ఇచ్చింది. ఇంతవరకూ బాగానే ఉంది. అసలు కథ ఇక్కడే మొదలైంది. అదే



బీఆర్ఎస్ ప్రభుత్వం పవర్‌లూమ్ పరిశ్రమకు చెల్లించాల్సిన 485.89 కోట్ల రూపాయల బిల్లులను పెండింగ్‌లో పెట్టింది. ప్రభుత్వ రంగ సంస్థలు ఆర్డర్లు ఇచ్చి వస్త్రాన్ని తీసుకున్నాయి తప్ప టెస్కోద్వారా నిధులను చెల్లించలేదు. వందల కోట్ల బిల్లుల బకాయిలతో ఆసాములు కూడా చేతులెత్తేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చివరి రోజుల నాటికి సిరిసిల్ల వస్త్రపరిశ్రమ తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయింది. ప్రస్తుతం మూడు నెలలుగా పవర్‌లూమ్ కార్మికులకు ఉపాధి లేకుండా పోయింది.

విన్నపాలను కాంగ్రెస్ ప్రభుత్వమైనా మన్నిస్తుందా?

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏర్పడింది. కానీ, మూడు నెలలుగా సిరిసిల్ల కార్మికులు రోడ్లెకి ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. తమకు న్యాయం చేయాలని ఇప్పటికే ఉప ముఖ్యముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు, ఆ శాఖ కమిషనర్‌కు పలుమార్లు కార్మికులు వినతిపత్రాలు అందజేశారు. గత ప్రభుత్వం పెండింగ్ బిల్లులను చెల్లించకపోవడం వల్ల వస్త్రపరిశ్రమ దెబ్బతినే ప్రమాదం పొంచి ఉందని వేడుకున్నారు. అయినా, రాష్ట్ర సర్కారు వారిపట్ల కనికరం చూపడం లేదు. ఫలితంగా పవర్‌లూమ్ కార్మికుల కుటుంబాలు గడవని పరిస్థితి నెలకొంది. వారంతా రోడ్లెక్కి నెలకుపైగా నిరసనలు చేస్తూనే ఉన్నారు. పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేసి పవర్‌లూమ్ పరిశ్రమను ఆదుకుంటుందా? లేక బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాల మాదిరిగానే వ్యవహరిస్తుందా? అనేది వేచిచూడాల్సిందే.

అవసరమున్నా ఆర్డర్లేవి?

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అవసరాలకు వస్త్రాల అవసరం ఉంటుంది. ఆస్పత్రుల్లో బెడ్‌షీట్లు, ఇతర అవసరాలకు బట్టలు అవసరం. కానీ, ప్రభుత్వాలు మాత్రం చేనేతకు ఆర్డర్లు ఇవ్వడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల్లో పనిచేసే ఆశాలు, అంగన్వాడీలకు, గ్రామపంచాయతీ, ఆర్టీసీ కార్మికులకు, విద్యార్థులకు ఇచ్చే యూనిఫామ్‌ల ఆర్డర్లను చేనేత కార్మికులకు ఇస్తే ఎంతో మందికి ఉపాధి కల్పించి వారి జీవనోపాధిని మెరుగు పర్చొచ్చు. పాలకులు ఈ దిశగా ఆలోచించాలనే డిమాండ్ బలంగా వినిపిస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా ఆదుకునేలా చర్యలు తీసుకో వాలి. లేకపోతే, సిరిసిల్ల మరోమారు ఉరిసిల్లగా మారే ప్రమాదం పొంచి ఉంది.

కార్మికుల కోసం నేడు నిరాహార దీక్ష సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేశ్

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని 485.89 కోట్ల రూపాయల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించి సంక్షోభంలో ఉన్న సిరిసిల్ల పవర్‌లూమ్ పరిశ్రమను గట్టెక్కించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చేతులెత్తి వేడుకుంటున్నాం.

ఏటా ప్రభుత్వ శాఖలకు అవసరమయ్యే వస్త్రతయారీ ఆర్డర్లను చేనేత, పవర్ లూమ్ కార్మికులకు ఇచ్చేలా విధానపరమైన నిర్ణయం తీసుకోవాలి. త్రిఫ్ట్ ఫండ్, యారన్ సబ్సిడీ, నేతన్న బీమా పథకాలను అమలు చేయాలి. నేత కార్మికుల సంక్షేమ కోసం ప్రత్యేక పాలసీ రూపొందించాలి. నేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం నిరాహార దీక్షకు కూర్చోబోతున్నాం.


మళ్లీ యురేనియం అలజడి?

నిక్షేపాల కోసం ఏరియల్ సర్వే

- నల్లమల అడవి, కృష్ణా నది పరివాహకంలో పరిశీలన
- నాగార్జునసాగర్‌లో ఢిల్లీ బృందం మకాం..
- భయాందోళనలో గిరిజనులు

నవతెలంగాణ -పెద్దవూర

నల్లమలలో మళ్లీ యురేనియం అలజడి రేగింది. నల్లమల అడవితోపాటు కృష్ణా నది పరివాహకంలో కేంద్రం గుట్టుచప్పుడు కాకుండా సర్వే చేయడమే ఈ భయాందోళనకు కారణం. నల్లమలలో అరుదైన చెంచు జాతి వారున్నారు. కొన్ని వందల గిరిజన కుటుంబాలున్నాయి. యురేనియం వివిధ ఖనిజాల మిశ్రమంగా ఉంటుందని, దానిని వేరు చేసే ప్రక్రియలో ఏ మాత్రం అలసత్వం ప్రదర్శించినా గిరిజనుల ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని పర్యావరణవేత్తలు చెబుతున్నారు. వారిని వేరే ప్రాంతాలకు తరలించినా, తవ్వకాలతో కృష్ణా నది కలుషితమవుతుందని, దీంతో శ్రీశైలం, నాగార్జునసాగర్ డ్యాంలకు ప్రమాదం పొంచి ఉంటుందని నిపుణులు హెచ్చరించారు. యురేనియం నిక్షేపాల అన్వేషణను తెలంగాణ అటవీ శాఖ కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. కొన్నాళ్లుగా స్తబ్దుగా ఉన్నా మళ్లీ నిక్షేపాల కోసం సర్వేల పేరుతో ఉచిత బోరు తవ్వకాలు చేస్తున్నారు. ఇలా గుట్టు చప్పుడు కాకుండా యురేనియం అన్వేషణ కొనసాగిస్తున్నారని తెలిసింది.



నల్లమల అభయారణ్యం ప్రకృతి రమణీయతకు, అపురూప జంతుజాలానికి నెలవు. ఇక్కడి ప్రాచీన గిరిజన తెగలకు విస్తారంగా ఉన్న కొండలే ఆవాసాలు. ఇప్పుడు వారి భవిత ప్రశ్నార్థకమవుతున్నది. నల్లమల బేసిన్‌లోని ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాల్లో విస్తరించిన ఈ ప్రాంతం యురేనియం అన్వేషణలో పెద్ద యంత్రాల మోతలతో, తవ్వకాలతో తన రూపు కోల్పోనుందని చర్చ సాగుతోంది. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో యురేనియం నిక్షేపాల అన్వేషణకు కేంద్ర అటవీ సలహా మండలి కేంద్ర అణుశక్తి సంస్థకు అనుమతి ఇచ్చింది. అదే జరిగితే అక్కడి చరిత్ర కనుమరుగు కానుంది.

మకాం వేసిన ఢిల్లీ బృందం

నల్లగొండ జిల్లా నల్లమల అటవీ ప్రాంతంలో యురేనియం తవ్వకాల కోసం వేట మళ్లీ మొదలైంది. ఐదు, పది రోజులుగా నాగార్జునసాగర్‌లో ఢిల్లీ బృందం మకాం వేసింది. యురేనియం నిక్షేపాల కోసం వచ్చిన అధికారులు బృందం హెలికాప్టర్ ద్వారా పరిశీలిస్తున్నారు. నంబాపురం, పెద్దగట్టు, కోమటికుంట తండా ప్రాంతాల్లో ప్రతి రోజూ 10 గంటల సమయంలో ఏరియల్ సర్వే నిర్వహిస్తున్నారు. 2003లో యురేనియా కోసం ప్రజాభిప్రాయ సేకరణకు అనుమతి తీసుకున్నారు. ప్రజాభిప్రాయ సేకరణ చేయనీయకుండా అధికారులను అడ్డుకున్నారు పెద్దగట్టు గ్రామస్తులు. స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో బీఆర్ఎస్ పాలనలో యురేనియం తవ్వకంపై పోరాటం చేశారు. దీంతో యురేనియం తవ్వకాలకు బ్రేక్ పడింది. ఇప్పుడు మళ్లీ ప్రారంభమైంది. నల్లమల అటవీ ప్రాంతంలో యురేనియం తవ్వకాలు చేపట్టొద్దని గతంలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసినా.. దానిని పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం, యురేనియం కార్పొరేషన్ ముందుకు సాగుతుండటం గమనార్హం.

2002 నుంచే సర్వే

దేవరకొండ, చందంపేట, పీఏపల్లి మండలాల్లో యురేనియం నిక్షేపాల కోసం 2002 నుంచే అధికారులు సర్వే చేస్తున్నారు. ఈ బాధ్యతను కేంద్ర ప్రభుత్వం యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, భారత అణుపరిశోధన సంస్థలకు అప్పగించింది. అప్పటి నుంచి ఆయా సంస్థల అధికారులు దేవరకొండ నియోజకవర్గంలో సంచరిస్తూ యురేనియం నమూనాలు సేకరిస్తున్నారు. చందంపేట మండలం చిత్రియాల గుట్టల్లో, పెద్దమూల గ్రామంలో 2500 ఎకరాలు, పీఏపల్లి మండలంలో 1104.64 ఎకరాల అటవీభూమి, 196.71ఎకరాల పట్టా భూముల్లో యురేనియం నిల్వలు ఉన్నట్టు గతంలోనే యూసీఐఎల్ అధికారులు నిర్ధారించారు. కానీ, యురేనియం సర్వే, తవ్వకాలను మొదటి నుంచే స్థానికులు వ్యతిరేకిస్తూ పలు ఆందోళనలు కూడా చేశారు.

దేవరకొండ మండలం శేరిపల్లి, ముదిగొండ పరిధిలో 200 ఎకరాలు, చందంపేట మండలం చిత్రియాల, పెద్దమునిగల్ గుట్టల్లో 2500 ఎకరాలు, పెద్ద అడిశర్లపల్లి మండలం నంబాపురం, పెద్దగట్టు పరిసర గ్రామాల్లో 210 ఎకరాల్లో యురేనియం నిక్షేపాలు ఉన్నట్టు కనుగొన్నారు. యురేనియం కోసం తవ్వకాలు చేపడితే పర్యావరణం దెబ్బతినడమే కాకుండా కృష్ణా జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరించారు. దీంతో స్థానికులు ఆ తవ్వకాలను అడ్డుకున్నారు. 2003 ఆగస్టులో అప్పటి నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆర్‌పీ సిసోడియా ప్రజాభిప్రాయ సేకరణ జరిపారు. ఈ ప్రయత్నాలను ప్రజలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నేతలు ముక్తకంఠంతో వ్యతిరేకించారు. 2005లో శేరిపల్లి వద్ద



యురేనియం శుద్ధి కర్మాగారం ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. 2008 నుంచి అణుశక్తి సంస్థ ఖనిజాన్వేషణ మొదలు పెట్టింది. 2014 వరకు ఈ అన్వేషణ కొనసాగింది. ఇవి లభ్యం కావడంతో పెద్దగట్టు, నమ్మపురం, కోమటికుంట తండా ప్రాంతాల్లో డ్రిల్లింగ్ అనుమతుల కోసం అణుశక్తి విభాగం ప్రతిపాదన పంపింది. నాగార్జున సాగర్ ప్రాంతంలోని నిడ్గుల్ రక్షిత అటవీ ప్రాంతంలోని 7 చదరపు కిలో మీటర్లు, అమ్రాబాద్ టైగర్ రిజర్వాయర్‌కు సంబంధించిన 87 చదరపు కిలో మీటర్లలో యురేనియం నిక్షేపాల అన్వేషణ, సర్వేకు కేంద్రం అనుమతి ఇచ్చింది.

గతంలోనూ శాస్త్రవేత్తల బృందం పర్యటన

నాగార్జునసాగర్ ప్రాంతంలో గతంలోనూ యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(యూసీఐఎల్) శాస్త్రవేత్తల బృందం పర్యటించింది. అప్పట్లో నల్లగొండ జిల్లా పీఏపల్లి మండలం పెద్దగట్టు సమీపంలోని నల్లమల గుట్టలను సందర్శించి సర్వే నిర్వహించారు. యువ శాస్త్రవేత్తలు యూసీఐఎల్ ఆధ్వర్యంలో పెద్దగట్టు, నంభాపురంలో యురేనియం నిక్షేపాలను గుర్తించిన గుట్టలను పరిశీలించారు. నమూనాల కోసం గతంలో తవ్విన బోరుబావులను పరిశీలించారు. మట్టి నమూనాలు సేకరించారు. నాగార్జున సాగర్ బ్యాక్ వాటర్ పరిసరాల్లో యురేనియం ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. పెద్దగట్టు, నంభాపురం ప్రాంతాల్లోని భూగర్భ జలాల్లో యురేనియం అత్యంత ప్రమాదకర స్థాయిలో ఉన్నట్టు అటామిక్ మినర్స్ డైరెక్టర్ ఇచ్చిన నివేదిక సంచలనం రేపుతోంది. పెద్దగట్టు, నంభాపురం పరిసరాల్లో గతేడాది 25బోరు బావుల్లో నీటిని సేకరించి పరీక్షలు నిర్వహించారు. ఎల్ 21శాంపిల్స్‌లో అత్యంత ప్రమాదకర స్థాయిలో యురేనియం ఉన్నట్టు వెల్లడైంది. ఇప్పటికే దశాబ్ద కాలంగా పెద్దగట్టు గ్రామస్తులు భూగర్భ జలాలను తాగునీటికి వినియోగించడం లేదు. కేవలం వ్యవసాయానికి మాత్రమే వినియోగిస్తున్నారు. నంభాపురం నుంచి 8 కిలో మీటర్ల పరిధిలో నీటి నమూనాలను అటామిక్ మినరల్స్ డైరెక్టరేట్ సేకరించింది. దాదాపు 8 నెలలపాటు శాంపిల్స్ సేకరించి జరిపిన పరీక్షల్లో యురేనియం స్థాయి 2 వేల 168 పీపీబీ ఉన్నట్టు నిర్ధారించింది. అప్పట్లో రాజుకున్న వివాదం మళ్లీ తెరపైకి వచ్చే అవకాశాలు ఉండటంతో ప్రజల్లో భయాందోళన నెలకొంది.

దేహదానం చేసిన సురేశ్ ఆదర్శనీయుడు : జేవీవీ ఘన నివాళి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తన జీవిత కాలంలో నిస్వార్థంగా సమాజ మార్పు కోసం కషి చేసిన సురేశ్ తన మరణానంతరం కూడా దేహదానంతో మరింత గొప్ప ఆదర్శాన్ని నెలకొల్పారని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ కోయ వెంకటేశ్వరరావు, శ్రీనాథ్ పేర్కొన్నారు. శరీర దానంతో మనిషి జీవిత కాలాన్ని పెంచుదామనీ, మెడికల్ కాలేజీలకు అవయవ దానం చేస్తే మరింతమంది నైపుణ్యం కలిగిన వైద్యులు తయారవుతారని వారు తెలిపారు. తద్వారా మనం చనిపోయినా నలుగురికి విజ్ఞానాన్ని అందించడానికి ఉపయోగపడతామని చెప్పారు. దేహదానంతో వైద్య విద్యార్థులకు పాఠాలు నేర్పించవచ్చన్నారు. జనవిజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య సబ్ కమిటీ కన్వీనర్ అనుమకొండ సురేశ్ బ్రెయిన్ క్యాన్సర్ బారినపడి వ్యాధి ముదరడంతో మంగళవారం మరణించారు. ఆయన పార్థీవ దేహాన్ని తన అంతిమ కోరిక మేరకు సిద్దిపేటలోని సురభి వైద్య కళాశాలకు ఆయన కుటుంబ సభ్యులు అప్పగించారు. సురేశ్ పార్థీవ దేహాన్ని సురభి వైద్య కళాశాల అనాటమీ విభాగాధిపతి డాక్టర్ సమత రోష్ని స్వీకరించారు. ఈ సందర్భంగా సురేశ్ భార్య పద్మ, కుమార్తె సునయన, అల్లుడు లోకనాథంను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా జేవీవీ రాష్ట్ర కమిటీ, పలు జిల్లా కమిటీలు సురేశ్ కు ఘనంగా నివాళులు అర్పించారు.డాక్టర్ కోయ వెంకటేశ్వరరావు, శ్రీనాథ్ మాట్లాడుతూ పునర్జన్మ, స్వర్గనరకాలు, మోక్షం తదితరమైన వాటిని జన విజ్ఞాన వేదిక ప్రచారం చేయదనీ, అయితే శరీర, అవయవ దానాలతో మనిషి జీవిత కాలాన్ని మరింత పెంచవచ్చని అభిప్రాయపడ్డారు. దేహ దానంతో నైపుణ్యం కలిగిన వైద్యులను భావితరాలకు అందించే వీలుందని తెలిపారు. అయితే శరీర, అవయవదానాల పైన ప్రజల్లో సరైన అవగాహన లేదని వారు ఆవేదన వ్యక్తం చేసారు. వీటి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టాలని వారు ఈ సందర్భంగా కోరారు.





(ఫైల్)

వైద్యరంగం దినదినాభివృద్ధి చెందుతుందని, వివిధ మానవ అవయవాల మార్పిడి చేయగల స్థాయికి వైద్య శాస్త్రం ఎదిగిందని గుర్తుచేశారు. అందులో భాగంగానే రక్తదానం, నేత్రదానం, చర్మ దానం, అవయవ దానం, శరీర దానం లాంటి పలు కొత్త దానాలు ఉనికిలోకి వచ్చాయని చెప్పారు. నేత్రదానంతో అంధులకు చూపు తెప్పించవచ్చని చెప్పారు. దేశంలో కార్నియా దెబ్బతిని చూపు కోల్పోయిన వారు 10 లక్షల మందికి పైగా ఉన్నారని తెలిపారు. దేశంలో ప్రతి ఏటా వీరి సంఖ్య 25000 అదనంగా చేరుతుందన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం కోటి మంది మరణిస్తున్నా, అందులో కేవలం 30 వేల మంది మాత్రమే నేత్రదానం చేస్తున్నారని వివరించారు. నేత్రదానం, అవయవ దానం, శరీర దానం పట్ల ప్రజల్లో మరింత అవగాహన పెరగాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. మరణానంతరం పార్థీవ దేహాన్ని కాల్చడం, పాతి పెట్టడం వలన ఉపయోగం లేదని స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీలకు శరీరాన్ని దానం చేస్తే మరింత నైపుణ్యవంతమైన వైద్య బోధనా ప్రమాణాలు నెలకొల్పడానికి ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. అందుకే ప్రతి ఒక్కరూ శరీర దానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు ప్రొఫెసర్ రామచంద్రయ్య, ఛాయ మోహన్, వరప్రసాద్, రాజా, ఆనంద్ కుమార్, జగన్మోహన్ రావు, రమణారెడ్డి, వెంకటరమణ, ఎం.శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా నుండి బురాన్, మల్లయ్యచారి, నాగరాజు, శ్రీనివాస్, శంకర్రావు, జెన్ని, హైదరాబాద్ జిల్లా నుండి లింగస్వామి, వినోద్, రంగారెడ్డి జిల్లా నుండి ప్రహ్లాద, జయబాబు, కుర్మయ్య, కృష్ణమోహన్, రమేశ్, నల్లగొండ జిల్లా నుంచి సైదులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ వ్యాఖ్యలు గర్హనీయం

- నీచమైన భాషకు ఆద్యుడాయనే!
- రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కరీంనగర్ సభలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు గర్హనీయమని రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. ఒక పన్ను పాడైతే అన్ని పండ్లన్నీ పీకేసుకుంటామా అంటూ ఆయన మాట్లాడాన్ని తప్పు పట్టారు. నీచమైన భాషకు ఈ రాష్ట్రంలో ఆద్యుడు కేసీఆరేనని గుర్తు చేశారు. పాడైంది పన్ను కాదనీ, కాళేశ్వరానికి వెన్నెముకలాంటి మేడిగడ్డ బ్యారేజ్ అని ఆందోళన వ్యక్తం చేశారు. అన్నారం సుందిళ్ల కూడా దెబ్బతిన్నాయని చెప్పారు. కేంద్ర జలవనరుల నిపుణులతో పాటు రాష్ట్రానికి చెందిన ఇంజినీర్లు సైతం కాళేశ్వరం నిర్మాణలోపాలను ఎత్తిచూపుతున్నా బీఆర్ఎస్ నేతలు సమస్యను చిన్నదిగా చూపించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దేశాన్ని బాగుచేయడం పక్కన పెట్టి ముందు పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులను వెతుక్కోవాలని కేసీఆర్‌కు ఈ సందర్భంగా పొంగులేటి సూచించారు. గత సర్కార్ హయాంలో జరిగిన పాలనపరమైన తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వంపై రుద్దేందుకు మాజీ సీఎం ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. కరువుకు కాంగ్రెస్ పార్టీకి ఏమైనా సంబంధం ఉందా? అని అన్నారు. మా ప్రభుత్వం డిసెంబర్ 7న ఏర్పడిందని తెలిపారు. అప్పటికే వర్షాకాలం సీజన్ ముగిసిందనే విషయాన్ని కేసీఆర్ గుర్తుంచుకోవాలని హితవు పలికారు.

కేసీఆర్‌పై బురద జల్లడమే కాంగ్రెస్, బీజేపీ ఎజెండా

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై బురద జల్లడమే లక్ష్యంగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పని చేస్తున్నాయని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ నేతలు మోడీ, అమిత్ షాలు పదేండ్లుగా కేసీఆర్‌పై నిందలు మోపడం తప్ప ఒక్కటీ నిరూపించడం లేదని గుర్తు చేశారు. దక్షిణాదిలో ఉనికే లేని ఆ పార్టీకి అభ్యర్థులు దొరక్క పోవడంతో బీఆర్ఎస్ నేతలను పార్టీలో చేర్చుకొని బీజేపీ, కాంగ్రెస్ టికెట్లిస్తున్నారని విమర్శించారు. తమ పార్టీని వీడుతున్న నేతల గురించి ప్రజాక్షేత్రంలో జనమే తేలుస్తారని హెచ్చరించారు. ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రాంతీయ పార్టీల హక్కులను రెండు పార్టీలు హరిస్తున్నాయని ఆరోపించారు. కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా చేస్తామన్న కాంగ్రెస్ నినాదం హస్యాస్పదమని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రితో పాటు ఆ పార్టీ నేతలు తమ భాషను మార్చుకోవాలని సూచించారు. ప్రభుత్వాన్ని కూల్చేస్తామన్న బీజేపీ నేతల గురించి మాట్లాడే దమ్ము కాంగ్రెస్ నేతలకు లేదని విమర్శించారు. మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మెన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి, మన్నె గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

కోర్టు తిరస్కరించిన వారిని నామినేట్ చేయడం అప్రజాస్వామికం : దాసోజు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైకోర్టు తిరస్కరించిన ప్రొఫెసర్ కోదండరామ్, అమీర్ అలీఖాన్‌లను రాష్ట్ర క్యాబినెట్ తిరిగి శాసన మండలికి నామినేట్ చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్ ఒక ప్రకటనలో విమర్శించారు. ఇలాంటి చర్యలు ఫ్యూడల్ మనస్తత్వానికి నిదర్శనమని ఆరోపించారు. గవర్నర్ నిర్ణయం పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో గతంలో హైకోర్టు తిరస్కరించిన పేర్లను తిరిగి పంపడం సరికాదన్నారు. హైకోర్టు ఆదేశాలకు, రాజ్యాంగ స్ఫూర్తికి కట్టుబడి వుండాలని ఈ మేరకు ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఆమె జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్, భారత జాగృతి శ్రేణులు హైదరాబాద్‌లోని ఆమె ఇంటికి చేరుకొని భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. జన్మదినం సందర్భంగా కవిత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. కాగా తనకు శుభాకాంక్షలు తెలిపిన అభిమానులకు ఆమె కతజ్ఞతలు తెలిపారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చండి

- మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే మాట ఏమోగానీ ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళలకు ప్రతి నెలా రూ. 2,500, ప్రస్తుతం ఉన్న పింఛన్ రూ.4,000 మొదలగు హామీలపై సర్కార్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్ పార్టీ సాధ్యం కాని హామీలిచ్చిందన్నారు. ఆ పార్టీ పెట్టిన వంద రోజుల గడువు సమీపిస్తున్నా మొత్తం 13 హామీల్లో నాలుగు కూడా ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో ఆచరణకు నోచుకోలేదని విమర్శించారు.

ఎస్సారెస్పీలో నీటి కొరతకు కేసీఆర్‌దే నైతిక బాధ్యత : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎస్సారెస్పీలో నీటి కొరత రావడానికి మాజీ సీఎం కేసీఆర్‌దే నైతిక బాధ్యత అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విమర్శించారు. వర్షాకాలంలో మేడిగడ్డ నీటిని ఎస్సారెస్పీకి తరలించలేదని ఆరోపించారు. ఈశాన్య రుతుపవనాలు మొండికేయడంతో ఆశించిన స్థాయిలో వర్షం కురవలేదనీ, మేడిగడ్డ నీటిని ఎందుకు విడుదలచేయలేదని ప్రశ్నించారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జీవన్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పవర్ ప్లాంట్‌పై జ్యూడిషియల్ విచారణకు ఆదేశించడంతో కేసీఆర్‌కు గుబులు మొదలైందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో దేశంలో బీజేపీ తుడిచి పెట్టుకపోవడం ఖాయమని తెలిపారు. ఆ పార్టీ ప్రజా ప్రయోజనాలను పట్టించుకోలేదని విమర్శించారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో (2014) బీజేపీ ఏం చెప్పిందో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. ఎలక్టోరల్ బాండ్లను బయట పెట్టేందుకు బీజేపీ సర్కారు ఎందుకు భయపడుతుందని ప్రశ్నించారు. దేశంలో మళ్లీ ఆ పార్టీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఉండబోవని ఆందోళన వ్యక్తం చేశారు.

నీరటి రవి ఆత్మహత్య కేసులో

పలువురి అరెస్టు

- ఒత్తిడి, బెదిరింపులతోనే ఆత్మహత్య
- డబ్బులు ఎగ్గొట్టిన జీఎస్ఎన్ ఫౌండేషన్
- బెదిరింపులకు పాల్పడిన విలేకరులు
- చేసేదేమీ లేక పిల్లలను చంపి, ఆత్మహత్య చేసుకున్న రవి
- మీడియాకు వివరాలు వెల్లడించిన.. రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్

నవతెలంగాణ-గండిపేట్

రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం టంగుటూరులో చిట్టీల పేరుతో మోసపోయి పిల్లలను చంపి, తండ్రి ఆత్మహత్య చేసుకున్న ఘటనలో అసలు కారకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులకు సంబంధించిన వివరాలను నార్సింగి ఏసీపీ కార్యాలయంలో రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ మీడియాకు వెల్లడించారు. శంకర్‌పల్లి మండలం టంగుటూరు గ్రామానికి చెందిన నీరటి రవి 2022లో టంగుటూరుకి చెందిన తిరుపతిరావు అనే వ్యక్తి ద్వారా విజయనగరంకు చెందిన జీఎస్ఎల్ ఫౌండేషన్ మనీ సర్క్యులేషన్‌కి చెందిన దాంట్లో సభ్యునిగా చేరారు. జీఎస్ఎన్ ఫౌండేషన్‌లో ముందుగా రూ.2వేలు కడితే 45 రోజుల తర్వాత కట్టిన డబ్బులు మొత్తం తిరిగి ఇచ్చి ప్రతి నెలా రూ.1000 చొప్పున ఆరు నెలలు ఇచ్చేవారు. రవి తన ఊర్లో ఉన్న వారితో జీఎస్ఎన్ ఫౌండేషన్‌లో పెద్ద ఎత్తున డబ్బులు కట్టించారు. రవి సేకరించిన డబ్బు తిరుపతి రావుకు పంపగా తిరుపతిరావు ప్రతినెలా రవికి, సభ్యులకు తిరిగి డబ్బులు చెల్లించేవాడు. అయితే మూడు నెలల నుంచి ఫౌండేషన్ తరపున తిరుపతిరావు డబ్బులు



చెల్లించకపోవడంతో రవిని గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామాల సభ్యులు డబ్బుల గురించి అడిగారు. ఈ విషయం బయట తెలియడంతో శంకర్‌పల్లి మండలానికి చెందిన ప్రధాన పత్రికలు, చిన్న పత్రికల విలేకరుల సైతం వార్తలు రాస్తామని రవిని బెదిరించారు. తమకు రూ.20లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రవి తన భార్య పుస్తెల తాడు తాకట్టు పెట్టి రూ.2.50 లక్షలు తెచ్చి విలేకరులకు ఇచ్చాడు. శంకర్‌పల్లి గ్రామానికి చెందిన హోంగార్డు నాగరాజు భార్య మణి కూడా రవి ద్వారా డబ్బులు పెట్టింది. వారు కూడా డబ్బుల కోసం రవిని ఒత్తిడి చేశారు. దాంతో వారికి కొంత డబ్బు చెల్లించాడు. మిగతా డబ్బుల గురించి రవిని ఒత్తిడి చేశారు. వారి బాధలు తట్టుకోలేక రవి తన ముగ్గురు పిల్లలను చంపి, అతనూ ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు కేసుతో సంబంధం ఉన్న విలేకరులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, హోం గార్డు అల్లూరి రాజు అలియాస్ నాగరాజును అరెస్టు చేశారు. జీఎస్ఎన్ ఫౌండేషన్ తిరుపతిరావు, శ్రీనివాస్, శ్రీనివాస్, వడ్డే మహేష్, మనీలా రామకృష్ణ పరారీలో ఉన్నారు.

సీఏఏ ప్రక్రియ షురూ

- పౌరసత్వం కోసం ఇప్పటికే ప్యానెల్స్ ఏర్పాటు
- ప్రత్యేక వెబ్ పోర్టల్ ప్రారంభం

న్యూఢిల్లీ: సీఏఏ కింద నిబంధనలను నోటిఫై చేసిన ఒక రోజు తర్వాత.. పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకునేందుకు వీలుగా కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్యానెల్స్, ప్రత్యేక వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది. సీఏఏ, 2019 కింద అర్హత ఉన్న వ్యక్తులు ఈ పోర్టల్‌లో పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని కేంద్ర హోం శాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు. అప్లికేషన్లను సులభతరం చేయటానికి త్వరలో మొబైల్ యాప్ కూడా ప్రారంభించనున్నారు. పౌరసత్వం మంజూరుపై నిర్ణయం తీసుకోవటానికి మంత్రిత్వ శాఖ ఒక అధికార ప్యానెల్‌ను ఏర్పాటు చేసింది. అలాగే పత్రాలను ధృవీకరించే జిల్లా స్థాయి కమిటీలను సైతం ఏర్పాటు చేసింది.

సీఏఏకు వ్యతిరేకంగా ఆందోళనలు

సీఏఏకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ చట్టానికి వ్యతిరేకంగా అసోంలో 'సర్వత్మక్ హర్తాల్' (సంపూర్ణ సమ్మె)కు



కాంగ్రెస్ నేతృత్వంలోని 16 పార్టీల యునైటెడ్ ప్రతిపక్ష ఫోరమ్ పిలుపునిచ్చింది. అయితే, ఈ ఫోరమ్ నాయకులకు గువహతి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ లీగల్ నోటీసు జారీ చేయటం గమనార్హం.హర్తాళ్‌తో రోడ్డు దిగ్బంధనం, దుకాణాలు, ఇతర వ్యాపార సంస్థలు బలవంతంగా మూసివేయటం, ప్రభుత్వ, ప్రయివేట్ ఆస్తులకు నష్టం జరిగే అవకాశం ఉన్నదని నోటీసులో పేర్కొన్నారు. ఆల్ అస్సాం స్టూడెంట్స్ యూనియన్, 30 రాజకీయేతర సంస్థలు, అసోమ్ జాతీయతబడి యుబా చత్ర పరిషత్, సీపీఐ(ఎం), కాంగ్రెస్, రైజోర్ దళ్‌లు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిరసనలు చేపట్టాయి. పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేసి పదుల సంఖ్యలో ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు.

'రాజ్యాంగ విరుద్ధం..వివక్షపూరితం'

సీఏఏ అమలుకు వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మద్దతు పలుకుతున్నారు. నోటిపై చేసిన నియమాలు "రాజ్యాంగ విరుద్ధమైనవి..వివక్షపూరితమైనవి" అని అన్నారు.

కౌన్సిలర్ రోహిణి రెడ్డికి ఉమెన్ ఎక్సలెంట్ అవార్డు

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

మెగాసిటీ నవకళా వేదిక ఆధ్వర్యంలో నగరంలోని రవీంద్ర భారతిలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో పెద్దఅంబర్ పేటకు చెందిన కౌన్సిలర్, ప్రొఫెసర్ టి. రోహిణిరెడ్డి ఉమెన్ ఎక్సలెంట్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మెగా నవకళా వేదిక ద్వారా ఫీల్డ్ ఆఫ్ అకాడమిక్ అండ్ పాలిటిక్స్ ఉమెన్స్ ఎక్సలెంట్ అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించినప్పుడే మహిళా సాధికారిక సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ కృష్ణమోహన్ రావు, అధ్యక్షులు దైవాజ్ఞ శర్మ అంతర్జాతీయ డయాబెటిస్ నిపుణులు నక్కన శోభాదేవి, హైకోర్టు అడ్వకేట్ డి.ఎల్ పాండు, శ్రీనిధి సెక్యూర్ ప్రైవేట్ లిమిటెడ్ సేల్స్ సపోర్ట్ మేనేజర్ కంజర్ల ఈశ్వర్ చారి, వివిధ రంగాలకు చెందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా రఘువీర్ రెడ్డి బాధ్యతలు



నవతెలంగాణ - సంతోష్ నగర్

సంతోష్ నగర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా పి.రఘువీర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన పి.శివచంద్ర బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న 1998 బ్యాచ్ కు చెందిన పి.రఘువీర్ రెడ్డిని సంతోష్ నగర్‌కు బదిలీ చేస్తూ నగర పోలీసు కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఇన్‌స్పెక్టర్‌ను సిబ్బంది, నాయకులు శాలువాలతో సన్మానించి, ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను
పేదలు సద్వినియోగించుకోవాలి



- హైదరాబాద్ అదనపు కలెక్టర్ కదిరవన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

పేద ప్రజలకు ఆర్థిక సహాయం, వారి ఇతర సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం సహకరిస్తుందని, ప్రభుత్వ పథకాలను వారు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.కదిరవన్ అన్నారు. బుధవారం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పీఎం సూరజ్ పోర్టల్‌ను నరేంద్ర మోడీ వర్చువల్ పద్ధతిన ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ కొత్తపేట్ సురభి ఎలైట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అదనపు కలెక్టర్.. సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ పునీత్ గార్గ్, వివిధ శాఖల అధికారులతో కలిసి తిలకించారు.

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, జిల్లా యంత్రాంగం పేదలకు ఆర్థిక సాయం, ఇతర సమస్యల పరిష్కారానికి సహకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం కృష్ణన్, యూబీఐ జనరల్ మేనేజర్ రఘునాథ్ రెడ్డి, ఎల్‌డీఎం జీఎం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

'మహనీయుల జయంతి, వర్ధంతిలను జయప్రదం చేయండి'



నవతెలంగాణ - తుర్కయంజాల్

కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశాన్ని జిల్లా కార్యాలయం రాగాన్నగూడ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సామెల్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బోడ సామెల్, మస్కు ప్రకాష్ కారత్‌లు మాట్లాడారు. ఏప్రిల్‌లో జరిగే మహనీయుల జయంతి, వర్ధంతిలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేవీపీఎస్ గత కొన్ని సంవత్సరాలుగా ఏప్రిల్ మాసాన్ని మహనీయుల మాసంగా ప్రకటించుకొని ప్రతి సంవత్సరం మహనీయులు పూలే, అంబేద్కర్ జాతరల పేరుతో సభలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ప్రతీ సంవత్సరం లాగే 2024 ఏప్రిల్‌లో రంగారెడ్డి జిల్లాలో ఇబ్రహీంపట్నం, ఆమనగల్, ఎల్బీనగర్ కేంద్రాలలో పూలే, అంబేద్కర్ మహనీయుల జాతరలను ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నిర్వహించాలని భావించిందన్నారు. ప్రభుత్వాలు ఎస్సీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలు వెంటనే విడుదల చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో భూ సమస్యలు అనేకం ఉన్నాయని, అసైన్మెంట్ భూముల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మనోహర్, ఎం ఆనంద్, ఇల్లూరి భాస్కర్, డాక్టర్ కొండిగారి బుచ్చయ్య, జిల్లా నాయకులు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బ నుంచి జీహెచ్ఎంసీ కార్మికులను కాపాడాలి



- పని గంటల్లో మార్పులు చేయాలి
- సీఐటీయూ డిమాండ్

నవతెలంగాణ - ఎల్బీనగర్

జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ఈ వేసవిలో వడదెబ్బకు గురై అనారోగ్యాల పాలవుతున్నారని సీఐటీయూ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు పనిగంటలలో మార్పులు చేయాలని కోరుతూ జోనల్ కమిషనర్‌కు, హయత్ నగర్, ఎల్బీనగర్, సరూర్ నగర్ సర్కిల్ కమిషనర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ గత పది రోజుల నుండి ఎండ తీవ్రత ఎక్కువగా ఉందన్నారు. ఈ క్రమంలో కార్మికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. కార్మికుల ఆరోగ్య , రక్షణ కోసం ఉదయం 6 గంటల నుండి 12 గంటల మధ్యనే విధులు నిర్వహించే విధంగా పని వేళలు మార్చాలని జోనల్, డిప్యూటీ కమిషనర్లను కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కీసర నర్సిరెడ్డి, జీహెచ్ఎంసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు హర్షనీయం'

నవతెలంగాణ - బడంగ్ పేట్

రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తొలిసారిగా పద్మశాలి అభివృద్ధి కోసం ప్రత్యేకంగా పద్మశాలి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం హర్షనీయమని రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్న రవికుమార్ అన్నారు.

ఈ మేరకు బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి వర్గం ఆమోదం తెలపడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్పొరేషన్ ఏర్పాటుతో పద్మశాలీలు ఆర్థికాభివృద్ధితో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం నాయకులు పున్న రామలింగం నేత, పీర్ల పురుషోత్తం నేత, జనరల్ సెక్రటరీ అంకం శ్రీనివాస్ నేత, మచ్చ వరలక్ష్మి నేత, సెక్రటరీ సత్యసాయి బాబు నేత, సంగారెడ్డి అధ్యక్షులు బాలె ప్రవీణ్ నేత, దత్తాత్రేయ నగర్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ ఏలే నరేందర్ నేత, మస్న అశోక్ నేత, కర్నాటి లింగయ్య నేత, మస్న మురళీధర్, భోగ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



సకాలంలో పన్నులు చెల్లించాలి



- కమిషనర్ వాణి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి, జల్‌పల్లి అభివృద్ధికి సహకరించాలని జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ వాణి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బుధవారం రెవెన్యూ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇంటి పన్నులు చెల్లించి, మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఇంటి పన్నుల చెల్లింపు విషయంలో ఎలాంటి తప్పులు ఉన్న సరిచేయుటకు గాను వారంలో ఆది, మంగళ, గురువారం రోజులలో ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 నిమిషాల వరకు ఫిర్యాదులు స్వీకరించబడతాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

రౌడీ షీటర్లపై నిఘా : ఏసీపీ కృష్ణయ్య



నవతెలంగాణ - హయత్ నగర్

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో శాంతి భద్రతల విషయంలో రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంటుందని ఎల్బీనగర్ డివిజన్ ఏసీపీ కృష్ణయ్య హెచ్చరించారు. ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో 12 మంది రౌడీ షీటర్లకు బుధవారం కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా సరే శాంతి భద్రతల విషయంలో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదన్నారు. కావున అనవసరంగా రౌడీ షీటర్లు ఇతర విషయాల్లో జోక్యం చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట ఎల్బీనగర్ ఇన్‌స్పెక్టర్ రామాంజనేయులు, ఎస్ఐలు తదితరులు ఉన్నారు.

అశోక్‌ను ఆస్పత్రికి తరలించిన పోలీసులు

నవతెలంగాణ - చైతన్యపురి

మెగా డీఎస్సీ, ఉద్యోగ నోటిఫికేషన్లు కోరుతూ నిరుద్యోగులతో కలసి చైతన్యపురిలోని తన ఇంట్లో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న అశోక అకాడమీ చైర్మన్ అశోక్‌ను అర్ధరాత్రి భారీ పోలీసు బలగాలతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఉస్మానియాలో కూడా దీక్ష కొనసాగిస్తున్న అశోక్, నిరుద్యోగులు.

యాచకురాలి హత్య కేసులో వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ- హయత్‌నగర్

ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పక్కన జరిగిన యాచకురాలి హత్య కేసులో ఓ వ్యక్తిని బుధవారం అరెస్ట్ చేశారు. ఈనెల 10న ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో యాచకురాలిని కత్తితో గొంతు కోసి హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ కేసుపై పోలీసులు విచారణ చేపట్టారు. ఆ యాచకురాలిని అనుమానంతో ఆమె భర్త తుమ్మరే బసంత్ సింగ్ హత్య చేసినట్టు ఎల్బీనగర్ ఇన్‌స్పెక్టర్ రామాంజనేయులు తెలిపారు. ఈ మేరకు తుమ్మరే బసంత్ సింగ్‌ను అదుపులోకి తీసుకుని, రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.

ఘనంగా ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - చైతన్యపురి

రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేయించారు. అనంతరం కార్యకర్తలు, నాయకులు గజమాలతో ఉపేందర్ రెడ్డిని సన్మానించారు.

ఒక్క అవకాశం ఇవ్వండి : ఈటల



నవతెలంగాణ -హయత్‌నగర్

మల్కాజిగిరి ఎంపీగా ఒక్క అవకాశం ఇవ్వాలని బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఓటర్లను విజ్ఞప్తి చేశారు. రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఎల్బీనగర్ అసెంబ్లీ ముఖ్య నాయకుల సమావేశంలో ఈటల పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం మన భారత దేశ సర్వతోముఖాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని, తద్వారా విదేశాలలో నివసిస్తున్న ప్రవాస భారతీయులందరూ గర్వంగా మేము భారతీయులం అనే విధంగా చెప్పుకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. డిజిటల్ విప్లవాన్ని అతి సామాన్య వ్యక్తికి కూడా అందుబాటులోకి తెచ్చిన ఘనత మన కేంద్ర ప్రభుత్వానిది అని కొనియాడారు. పోగొట్టుకున్న చోటే వెతుక్కోవాలి అనే మన తెలుగు నానుడికి ప్రతీకగా అయోధ్యలో బాల రాముని మందిరం ఎటువంటి మత విద్వేషాలకు తావు ఇవ్వకుండా పూర్తి చేశారని గుర్తుచేశారు. దేశంలోనే అతిపెద్ద లోక్ సభ నియోజకవర్గమైన మల్కాజ్గిరిని ఉన్నతమైన స్థాయిలో ఉంచాలని విజ్ఞప్తి చేశారు. తదనంతరం మన్సూరాబాద్‌లో ఉన్న హరిణ వనస్థలిలో మార్నింగ్ వాకర్స్‌తో ముచ్చటించారు. ఆయన వెంట అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, వసపల్ శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జి గోలి మధుసూదన్ రెడ్డి, కార్పొరేటర్లు కొప్పుల నరసింహారెడ్డి, రంగ నరసింహ గుప్తా, చింతల సురేందర్ యాదవ్, బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, నాయికోటి పవన్ కుమార్, కళ్లెం జీవన్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, పాదూరి కరుణ తదితరులు పాల్గొన్నారు.

రెండు ఎస్టీపీ పనులను పరిశీలించిన ఎండీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి చేపడుతున్న ఎస్టీపీ ప్రాజెక్టులో భాగంగా.. నాగోల్, అంబర్‌పేట్‌లో నిర్మిస్తున్న మురుగు నీటి శుద్ధి కేంద్రాల్ని ఎండీ సుదర్శన్ రెడ్డి బుధవారం పరిశీలించారు. మొదటగా నాగోల్ ఎస్టీపీ వెళ్లిన ఆయన.. అక్కడి పనుల గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న చిన్న చిన్న పనుల్ని త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు.

అందుకోసం తగినంత కార్మికులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అవసరమైతే అదనపు సిబ్బందిని సమకూర్చుకోవాలని సూచించారు. సివిల్ పనులు పూర్తి చేసి.. ఎలక్ట్రో మెకానిక్ యంత్రాల బిగింపు పనుల్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. తర్వాత అంబర్ పేట్ ఎస్టీపీని పరిశీలించి.. వివరాలు అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ -1 శ్రీధర్ బాబు, ప్రాజెక్టు డైరెక్టర్ -2 సుదర్శన్, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.


సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-తుర్కయంజాల్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు స్వప్న మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ వేతనాలు, మెస్ బిల్లులు, గుడ్డు బిల్లులు రాకపోవడం వలన పిల్లలకు వంట చేసి పెట్టడానికి ఇబ్బందులు పడుతున్నామన్నారు. అప్పులు చేసి వండి పెడుతున్నా బిల్లులు సకాలంలో రాకపోవడం వలన వడ్డీలు కట్టలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. షాపులలో ఉద్దెర ఇవ్వడం లేదని, దీంతో అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఎన్నికల ముందు గత బీఆర్ఎస్ ప్రభుత్వం బ్రేక్ఫాస్ట్ పెట్టాలని చెప్పడంతో నాలుగు నెలల నుండి ఉదయం పూట అల్పాహారం పెడుతున్నామని తెలిపారు. కానీ ఇప్పటివరకూ ఆ అల్పాహారం బిల్లులు రాలేదన్నారు. వస్తాయో రావో కూడా తెలియడం లేదన్నారు. కావున వెంటనే పెండింగ్ బిల్లులు వచ్చే విధంగా చూడాలని కోరారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన కార్మికులకు వంట సామాగ్రి, డ్రెస్ కోడ్, ఐడెంటి కార్డులు, జీవిత బీమా సౌకర్యాలు కల్పించి, వేతనాలు పెంచాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అలివేల, గణేష్, లక్ష్మమ్మ, శిరీష, మల్లారి, రంగమ్మ, మంగ పాల్గొన్నారు.


సౌత్ కాలనీ అధ్యక్షుడిగా మహేందర్ రెడ్డి



నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం సౌత్ కాలనీ అధ్యక్షుడిగా మహేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్‌ను ఆమె కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో పర్యటించి, సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్‌ను కోరారు. అనంతరం కాలనీ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన మహేందర్ రెడ్డి, పావనీలను కార్పొరేటర్ శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. తర్వాత కార్పొరేటర్ మాట్లాడుతూ త్వరలో కాలనీలో పర్యటించి, సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, రాంప్రసాద్, ఎస్ఎన్ రెడ్డి, శ్రీకృష్ణ, హనుమంతరావు, సుమతి, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

చిరకాల కోరిక ఫలించింది



- టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంటు అధ్యక్షులు పీ.సాయిబాబా

నవతెలంగాణ - సిటీబ్యూరో

తెలుగు వారి చిరకాల స్వప్నం ఫలించిందని సికింద్రాబాద్ పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు పీ.సాయిబాబా అన్నారు. నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్లో స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్)కు భారతరత్న అవార్డు ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్‌కు భారతరత్న అవార్డు ప్రకటిచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి నల్లెల్ల కిషోర్‌తో కలిసి స్వీట్లు పంచి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీ. సాయిబాబా మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న తెలుగు వారి చిరకాల స్వప్నం ఫలించిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పీ.బాలరాజ్ గౌడ్, పెద్దోజు రవీంద్రాచారి, రామ్ నారాయణ యాదవ్, ఎం.కె.భోసు, ప్యాట నందకిషోర్, జీ.యాదగిరి రావు, ఎస్ ప్రకాష్, తార్నాక శ్యామ్, దినేష్, టీ.అనిల్ తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు జయంతిని మలక్‌పేట్ బ్లాక్ అధ్యక్షులు కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందరర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ ఓబీసీ వైస్ చైర్మన్ చౌకి రవికుమార్ పటేల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంట్ల కృష్ణ, ఆకుల రాజు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - సంతోష్‌నగర్

నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

- మున్సిపల్ చైర్మెన్ చంద్రారెడ్డి



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీని అన్ని రంగలల్లో అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీలోని 20 వార్డులో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం చైర్మెన్ మాట్లాడుతూ.. దశల వారీగా ఆయా కాలనీలల్లో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బండారు మల్లేశ్ యాదవ్, కౌన్సిలర్ అన్నంరాజు సుమిత్ర సురేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మదిరెడ్డి భూపాల్ రెడ్డి, వార్డు కమిటీ అధ్యక్షుడు భాస్కరా రామారావు, రాథోడ్, నరేందర్ రెడ్డి, విమల , భాగ్యలక్ష్మి కాలనీ వాసులు పాల్గొన్నారు.

బోడుప్పల్‌లో అర్ధరాత్రి దొంగల హల్ చల్



నవతెలంగాణ-బోడుప్పల్

మేడిపల్లి పీఎస్ పరిధిలోని బోడుప్పల్ కార్పొరేషన్‌లో దొంగలు హల్ చల్ చేశారు. అర్ధరాత్రి ఇంట్లోకి చొరబడి దొంగతనానికి ప్రయత్నిచడంతో కాలనీవాసులు, ఇంటి యజమానులు దొంగను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో బుధవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని రామలింగం కాలనీ ఫేజ్-2లో అర్ధరాత్రి దాటాక ఒక వ్యక్తి ఒక ఇంట్లోకి ప్రవేశించిన అలికిడి వచ్చింది. ఇంటి యజమాని అప్రమత్తమై కాలనీ వాసులు సహకారంతో దొంగను పట్టుకున్నారు. ఇదిలా ఉంటే రామలింగం కాలనీలో విదేశీ మహిళలు అద్దెకు ఉంటుండంతో అసలు కాలనీలో ఎం జరుగుతుందోనని కాలనీ వాసులు వాపోతున్నారు. గత ఐదు నెలల నుంచి కాలనీలో విదేశీ మహిళలు ఓ ఇంట్లో ఫెంటు హౌస్‌లో నివాసం ఉంటున్నారు. అప్పటి నుంచి కాలనీలో ఎదో జరుగుతుందని, ఆ ఫెంట్ హౌస్‌లోకి పొవాల్సిన వ్యక్తి వేరే ఇంట్లోకి చొరబడినట్లు తెలుస్తుంది. పోలీసులు ఇలాంటి ఘటనలు జరుగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

నేర రహిత సమాజానికి సీసీ కెమెరాలు

- మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



నవతెలంగాణ-కీసర

నేర రహిత సమాజ నిర్మాణం లో సీసీ కెమెరాలు ఎంతో కీలకం అని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. నాగారం మున్సి పాలిటీ పరిధిలోని 9వ వార్డు విష్ణు పూరి కాలనీలో రూ. 2.60 లక్షలతో ఏర్పాటు చేసిన 24 సీసీ కెమెరాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ.. నేరాల నియంత్రణ కోసం ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసు కోవాలని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ బండారు మల్లేష్ యాదవ్, ఎస్ఐ నాగరాజు, స్థానిక కౌన్సిలర్ కోమిరెల్లి అనిత సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు మోకు రేణుక జగన్ మోహన్ రెడ్డి, అన్నంరాజు లావణ్య శ్రీనివాస్, కొట్టె దివ్య దయాకర్ రావు, బదనాపురం శ్రీనివాస్, కౌకుట్ల అనంత్‌రెడ్డి, బిజ్జ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాగారం మున్సిపల్ అధ్యక్షులు శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్, కాలనీ వాసులు, పైళ్ల మల్లారెడ్డి పాల్గొన్నారు.

చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామిని దర్శించుకున్న నవీన్ విట్టల్ దంపతులు



నవతెలంగాణ-కీసర

చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి వారిని రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ రిజిస్ట్రేష న్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ విట్టల్ దంపతులు బుధవారం దర్శించుకు న్నారు. వారికి ఆలయ ఫౌండర్ చైర్మెన్ మల్లారపు లక్ష్మీనారాయణ వేద పండి తులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంత రం స్వామివారి శేష వస్త్రాలు తీర్థ ప్రసా దాలు, ఆశీర్వదించారు. వారివెంట ఆలయ ధర్మకర్త శ్రీహరి ఉన్నారు.

డ్రయినేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని ఇంద్రానగర్ కాలనీలో రూ. 32 లక్ష ల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉప్పల్ నియోజకర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ..ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యేకు డివిజన్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణ పనులను దశల వారీగా పూర్తి చేస్తామన్నారు. దీంతో కాలనీ మహిళలు ఎమ్మెల్యే కార్పొరేటర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ వేణుగోపాల్, దుర్గారెడ్డి, నారంరెడ్డి, ప్రభుల్, విట్టలయ్య గౌడ్, సత్యనారాయణ, పెంటయ్య, కృష్ణమూర్తి, మల్లేష్ గౌడ్, గుమ్మడి జంపాల్ రెడ్డి, ఉల్లెమ్ బాలరాజు, రామకృష్ణ, చంద్రమౌళి, రాజనర్సు, శివ కుమార్, నర్సింహా, సాయి కుమార్, పూస రమేష్, నవీన్ గౌడ్, కుమార్, శశిరాజు, సంజీవ, శివాజీ, శేఖర్ గౌడ్, నిస్సార్ అహ్మద్ గోరి, కాలనీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ఆదివాసి కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం

నవతెలంగాణ-కాప్రా

ఆదివాసి ప్రజల హక్కులు, చట్టాలను కాపాడుతూ ఆదివాసీ ప్రజలు సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం కొమరం భీమ్ ఆదివాసి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం హర్షణీయమని ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాగబోయిన పాపారావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఆదివాసి ప్రజలు తమ అస్తిత్వం కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఆదివాసి ప్రజల అభివృద్ధికి ప్రత్యేక హక్కులు, చట్టాలు అమలు చేసిన ఫలితంగానే ఆదివాసీ ప్రజల స్థితిగతులలో కొంత మార్పు వచ్చిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏజెన్సీ 5వ షెడ్యూల్డ్ భూభాగాన్ని విచ్ఛిన్నం చేసేందుకు నూతన చట్టాలను తీసుకువచ్చి ఆదివాసులను అడవికి, భూమికి దూరం చేసే ప్రయత్నం చేసిందన్నారు. నేడు సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కొమరం భీమ్ ఆదివాసి కార్పొరేషన్ ఏర్పాటుకు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. కొమరం భీమ్ ఆదివాసి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, మంత్రి సీతక్కకు, ఆదివాసి శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

మహిళా వికలాంగులకు ఉపాధి కల్పించాలి



నవతెలంగాణ-కాప్రా

ప్రభుత్వం మహిళా వికలాంగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర మహిళా కో కన్వీనర్ నాగలక్ష్మీ జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి అన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా మహిళా వికలాంగుల సదస్సును ఈసీఐఎ ల్‌లోని భాస్కర్‌రావు భవన్‌లో షేన్ బేగం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మహిళా వికలాంగులకు ఉపాధి, ఉద్యోగం, కుట్టుమిషన్లు అందజేసి ఇంటి వద్ద ఉపాధి పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. వికలాంగ మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎన్‌పీఆర్‌డీ జిల్లా మహిళా వికలాంగుల కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్ కె.నాగలక్ష్మి, కో కన్వీనర్ షేన్ బేగం, కమిటీ సభ్యులుగా అమరావతి, నాగమణి, జ్యోతి, నవ్య, లక్ష్మి, మేఘమాల, నీరజారెడ్డి ఎన్నికయ్యారు.

రాజ్యసభ సభ్యులు దీవకొండ దామోదర్‌రావు మాతృమూర్తి అండాలు ఇటీవల మృతి చెందింది. బుధవారం ఆమె దశదినకర్మకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు దామోదర్‌రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

-నవతెలంగాణ, కాప్రా



అందరికీ కిడ్నీ హెల్త్..

- డాక్టర్ అర్చన దఫ్తార్దార్, కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్, హైపర్‌టెన్షన్ అండ్ ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్, రెనోవా హాస్పిటల్స్, కొంపల్లి



నవతెలంగాణ-సిటీబ్యూరో

మన శరీరంలోని మలినాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ, శరీరం ఎప్పుడూ పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉండటానికి దోహదం చేసేవి కిడ్నీలు. ఇవి రోజుకు దాదాపు రెండు వందల లీటర్ల రక్తాన్ని శుద్ధి చేస్తాయి. వాటి పనితీరు ఆధారంగా మిగతా శరీర భాగాలు సమతుల్యం చెంది సమం ర్థవంతంగా పనిచేసి శరీరానికి రక్షణ కల్పిస్తాయి. ప్రస్తుత కాలంలో అత్యాధునిక వైద్య పద్ధతులు ఎన్ని వచ్చినా ఆందోళన కలిగించే అసంక్రామ్యత దీర్ఘకాల వ్యాధుల జాబితాలో కిడ్నీ సమస్య ప్రపంచ వ్యాప్తంగా వేధిస్తోంది. కిడ్నీ వ్యాధులకు అనేక కారణాలు ఉన్నా.. ప్రధానంగా జీవన విధానంలో మార్పులు, పెయిన్ కిల్లర్స్ ఎక్కువగా వాడటం, హై బీపీ, షుగర్, గాలి, నీటి కాలుష్యం ప్రధానమైనవి. శరీరంలో వేరే అవయవాల పనితీరు దెబ్బతిన్నప్పుడు కూడా ఆ ప్రభావం కిడ్నీ మీద పడి కిడ్నీ వైఫల్యానికి కూడా దారి తీస్తుంది. మన దేశంలో 10 కోట్ల మంది కిడ్నీ బాధితులున్నారని అంచనా. ప్రతి పది మందిలో ఒకరు కిడ్నీ వ్యాధిగ్రస్తులుగా ఉన్నారు.

అధిక ఆదాయ దేశాల్లో ఏటా డయాలసిస్, కిడ్నీ మార్పిడి కోసం వారి ఆరోగ్య బడ్జెట్‌లో 2-3 శాతం వినియోటగించగా, మొత్తం ఆ దేశాల జనాభా పెడుతున్న ఖర్చు 0.03 శాతం కన్నా తక్కువ ఉంది. ఈ నేపథ్యంలో మధ్యస్థ, తక్కువ ఆదాయం ఉన్న దేశాల్లో కిడ్నీ వైఫల్యా నికి గురైనపుడు డయాలసిస్, కిడ్నీ మార్పిడి అవకాశాలు సరైన రీతిలో అందుబాటులో లేక ప్రాణ రక్షణ కరువై మరణానికి దగ్గరవుతు న్నారనేది భయాందోళన కలిగించే విషయం.

మన దేశంలో ప్రత్యేకించి.. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో స్పష్టమైన కారణమేది లేకుండా కిడ్నీలు దెబ్బతినటం చూస్తున్నాం. పర్యావరణంలోని విషతుల్యాలు, భార లోహాల ప్రభావం, ఒంట్లో నీటి శాతం తగ్గటం వం టివి ఇందుకు దోహదం చేస్తుండొచ్చని భావి స్తున్నారు. గాలి కాలుష్యం ప్రమాదకరంగా పరిణమిస్తోంది. గాలి కాలుష్యానికి దీర్ఘకాల కిడ్నీ జబ్బుకు సంబంధం ఉంటున్నట్టు కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. అధిక వేడి మూలంగానూ, ముఖ్యంగా తగినంత నీరు తాగకపోతే కిడ్నీలు దెబ్బతినే అవకాశముంది.

ఇటీవల సైలెంట్ కిల్లర్‌గా కిడ్నీ రోగుల సంఖ్య పెరుగు టతున్నందు వల్ల అంతర్జాతీయంగా వైద్య విభాగం అప్రమత్తమై "అందరికీ కిడ్నీహెల్త్" పేరిట ప్రజల్లో అవగాహనకు నడుం బిగించింది. పలు నెఫ్రాలజీ సొసైటీలు "వరల్డ్ కిడ్నీ డే" సందర్భంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఏటా మార్చి రెండో గురువారం వరల్డ్ కిడ్నీ డే గా నిర్వహిస్తున్నారు..

వ్యాధి లక్షణాలు

మన దేశంలో 16 శాతం ప్రజలు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. కిడ్నీ వైఫల్యం నాలుగు దశల్లో జరుగుతుంది. మొదటి, రెండు దశల్లో ఉన్నప్పుడు రక్తం, మూత్ర పరీక్షలు చేస్తే తప్ప లక్షణాలు కనిపించవు. డయాబెటిస్, రక్తపోటు, అధిక బరువు, గతంలో కిడ్నీలో రాళ్ల ఉన్నవారు, వారసత్వంగా సమస్య ఉన్న వారు ముందస్తు పరీక్షలు చేయించు కుంటే వ్యాధిని గుర్తించవచ్చు. మూడో దశలో కాళ్ల వాపు, రక్తహీనత, రక్తపోటు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఎక్కువ మంది ఈ దశ వచ్చే వరకు సమస్యను గుర్తించలేరు. ఈ దశలో నిర్లక్ష్యం చేసినా, గుర్తించకపోయినా నాలుగో దశలో పరిస్థితి తీవ్రమై కిడ్నీ పనితీరు ఆగిపోయి దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధిగా మారుతుంది. ఆకలి మందగించడం, ఆయాసం, వాంతులు, ఒంట్లో నీరు చేరడం, అధిక రక్తపోటు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ దశలో డయాలసిస్ చేయాలి లేదా కిడ్నీ మార్చాలి. లేదంటే సమస్య తీవ్రమై రోగి చనిపో తారు. ఈ నేపథ్యంలో కిడ్నీ వ్యాధుల లక్షణాలను తెలుసుకు ని నివారణా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

వ్యాధి నిర్ధారణ

కిడ్నీ వ్యాధి నిర్ధారణ తక్కువ ఖర్చుతో కూడుకున్నది. మూత్ర పరీక్ష, గ్లోమెరులర్ ఫిల్ట్రేషన్ రేట్ (జీఎఫ్ఆర్), రక్త పరీక్ష (సీరం క్రియాటినిన్) ద్వారా కిడ్నీ వ్యాధిని గుర్తించవచ్చు. కిడ్నీ వ్యాధుల్లోనూ పలు రకాలు ఉన్నాయి. అన్ని కిడ్నీ వ్యాధులకు డయాలసిస్ అవసరం ఉండదు. రోగులు కూడా ప్రారంభ దశలోనే గుర్తిస్తే, ఆహార మార్పులు, మందులు, జీవనశైలి మార్పులతో వ్యాధిని నివారించవచ్చు. వ్యాధి తీవ్రమైతే డయాలసిస్ అవసరం రావచ్చు. ఈ వ్యాధి జీవక్రియలపై తీవ్ర ప్రభావం చూపుతున్నందున నెఫ్రాలజిస్ట్ సూచనల ప్రకారం ఆహార అలవాట్లను మార్పు చేసుకోవాల్సి ఉంటుంది.

చికిత్స

1)మధుమేహం, అధిక రక్తపోటును అదుపులో ఉంచుకోవాలి.

2).మూత్రనాళ ఇన్ఫెక్షన్‌లను, మూత్ర వ్యవస్థలో సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలి.

3)తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరలతో కూడిన సమతుల ఆహారం తీసుకోవాలి.

4)క్రమం తప్పకుండా వ్యాయామం చేయడంతోపాటు సరిపడా విశ్రాంతి తీసుకోవాలి. మద్యం, ధూమపానం అలవాట్లను మానుకోవాలి

5)మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి.

డయాలసిస్

కిడ్నీ పనితీరు పది శాతం కంటే తక్కువకు పడిపోయి నప్పుడు రోగికి డయాలసిస్ అవసరం అవుతుంది. హఠాత్తుగా మూత్రం ఆగిపోయినప్పుడు, ఊపిరితిత్తుల్లో నీరు చేరి ఆయాసం అనిపిస్తుంది. శరీరంలో యాసిడ్స్, పొటాషియం పెరిగినప్పుడు కిడ్నీ పనితీరుతో సంబంధం లేకుండా రోగి ఆరోగ్య పరిస్థితి ఆధారంగా డయాలసిస్ చేయాల్సి ఉంటుంది. ఒక్కసారి డయాలసిస్ మొదలైతే... జీవితాంతం చేయించుకోవాల్సిన అవసరం ఉండదు. తాత్కాలిక రుగ్మతలైతే... సమస్య పరిష్కారం అయ్యేంత వరకు డయాలసిస్ చేస్తే సరిపోతుంది. కిడ్నీ పనితీరు మెరుగైన తర్వాత డయాలసిస్ నిలిపేస్తారు. దీర్ఘకాలిక అనారోగ్య పరిస్థితుల్లో జీవితాంతం చేయాల్సి ఉంటుంది.

కిడ్నీ మార్పిడి

కిడ్నీలు పూర్తిగా విఫలమైనప్పుడు ఇతరుల కిడ్నీని మార్పిడి చేయాల్సి ఉంటుంది. ఇది డయాలసిస్ నుంచి విముక్తి కలిగిస్తుంది. మరింత చురుకుగా జీవించటానికి తోడ్పడుతుంది. అయితే కిడ్నీని శరీరం తిరస్కరించకుండా జీవితాంతం రోగనిరోధక శక్తిని అణచి పెట్టె మందులు వాడుకోవాల్సి ఉంటుంది.

చీర్యాలలో అక్రమ నిర్మాణాలు కూల్చివేత



నవతెలంగాణ-కీసర

చీర్యాల గ్రామంలోని అక్రమ నిర్మాణాలను ఎన్‌ఫోర్స్‌మెంట్, పంచాయతీ అధికారులు జేసీబీలతో బుధారం కూల్చేశారు. చీర్యాలలో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ ప్రాంతాల్లో అధికారుల ఫోర్జరీ సంతకాలతో ఏర్పాటు చేసిన ఇండ్లను గుర్తించి నేలమట్టం చేశారు. దీంతో గ్రామస్తులు అధికారులను అడ్డుకోబోయారు. అయినా పోలీస్ బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగించారు.



అనంతరం డీపీవో వెంకటయ్య మాట్లాడుతూ..చీర్యాలలో పంచాయతీ అనుమతులు లేకుండా అధికారుల ఫోర్జరీ సంతకాలతో పత్రాలు సృష్టించి ఇండ్లు నిర్మించిన వాటిని కూల్చేశామని తెలిపారు. పంచాయతీ అనుమతి లేకుండా గృహ నిర్మాణాలు చేస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కూల్చివేతలో డీఎల్పీవో సోంభిరెడ్డి, ఎంపీవో వినూత్నరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఉన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే మా ధ్యేయం : ఎమ్మెల్యే బండారి

- కార్పొరేటర్ బన్నాల గీతతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-ఉప్పల్

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం చిల్కానగర్ డివిజన్‌లోని ధర్మపురి కాలనీ నుంచి సాయిరాం నగర్ కాలనీ ఇరిగేషన్ నాలా వరకు రూ.26 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీవరేజ్ పైప్ లైన్ పనులను కార్పొరేటర్ బన్నాల గీతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్ మాట్లాడుతూ.. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. అనంతరం ధర్మపురి కాలనీలోని సాయిబాబా ఆలయంలో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ జీఎం సంతోస్, ఏజీఎం రజనీకాంత్ రెడ్డి, మేనేజర్ సత్యనారాయణ, వర్క్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్, బీఆర్ఎస్ రాష్ట నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ రావు, ఎదుల కొండల్ రెడ్డి, జీఎస్ కోకొండ జగన్, భాస్కర్, పీటల్ నరేష్, మాజీ కోసిలర్ పాలే రాజకుమార్, పండ్ల కిషన్, బింగి శ్రీనివాస్, ముద్దాం శ్రీనివాస్ యాదవ్, మాస శేఖర్, జల్లి మోహన్, రవీందర్‌రెడ్డి, తదితరులున్నారు.

వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం



నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ సభ్యులు బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్ హాజరై నూతన కమిటీ సభ్యులను సన్మానించారు.

ఆలయ బోర్డు సభ్యులు ఇలా..

చైర్మన్: పన్నాల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు: నారోజు జంగాచారి, లోడే పవన్ కుమార్ గౌడ్, బార్ల నాగరాజు, ఎర్ర ఐలేష్ యాదవ్, కొల్తూరి కుమార్,ముదిగొండ మహేశ్వరి ఎన్నికయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆలయ ప్రతిష్ఠను పెంచడానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రతీ రూపాయి జమా, ఖర్చులు ప్రతీ నెల కమిటీ సభ్యులకు, భక్తులకు తెలియజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నాయకులు పాశం బుచ్చి యాదవ్, తుంగతుర్తి రవి,వంగేటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ శుభాకాంక్షలు తెలిపిన నారిశెట్టి కిరణ్ కుమార్



నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన తాజ్ మోహన్‌రెడ్డిని బుధవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నారిశెట్టి కిరణ్ కుమార్ కాంగ్రెస్ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవేందర్ రెడ్డి, గజ్వేల్ శంకర్, గంగపుత్ర నర్సింగ్, జమాల్పూర్ అరుణ్ కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబకు నివాళి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి పరిధిలోని గౌతమ్ నగర్ 141 డివిజన్ పరిధిలోని వివేకానంద రైసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో తొలి తెలుగు మహిళా కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ 584వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వివేకానంద రైసింగ్ సొసైటీ అధ్యక్షుడు కుమ్మరి రాజు మాట్లాడుతూ రామాయణాన్ని, సంస్కృతంలో నుంచి తెలుగులోకి అందరికీ అర్థమయ్యేలా ఐదు రోజుల్లోనే రచించిన గొప్ప కవయిత్రి అన్నారు. కార్యక్రమంలో వివేకానంద రైసింగ్ సొసైటీ సభ్యులు వెంకటరమణ, కుమ్మరి బాల నరసింహ, లచ్చయ్య, దశరథ్, చిన్న, వెంకట్, పాల్గొన్నారు.



మౌలిక వసతుల కల్పనకు కృషి : కార్పొరేటర్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

కాలనీల్లోని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ అన్నారు. బుధవారం ఆర్‌కే నగర్‌లో రూ.28 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ విజయ్ కుమార్, గణేష్, రంగారావు, మహేందర్, రవి, ఏఈ దీపక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తా : చింతల స్వప్న



21వ డివిజన్ మహిళా అధ్యక్షురాలిగా ఎన్నిక

నవతెలంగాణ-జవహర్‌నగర్

21వ డివిజన్ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని డివిజన్ మహిళా అధ్యక్షురాలు చింతల స్వప్న అన్నారు. బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి చామకూర మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కో-ఆప్షన్ సభ్యులు భూమా విజయపాల్, 21 డివిజన్ అధ్యక్షులు జక్కుల భాస్కర్ ఆధ్వర్యంలో 21వ డివిజన్ మహిళా కమిటీని ఎన్నుకున్నారు. బీఆర్ఎస్ డివిజన్ మహిళా అధ్యక్షురాలుగా చింతల స్వప్న, ప్రధాన కార్యదర్శిగా పాచిమట్ల కావ్య, సలహాదారులు సౌందర్య, వైస్ ప్రెసిడెంట్ గజ్వేల్ ఇందుమతి, వైస్ ప్రెసిడెంట్ సుప్రియ, సహాయ కార్యదర్శిగా పల్లవి మహేశ్వరి, కోశాధికారిగా మంచోజు సుజాతలను నియమించారు.

ఎమ్మెల్సీ శంబీపూర్ రాజును కలిసిన నాయకులు



నవతెలంగాణ-మేడ్చల్

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజును మేడ్చల్ మండల నాయకులు బుధవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేడ్చల్ లో రాజకీయ పరిస్థితులపై నాయకులను శంభీపూర్ రాజు అడిగి తెలుసుకున్నారు. పలు విషయాలపై శంభీపూర్ రాజుతో చర్చించారు. కలిసిన వారిలో మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ భాస్కర్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, వైస్ ప్రెసిడెంట్ రఘుపతి రెడ్డి, గౌడవెల్లి అధ్యక్షులు గోమారం శ్రీనివాస్ రెడ్డి, కుర్మ సంఘం అధ్యక్షులు ఒగ్గు శంకర్, గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు సాయి తదితరులు పాల్గొన్నారు.

రజక ఫెడరేషన్ ప్రకటించకపోవడం బాధాకరం

నవతెలంగాణ-మేడ్చల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 16 బీసీ ఫెడరేషన్లలో రజక ఫెడరేషన్ ప్రకటించకపోవడం బాధాకరమని రాష్ట్ర రజక సంఘాల జేఏసీ చైర్మెన్ పంజాగారి ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న క్యాబినెట్ నిర్ణయాలలో రజక ఫెడరేషన్ అంశంపై చర్చించకపోవడం కలచి వేసిందన్నారు. రజక ఫెడరేషన్ కోసం తాము ఎన్నో ఏండ్లుగా ఎన్నో పోరాటాలు చేయగా నాటి సీఎం కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఫెడరేషన్‌కు చైర్మెన్, డైరెక్టర్లను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సైతం రజక ఫెడరేషన్ ప్రకటన చేయలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ఏర్పాటు చేస్తారని ఎదురు చూశామని, కానీ మంగళవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో రజక ఫెడరేషన్ ప్రకటించకపోవడం నిరాశకు గురిచేసిందని వాపోయారు. ప్రభుత్వం తక్షణమే చేసి రజక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలన్నారు.

నకిలీ పత్రాలు సృష్టించి ప్రభుత్వ భూమి కబ్జా



- ఇద్దరి అరెస్టు..పరారీలో మరో నలుగురు
- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి : స్థానిక సంక్షేమ సంఘం

నవతెలంగాణ-ఉప్పల్

రామంతాపూర్ పరిధిలోని కామాక్షిపురంలో నకిలీ పత్రాలు సృష్టించి ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక సంక్షేమ సంఘం అధ్యక్షులు దుర్గేష్, ప్రధాన కార్యదర్శి వలిగొండ నారాయణదాసు, కోశాధికారి తుమ్మల రవి కురుమూర్తిలు కోరారు. బుధవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కామాక్షి పురం వీధి నెంబర్ 8 ప్లాట్ నెంబర్ 189లో కోట్లు విలువ చేసే రెండు వందల గజాల ప్రభుత్వ స్థలాన్ని తప్పుడు నకిలీ పత్రాలు సృష్టించి గోపాల్ యాదవ్, వీరయ్య, రమేష్, వెంకటేశం, నాగరాజ్, మంజుల అనే వ్యక్తులు కబ్జా చేశారని ఆరోపించారు. ఈ విషయాన్ని ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి వీరయ్య, రమేష్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా మరో నలుగురు పరారీలో ఉన్నట్టు వారు పేర్కొన్నారు. ఈ విషయంలో ఉప్పల్ పోలీసులు పరారీలో ఉన్న నిందితులను సైతం అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూములను కాపాడడానికి తాము చేస్తున్న పోరాటానికి ఎమ్మెల్యే, కార్పొరేటర్లు, సహకరించాలన్నారు.

నవతెలంగాణ
హైదరాబాద్
గురువారం | మార్చి 14, 2024 | www.navatelangana.com

మెట్రో స్టేషన్ వద్ద గుర్తు తెలియని 8 ఏండ్ల బాలుడు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఇంట్లో నుంచి తప్పిపోయిన ఎనిమిదేండ్ల బాలుడు ఓ మెట్రో స్టేషన్ దగ్గర ప్రత్యక్షమయ్యాడు. ఈ సంఘటన నారాయణగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది.అడ్మిన్ ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం అజాంపురా, చాదర్ ఘాట్ ప్రాంతానికి చెందిన బాలుడు జోహెబ్ హడస్ (8) విద్యార్థి. అతని తండ్రి సోహెబ్ తాబ్రం (16-7-376/1) రాయల్ ప్యాలెస్ హెూటల్ దగ్గరలో బాలుడు నివాసం ఉంటున్నట్లు పోలీసులు గుర్తించారు. నారాయణగూడ మెట్రో స్టేషన్ దగ్గర తప్పిపోయిన బాలుడు జోహెబ్ హడెస్‌ను గుర్తించిన స్థానికులు సాయంత్రం 6 గంటలకు డయల్ 100కు ఫోన్ చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని బాలుడిని పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి వివరాలు అడగ్గా ఆ బాలుడి నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. ఈ బాలుడికి సంబంధించిన కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే ఫోన్ నెంబర్: 9948871524, నారాయణగూడ పోలీస్ స్టేషన్ ను సంప్రదిం చవలసిందిగా ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

జియాలజీలో ప్రవీణకు డాక్టరేట్



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

మహేశ్వరం ప్రవీణ అదిలాబాద్ జిల్లా పెద్దవాగు బేసిన్‌లో భూగర్భ జలాలపై పరిశోధన చేశారు. పరిశోధన పూర్తయినందున ఉస్మానియా యూనివర్సిటీ మహేశ్వరం ప్రవీణకు పీహెచ్‌డీ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఈ మేరకు బుధవారం ఆమె మాట్లాడుతూ తన పీహెచ్‌డీ పరిశోధనకు సహకరించిన గైడ్ ప్రొఫెసర్ ఎమ్ఎస్ రెడ్డి, హెచ్ఓడి ప్రొఫెసర్ జి. ప్రభాకర్, చైర్మెన్ ఆఫ్ జియాలజీ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ కె.శ్రీను, ప్రొఫెసర్ పాండురంగారెడ్డి, కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పరిశోధన పూర్తి అయ్యి డాక్టరేట్ రావడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు.

ల్యాబ్ టెక్నీషియన్ల సేవలు మరువలేనివి

- ప్రొఫెసర్ కోదండరామ్
- కింగ్ కోఠి జిల్లా దవఖానాలో జాతీయ ల్యాబ్ టెక్నీషియన్ల దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

కరోనా వ్యాప్తి సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ల్యాబ్ టెక్నీషియన్లు చేసిన సేవలు ఎన్నటికీ మరువ లేనివని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. కింగ్ కోఠిలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కింగ్ కోఠి జిల్లా దవాఖానాలో మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంఎస్ మూర్తి ఆధ్వర్యంలో జాతీయ ల్యాబ్ టెక్నీషియన్ల దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రొఫెసర్ కోదండరామ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రోగులకు మెరుగైన వైద్య సేవలం దించడంలో ల్యాబ్ టెక్నీషియన్ల పాత్ర ఎంతో ముఖ్యమైనదన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి..పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ ముజీబ్ హుస్సేనీ మాట్లాడుతూ..కోవిడ్ రోజులలో వైద్యులు, నర్సులు, టెక్నీషియన్లు అందించిన సేవలు మరచిపో లేనివన్నారు. దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్ మాట్లాడుతూ కోవిడ్ వ్యాప్తి నేపథ్యంలో గాంధీ, టిమ్స్, కింగ్ కోఠి జిల్లా దవాఖానాలను నోడల్ దవాఖానాలుగా ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. కింగ్ కోఠి జిల్లా దవాఖానా నోడల్ ఆఫీసర్ డాక్టర్ మల్లికార్జున్ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించామన్నారు. దీర్ఘకా లికంగా పెండింగ్‌లో ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ల పదోన్నతులు తక్షణమే కల్పించాలని అధ్యక్షులు ఎమ్ ఎస్ మూర్తి కోరారు. అనంతరం వివిధ జిల్లాల నుండి వచ్చిన ల్యాబ్ టెక్నీషియన్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దవాఖా న ఆర్ఎంవో డాక్టర్ సాధన, హెచ్ఓడి ప్రొఫెసర్ డాక్టర్ జలజ, ఐఎన్టీయూసీ మెడికల్ అండ్ హెల్త్ విభాగం ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు రెడ్డి, ఉస్మానియా ఆస్పత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ సుజాత రాథోడ్, ఎల్ టి రాజేందర్, భాస్కర్, టీఎన్జీవో కింగ్ జిల్లా దవాఖాన యూనిట్ అధ్యక్షుడు నరసింహారెడ్డి, నర్సింగ్ సూపరిటెండెంట్ రజియా, నర్సింగ్ ఆఫీసర్ శైలజ, హెల్త్ సూపర్వైజర్ షాహీద, ఎల్ టి లలిత, నర్సింగ్ ఆఫీసర్ శిరీష రాణి తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టాలి



- చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి
- రాజ్య సభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య డిమాండ్
- జాతీయ బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో బీసీ న్యాయ యాత్ర

నవతెలంగాణ-హిమాయత్‌నగర్/ముషీరాబాద్

జనగణనలో కులగణన వెంటనే చేపట్టి పార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టాలని రాజ్య సభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కుల గణన వెంటనే చేపట్టాలని కోరుతూ బుధవారం విద్యానగర్ బీసీ భవన్ నుండి గన్ పార్క్(అసెంబ్లీ) వరకు అలాగే అక్కడి నుంచి బషీర్ బాగ్ లోని శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం వరకు జాతీయ బీసీ యువజన సంఘం అధ్యక్షులు గవ్వల భరత్ కుమార్ అధ్యక్షతన పెద్ద ఎత్తున బీసీ, యువజన సంఘం నేతలు ర్యాలీగా 'బీసీ న్యాయ' యాత్రను చేపట్టారు.ఈ యా త్రలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ జనగణనలో కులగణన చేయడానికి కేంద్రంపై ఒత్తిడి పెంచడానికి అన్ని రాజకీయ, ప్రతిపక్ష పార్టీలు వచ్చే పార్లమెంటు సమావేశాల్లో ఐకమత్యంతో ఒకటై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని కోరారు.అలాగే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుపరం చేయరాదని ఒత్తిడి పెంచాలన్నారు. పై రెండు ప్రధాన డిమాండ్ల సాధనకై పార్లమెంటులో ఉన్న 34 రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి జులై నెలలో జరిగే పార్లమెంటులో విస్తృతంగా చర్చించాలని, ప్రభుత్వం దిగిరాకపోతే పార్లమెంటు సమావేశాలు బహిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.బీసీ కులాల మధ్య ఉన్న వ్యత్యాసాలను తొలగించడానికి గ్రూపులుగా వర్గీకరించడానికి కులాల వారి జనాభా లెక్కలు ఉపయోగపడతాయని ఆయన సూచిం చారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టారని గత 30 ఏండ్లుగా ఢిల్లీ పార్లమెంటు వద్ద 102 సార్లు ధర్నాలు నిర్వహించామని, 66 సార్లు ప్రధాన మంత్రులను కలిసి చర్చలు, వందలాది మంది పార్లమెంటు సభ్యులను, ప్రతిపక్ష పార్టీలను కలిసి వినతి పత్రాలు అందజేశామని గుర్తు చేశారు.అయినప్పటికీ నేటికీ వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వానికి 18 డిమాండ్లు సమర్పించగా 2 డిమాండ్లు జాతీయ బీసీ కమిషన్ కు రాజ్యాంగ బద్ధమైన హెూదా, కేంద్ర ఓబీసీ రిజర్వేషన్లను గ్రూపులుగా వర్గీకరించడానికి అంగీకరించి జీవోలు జారీ చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఇంకా అంగీకరించిన నాలుగు డిమాండ్లలో రెండు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, కేంద్ర బడ్జెట్ లో బీసీ విద్యార్థులకు స్కాలర్ షిప్ పూర్తి ఫీజు రియంబర్స్ మెంట్ డిమాండ్లు పరిష్కారం ఇప్పటి వరకు కాలేదన్నారు.బీసీ బిల్లుకు మద్దతు ఇవ్వాలని అన్ని రాజకీయ పార్టీలను కోరారు. అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి, వారి జనాభా దమాషా ప్రకారం వాటా ఇవ్వాలన్నారు. బీసీలకు రావలసిన వాటా కోసం మరోసారి అధ్యయనం జరగాలని, బీసీలకు రాజ్యాంగ బద్ధమైన హక్కులు, వాటా కల్పించ వలసిన సమయం ఆసన్నమైందన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఏ రాజకీయ పార్టీ బీసీ కులగణన, పార్లమెంటులో బీసీ బిల్లు ప్రకటిస్తుందో ఆ పార్టీకే బీసీలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తారని చెప్పారు. బీసీ వర్గానికి చెందిన ప్రధానమంత్రి అయి ఉండి కూడా బీసీ బిల్లు పెట్టక పోతే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని విమర్శిం చారు. .ప్రతి బీసీ ఉద్యమాలలో పాల్గొని విజయవంతం చేయాలని ఆర్.కృష్ణయ్య సూచించారు.ఈ యాత్రలలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ నీల వెంకటేష్, జాతీయ బీసీ యువజన సంఘం నేతలు వేముల రామకృష్ణ, ప్రవీణ్, బాల ఈశ్వర్, మోదీ రాందేవ్, కరుణశ్రీ, ఉదయ్, చంద్రశేఖర్ గౌడ్, అరవింద్, హరీష్, శివ, రాము, ప్రీతం, సాయి, విశాల్, ఉదయ్, భాను, రోహిత్, చరణ్, తరుణ్, వినోద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తాం



- ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ - ముషీరాబాద్

డ్రయినేజీ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరి స్తామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్ ఎల్లయ్య బస్తీలో రూ.3.5 వ్యయంతో శివరేజ్ పైపులైన్, బాపూనగర్‌లో ఐదు లక్షల వ్యయంతో తాగునీటి పైపులైన్ పనులను కార్పొరేటర్ పావని వినయ్ కుమార్‌తో కలిసి బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో డ్రయినేజీ పైప్‌లైన్ వ్యవస్థ శిథిలా వ్యవస్థలో చేరిందని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన పైప్ లైన్లు ఏర్పాటు చేసి, డ్రయినేజీ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జై సింహ, డివిజన్ ప్రెసిడెంట్ రాకేష్ కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముఠా నరేష్, కార్యదర్శి శ్రీకాంత్, నాయకులు ఆకుల శ్రీనివాస్, పున్న సత్యనారాయణ, ఎర్రం శ్రీనివాస్ గుప్తా, ఎస్టి ప్రేమ్, హనుమంతు, పాశం రవి, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, కిరణ్ కుమార్, ఎంటి అశోక్, సాన మల్లేష్, సంతోష్, చాయ్ చాణిక్య రెడ్డి, మోహన్, ఆనంద్, జలమండలి అధికారి డిజిఎం కార్తీక్ రెడ్డి దామోదర్, రామచందర్ తదిరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్ నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్ దోమలగూడ ఈసేవ ఎదురుగా ఉన్న పార్క్ అభివృద్ధి పనులను రూ.45 లక్షలతో, మజీద్ వెనకాల ఆరు లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను బుధవారం కార్పొరేటర్ రచనశ్రీతో కలిసి ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహ, డివిజన్ ప్రెసిడెంట్ వల్ల శ్యామ్ యాదవ్, కార్యదర్శి సాయి కృష్ణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రభాకర్, రాజశేఖర్ గౌడ్, కరిక కిరణ్, శ్రీహరి, పాస్పోర్ట్ శ్రీనివాస్, రాజేష్, విక్కీ, ప్రవీణ్, నరేష్, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, వల్లాల రవి, మాధవి, రూప, మంజుల, సాయి చాణిక్య రెడ్డి, నితిన్, జిహెచ్ఎంసి డీఈ సన్నీ తదితరులు పాల్గొన్నారు.



పేదలకు రైల్వే ప్రయాణ సౌకర్యం కల్పించాలి

- భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రైల్వే ప్రయాణ సౌకర్యం కల్పించాలని భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.⁻ లాభ నష్టాలతో సంబంధం లేకుండా ప్రయాణి కులందరికీ రవాణా సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని గుర్తు చేశారు.ఈ విషయాన్ని ప్రభుత్వాలు మరిచి లాభాలు సాధించే విధంగా రవాణా సౌకర్యాలు కల్పించడం సిగ్గుచేటన్నారు. విమానాలు, హెలికాప్టర్లు, స్పీడ్ ట్రైన్స్, వందే భారత్ ట్రైన్స్ సంపన్నులు, వ్యాపార వర్గాలకు మాత్రమే ఉపయోగపడుతున్నాయని, కానీ పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండడం లేదన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తరుచు వందే భారత్ రైళ్ళు ప్రారంభించి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించానని పగటి కలలు కంటున్నారని విమర్శించారు.ఈ రైళ్ళ వల్ల ఎక్కువగా సంపన్న వర్గాలకు మాత్రమే ప్రయోజనం చేకూరుతుందని, వీటిల్లో ప్రయాణ సౌకర్యం పేద, మధ్య తరగతి వారికి అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.వందే భారత్ రైళ్ళలో టికెట్ ధర ఎక్స్ ప్రెస్ కంటే నాలుగు రేట్లు ఎక్కువగా ఉందని దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు వందే భారత్ ట్రైన్స్ ఎక్కలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో అత్యధిక శాతం ఉన్న పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రైళ్ళను పెద్ద ఎత్తున ప్రారంభించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.



ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు వేతనాలివ్వాలి

- ఏఐటీయూసీ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బాల సుబ్రమణ్యం



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

వైద్య ఆరోగ్యశాఖ నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచే స్తున్న ఆల్ క్యాడర్స్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగు లకు మూడు నెలలుగా వేతనాలు అందడం లేదని ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బాల సుబ్రహ్మణ్యం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధ వారం కోఠి డీఎంహెచ్ఎస్ ఆవరణలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే ప్రస్తుత ప్రభుత్వంలో పే స్కేల్ రివైజ్డ్ చేసి ఉన్నతంగా జీతాలు ఇస్తారని ఆశాభా వంతో ఉన్న వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులకు ఉన్న జీతం కూడా ఇవ్వడం లేదన్నారు. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల మనుగడ ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు జీతాలు లేక అర్థాకలితో అలమటిస్తున్నారని వాపోయారు. ఇంటి కిరాయిలు, కరెంట్ బిల్లులు, పిల్లల బడి, కాలేజీల ఫీజులు, తదితర ఖర్చులకు తెలిసిన వారి దగ్గర అప్పులు చేసి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి 40 శాతం, కేంద్రం నుంచి 60 శాతం నిధులు వస్తాయని.. మేమే నిధులు ఇచ్చాం.. వాళ్లు ఇవ్వలేదని కేంద్ర, రాష్ట్ర ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారని మండి పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌హెచ్‌ఎంను వైద్య ఆరోగ్య శాఖలో విలీనం చేసి, ఉద్యోగుల భవిష్యత్‌కు తగిన వేతన సవరణ చేసి ఉద్యోగులకు భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయంపై ఏఐటీయూసీ రాష్ట్ర ఎన్‌హెచ్‌ఎం అధ్యక్షుడు ఎం. నరసింహ, నేషనల్ హెల్త్ మిషన్ ఆల్ క్యాడర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఎల్. సురేష్ కుమార్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఆచంట అభిషేక్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ నూర సంపత్ కుమార్‌ల బృందం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తామన్నారు. కరోనా సమయంలో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఎన్‌హెచ్‌ఎం సిబ్బంది ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవ చేశారని గుర్తుచేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇకనైనా సమాలోచన చేయాలని కోరారు.

యువతలో మార్పు తీసుకురావాలి



- చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్

నవతెలంగాణ-ముషీరాబాద్

సే నో టు డ్రగ్స్ నినాదంతో యువతలో మార్పు తీసుకురావాలని చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్ తెలిపారు. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షహీద్ భగత్ సింగ్ యువజన ఉత్సవాల కు సంబంధించిన పోస్టర్‌ను చిక్కడపల్లి ఏసీపీ కార్యాలయంలో బుధవారం ఏసీపీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్-మాదక ద్రవ్యాలకు వ్యతిరేక కార్యక్ర మాలు చేయడం అభినందనీయం అన్నారు. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ హైదరాబాద్ కమిటీలు తీసుకున్న సే నో టు డ్రగ్స్ నినాదంతో తీసుకున్న ఈ కార్యక్రమం యువతలో మార్పులు తీసుకొస్తుందని ఆశిస్తున్నామన్నారు. యువజన ఉత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరాలు, సే నో టూ డ్రగ్స్ సెమినార్స్, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను కూ డా నిర్వహించడం అభినందనీయమని, యువకులు, విద్యార్థులకు క్రికెట్ పోటీలు, షటిల్, వెయిట్ లిఫ్టింగ్, చెస్ పోటీలను యువ కవి, గాయక సమ్మేళనం వంటి క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

చిక్కడపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, శశి పాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యా ర్థులను యువతను చైతన్యవంతుల్ని చేసే బాధ్యత విద్యార్థి యువజన సంఘాలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శులు ఎండి జావిద్, ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు లెనిన్, ఉపాధ్యక్షులు స్టాలిన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రకటనపై కుల సంఘాల హర్షం

నవతెలంగాణ-బంజారాహిల్స్

తెలంగాణ ప్రభుత్వం కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తున్నట్టు ఇచ్చిన ప్రకటనకు కుల సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ మున్నూరు కాపు



సంఘాలు, తెలంగాణ ముదిరాజ్ మహాసభ, తెలంగాణ మున్నూరు కాపు మహాసభల నేతలు కొండా దేవయ్య,చొప్పరి శంకర్ ముదిరాజ్, వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటైన వంద రోజుల లోపే 16 కులాలకు సంబంధించిన కార్పొరేషన్లను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఓవైపు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే మరోవైపు ఆయా కులాలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే ప్రయత్నం చేయడం అభినందనీయమన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఎంత ప్రయత్నించినా కాలేదని.. కార్పొరేషన్ల ఏర్పాటును రేవంత్ సాహసోపేతమైన నిర్ణయాలకు నిదర్శనం అని అన్నారు.అదే సమయంలో కార్పొరేషన్ లకు తగినంత నిధులను కేటాయించి ఆయా వర్గాలు అభివృద్ధి పథంలో నడిచేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ ఏకు మార్చే అంశం పై సైతం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మేలును తమ వర్గాలు మరువవని అన్నారు.

మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి

- తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మధ్యవర్తుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ - ముషీరాబాద్

మహిళలు అన్ని రంగాల్లో సమిష్టిగా రాణించాలని తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మధ్యవర్తుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మధ్యవర్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మితో కలిసి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. అన్ని వర్గాల మహిళలను ఒకే తాటిపైకి తీసుకొచ్చి మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండేలా ప్రోత్సహించేందుకు కృషి చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శివ తేజ, రాష్ట్ర కోశాధికారి ఎ.రవీందర్ హౌడ్, స్టాఫ్ ప్రచార కమిటీ చరిమన్ జి.సరితగౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ కులస్తులకు రెండు ఎంపీ స్థానాలు కేటాయించాలి

- తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ డిమాండ్



నవతెలంగాణ - ముషీరాబాద్

రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు గౌడ కులస్తులకు రెండు ఎంపీ స్థానాలను కేటాయించాలని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. చిక్కడ పల్లిలోని సమన్వయ కమిటీ రాష్ట్ర కార్యాలయంలో బుధ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో గౌడ కులస్తులు క్రియాశీలకంగా ఉద్యమంలో భాగస్వాములు అయ్యారని గుర్తుచేశారు. రాష్ట్రంలో 40 లక్షల మంది గౌడ జనాభా ఉన్నారని, అయితే రాజకీయ ప్రాధాన్యత ఉంటేనే గౌడ సామాజిక వర్గం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్త ం చేశారు. గౌడలకు గతంలో ముగ్గురు పార్లమెంటు సభ్య లు ఉండే వారని నేడు ఒకరు కూడా లేకపోవడం బాధకర మన్నారు. ఈ లోక్ సభ ఎన్నికల్లో ప్రతి పార్టీ రెండు ఎంపీ సీట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ ఎన్నికల్లో తగిన ప్రాధాన్యత కల్పించని పార్టీలను ఎండగడ తామని హెచ్చరించారు. గౌడలకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించి, సామాజిక న్యాయం చేకూర్చాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌనీ బాలరాజ్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ గడ్డమీది విజయ్ కుమార్ గౌడ్, గౌడ సంఘం ఉపాధ్యక్షులు పోతగాని అయిలన్ గౌడ్ పాల్గొన్నారు.

ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావుకు రిమాండ్



ప్రణీత్ రావు (ఫైల్ ఫోటో)

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావుకు కొంపల్లిలోని నాంపల్లి కోర్టు 14 రోజుల జ్యూడిషియల్ రిమాండ్ విధించింది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతిపక్ష నేతల ఫోన్ ట్యాపింగ్ కేసులో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ మాజీ డీఎస్పీ దుగ్యాల ప్రణీత్ రావును మంగళవారం సిరిసిల్ల జిల్లాలో పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అరెస్టు అనంతరం అతన్ని హైదరాబాద్‌కు తరలించారు. నాంపల్లి కోర్టులో ప్రణీత్‌రావును హాజరుపర్చగా కోర్టు 14 రోజుల జ్యూడిషియల్ రిమాండ్ విధించింది. ఈ మేరకు న్యాయమూర్తి నివాసం నుంచి చంచల్ గూడా జైలు కు ప్రణీత్ రావు ను పోలీసులు తరలించినట్టు తెలిసింది.

22న 'మెలోడియన్ క్వీన్ సునీత ఉపద్రష్ట' ప్రత్యక్ష సంగీతం

నవతెలంగాణ-సిటీబ్యూరో



ఎస్‌వీఎం గ్రాండ్, టెంపుల్ బెల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో మదాపూర్ శిల్పకళా వేదికలో ఈ నెల 22వ తేదీన 'మెలోడియస్ క్వీన్ సునీత ఉపద్రష్ట' ప్రత్యక్ష సంగీతం కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను టెంపుల్ బెల్ ఈవెంట్స్ నిర్వహకులు కౌశిక్ రామ్ మద్దాలి, ఎస్‌వీఎం గ్రాండ్ హెూటల్ ఎండీ వర ప్రసాద్ కలసి ఎస్‌వీఎం గ్రాండ్ హెూటల్ లో ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా రోజుల తర్వాత హైదరాబాద్ ప్రేక్షకులకు మంచి సంగీత ప్రదర్శన ఇవ్వనున్నట్టు తెలిపారు. మంచి మెలోడియస్ సాంగ్స్‌తో పాటు తెలుగు, తమిళ పాటలను ఆలపించనున్నట్టు వివరించారు.

సింఘానియాస్ వార్షిక విక్రయాలు షురూ..



నవతెలంగాణ-బంజారాహిల్స్

సింఘానియా'స్ రెండో వార్షికోర్షిత్సవన్ని పురస్కరించుకొని వార్షిక విక్రమాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ప్రీమియం చీరల బ్రాండ్ అత్యంత ఉత్సాహంతో ఫ్లాట్ 50 శాతం తగ్గింపునకు సంబంధించిన కార్యక్రమాన్ని , ప్రముఖ మోడల్స్‌తో ప్రత్యేక ర్యాంప్ వాకింగ్ కార్యక్రమాన్ని బిగ్ బాస్ ఫేమ్, నటి రతిక ప్రారంభించారు. నగర వాసులతోపాటు రెండు తెలుగు రాష్ట్రాల మహిళలు యువతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ ప్రదర్శనలో ప్రత్యేకంగా భారతీయ సాంప్రదాయానికి నిలువుటద్దంగా నిలిచే కంజీవరం, బనారసీ, పైతాని, చందేరి, బాందని, వేంకటగిరి, గద్వాల్, కలంకారీ, కానికాశ్మీ రి, పటాన్-పటోలా, ఇక్కత్,ఓరగంజా, డిజైనర్ చీరలతో పాటు ఫాబ్రిక్స్, లెహెంగస్, దుప్పట్టాలు, రెడీ మేడ్ బ్లౌజులు, కట్ పీసెస్,మరెన్నో చేతికళలతో చేయబడిన దుస్తులు సగం ధరలకే లభిస్తున్నాయనీ సింఘానియాస్ సంస్థ ఎండి శైలేష్ సింఘానియా తెలిపారు.

ఐ.ఎఫ్.టి.యు ఏ.ఐ.ఎఫ్.టి.యు విలీనం





నవతెలంగాణ - జవహర్ నగర్

సంఘటిత, అసంఘటిత కార్మిక హక్కులను హరించివేస్తున్న కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వ దోపిడీ పాలవర్గాలకు వ్యతిరేకంగా ఐక్యంగా కలిసి ఉద్యమించెందుకు ఐ.ఎఫ్.టి.యు.(ఇఫ్టూ), ఏ.ఐ.ఎఫ్.టి.యు. కార్మిక సంఘాలు ఒకే సంస్థ నిర్మాణం కింద "ఐ.ఎఫ్.టి.యు.(ఇఫ్టూ)(శ్రామిక స్పందన)" గా విలీనం అయ్యాయి. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బుదవారం పై రెండు కార్మిక సంఘాలకు చెందిన రాష్ట్ర నేతల సమావేశం నిజమాబాద్ సైయద్ మైమూద్ అధ్యక్షతన జరిగింది. ఐ.ఎఫ్.టి.యు.(శ్రామిక స్పందన) రాష్ట్ర అధ్యక్షుడిగా ఎస్.సుధాకర్, కార్యదర్శిగా కర్నాటి మల్లేష్, సహాయ కార్యదర్శిగా సైయద్ మైమూద్, ఉపాధ్యాక్షులుగా బిచ్చుల నర్సింహ్మా కోశాధికారిగా తూర్పాటి శ్రీనివాస్, కమిటీ సభ్యులుగా లాల్ ఖాన్, బడిగే వెంకటేశ్వర్లు, మరో నలుగురిని కో ఆప్షన్ సభ్యులుగా నూతన కార్యవర్గంలో ఎన్నుకున్నారు.



'పార్ట్ టైమ్ టీచర్స్ సమస్యలు పరిష్కరించండి'

నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని అసోసియేషన్ ప్రతినిధులు కలసి తమ సమస్యలను కొత్త ప్రభుత్వానికి వివరించారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. గత పది సంవత్సరాలుగా జరిగిన అన్యాయం ఈ ప్రజా పాలనలో జరగదని తప్పకుండా పార్ట్ టైమ్ టీచర్స్ సమస్యలను పరిష్కరిస్తామని వేము నరేందర్ రెడ్డి హామీనిచ్చారు. పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ తరపున ప్రత్యేకమైన కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓయూ నుంచి డా.కుమార స్వామి, డా.శ్రీనివాసులు, డా. జానకిరామ్ రెడ్డి, తెలంగాణ విశ్వవిద్యాలయం నుంచి డా. పండరి రెడ్డి, డా.గంగాధర్, డా. లక్ష్మణ్‌లు, పాలమూరు విశ్వవిద్యాలయం నుంచి డా. శివ శంకర్, డా.రామరాజు, కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి డా.డి. సాయిలు, డా. వి.సురేష్, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నుంచి డా. మౌలాలి, డా. సత్యనారాయణ ప్రజపతి లు పాల్గొని వివరించారు.

అరుదైన ఘనత సాధించిన ప్రొ. ఏవీ రాజశేఖర్



నవతెలంగాణ-ఓయూ

ఓయూ జువాలజీ విభాగం ప్రొఫెసర్ ఏవీ రాజశేఖర్ అరుదైన ఘనతను దక్కించుకున్నారు. కేంద్ర పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పు శాఖ ఏర్పాటు చేసిన తెలంగాణ స్టేట్ లెవెల్ ఎన్విరాన్మెంట్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అథారిటీ సభ్యుడిగా ప్రొఫెసర్ రాజశేఖర్‌ను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం రాజపత్రం విడుదల చేసింది. ఈ పదవిలో ఆయన మూడేండ్ల పాటు కొనసాగనున్నారు. జగిత్యాలకు చెందిన పద్మశాలి కుటుంబంలో జన్మించిన రాజశేఖర్ ఓయూలోనే చదువుకుని అక్కడే అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరారు. ప్రస్తుతం ప్రొఫెసర్ గా పదోన్నతి పొందిన ఆయన శాతవాహన యూనివర్సిటీ జువాలజీ విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మెన్ గా వ్యవహరిస్తున్నారు. గతంలో ఓయూ అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్, ఓయూ అకాడమిక్ ఆడిట్ సెల్ జాయింట్ డైరెక్టర్, నిజాం కళాశాల జువాలజీ విభాగం హెడ్ గా సేవలందించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అధికారులు అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నిత్యం ప్రొపెసర్స్ సమస్యలు పరిష్కరించాలని తనవంతు కృషి పోరాటాలు నిర్వహించారు.



మున్నూరుకాపులకు న్యాయం చేశారు

- తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహా సభ

నవతెలంగాణ-బంజారాహిల్స్

బలహీనమైన వర్గాల్లో ఒకటైన మున్నురుకాపుల అభివృద్ధి కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసి న్యాయం చేశారని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహా సభ రాష్ట్ర అధ్యక్షుడు మనికొండ వెంకటేశ్వర రావు అన్నారు. బుధవారం సోమా జిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లా డుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులు దుద్దిల శ్రీదర్ బాబు, పొన్నం ప్రభాకర్ రావు, కొండ సురేఖలతో పాటు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌లకు ధన్యవాదాలు తెలిపారు. వ్యవసాయమే జీవనాధారంగా జీవించే తమకు అభివృద్ధి పథంలో ముందుకు సాగడనికి ప్రభుత్వం అందించే సహకారం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మనికొండ శ్రీనివాస్, కార్యదర్శి పోల్కం సురేష్ బాబు,ఎగ్జిటివ్ మెంబర్స్ కే ఎస్ రామారావ్,పలుగుల శ్రీనివాస్ తదితరాలు పాల్గొన్నారు.



సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-ఓయూ

గాంధీభవన్‌లో ఎరుకల సామాజిక వర్గ ప్రజల పక్షాన అభినందనలు చెబుతూ కాంగ్రెస్ సీనియర్ నేత యాదగిరి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.తెలంగాణ ఎరుకల సామాజిక ప్రజల పక్షాన రూ. 500 కోట్లు ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటుకు వెంటనే కార్పొరేషన్ చైర్మెన్‌తో పాటు నిధులను కేటాయించాలని, అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఎరుకల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి గ్రామ గ్రామాన ప్రచార భాగంలో ఐక్యమత్యంతో ముందుకు సాగుతారన్నారు. మనకు రావాల్సిన హక్కులు సాధించే దిశలో కాంగ్రెస్ లో సముచిత నామినేట్ పదవులను కేటాయించే విధంగా ప్రభుత్వం ఆదుకోవాలని సూచించారు. ఆదివాసి ఎరుకల సంస్కృతి సాంప్రదాయం మన భాషకి ప్రాధాన్యత ఇచ్చే విధంగా ఈ రాష్ట్రంలో ఏకలవ్య మ్యూజియం ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం ఆలోచించాలని కోరారు. ఏకలవ్య చైర్మెన్ సుల్తాన్ యాదగిరి, కో చైర్మెన్ కూరాకుల కష్ణ, బుడ్డ సత్యనారాయణ, బనాపురం రఘు, రాంపల్లి నరసింహ మల్లికార్జున్ రహీమత్ నగర్ సాయి, నాగర్ కర్నూల్ శ్రీనివాస్, రమేష్, షాద్నగర్ విష్ణు,సైదాబాద్ దేవసరి కష్ణ, గాలేటి కార్తీక్, పాల్గొన్నారు.



మహిళలకు ఎమ్మెల్యే బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

వెంగళరావు నగర్ డివిజన్ మధురానగర్‌లోని సాగిరామకృష్ణంరాజు కమ్యూనిటీ హాల్లో మధురానగర్ సంక్షేమ సమితి వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా గత మూడు రోజులుగా జరిగిన ఆటలపోటీల్లో విజేతలకు మంగళవారం రాత్రి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతులు అందజేశారు. అలాగేమహిళా విభాగంవారిచే సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సినీనటి గాయత్రీ భార్గవి, స్థానిక కార్పొరేటర్ దేదీప్య రావు, కోడె సాంభశివరావు, సత్యనారాయ రాజు, ఉప్పలయ్య, మహిళా విభాగం సుగుణ, విజయవని, సుష్మ, పద్మావతి, చంద్రావతి, హరిత, నాయకలు కార్యకర్తలు పాల్గొన్నారు

గ్రేటర్‌లో పలు అభివృద్ధి పనులకు ఓకే....

- స్టాండింగ్ కమిటీలో 16 అంశాలకు ఆమోదం



నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో 16 అంశాలకు ఆమోదం లభించింది. బుధవా రం జీహెచ్ఎంసీలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన స్టాండిగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మొత్తం స్టాండింగ్ కమిటీ లో మొత్తం 17 అంశాలలో 16 అంశాలకు కమిటీ ఆమోదం తెలిపినట్టు చెప్పారు.

స్టాండింగ్ కమిటీ అంశాలు

- జీహెచ్ఎంసిలో అవుట్‌సోర్సింగ్, రెగ్యులర్ సిబ్బంది హాజరు పరిశీలనకు మొబైల్ ఆధారిత ఫేషియల్ రికగ్నిషన్ (ముఖగుర్తింపు) బయోమెట్రిక్ అటెండెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అమలు చేయడానికి, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ఆహ్వానించడానికి ఆమోదం లభించింది.

- ఆర్ సి పురం రాయ సముద్రం ట్యాంక్ మిషన్ కాకతీయలో డ్రయినేజీ మళ్లింపు పని కోసం రూ. 2,52,30,000/-కు టెండర్ పిలవ డానికి కమిటీ ఆమోదం తెలిపారు.

- రూ. 5/-లకు అన్నపూర్ణ భోజన పథకానికి సంబంధించి ప్రస్తుత ఏజెన్సీ హరేకృష్ణ మూవ్‌మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్‌తో ఒప్పందం పూర్తి అయినందున మరో రెండు సంవత్సరాలు పొడగింపునకు ఎం.ఓ.యు చేసుకునేందుకు, కమిటీ ఆమోదం తెలిపింది.

-ఉద్యోగులకు, పెన్షనర్లకు 01.01.2022 నుండి మంజూరు చేసిన 2.73శాతం పెంచిన డియర్‌నెస్ అలవెన్స్ ఉత్తర్వులను స్టాండింగ్ కమిటీకి అందజేశారు.

- ఉద్యోగుల ప్రాథమిక వేతనంలో 01.10. 2023 నుండి 5శాతం ఐ.ఆర్ మంజూరు చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులను స్టాండింగ్ కమిటీ సమాచారం అందించారు.

- బేగంపేట్ (ఆటీబీ) కోసం బేగంపేట్ రైల్వే స్టేషన్ వద్ద మరమ్మతులు, పునరుద్ధరణ పనులకు రూ.20.00 కోట్ల అంచనా మొత్తానికి పరిపాలనా అనుమతికి, కమిటీ ఆమోదం తెలిపింది.

- సికింద్రాబాద్ రామక్రిష్టాపురం రైల్వే స్టేషన్ వద్ద పునరుద్ధరణ చర్యలకు రూ. 6 కోట్ల అంచనా మొత్తానికి పరిపాలన అనుమతి కి కమిటీ ఆమోదం.

- ఎల్బీ నగర్, చుట్టుపక్కల (ప్యాకేజీ-2) నాలుగు జంక్షన్‌లో మల్టీలెవల్ ఫ్లైఓవర్/ గ్రేడ్ సెపరేటర్ నిర్మాణానికి రివైజ్డ్ అంచనా వ్యయం మొత్తం రూ.550 కోట్లకు పరిపాలన అనుమతికి కమిటీ ఆమోదం తెలిపింది. అంతేకాకుండా యూసుఫ్‌గూడ, కేబీహెచ్‌బీ, శేరిలింగంపల్లి, బాలాజీ నగర్, బంజారాహిల్స్ తదితర ప్రాంతాల్లో జంక్షన్ల అభివృద్ధికి ఆమోదం తెలిపింది.

ఈ సమావేశంలో స్టాండింగ్ కమిటీ సభ్యులతోపాటు జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, ఈవీడీఎం ప్రకాష్ రెడ్డి, అడిషనల్ కమిషనర్లు స్నేహ శబరీష్, శ్రీవాత్సవ, ఈ.ఎన్.సీ జియా ఉద్దీన్, సీసీపీ రాజేంద్ర ప్రసాద్ నాయక్, ఎంటమాలజీ డా.రాంబాబు, సీఎంహెచ్ఓ డా.పద్మజ, కార్యదర్శి దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్పొరేటర్‌పై దాడి

- కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు దాడి చేశారని పోలీసులకు కార్పొరేటర్ ఫిర్యాదు
- తమపైనే కార్పొరేటర్ భర్త, డ్రైవర్ దాడి చేశారని కాంగ్రెస్ మహిళా కార్యకర్తల ఫిర్యాదు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

వెంగళరావు నగర్ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ దేదీప్య రావుపై మంగళ వారం రాత్రి కొందరు మహిళలు దాడి చేశారు. ఈ దాడిలో ఆమె స్వల్పంగా గాయపడ్డారు. దాంతో ఆమె జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు మాత్రం తమపైనే కార్పొరేటర్ భర్త, డ్రైవర్ దాడి చేశారని ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఇరువురి ఫిర్యాదులను పోలీసులు స్వీకరించి కేసు నమోదు చేశారు. జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం.. యూసుఫ్ గూడా చెక్ పోస్ట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల ఫోటోలతో ఉన్న ఫ్లెక్సీ లను మంగళవారం రాత్రి కాంగ్రెస్ వారు ఏర్పాటు చేశారు. అయితే వాటిని తొలగించేందుకు జీహెచ్ ఎంసీ డీఆర్ఎఫ్ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మహిళలు పెక్సీలు తొలగించవద్దని, ఎంత జరిమానా వేసిన చెల్లిస్తామని జీహెచ్ఎంసీ సిబ్బందితో మాట్లాడుతున్నారు. అయితే ఫ్లెక్సీలు తొలగించకుండా కాంగ్రెస్ మహిళలు అడ్డుకుంటున్నారని జీహెచ్ఎంసీ సిబ్బంది కార్పొరేటర్ దేదీప్యకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. దాంతో కార్పొరేటర్ తన భర్త విజయ్ కుమార్, డ్రైవర్ ఫయాంతో కలిసి కారులో అక్కడకు చేరుకున్నారు. ఫ్లెక్సీలను ఎట్టి పరిస్థితుల్లో ఉంచవద్దని తొలగించాలని కార్పొరేటర్ ఆదేశించారు. వెంటనే కాంగ్రెస్ మహిళలు భావన రాణి, నాగలక్ష్మి, హుస్సేన్ బి, సుజాతలు అసలు నీకు ఎలాంటి సంబంధం లేదని తాము జరిమానా చెల్లిస్తామని, నీవు వెంటనే వెళ్లి పోవాలని కారులో ఉన్న కార్పొరేటర్‌ను అడ్డుకొని దాడి చేసినట్టు కార్పొరేటర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. అదేవిధంగా కారులో ఉన్న కార్పొరేటర్ భర్త విజయ్ కుమార్, డ్రైవర్ ఫయామ్‌లు కాంగ్రెస్ మహిళలపై దాడి చేశారని భావనరాణి ఫిర్యాదు చేసింది. ఇరు వర్గాల ఫిర్యాదులను స్వీకరించిన పోలీసులు ఇరువర్గాలపై యూ/ఎస్ 354,323,504,506 సెక్షన్ల పై కేసులు నమోదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఓయూ సెంటెనరీ పైలాన్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఓయూ

ఓయూలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన వందేండ్ల పైలాన్‌ను పట్టభద్రుల ఎమ్మెల్సీ సురభి వాణితో కలిసి ఓయూ వీసీ ప్రొ. రవిందర్ బుధవారం ఆవిష్కరించారు. ఆర్ట్స్ కళాశాల పక్కనే నిర్మించిన పైలాన్‌ను ఆవిష్కరించటం తన జీవితంలో మరచిపోలేనని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఓయూ 75 ఏండ్ల పైలాన్ ను తన తండ్రి అప్పటి భారత ప్రధాని పీవీ నరసింహ్మారావు ప్రారంభించటం, వందేండ్ల పైలాన్ తన చేతుల మీదుగా ప్రారంభం కావటం అదష్టంగా భావిస్తున్నట్టు చెప్పారు. ఆర్ట్స్ కళాశాల కేవలం విద్యార్థులు, అధ్యాపకులకే కాకుండా ఎంతో మందికి ఉత్తేజాన్ని, ప్రేరణను ఇస్తుందని అన్నారు. పర్యాటకులకు సైతం ఉస్మానియా ఔన్నత్యం తెలిపేలా పైలాన్, జాతీయ జెండా ఏర్పాటు చేయటం సముచితమైన నిర్ణయమని కొనియాడారు. ఓయూ అందించిన వందేండ్ల విద్యా, పరిశోధన, ఆవిష్కరణలు, పోరాట వారసత్వానికి చిహ్నంగా పైలాన్ నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. రానున్న తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. జెఎన్టీయూ ఫైన్ ఆర్ట్స్ కళాశాలకు చెందిన రాజేందర్ నాగుల ఆర్కిటెక్ట్ గా, కె.ఎస్ రఘు చక్రవర్తి శిల్పిగా పైలాన్‌ను రూపొందించారు. అంతకు ముందు స్వాగతోపన్యాసం చేసిన రిజిస్ట్రార్ ప్రొ. పి. లక్ష్మీనారాయణ ఓయూ వందేండ్ల ఔన్నత్యాన్ని కాపాడుతూ. భవిష్యత్తు తరాలకు వారసత్వాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. వందేండ్ల ఓయూ పైలాన్ ఆవిష్కరణ సమయంలో రిజిస్ట్రార్‌గా పనిచేయటం తనకు దక్కిన గౌరవమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ ప్రొ. బి. రెడ్యానాయక్ సహా ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్, డీన్లు, డైరెక్టర్లు, అధ్యాపకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, పరిశోధకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

మహిళా కార్పొరేటర్‌పై దాడిని ఖండిస్తున్నాం



- ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

బీఆర్ఎస్ కార్పొరేటర్ మహిళా కార్పొరేటర్‌పై దాడిని ఖండిస్తున్నామని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. బుధవారం వెంగళరావు నగర్ డివిజన్‌లో కార్పొరేటర్ ఆఫీసులో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇలాంటి గొడవలు ఎప్పుడూ తాము చేయలేదని, ముఖ్యంగా మహిళలపై అసలు దాడులు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలపై దాడులు పెరిగాయని తెలిపారు. రాజకీయంగా ఏదైనా ఉంటే వచ్చే పార్లమెంటు ఎన్నికలలో, అదేవిధంగా జీహెచ్ఎంసీ ఎన్నికలలో పోటీపడి ఎవరి సత్తా వారు నిరూపించుకోవాలని, అంతేగాని ఈ విధమైన దాడులు చేసుకొనటం మంచిది కాదని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన అజారుద్దీన్ ఈరోజు వరకు ఎంతో సంస్కారంగా ఉన్నారని, ఆయనతో తమకు ఎలాంటి విభేదాలు లేవన్నారు. గెలుపు ఓటములు సహజమే అని అజారుద్దీన్ తన పని తాను చేసుకుంటూ పోతున్నారని, గెలుపొందిన తాను నియోజకవర్గ అభివద్ధికి, ప్రజల సమస్యలు తీర్చుటకు పని చేస్తున్నామన్నారు. మధ్యలో పార్టీలు మారి వచ్చిన వారితో ఇలాంటి గొడవలు జరుగుతున్నాయని తెలిపారు. వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలాంటి వారిపై చర్యలు తీసుకొని, పద్ధతిగా పార్టీలో ఉండాలని ఆదేశాలు జారీ చేయాలని, లేని ఎడల పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని సీఎంను కోరారు. అనంతరం వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య రావు మాట్లాడుతూ ఫ్లెక్సీల విషయంలో తాను ఎలాంటి తప్పు చేయలేదని అకారణంగా తనపై కాంగ్రెస్ మహిళలు నలుగురు దాడి చేశారని ఆరోపించారు. తన చేయి విరిచి తన ఫోను లాక్కున్నారని.. కారులో ఉండగా దాడి చేశారని తెలిపారు. ఈ విధమైన దాడులు మహిళలపై జరగకుండా సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిష్పక్షపాతంగా కేసు దర్యాప్తు జరిపి నేరం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జూబ్లీహిల్స్ పోలీసులను కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి, కార్పొరేటర్ సంగీత యాదవ్, మన్నే కవిత, రాజ్ కుమార్ పటేల్ , బీఆర్ఎస్ మహిళా నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం

- వెన్నెల గద్దర్



నవతెలంగాణ-కంటోన్మెంట్.

కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని... చేతల ప్రభుత్వమని కాంగ్రెస్ కంటోన్మెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెన్నెల గద్దర్ అన్నారు. బుధవారం ఆమె కంటోన్మెంట్ బోర్డు ఏడో వార్డులోని ఆశ ఆఫీసర్స్ కాలనీలో గాంధీనగర్‌లలో పర్యటించారు. స్థానికులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యలు తీసుకుపోగా వెంటనే పరిష్కారం లభించిందని అన్నారు ముఖ్యంగా ఏడో వార్డులోని ఆశా ఆఫీసర్స్ కాలనీ గాంధీనగర్‌లో రోడ్ల పరిస్థితి సీఎం దష్టికి తీసుకుపోగానే ఆయన స్పందించరని వెంటనే. రోడ్ల అభివద్ధి కోసం రూ. 46 లక్షలు మంజూరు చేయించారని ఆనందాన్ని వ్యక్తం చేశారు త్వరలో పనులు కూడా మొదలు పెడతామని చెప్పారు. అలాగే కంటోన్మెంట్ బోర్డు ప్రాంతంలోని ఇతర సమస్యలను కూడా ముఖ్యమంత్రి దష్టికి తీసుకుపోయామని వివరించారు ఈ సందర్భంగా ఆమె ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. మాజీ ఉపాధ్యక్షుడు జయప్రకాష్, స్థానిక కాలనీ సంఘాల అధ్యక్షుడు తేజ పాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు

ఓయూ ప్రొఫెసర్‌కు ఫెల్లో ఆఫ్ రాయల్ గుర్తింపు



నవతెలంగాణ-ఓయూ

ఓయూ టెక్నాలజీ కళశాల ప్రొపెసర్ వి. వి. బసవ రావు కు ఫెల్లో ఆఫ్ రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీగా గుర్తింపు ఇచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీ విశ్వవిద్యాలయం యూనివర్సిటి కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ సీనియర్ ప్రొఫెసర్ వి. వి. బసవ రావు ఫెల్లో ఆఫ్ రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ గుర్తింపు పొందారు. వి. వి. బసవ రావు గతంలో టెక్నాలజీ కళాశాలకు ప్రిన్సిపాల్ గా అలాగే వివిధ హెూదాల్లో పనిచేశారు. ప్రస్తు తం డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ గా గుర్తింపు పనిచేస్తున్నారు. ఈ సంధ్బంగా వీరిని కళాశాల ఆచార్యులు, విద్యార్థులు, ఉద్యోగులు అభినందించారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల సమాచారం పంపాలి

- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) హేమంత్ కేశవ్ పాటిల్



నవతెలంగాణ-సిటీబ్యూరో

రానున్న పార్లమెంట్ ఎన్నికలను నిర్వహించేందుకు పకడ్బందీగా అన్ని చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వివరాలను పంపాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. బుధవారం పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని ఆర్వోలు, ఏఆర్వోలు, పోలీస్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో నార్త్ జోన్ డీసీపీ రోహిణి ప్రియదర్శనితో కలిసి ఆయన అసెంబ్లీ నియోజకవర్గం వారిగా ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను కచ్చితంగా సందర్శించి సమాచారం పంపించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్వోలు, ఏఆర్వోలు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రా బాద్ నుండి కాంగ్రెస్ టికెట్ ఎవరికి ఇచ్చినా, తన వంతు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తానని ,గెలిపించుటకు అన్ని విధాల ప్రయ త్నం చేస్తానని జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ అన్నారు. బుధవారం మర్యాదపూర్వకంగా సీఎం రేవంత్ రెడ్డి వద్దకు ఆయన వెళ్లి కలిశారు.

నవతెలంగాణ- జూబ్లీహిల్స్



మంథని కుమార్ కుటుంబానికి ఓయూ విద్యార్థుల సహాయం

నవతెలంగాణ-ఓయూ

ఇటీవలే అకాలంగా గుండెపోటుతో మృతి చెందిన ఓయూ జర్నలిజం విద్యార్థి ఉద్యమ నాయకుడు మంథని కుమార్ కుటుంబానికి ఓయూ విద్యార్థులు సహాయం అందజేశారు. మంథని కుమార్ పిల్లలకు వాట్సాప్ గ్రూప్ ద్వారా మిత్రుల నుంచి సేకరించిన రూ. ఒక లక్ష అరవై ఒక్క వేల (1,61,000)ను అందజేశారు. ఇద్దరు బాబుల పేర 50 వేల చొప్పున లక్ష రూపాయలను పోస్ట్ ఆఫీస్‌లో ఫిక్స్ డిపాజిట్ చేసి రూ. 61,000 డిపాజిట్ పత్రాలను బుధవారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఎదుట పిల్లలకు అందజేశారు. విరాళాలు అందించిన ఉస్మానియా జర్నలిజం విద్యార్థులకు ఉద్యమనాయకులు, పరిశోధన విద్యార్థులకు , కుమార్ మిత్రులకు అందరికీ పేరు పేరునా ఉద్యమాభివందనాలు చెప్పారు. కార్యక్రమంలో ఓయూ చీఫ్ వార్డెన్ డా.కోరెముల. శ్రీనివాసరావు, తూటా అధ్యక్షుడు కుమార్, టీపీసీసీ నేత కోట శ్రీనివాస్, ఓయూ విద్యార్థులు పాల్గొన్నారు.



సీఎం ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మెన్, ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం ,ఓయూ కామర్స్ డిపార్ట్మెంట్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి, వారితోపాటు కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. నవతెలంగాణ-ఓయూ



జాతీయ ల్యాబ్ టెక్నీషియన్ల దినోత్సవం సందర్భంగా ఎల్‌టీ రాజేందర్ ను శాలువాతో ఘనంగా సన్మానిస్తున్న తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్, టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ముజీబ్, కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్, ఉస్మానియా ఆసుపత్రి నర్సింగ్ సూపర్డెంట్ సుజాత రాథోడ్, వెంకటేశ్వర్లు రెడ్డి తదితరులు

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



తిరుమలగిరి చెరువు ఆధునీకరణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-కంటోన్మెంట్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని తిరుమలగిరి చెరువు ఆధునీకరణ పనులకు బోర్డు అధికారులు బుధవారం శంకుస్థాపన చేశారు హెచ్ ఎం డబ్ల్యూఎస్, హెచ్ఎండీఏ, సివరేజీ బోర్డు ఆధ్వర్యంలో రూ. 2.90 కోట్ల వ్య యంతో చేపడుతున్న పనులు కంటోన్మెంట్ బోర్డ్ అధ్యక్షుడు బ్రిగేడి బ్రిగేడియర్ సోమశంకర్ సీఈవో మధుకర్ నాయక్, బోర్డ్ నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ , బీజేపీ మహిళా నాయకురాలు సరిత, బోర్డు ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు



తెలుగు సాహిత్యంలో ముఖ్యంగా అచ్చ తెలుగు సాహిత్యంలో పేరెన్నికగన్న కవులలో ప్రముఖుడు మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి అని తెలంగాణ గ్రంథాలయ పరిషత్ పూర్వ చైర్మెన్ డాక్టర్ అయాచితం శ్రీధర్ అన్నారు. శతాబ్దిపూర్వ మహనీయుల యాధిలో కార్యక్రమంలో భాగంగా తెలుగుసాహిత్య నిర్మాత మధునా పంతులు సత్యనారాయణ శాస్త్రి సంస్మరణ సభ శ్రీ త్యాగరాయ గాన సభలోని కళాలలిత కళా వేదికలో గానసభ అధ్యక్షుడు కళావీఎస్ జనార్ధన్ మూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అయాచితం శ్రీధర్ మాట్లాడుతూ ఆధునిక సంప్రదాయ పద్య కవులలో ప్రతిభ, వ్యుత్పన్నత, అభ్యాసం, సమపాళ్లలో సముపార్జించిన మహాకవి మధునా పంతుల సత్యనారాయణ శాస్త్రి అని అన్నారు. ఆయన రచించిన ఆంధ్ర పురాణం కావ్యంలో విశ్వనాథ వారి కవితా ధార, కరుణశ్రీ వంటి కవుల శైలి లాలిత్యం ద్యోతకం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త దర్శకులు డాక్టర్ వద్దేపల్లి కష్ణ, ప్రముఖ సంఘ సేవకురాలు ఆత్మీయ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కల్చరల్



ఆరా హియరింగ్ అండ్ స్పీచ్ కేర్ హైదరాబాద్ లో వినికిడి క్లినిక్ని సిగ్నియా భాగస్వామ్యంతో నగరంలో పంజాగుట్టలో బుధవారం సంస్థ ఎం డి నితీక్షసీతఖో దబ్ల్యూఎసి ఆడియో లాజిస్ట్ అవినాష్ పవర్, హియర్ డాట్ కం సీఈఓ శివా సంతోష్, ప్రముఖ ఆడియో లాజిస్ట్ వైద్యులు సాయి కృష్ణలు అత్యధిక పరికరాలను విడుదల చేస్తూ ప్రసంగించారు. వారు మాట్లాడుతూ... ఆరా హియరింగ్ అండ్ స్పీచ్, కేర్, ముంబై, ఢిల్లీ చెన్నైలలో విస్తరించి ఉన్న వినికిడి క్లినిక్‌ల యొక్క ప్రఖ్యాత నెట్ వర్క్, దబ్ల్యుఎస్ కింద ఒక ప్రీమియర్ బ్రాండ్ అయిన సిగ్నియా భాగస్వామ్యంతో హైదరాబాద్‌లోని పంజాగుట్టలో అధునాతన వినికిడి కేంద్రాన్ని ప్రారంభిస్తు న్నందుకు గర్వంగా ఉందన్నారు. వినికిడి లోపం అనేది జీవితంలోని ఏ దశలోనైనా ఎవరినైనా ప్రభావితం చేయగల పరిస్థితీ ప్రస్తుత జీవనశైలిలో కొనసాగుతుందని భారతదేశ జనాభాలో దాదాపు సహకారంతో 6శాతం మంది వివిధ స్థాయిలలో వినికిడి లోపంతో బాధపడుతున్నారని పరిశోధనలు సూచిం చినట్లు వారు తెలిపారు. ఉచిత వినికిడి చెకప్ కోసం అపాయింట్ మెంట్ బుక్ చేసుకోవడానికి, దయచేసి 919992 419 993కి కాల్ చేసి వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. నగరంలో కేపీహెచ్‌బీ చందానగర్ పంచగుట్టలో తన సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

చదివిన మేరకు రాయగలమనే నమ్మకంతో ఉండాలి

- అదే పరీక్షా భయానికి విరుగుడు
- ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

తాము చదివిన విషయాలు పరీక్షలో వస్తాయే... రావో ...నన్న ఆలోచనే పరీక్షా భయానికి మూల కారణమని కౌన్సెలింగ్ సైకో థెరపిస్ట్ డా.హిప్నో పద్మా కమలాకర్ అన్నారు. చదివిన మేరకు రాయగలమనే నమ్మకంతో విద్యార్థులు ఉండాలని.. అదే పరీక్షా భయానికి విరుగుడు అని సూచించారు. డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. 10వ తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి మొదలవుతున్న సందర్భంగా విద్యార్థులు తల్లి దండ్రులకు ఆమె పలు సూచనలు చేశారు. ఈ ప్రపంచంలో ఎంత మేధావులైనా తమకు తెలిసిన విషయాలు చెప్పడం, రాయడం చేయగలరన్నారు. నేను ఎంత ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉన్నానో, నేను చదివిన మేరకు ఏం ఇచ్చినా రాయగలను అని అనుకుంటూ పరీక్షలకు వెళితే బాగా రాయగలరన్నారు. నేను నేర్చుకున్న మేరకు పరీక్షలో ఏ ప్రశ్నలు ఇచ్చినా సమాధానాలు రాయగలను ...తెలియనివి ఇచ్చినప్పుడు బాధపడను అని మనసుకు పలు సూచనలు ఇచ్చుకోవాలన్నారు. ఇతరులతో పోటీ పడాల్సిన పని లేదన్నారు.మీకు మీరే పోటీ అన్నారు. సినిమా వెళ్ళినంత సులభంగా సోషల్, సైన్స్, తెలుగు,లెక్కలు సినిమా అనే పరీక్షకు వెళుతున్నాం అనుకుని వెళ్ళాలన్నారు. ప్రశ్నపత్రం క్షుణ్ణంగా చదివి, ఏయే ప్రశ్నలకు సమాధానాలు రాయాలో నిర్ణయించుకోవాలని చెప్పారు. ప్రతీ ప్రశ్నకు సమయం ముందుగా నిర్ణయించు కోవాలన్నారు. బాగా తెలిసిన ప్రశ్నకు ముందుగా సమాధానం రాయలన్నారు. అప్పుడు మిగిలిన ప్రశ్నలకు, సమాధానం ఉత్సాహంతో రాయగలరన్నారు. చివరగా ఒక్క సారి పేపర్ మొత్తం సరిచూసుకోవాలన్నారు. బయటకు వచ్చిన తర్వాత రాసిన పరీక్ష గురించి ఆలోచించవద్దని సూచించారు. ఇంటికి వెళ్ళి మీ దృష్టిని తర్వాతి పరీక్ష మీదే కేంద్రీకరించాలన్నారు. పరీక్ష సెంటర్ కు తల్లి దండ్రులు వెళ్ళకపోవడం మంచిదన్నారు. తల్లి దండ్రులు పిల్లలను పోల్చడం, నీవు సరిగా రాయలేవు, మర్చిపోతుంటావు అనే మాటలు అనవద్దన్నారు. రాసిన పరీక్ష గురించి అడగకుండా తర్వాత పరీక్షకు సిద్ధమవ్వమని సంతోషంగా చెప్పాలన్నారు. వారికి ఇష్టమైన ఆహారం ఇవ్వాలన్నారు. పిల్లలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసి పరీక్షలు బాగా రాస్తారు న్నారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.



స్టూడెంట్ ఫెస్ట్‌తో విద్యార్థుల్లోని పతిభ బయటపడుతుంది



జేఎన్‌టీయూ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ విజయ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

స్టూడెంట్ ఫెస్ట్ నిర్వహించడంతో విద్యార్థులల్లో ఉన్న ఆలోచన, ప్రతిభ బయటపడుతుందని జేఎన్‌టీయూ యూనివర్సిటీ రెక్టర్ డాక్టర్ విజయ కుమార్ రెడ్డి అన్నారు. ఏప్రిల్ 22, 23 న స్టూడెంట్ ఫెస్ట్ కార్యక్రమంనకు సంబంధించిన స్టూడెంట్ ఫెస్ట్ గోడ పత్రిక ను మెకానికల్ డిపార్ట్‌మెంట్‌లోని సెమినార్ హల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనతో పాటు మెకానికల్ విభాగ అధిపతి డాక్టర్ ఈ. రాంజీ, డాక్టర్ పి. భ్రమర ఫాకల్టీ కోఆర్డినేటర్, పి. ప్రసన్న స్టూడెంట్ కోఆర్డినేటర్ రణధీర్, విశాల్‌లు పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం యూనివర్సిటీ రెక్టర్ డాక్టర్ విజయ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సాంకేతిక విజ్ఞానమును పెంపొందేనిచే భాగములో ఏప్రిల్ నెలలో జరిగే 1,2 , 3,4 తేదీలలో క్వాడ్కాప్టర్, రాబోటక్స్ మీద వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఫెస్ట్, వర్క్ షాప్ ను విద్యార్థులు చురుకుగా పాల్గొనాలి అన్నారు వారిలో దాగి ఉన్న నైపుణ్యాలు, పలు అంశాలపైన వారు చేసిన ప్రయోగాలు కొత్త ప్రయత్నం వల్ల వారి వారి విషయ పరిజ్ఞానం బయటకు వస్తుంది తెలిపారు. కొత్త ఆవిష్కరణలు పలు ప్రయోజన కరమైన విషయాలు వారి ఆలోచనతో బాటు ప్రపంచంలోకి తెలియచేసే మంచి అవకాశమన్నారు. డిపార్ట్‌మెంట్‌లో అందరూ ప్రొఫెసర్స్ కూడ విద్యార్థులకు సహాయం అందించి వారి ప్రతిభను వెలుగులోకి తేవాలన్నారు. గోడ పత్రిక ఆవిష్కరణలో పలువురు డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'పోస్టల్ బిల్లు 2023 రద్దు చేయాలి'



- యునైటెడ్ ఫోరం ఆఫ్ పబ్లిక్ సెక్టార్ యూనియన్స్ రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

పోస్టల్ బిల్లు-2023ని కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా పార్లమెంటులో ఆమోదించిందని, దాని వల్ల ప్రజలు, పోస్టల్ ఉద్యోగులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని కావున వెంటనే పోస్టల్ బిల్లు-2023ని వెంటనే రద్దు చేయాలని యున్కెటెడ్ ఫోరం ఆఫ్ పబ్లిక్ సెక్టార్ యూనియన్స్ (యు.ఎఫ్.పి.యు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. కమిటీ ఆధ్వర్యంలో 'పోస్టల్ బిల్లు-2023 రద్దు చేయాలి' అనే అంశంపై బుధవారం హిమాయత్ నగర్‌లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయం లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కమిటీ కన్వీనర్ ఎన్.వి.రమణ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఏఐబీఈఏ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు, సీసీజీఈడబ్ల్యు ఉపాధ్యక్షులు పి.సురేష్ మాట్లాడుతూ ఈ బిల్లు ఆధారంగా పోస్టల్ సేవలను ఔట్ సోర్సింగ్, ప్రవేట్ పరం చేసే ఉద్దేశంలో కేంద్ర ప్రభుత్వం ఉందని, దీన్ని పోస్టల్‌లోని అన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఉద్యమిస్తున్నాయని తెలిపారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేస్తుందని, ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఈ విధానాలను వ్యతిరేకిస్తూ పోస్టల్ ఉద్యోగుల పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారని గుర్తు చేశారు.ఈ సమావేశంలో యుఎఫ్ పీయు కో-ఆర్డినేటర్ వి.ఎస్.బోస్, వివిధ కార్మిక సంఘాల నాయకులు ఏఐడీఈఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.చంద్రయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్, ఏఐఎల్ఐసీఈఎఫ్ జోనల్ సెక్రెటరీ రఘు నాథన్, జీఐఈఏఐఏ రీజనల్ సెక్రెటరీ ఎం.శివశంకర్, ఏపీ, టీబీఈఎఫ్ ట్రెజరర్ వై.జానకీరామ్, ఏఐఎస్ఎం డీసీఈఎఫ్ సెక్రటరీ వి.వి.దుర్గారావు, ఎస్ఎఫ్‌పీఈ ఎస్.ఎ.నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ డీఎస్పీపై మరో ఫిర్యాదు

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పోలీసుల అదుపులో ఉన్న ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావుపై పంజగుట్ట పోలీస్ స్టేషన్‌లో మరో ఫిర్యాదు అందింది. గత ప్రభుత్వ హయాంలో తనతో పాటు తన కుటుంబ సభ్యుల ఫోన్లు ట్యాపింగ్ చేసి అక్రమ కేసులు బనాయించి తీవ్ర ఇబ్బందులు పాలు చేశాడని వ్యాపారవేత్త శకణాల శ్రీధర్‌రావు పంజగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. బుధవారం ఆ ఫిర్యాదు కాపీని శ్రీధర్‌రావు అడ్వకేట్ అరుణ్ పోలీసులకు అందజేశారు. ఈ సందర్భంగా ఫిర్యాదులో పేర్కొన్న ప్రకారం ఓ సంస్థలో ప్రెసిడెంట్‌గా పని చేస్తున్న ఇ. సాంబశివరావు అనే వ్యక్తి తనతో పాటు వ్యాపారాలు చేస్తానని నమ్మించి గత ప్రభుత్వ హయాంలో తనకు మంత్రులు, పోలీసులు, పోలీసు ఉన్నతాధికారులతో మంచి పరిచయాలు ఉన్నాయని చెప్పి నమ్మించాడని కొన్ని రోజుల తర్వాత తమ మధ్య గొడవలు రావడంతో అతన్ని దూరం పెట్టడం జరిగింది. ఈ నేపథ్యంలో తమ ఫోన్లు ట్యాప్ చేసి వ్యాపారాల్లో తలదూర్చడంతో పాటు అక్రమ కేసులు పెట్టించారని ఆరోపించారు. ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావుతో కలిసి ఫోన్లు ట్యాప్ చేయించి 40కి పైగా కేసులు పెట్టించారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో ప్రణీత్‌రావుతో పాటు ఐపీఎస్ అధికారి ప్రభాకర్‌రావుతో పాటు పలువురు ఉన్నట్లు తమకు అనుమానాలు ఉన్నాయని ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. తమ సామాజిక వర్గానికి చెందిన అధి కారులను సిట్‌లో నియమించుకొని అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. రాజ్యాంగంలోని పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛకు, గోప్యతకు భంగం కలిగించే విధంగా సదరు వ్యక్తి డీఎస్పీ ప్రణీత్‌రావుతో కలిసి తమపై కుట్రపూరితమైన చర్యలకు పాల్పడ్డారని ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ప్రతీ విషయం తమకు తెలుసునని బెదిరించారని అన్నారని అన్నారు.

ఎందరో కవులపై రాయప్రోలు ప్రభావం



ప్రముఖ సినీ గీత రచయిత జొన్నవిత్తుల

నవతెలంగాణ-కల్చరల్

రాయప్రోలు సుబ్బా రావు భావ కవిత్వ యుగ కర్త అని అయన ప్రభావం నేటికీ భావ కవుల పై వుందని ప్రముఖ సినీ గీత రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు అన్నారు. దేవులపల్లి కష్ణశాస్త్రి, కరుణశ్రీ మహా కవి శ్రీశ్రీ మరెందరో కవులు పై రాయప్రోలు ప్రభావం వుందనీ అయన పేర్కొన్నారు. శ్రీ త్యాగరాయ గాన సభలోని కళా సుబ్బారావు కళా వేదిక పై వంశీ ఇంటర్నేషనల్ నిర్వహణలో ఆచార్య రాయప్రోలు సుబ్బారావు 132 వ జయంతి సందర్భంగా ప్రముఖ అవధాని డాక్టర్ పాలపర్తి శ్యామలా నంద ప్రసాద్‌కు రాయప్రోలు వంశీ జాతీయ సాహిత్య జీవన సాఫల్య పురస్కారం ప్రదాన సభ జరిగింది. ముఖ్య అతిథిగా జొన్నవిత్తుల పాల్గొని పురస్కారం బహూకరించి మాట్లాడారు. ఆధునిక కవిత్వంలో అలంకార శాస్త్ర ప్రమాణాలు మేళవించిన రాయప్రోలును దేశమును ప్రేమించుమన్నా అన్న గీతానికి పరిమితం చేసి దేశభక్తిని మాత్రమే చూడటం సరి కాదని అన్నారు. రాయప్రోలు ఆధునిక కవిత్వం లో వేసిన బాట శాశ్వత మని చెప్పారు. అయన పేరిట అవార్డు అందుకున్న శ్యామలా నంద ప్రసాద్ అచ్చ తెలుగు అవదాని అనీ రెండు తెలుగు రాష్ట్రాల కవులు పండితులు ఆనందిస్తారని ప్రశంసించారు. భాషా సంస్కృతుల ను నాశనం చేసే వారిని ఎన్నుకుంటే మన సంస్కృతి మరుగు అవుతుందని అవేదన వెలిబుచ్చారు. అధ్యక్షత వహించిన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం మాట్లాడుతూ భావ కవితా ప్రారంభకులు రాయప్రోలు కాగా దేవులపల్లి ప్రచారకులు అని సినారె అభివర్ణించారు అని తెలిపారు.అమలిన శంగారం అని సాహిత్యంలో నూతన వొరవడితో భావ కవిత్వ యుగ కర్తగా రాయప్రోలు ఖ్యాతి గడించారనీ అన్నారు. పురస్కార గ్రహీత శ్యామలా నంద ప్రసాద్ అవధాన విద్యలో నుతన మార్గం ఎంచుకుని పేరు పొందారని తెలిపారు. తెలుగు అకాడెమీ పూర్వ సంచాలకులు డాక్టర్ యాదగిరి, రాయప్రోలు కుమార్తు ప్రభాకర్ రావు కుటుంబ సభ్యులు మనోరమ,అపర్ణ, మహా లక్ష్మి, ఉష, సుమ,తదితరులు పాల్గొనగా వంశీ రామరాజు స్వాగతం పలికారు శైలజ డాక్టర్ సుధ కార్యక్రమ నిర్వహణ చేశారు. తొలుత రామ కష్ణ రాయప్రోలు లలిత గీతాలు మధురంగా ఆలపించారు.

డాక్టర్ రమేశ్‌కు అరుదైన గౌరవం



నవతెలంగాణ-సిటీబ్యూరో

సంపంగి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ డాక్టర్ రమేశ్ సంపంగికి అరుదైన గౌరవం లభించింది. ఘనా దేశానికి చెందిన ప్రతిష్టాత్మక మైల్స్ లీడర్ షిప్ యూనివర్సిటీ తనకు పర్యావరణం, ప్రజాసేవ రంగాల్లో గౌరవ డాక్టరేట్‌ను ప్రకటించింది. ఆఫ్రికా దేశం ఘనాలోని యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన స్నాతకోత్సవంలో డాక్టర్ రమేశ్ తన డాక్టరేట్‌ను అందుకున్నారు. ఇది నా జీవితంలోనే అత్యున్నత, అరుదైన పురస్కారంగా భావిస్తున్నట్లు డాక్టర్ రమేశ్ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికే ఎన్నో దేశాల నుంచి అనేక పురస్కారాలు అందుకున్న ఆయన డాక్టరేట్‌ను మాత్రం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ట్లు తెలిపారు. మైల్స్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్న వారిలో మన దేశం నుంచి డాక్టర్ సంపంగి రమేశ్ 26వ వ్యక్తి కావడం విశేషం. ప్రకతిని అమితంగా ప్రేమించే డాక్టర్ సంపంగి రమేశ్ ఖర్జూరా పంటను హైద రాబాద్‌లో పండించి విజయం సాధించారు. హైదరాబాద్ శివారు నారాయణ ఖేడ్‌లోని 300 ఎకరాల వెంచర్ లో ఆర్గానిక్ ఖర్జూరా పండించి వాటిని అమ్మడం ద్వారా వచ్చి న లాభాల్ని వెంచర్‌లో కొనుగోలుచేసిన వారికి అందజే యడం ఆయన ప్రత్యేకత. అందుకే ఆయనకు ఎన్నో పుర స్కారాలు లభించాయి, గోవా ప్రభుత్వం మహాత్మాగాంధీ సేవా పురస్కారాన్ని అందించింది. ఇంటర్నేషనల్ బిజినెస్ ఐకాన్ అవార్డు, కాన్ స్టిట్యూషన్ క్లబ్ నేషనల్ అచీవర్స్ అవార్డు, శ్రీలంక ప్రభుత్వం నుంచి ఇండో శ్రీలంకన్ ఫ్రెండ్షిప్ అవార్డు ఆయనకు వచ్చాయి.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT KOTHAGUDEM
I.P NO. 2 OF 2023

BETWEEN:
1.Valasala Naga Chennarao & others
..Petitioners/Debtors
AND
1.Gudumasu Lakshman Rao and others
.... Respondents/Creditors

To,
R51. Geeta Associate R/o 14-1-302, Prakash Talkies, Seetharampet, Mangalhat, Hyderabad.
...RESPONDENTS/CREDITORS

Whereas the plaintiff has field the above INSOLVENCY PETITION against all of you on the file of prl Senior civil judge court at Kothagudem and the suit is posted on **01-04-2024** for your appearance

Hence you are hereby informed to appear before this court on **01-04-2024** at 10; 30 A.M either by yourself or through your counsel filing which the matter will be decided ex-parte

" By order of the court "
DODDA SAMANTH
Advocate

IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD.
E.P.No.242 of 2023

Between:
1.S.Ravi Kumar, S/o.S.Satyanarayana Aged About: 35 Years, Occ: Business, R/o.H.No.10-2-318/29/3 23, Flat No.04 Firdous Masjid, Vijay Nagar Colony, Hyd, T.S
...DHR
AND
1.Smt. KastoriVenkubai @G. Venku Bai W/o.Late.K.Raghunath age Major Occ: Pvt. Service
2.KastoriLaxmi D/o.Late.K.Raghunath A/a: 22yrs, Occ: Student
3.KastoriGayatri D/o.Late K.Raghunath, A/a: 20 yrs, Occ: Student All R/o.of H.No.5-4-110, Road No.4, Subhadra Nagar, Vanasthalipuram Hyderabad, T.S.
...DRs & Others

To, **JDRs 1 to 3**

Whereas the above DHR filed above E.P.for execution of sale deed against You JDR 1 to 3 and thereforeyou all arehereby directed to appear before the **Hon'ble V Senior Civil Judge**, City Civil Court, at Hyderabad, **on 28.03.2024 at 10.30 A.M.** personally or through an advocate, failing which the matter will be decided on merits.

//By order of the Hon'ble Court//
Syed Wajihuddin Hydri
Advocate & Associates
Office at: 11-4-636/A/6, Flat No. 6, AC Guards, Hyderabad - 500 001
Mobile: 9908000020

IN THE COURT OF THE HON'BLE PRL.SENIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT KUSHAIGUDA
O.S.NO. 254 OF 2022

BETWEEN:
Smt.S.Hamsamma and Another
...PLAINTIFFS
AND
Smt.S.Laxmamma and others
.....DEFENDANTS

D-6 Sri.Singireddy Kistaiah @ Krishna Reddy, S/o. Late S.Balaiah @ Bal Reddy, Aged 65 years, Occ: Business, R/o. H.No.1-9-202/43/1, Hanuman Nagar Colony, Kushaiguda, Hyderabad.

NOTICE

Whereas the above named Plaintiffs have filed the above O.S against you for Partition and Separate Possession vide O.S.No. 254/2022 on the file of Hon'ble PRL.SENIOR CIVIL JUDGE:MEDCHAL-MALKAJGIRI: AT KUSHAIGUDA which stands posted on.04-04-2024 for your appearance and you required to appear before the above said Court on the above said date at 10.30 A.M. either in person or through an Advocate duly. instructed, failing which the matter will be decided in your absence.

// BY ORDER OF THE HONOURABLE COURT //
Sd/-
G.Pavan Kumar
Advocate
H.No.3-11-473/1, Shiva Mahindra Nilayam, Shiva Ganga Colony, L.B.Nagar, Hyderabad-74.

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MEDCHAL
O.S.No.126 of 2024

Between:
Sri.Satyappa Poojari & another
...Plaintiffs
AND
Sri.Doppalapudi Kiran Kumar & another
...Detendants

NOTICE

To,
To whomsoever it may concerned
...Detendant No.2

Please take notice that the above named Plaintiffs filed a suit for declaration to declare them as the legal heirs of deceased late Poojari Shivaneela W/o.Satyappa Poojari and declare the plaintiffs as absolute owners and possessors of the schedule property and other reliefs against Sri.Doppalapudi Kiran Kumar and to whomsoever it may concerned and the above said suit is posted **on 22-04-2024 at 10:30 AM** for appearance and objections if any from whomsoever it may concerned.

Therefore, I, hereby requested to whomsoever it may concerned to appear in the above said suit in O.S.No.126 of 2024 either in person or through an advocate **on 22-04-2024 at 10.30 A.M..** before the above Hon'ble Court otherwise the matter will be decided in your absence as per law

//BY ORDER OF HON'BLE COURT//
V. KIRAN KUMAR GOUD
ADVOCATE
R/o.Plot No. 673, Mallareddy Nagar Phase-II, Gajularamaram, Hyd-500055 Ph: 9949101886

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT: AT:HYDERABAD
O.S.No.880 OF 2024

Between:-
Smt.Kavuri Rajani Kumari and others.
...Plaintiffs
AND
(1) The Tahsildar
(2) All Concerned
...Defendants

To,
All Concerned

Take notice that the Plaintiffs had instituted the above suit against the All Concerned Defendants to declare them i.e. Smt.Kavuri Rajani Kumari, Mr.Sriniavasa Prasad Kavuri, Smt.Samatha Kode, Smt. Sabita as the Legal Heirs of Late Kavuri Tatababu. Hence, if anyone has any objections are requested to appear before the Hon'ble Court **at 10:30 a.m. on 26.03.2024** either personally or through your authorized counsel, for submitting your claim or otherwise the matter will be adjudicated in your absence as per law. Hence, this notice.

(BY ORDER OF THE COURT)
M.Vigneswar Reddy
Advocate
#1-4-71/26, 1 Floor, Adj: HDFC Bank & Opp: Bank of Maharashtra, Street No.8, Habsiguda, Hyderabad-500007.

IN THE COURT OF THE HON'BLE IXth.ADDITIONAL DISTRICT JUDGE R.R.DISTRICT, AT: L.B.NAGAR
O.S.No. 265 OF 2023

Between:
Hamsagouni Anasuya ...Plaintiff
AND
Anthagouni Yadaiah and others
...Defendants

To,
1) Smt. M. Padmaja, w/o. Raghavedra Rao, Aged about 61 years, occ: Household, R/o.H.No.2-2-1153, New Nallakunta, Hyderabad-44. ......(Defendant No.5).
2) Smt. Reenajaiswal w/o Ajeet Kumar Jaiswal, Aged about 63 years, Occ: Household, R/o.H.No. 3-2-408, Chappal Bazar, Hyderabad-27. ....(Defendant No.6).

Please take notice that the plaintiff filed the above case against defendants for partition and separate possession and also to declare the registered document 4050/1992, 2124/ 1994, 4780/1994, 6690/2005, 89/2020, 2206/2021, 2282/2021, 2514/2021, 2518/2021 and 4142/2021 as null and void in Sy.No.126/A (presently recorded in the revenue records as 126A/2/2, (adm.Ac.0-3428gts.),Sy.No.126/A/2/1/2, (adm.Ac.0-3047gts.), Sy.No.126/ A/2/1/1/2, (adm. Ac. 0-1096 gts.), Sy.No.126/A/2/1/1/1/2, (adm.Ac.0-1096gts.), Sy. No. 126/A/2/1/1/1/1/2, (adm. Ac. 0-1907 gts.), total admeasuring Ac. 2-26 gts., situated at Janwada village, Shankarpally Mandal, R,R, Districtin O.S.No. 265 of 2023 on the file of Hon'ble IXth Additional District Judge,R.R.District at L.B. Nagarand the main case is posted for the appearance of the defendants No.5 and 6 on 20-03-2024 before the Hon'ble IXth Additional District Judge, R.R.District at L.B. Nagar at 10:30 a.m. Hence, you are required to appear before the above said court on the above said date and time in the above said case either in person or through an advocate duly authorised by you. Inspite of this notice if you do not appear before the above said court, the matter will be decided on merits.

//BY ORDERS OF THE COURT//
Date: 20-03-2024
Place: L.B. Nagar
K. LAXMINARA YANA GOUD,
Advocate,1-63, Chanda Nagar Village, Moinabad Mandal, R.R.District.
Cell No. 9848410207

IN THE COURT OF THE HON'BLE IXTH.ADDITIONAL DISTRICT JUDGE R.R.DISTRICT, AT : L.B.NAGAR
I.A. No. 237 OF 2023
IN
O.S.No. 265 OF 2023

Between:
Hamsagouni Anasuya
...Petitioner/Plaintiff
AND
Anthagouni Yadaiah and other
...Respondents/Defendants

To,
1) Smt.M.Padmaja, w/o. Raghavedra Rao, Aged about 61 years, occ: Household, R/o.H.No. 2-2-1153, New Nallakunta, Hyderabad-44.
....(Defendant No.5).
2) Smt. Reenajaiswal w/o Ajeet Kumar Jaiswal, Aged about 63 years, Occ: Household, R/o.H.No. 3-2-408, Chappal Bazar, Hyderabad - 27
....(Defendant No.6).

Please take notice that the petitioner/plaintiff filed the above case against respondents/defendants for partition and separate possession and also to declare the registered document 4050/1992, 2124/1994, 4780/1994, 6690/2005, 89/ 2020, 2206/2021, 2282/2021, 2514/ 2021, 2518/2021 and 4142/2021 as null and void in Sy.No. 126/A (presently recorded in the revenue records as 126 A/2/2, (adm. Ac.0-3428gts.), Sy.No. 126/A/2/1/2, (adm. Ac. 0-3047 gts.), Sy.No.126/A/2/1/1/2,(adm. Ac. 0-1096 gts.), Sy.No.126/A/2/1/1/1/2, (adm. Ac. 0-1096 gts.), Sy.No.126/A/2/1/1/1/1/2, (adm. Ac 0-1907 gts.), total admeasuring Ac. 2-26 gts., situated at Janwada village, Shankarpally Mandal, R,R, District in I.A. No. 237 of 2023 in O.S.No. 265 of 2023 on the file of Hon'ble IXth Additional District Judge, R.R.District at L.B. Nagar and the main case is posted for the appearance of the respondents /defendants No.5 and 6 on 20-03-2024 before the Hon'ble IXth Additional District Judge, R.R. District at L.B. Nagar at 10:30 a.m. Hence, you are required to appear before the above said court on the above said date and time in the above said case either in person or through an advocate duly authorised by you. Inspite of this notice if you do not appear before the above said court, the matter will be decided on merits.

//BY ORDERS OF THE COURT//
Date: 20-03-2024
Place: L.B. Nagar
K. LAXMINARA YANA GOUD,
Advocate,1-63, Chanda Nagar Village, Moinabad Mandal, R.R.District.
Cell No. 9848410207

IN THE COURT OF THE MACT CUM V ADDL. DISTRICT JUDGE :: RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR
O.P. No. 109 of 2020

BETWEEN:
R.Rama Rao
...Petitioner
And
Sri.Chakra Milk LLP and others
...Respondents

NOTICE

To
Poloju Srinivasa Chary, S/o.P. Seetharama Chary Aged about 36 years. Occupation: Driver R/o.H. No.5-81, Nidamanoor Village & Mandal, Nalgonda District 508278, Telangana State.

Please take notice that the above named Petitioner filed the above O.P.for compensation u/s 166 of MV Act., against you and others, and the matter is posted **on 04.04.2024** for your appearance and counter, if any. Hence, you are hereby required to appear before the above Court **on 04.04.2024 at 10.30 AM** either in person or through an advocate duly instructed by you, failing which the matter will be decided by setting your exparte on merits.

//BY ORDER OF THE HON'BLE COURT//
VIDIYALA VENKATESHWARLU
Advocate
Flat No.102, Krishna Sai Sadan Cherukuthota Colony, Saroor nagar, Hyderabad-500035
Cell No: 9849262305

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE AT SIRCILLA
A.S.NO. 27 OF 2023

BETWEEN:
Guggilla Narsaiah Goud
.... Appellant
And
Guggilla Bala Kishan Goud & others
.... Respondents

To,
Respondent No.2:
Guggilla Gopal Goud s/o Late Narsaiah Goud Age: 55 Yrs Occ: Business R/o: Plot No. 1, sahasa Road, Mansoorabad mandal, Hyderabad.
Respondent No.3:
Guggilla kanakaraju Goud s/o Late Narsaiah Goud Age: 45 Yrs Occ: Business R/o: Plot No.B-346, Vanasthalipuram, Hyderabad.
Respondent No.4:
Guggilla Mohan Goud s/o Late Narsaiah Goud Age: 43 Yrs Occ: Business R/o: Plot No. 1-3-3/4, P-403, Sriram nagar Colony, Mansoorabad, Hyderabad.

Take notice that the above named appellant filed above appeal and you are the Respondent No.2 to 4 in the said appeal and the said appeal is posted on: **27-03-2024 at 10.30 A.M** for Your appearance.

So, you have to appear personally or through advocate on said date and time before the above court failing which case will be decided in your absence as per law.

BY ORDER OF THE COURT
Sd/
KANDULA ARUN KUMAR
ADVOCATE, KARIMNAGAR
Cell: 9030600578

రజక సోదరుల అభ్యున్నతికి కృషి



- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్/దుండిగల్

కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ రజక సంఘం సభ్యులు, రజక సంఘం నాయకులు సింగారం మల్లేష్ అధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను కలిసి రజక సోదరుల సౌకర్యార్థం"మోడర్న్ దోభి ఘాట్, రజక భవన్" ను నిర్మించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో కులవృత్తుల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి, ఆత్మ గౌరవ భవనాలు నిర్మించుకున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా రజక సోదరుల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. రజక సంఘం సభ్యులు శంకర్, సాయిబాబా, సత్యనారాయణ, వెంకటేష్, గణేష్ పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటాం



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ ప్రజలకు నిత్య అందుబాటులో ఉంటూ...వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, ప్రజలు కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యేను కలిసి శుభకార్యాలకు ఆహ్వానిం చగా, మరికొందరూ అభివృద్ధి పనులపై వినతి పత్రాలు అందజేశారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసుకొని నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతానన్నారు.

కాముని చెరువు వద్ద స్థల సేకరణకు చర్యలు



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కాముని చెరువు వద్ద స్థల సేకరణ కొరకు చర్యలు తీసుకుంటామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు. బుధవారం కూకట్‌పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ పరిధిలోని రెయిన్బో విస్టాస్, ముల్లకత్వ చెరువు వద్ద నిర్మిస్తున్నట్టు వంటి ఎస్‌టీపీ ప్లాంట్‌ను కూకట్‌పల్లి ఎమ్మెల్యే, స్థానిక కార్పొరేటర్ పగడాల శిరీష బాబురావులు పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాద్ మహానగరం ప్రజల భవిష్యత్ దృష్టిలో పెట్టుకుని ఎక్కడికక్కడ ఎస్‌టీపీ ప్లాంట్ నిర్మాణం ఏర్పాటు చేశారన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో దాదాపు 400 కోట్లు నిధులు కేటాయించి అన్ని చెరువులు వద్ద ప్లాంట్ నిర్మాణానికి మాజీ మంత్రి కేటీఆర్‌తో శంకుస్థాపన చేయించామని తెలిపారు. నేడు ఆ పనులు దాదాపు పూర్తి కావచ్చయని పేర్కొన్నారు. ఇవి అందుబాటులోకి వస్తే చెరువులోకి, నాలాల్లోకి మురుగునీరు ఇక రాదని వాటి వ్యర్థాన్ని శుద్ధి చేసి, మంచి నీటిని మాత్రమే విడుదల చేసేందుకు వీటి నిర్మాణం చేపట్టామన్నారు. వీటి నిర్మాణ విషయంలో ఏదైనా సాంకేతిక ఇబ్బందులు, నిధులు కొరత ఉన్న ఎడల తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎప్పుడు ఏ సమస్య వచ్చినా ఉదయం 6 గంటల నుంచి తన కార్యాలయంలో అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బాబురావు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఒకే వ్యక్తి కిడ్నీలో 418 రాళ్లు!



- కిడ్నీ పనితీరు 27 శాతం మాత్రమే
- మినిమల్లీ ఇన్వేజివ్ శస్త్రచికిత్సతో తొలగింపు

నవతెలంగాణ-సిటీబ్యూరో

కేవలం 27శాతం మాత్రమే కిడ్నీ పనితీరు ఉన్న ఓ వ్యక్తి మూత్రపిండాల్లోంచి ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) వైద్య నిపుణులు ఏకంగా 418 రాళ్లను తొలగించారు. పైపెచ్చు ఇదంతా మినిమల్లీ ఇన్వేజివ్ పద్ధతిలో చేయడం మరో విశేషం. 60ఏండ్ల వయసున్న మహేష్ కిడ్నీలో అసాధారణ సంఖ్యలో రాళ్ల ఉండటంతో కిడ్నీ పనితీరు దారుణంగా దెబ్బతింది. ఆయనకు సంప్రదాయ శస్త్రచికిత్స కంటే మినిమల్లీ ఇన్వేజివ్ పద్ధతిలోనే శస్త్రచికిత్స చేయాలని డాక్టర్ కె.పూర్ణచంద్రారెడ్డి, డాక్టర్ గోపాల్, ఆర్.టక్, డాక్టర్ దినేష్ ఎం.ల నేతత్వంలోని బందం నిర్ణయించింది. అందుకోసం పెర్క్యుటేని యస్ నెఫ్రోలితోటమీ (పీసీఎన్ఎల్)ను ఎంచుకుంది. అసాధారణమైన నైపుణ్యాలు, కచ్చితత్వం అవసరమైన ఈ ప్రొసీజర్‌కు దాదాపు రెండు గంటలకు పైగా సమయం పట్టింది. మొత్తం వైద్యబృందం ప్రతి ఒక్క రాయినీ తొలగించి రోగికి ఊరట కల్పించింది. దీంతో కిడ్నీ అతడి పనితీరు కూడా గణనీయంగా మెరుగుపడింది. ఇలా చిన్న రంధ్రం పెట్టి, దాని ద్వారానే మొత్తం 418 రాళ్లను తొలగించడం వైద్యపరమైన నైపుణ్యానికి ప్రతీక. వేసవి కాలం రావడంతో ఈ సీజన్‌లో కిడ్నీల్లో రాళ్లు ఎక్కువగా ఏర్పడే అవకాశం ఉంటుందని, వీలైనంత వరకు ఉప్పు తక్కువగా, నీళ్లు ఎక్కువగా తీసుకోవడం అలవాటు చేసుకోవాలని ఏఐఎన్‌యూ వైద్య నిపుణులు సూచించారు.

పల్లె దవాఖానాల అభివృద్ధికి సహకరించండి

- తెలంగాణ పౌరస్పందన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రాధేశ్యామ్
- జిల్లా వైద్యశాఖాధికారికి వినతిపత్రం అందజేసిన ప్రతినిధుల బృందం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గిరినగర్ ప్రాంతంలోని"పల్లె దవాఖానకు సుస్తి"అనే శీర్షికన జనవరి 18 న రాసిన కథనానికి తెలంగాణ పౌర స్పందన వేదిక ప్రతినిధుల బృందం స్పందించారు. మరుసటి రోజు సదరు పల్లె దవాఖానను వారు సందర్శించి దవాఖాన వైద్యులు, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని ప్రతి నిధుల బృందం తెలిపారు. ఈ మేరకు బుధవారం తెలంగాణ పౌర స్పందన వేదిక మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ టి.రఘునాథ స్వామితోపాటు, జిల్లా కలెక్టర్ పేషీలోని కార్యాలయ విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, బాచుపల్లి, బాలనగర్, మండలాల పరిధి లోని సమస్యాత్మక పాఠశాలల సమస్యలపై అధికారులకు వేరువేరుగా వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా స్పందించిన జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ టి. రఘునాథ స్వామి మాట్లాడుతూ ఆయా ప్రాంతాల్లో పల్లె దవాఖానాల కోసం పక్కా స్థలాలను సేకరించి తమకు నివేదికను అందజేస్తే తక్షణమే నిధులు మంజూరు చేయిస్తామని తెలంగాణ పౌర స్పందన వేదిక సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు టి.సురేష్ కుమార్, కోశాధికారి ఆర్. సుధాకర్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

ఆర్య వైశ్యుల నూతన కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం



- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఆర్యవైశ్య సంఘం మహాసభ నేతలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్రంలోని ఆర్య వైశ్యుల కోసం నూతన కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలపడంతో బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట బస్ స్టాప్‌లో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆర్యవైశ్య సంఘం మహాసభ నేతలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం స్వీట్లు ఉంచుకుంటూ బాణాసంచా కాలుస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఎన్నడూ తమ ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం ఆలోచించలేదని తమ ఆర్యవైశ్యులలో కూడా పేద ప్రజలు ఉన్నారని తెలిపారు. ఈ కార్పొరేషన్ ఏర్పాటుతో పేద వారికి కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఇలాంటి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయాలని వారు కోరుకున్నారు. మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం మహాసభ ఉపాధ్యక్షులు తేరాల శ్రీనివాస్ గుప్తా, వాసవి కన్యక పరమేశ్వరి ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు రేగూరి ప్రవీణ్ గుప్తా, అధ్యక్షులు ఉప్పల రమేష్ గుప్తా, ఉపాధ్యక్షులు నేతి శంకర్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి జె.రామచందర్ గుప్తా, సంఘం సీనియర్ నాయకులు గౌరయ్య గుప్తా, మెతుకు సత్తయ్య గుప్తా, షెర్విరాల కృష్ణమూర్తి గుప్తా, గోలి రాజయ్య గుప్తా పాల్గొన్నారు.

'కుష్టు'పై సమరం

- 11వ తేదీ నుంచి ఇంటింటి సర్వే
- 24వ తేదీ వరకు వ్యాధిగ్రస్తుల గుర్తింపు
- జిల్లా వ్యాప్తంగా 127 బృందాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన ఉద్యమం కార్యక్రమంలో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమం ఈ నెల 11వ తేదీ నుంచి మొదలైంది. ఈ నెల 24వ తేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహించేందుకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించేందుకు 14 రోజులు ఇంటింటి సర్వే చేపట్టాలని నిర్ణయించారు. ప్రతి ప్రభుత్వాస్పత్రి పరిధిలోని ఇంటింటికీ వెళ్లి కుష్టు వ్యాధిగ్రస్తులు ఎవరైనా ఉన్నారా..? లేరా..? అని పరిశీలిస్తున్నారు. ఇందు కోసం ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి శరీరంపై మొద్దు బారిన మచ్చలు ఉన్నాయా..? కాళ్లు, చేతులు తిమ్మిర్లు ఉన్నా అలాంటి వారిని గుర్తించి వ్యాధితో బాధపడుతున్నారో..? లేదో..? వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహిస్తారు. వ్యాధి గుర్తించిన వారిని స్థానిక పీహెచ్‌సీలకు రెఫర్ చేసి చికిత్స, అవసరమైన మందులు అందిస్తున్నారు. కుష్టు వ్యాధిని భయంకరమైన జబ్బుగా పరిగణించకుండా వివరాలు చెప్పాలనీ, చికిత్స అందిస్తే వ్యాధి నుంచి పూర్తిగా కోలుకునే అవకాశం ఉందని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు చెబుతున్నారు. 2021లో 13, 2022లో 16, 2023లో 12 కుష్టు వ్యాధి కేసులు నమోదు అయ్యాయి.

బయటకు చెప్పుకోలేకనే..

జిల్లాలో కుష్టు వ్యాధితో బాధపడుతున్న వారి సంఖ్య ఏటా పెరుగుతూనే ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించి వ్యాధి నివారణకు చర్యలు చేపడుతున్నా, ఆశించిన స్థాయిలో ఫలితం కనిపించడం లేదు. గతంలో జిల్లా వ్యాప్తంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వేలో బాధితులను గుర్తించి, వారికి వ్యాధి నివారణ కోసం అవసరమైన మందులను ఇచ్చారు. వ్యాధిపై సరైన అవగాహన లేకపోవడం, ఒక వేళ తెలిసినా బయటకు చెబితే సామాజికంగా దూరమవుతామోననే భయంతో బాధితులు విషయం దాచిపెడుతున్నారు. తమ కుటుంబ సభ్యులకు, సమీపంలో నివసించే వారికి ఈ వ్యాధి సోకడానికి కారకులవుతున్నారు.

ప్రజలు మా బృందాలకు సహకరించాలి

జిల్లా వ్యాప్తంగా కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు 127 వైద్య బృందాలు పని చేస్తున్నాయి. ఇందులో ఆశాలు, ఏఎన్ఎంలు సభ్యులుగా ఉంటారు. వ్యాధి లక్షణాలను గుర్తించిన వారికి వెంటనే చికిత్స అందిస్తున్నాం. కుష్టుకు అన్ని పీహెచ్‌సీల్లోనూ చికిత్స అందుబాటులో ఉంది. ఇంటికి వచ్చే మా బృందాలకు ప్రజలు సహకరించాలి. ఈ సర్వే ఉదయం, సాయంత్రం వేళ్లలో జరుగుతుంది. ఉదయం ఇంటి వద్ద లేకుంటే సాయంత్రం వచ్చి చెక్ చేస్తారు.

డాక్టర్ సంధ్యారాణి, టీబీ, లెప్రసీ, ఎయిడ్స్ ప్రోగ్రాం ఆఫీసర్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా

కుష్టు వ్యాధి లక్షణాలు ఇలా..

1. కుష్టు 'మైక్రో బ్యాక్టీరియం లెప్రె' అనే బ్యాక్టీరియా వల్ల వచ్చే అతి సాధారణమైన వ్యాధి.
2. కుష్టు ముఖ్యంగా చర్మానికి, నరాలకు సోకుతుంది.
3. చాలా నెమ్మదిగా పెరిగి వ్యాధి లక్షణాలు బహిర్గతం కావడానికి (ఇంక్యుబేషన్ కాలం) సగటున మూడేండ్లు పడుతుంది.
4. ఈవ్యాధి ఎవరికైనా రావొచ్చు. దీనికి వయస్సు,లింగబేధం లేదు.
5. వంశపారపర్యం కాదు, శాపం-పాపం అంత కన్నా కాదు.
6. కుష్టు వ్యాధి ఎండీటీ (బహుల ఔషధ చికిత్స)తో 6 నెలల నుంచి 12 నెలల్లో పూర్తిగా నయం అవుతుంది. ఆ తర్వాత రోగులు పూర్తి సామాజిక జీవితం గడపవచ్చు.
7. ప్రారంభ దశలో గుర్తించిన ఎండీటీ చికిత్స ఇస్తే కుష్టు వ్యాధి అంగవైకల్యానికి దారి తీయదు.
8. చికిత్స పూర్తయిన, చికిత్స తీసుకుంటున్న రోగుల్లో అంగవైకల్యం ఉంటే శస్త్ర చికిత్స ద్వారా సరి చేసే అవకాశం ఉంటుంది.
9. కుష్టు మచ్చలు సహజ చర్మపు రంగు కంటే తక్కువగా లేదా ఎరుపు లేదా రాగి రంగు కలిగి ఉంటాయి.
10. మచ్చలపై స్పర్శ, నొప్పి ఉండదు.
11. కాళ్లు, చేతుల నరాల్లో వాపు నొప్పి, బలహీనత, తిమ్మిర్లు, ముఖంపై చెవి బయట నూనె పూసినట్టు మెరుస్తున్నా కుష్టుగా అనుమానించాలి.
12. కనుబొమ్మలపై వెంట్రుకలు రాలిపోయినా, కనురెప్పలు పూర్తిగా మూతపడకపోయినా, చేతివేళ్లు స్పర్శ కోల్పోయి, వంకర పోవడం, తేచి మణికట్టు, పాదాల్లో బలహీనత, వాలిపోవడం కూడా కుష్టు లక్షణాలే.
13. చికిత్సకు అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా మందులు ఇస్తారు.

కాలనీలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి



- కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కాలనీలలో మెరుగైన మౌలిక వసతులు కల్పించేలా కృషి చేస్తానని బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు అన్నారు. బుధవారం నూతన భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ల పనులు బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ నెంబర్ 2 వద్ద 450 ఎంఎం డయా పైప్ లైన్లు, బాలాజీనగర్ విజయ దుర్గ సెంటర్ వద్ద 400 ఎంఎం డయా పైప్ లైన్ల పనుల కోసం కార్పొరేటర్ పాల్గొని, ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రానున్న వర్షాకాల దృష్ట్యా తరచుగా మురుగు పొంగి ప్రవహించడాన్ని నివారించడానికి భూగర్భ మురుగునీటి లైన్లను వేయుటకు పనులు ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మానేజర్ కుమారి వైష్ణవి, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ చౌదరి, సీనియర్ నాయకులు పవన్ కుమార్, సుభాష్ గౌడ్, ఆరోగ్య రెడ్డి, సీహెచ్ ప్రభాకర్ గౌడ్, బడబందల భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి: కొలుకుల శశికళ



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మహిళలు అన్ని రంగాలలో రాణించినప్పుడే దేశం,రాష్ట్రం పురోభివృద్ధి సాధిస్తుందని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ సతీమణి కొలుకుల శశికళ అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని డివిజన్ పరిధి ఎంకేఆర్ ఫంక్షన్ హాల్‌లో స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యం లో బుధవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆమెతోపాటు జగద్గిరిగుట్ట తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వి.రఘునందన్ రావులు ముఖ్య అతిథు లుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు వంటిం టికే పరిమితం కాకుండా సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచిం చారు. పురుషులతో సమానంగా నేడు మహిళలు స్వశక్తితో ఎదుగుతున్నారని విద్య, ఉపాధి రంగాలలో మహిళలదే అగ్రస్థానం ఉందని తెలిపారు.బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ఎంతో కృషి చేసిన అని గుర్తు చేశారు. బ్యాంకు మేనేజర్ వి.రఘునందన్ రావు మాట్లాడుతూ మహిళలు తలుచుకుంటే అసాధ్యాన్ని సుసాధ్యం చేయగలరన్నారు.సమైక్య గ్రూపుల ద్వారా రుణాలు పొంది ఆర్థికంగా ఎదగాలని అన్నారు. అనంతరం వివిధ రకాల ఆటపాటలతో మహిళలు,యువతులు సందడి చేశారు. ప్రతిభ కనబరిచిన మహిళలకు, యువతులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పి.ఓ. కిషోర్,ఆర్.పి.లు,సమైక్య సంఘాలు అధ్యక్షులు, సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నికలకు అధికారులు సిద్ధంగా ఉండాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్
- నోడల్ అధికారులతో సమావేశం



నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని, ముందస్తు కార్యాచరణ రూపొందించుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం నోడల్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికల సన్నద్ధతపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో భాగమైన అన్ని విభాగాల నోడల్ ఆఫీసర్లు అప్రమత్తంగా ఉండి ఎలాంటి లోపాలు తలెత్తకుండా తమ ఎన్నికల విధులను నిర్వర్తించాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది డాటా నమోదు పూర్తి చేయాలన్నారు. అన్ని విభాగాల వారికి శిక్షణ పూర్తి చేయాలన్నారు. ఎన్నికలకు కావాల్సిన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలన్నారు. పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాటు ఉండాలనీ, పోలింగ్ కేంద్రం బయట ఎన్ని పోలింగ్ కేంద్రాలకు సీసీ కెమెరాలు ఎలా ఏర్పాటు చేయాలో కార్యాచరణ చేయాలన్నారు. ఈవీఎంలు, ఎన్నికల సిబ్బంది రవాణాకు పటిష్ట ప్రణాళిక చేయాలన్నారు. వాహనాలకు జీపీఎస్ సిస్టం అమర్చి, వాటిని ట్రాక్ చేయాలన్నారు. స్వీప్ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. ఎన్నికల ఖర్చు నియంత్రణపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎస్ఎస్టి, వీవీటీలను ఏర్పాటు చేసి, శిక్షణ ఇవ్వాలన్నారు. క్లిష్టమైన పోలింగ్ బూతుల జాబితాను తయారు చేసి పోలీస్ బందోబస్తును పటిష్టపర్చాలన్నారు. బ్యాలెట్ బాక్స్ ఓటింగ్‌కు గాను ఫారం 12 -డి ని ముందుగానే అవసరమైన ఓటర్లకు అందజేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్‌లను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంసీఎంసీ కమిటీ ద్వారా పెయిడ్ న్యూస్, ప్రకటనల ఖర్చును వ్యయ నియంత్రణ కమిటీకి ఎప్పటికప్పుడు పంపాలని, ప్రెస్ మీట్స్ నిర్వహణ, సమాచార లోపం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్‌ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, నోడల్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు



- కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్

నవతెలంగాణ-బాలానగర్

కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పులి శ్రీకాంత్ గౌడ్, తల్లి పులి ఆండాలమ్మ పటేల్ పదవ వర్ధంతి సందర్భంగా తన కుమారుడు పులి శ్రీకాంత్ పటేల్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2022 - 2023, 10 పదవ తరగతిలోని ప్రథమ, రెండవ ర్యాంక్‌లు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు నగదు బహుమతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా మొదటి బహుమతి రూ.10,000, ద్వితీయ బహుమతి రూ.5,000 మూడవ బహుమతిగా రూ. 2,500 నగదు ప్రోత్సాహక బహుమతులను ఇచ్చి వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం అదే పాఠశాలలో 9వ తరగతి, పదవ తరగతి చదివే విద్యార్థులకు 150 ఎగ్జామ్ ప్యాడ్స్‌లను బహుకరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు మరింత మెరుగైన ఉరురైన విద్యా బోధనలు అందించి అత్యుత్త మ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని కోరారు. అదేవిధంగా తల్లిదండ్రులు కూడా ఉపాధ్యాయులకు సహకరించాలని సూచించారు. నేటి తరం విద్యార్థులు రాబోయే తరాలకు దిక్సూచిగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పా రెడ్డి, కూన రవీందర్ గౌడ్, కొప్పిశెట్టి దినేష్ కుమార్ గౌడ్, శేరి సతీష్ రెడ్డి, పులి శివకుమార్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, విఠల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ డైరెక్టరేట్ ఆఫ్ ఆటోనామస్ కాలేజ్ అఫైర్స్ డైరెక్టర్‌గా డాక్టర్ బి.రవీందర్ రెడ్డి




నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

యూనివర్సిటీ డైరెక్టరేట్ ఆఫ్ ఆటోనామస్ కాలేజ్ అఫైర్స్ విభాగానికి డైరెక్టర్‌గా జేఎన్‌టీయూ యూనివర్సిటీలో యూనివర్సిటీ క్యాంపస్ ఇంజనీరింగ్ కాలేజీలో మాథ్స్ డిపార్ట్‌మెంట్‌లో ప్రొఫెసర్‌గా పని చేస్తున్న డాక్టర్ బి. రవీందర్ రెడ్డి నియమితులయ్యారు. జేఎన్‌టీయూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆదేశాల మేరకు యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి. రవీందర్ రెడ్డి గతంలో అడిషన్ కంట్రోల్ అఫ్ ఎగ్జామ్స్ విభాగంలోను, రీసెర్చ్, డెవలప్మెంట్ విభాగంలోను డిప్యూటీ డైరెక్టర్ గాను, అడిట్ సెల్ డిప్యూటీ డైరెక్టర్ గాను, ఎం సెట్ కోఆర్డినేటర్ గాను, పిజీ సెట్ కన్వీనర్ (2023) గాను అనుభవము ఉందన్నారు.

నవతెలంగాణ మానవి
హైదరాబాద్
గురువారం
14 మార్చి 2024
www.navatelangana.com

సాబుదానా అనగానే అదేదో ఒక పంట నుండి వచ్చిందని లేదా మొక్కలకు పండుతుందని అనుకుంటారు చాల మంది. సాబుదానా దేన్నుంచి తయారవుతుంది? దాని ముడిసరుకేంటి? అని ఎప్పుడైనా ఆలోచించారా? సాబుదానా 'కర్ర పెండలం' అనే దుంప నుంచి తయారవుతుంది. సాబుదానాలో రెండు రకాలు ఉంటాయి. వేయించి, ఎండబెట్టే సాధారణ సాబుదానాతోపాటు.. ఆవిరి మీద ఉడికించి ఎండబెట్టే నైలాన్ సాబుదానా కూడా ఉంటుంది. ఈ రెండు రకాల సాబుదానాలు మూడు సైజుల్లో తయారవుతాయి. మన దేశంలో తమిళనాడులోని సాలెం, ఆంధ్రప్రదేశ్‌లోని సామర్లకోటల్లో ఇవి తయారవుతున్నాయి.



సాబుదానాతో ఆరోగ్యంగా...

తెల్లటి ముత్యాల మాదిరిగా కనిపించే సాబుదానాలో ఎన్నో పోషకాలు దాగున్నాయి. సాబుదానా రోజూ తింటే.. ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

సాబుదానా తయారీ విధానం : కర్ర పెండలాన్ని తొక్కు తీసి దంచి చిన్న ముక్కలుగా చేస్తారు. ఈ ముక్కలను పెద్ద పెద్ద ట్యాంకుల్లో నానబెడతారు. తర్వాత మూడు నుంచి 8 గంటలపాటు కదల్చకుండా ఉంచితే అడుగున గంజిలాంటి పదార్థం పేరుకుంటుంది. దీన్ని సేకరించి ఎండబెట్టి ఫ్యాక్టరీకి తరలిస్తారు. ఉండలుగా తయారుచేసి పాలిష్ పడతారు. తర్వాత సోలార్ డ్రయింగ్ చేస్తారు. ఈ ప్రాసెస్‌తో చివరికి తెల్లని ముత్యాల్లాంటి సాబుదానా తయారవుతాయి.

ప్రయోజనాలెన్నో...

సాబుదానాలో ప్రొటీన్, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిలోని పిండిపదార్థాలు రోజంతటికి కావాల్సిన శక్తిని శరీరానికి అందిస్తాయి. జీర్ణవ్యవస్థ పనితీరుపైనా ప్రభావం చూపుతాయి. తద్వారా మలబద్ధకం లాంటి జీర్ణ సంబంధిత సమస్యలు తగ్గుతాయి.

ఎముకలను బలంగా మారుస్తాయి: సాబుదానా రోజూ తింటే ఎముకలు ధృఢంగా మారుతాయి. ఇందులో అధిక మొత్తంలో కాల్షియం, మెగ్నీషియం ఉంటుంది. ఇది ఎముకల పెరుగుదలకు ఎంతో ఉపయోగపడుతుంది. ఇది కాకుండా, వీటిలో ఐరన్ కూడా ఉంటుంది. ఇది బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.

రక్తపోటును నియంత్రిస్తాయి: అధిక రక్తపోటు సమస్యను అధిగమించాలనుకుంటే సాబుదానా తినాలని నిపుణులు సూచిస్తున్నారు. దీనిలో ఫైబర్, ఫాస్పరస్, పొటాషియం, ఫాస్పరస్ ఉన్నాయి. ఇవి రక్తపోటును నియంత్రించడంతో పాటు శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిని కూడా తగ్గిస్తాయి.

మెదడుకు మేలు: సాబుదానా తినడం వల్ల మంచి శారీరక అభివృద్ధి జరగడమే కాకుండా మెదడు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. ఇందులో ఉండే ఫోలేట్ మెదడు సమస్యలను దూరం చేస్తుంది.

శాకాహారులకు శరీరానికి తగినన్ని మాంసపుకృత్తులు అందవు. ఇలాంటప్పుడు సాబుదానా రోజూ ఏదో ఒక రూపంలో ఆహారంలో భాగం చేసుకోవాలి. తద్వారా వాటిలోని మాంసపుకృత్తులు శక్తినివ్వడమే కాదు.. కండరాలు ఆరోగ్యంగా ఉండేందుకూ సహాయపడతాయి.

సాబుదానాతో వివిధ రకాల వంటకాలను తయారు చేసుకోవచ్చు. ముఖ్యంగా వీటి ద్వారా కిచిడీ, పాయసం, గంజి వంటివి తయారు చేస్తారు. చాలామంది దీనిని ఉపవాస సమయంలో తినడానికి ఇష్టపడతారు.

సగ్గుబియ్యంతో పాయసం, వడతోపాటు వివిధ రకాల వంటకాలను తయారుచేస్తుంటారు. వాటి గూర్చి తెలుసుకుందాం....

పరాఠా

కావలసిన పదార్థాలు :

సాబుదానా - ఒక కప్పు, పల్లీలు - అర కప్పు, నీళ్లు - ఒక కప్పు, పచ్చి మిర్చి - రెండు, వెల్లుల్లి రెబ్బలు - నాలుగు, ఉడికించిన ఆలు - రెండు, కొత్తిమీర - ఒక టీ స్పూను, జీలకర్ర - ఒక టీ స్పూను, ఎండు మిర్చి - రెండు, ఉప్పు - తగినంత, నూనె - తగినంత.



తయారీ విధానం:

ఒక పాత్రలో సాబుదానా వేసి రెండుమూడు సార్లు బాగా కడిగి, నీరు వంపేయాలి. స్టౌ మీద బాండీలో పల్లీలు వేసి బాగా వేయించి చల్లార్చాలి. మిక్సీ జార్‌లో పల్లీలు, పచ్చి మిర్చి, వెల్లుల్లి వేసి బరకగా మిక్సీ పట్టి సాబుదానాలో కలపాలి. ఉడికించిన ఆలు, కొత్తిమీర, జీలకర్ర, కారం, ఉప్పు జత చేసి బాగా కలపాలి.


పాలిథిన్ కవర్ మీద కానీ, బటర్ పేపర్ మీద కానీ కొద్దిగా నూనె పూయాలి.

తయారుచేసి ఉంచుకున్న మిశ్రమాన్ని కొద్దిగా తీసుకుని, గుండ్రంగా రొట్టెలా ఒత్తుకోవాలి.

స్టౌ మీద పెనం వేడయ్యాక కొద్దిగా నూనె వేసి తయారుచేసి ఉంచుకున్న పరాఠాను మీడియం మంట మీద రెండువైపులా కాల్చుకోవాలి.

ఉప్మా

కావలసిన పదార్థాలు : సాబుదానా ఒక కప్పు. పల్లీ పొడి - ఒక కప్పు, పచ్చిమిర్చి - 4, పచ్చికొబ్బరి తురుము 2 స్పూన్లు, ఆవాలు, జీలకర్ర - తాలింపుకు, నిమ్మరసం : 3 స్పూన్లు, నూనె, ఉప్పు : తగినంత, కరివేపాకు : ఒక రెమ్మ, నీళ్లు తగినన్ని.



తయారీ విధానం:

సగ్గుబియ్యం గంటపాటు నీళ్లలో నానబెట్టాలి.

బాండీలో నూనె పోసి ఆవాలు, జీలకర్ర, కరివేపాకు, పచ్చిమిర్చి వేసి వేయించాలి. తర్వాత సగ్గు బియ్యం, పల్లీ పొడి, ఉప్పు వేయాలి. కొద్దిగా ఉడికాక తగినన్ని నీళ్లు పోసి చిన్న మంట మీద దగ్గరగా అయ్యే వరకూ ఉడికించాలి.

చివర్లో కొబ్బరి, నిమ్మరసం వేసి కలిపి దింపేయాలి.

పొంగనాలు

కావలసినవి: సాబుదానా- ఒక కప్పు, ఉడికించిన ఆలు - రెండు, కొత్తి మిర తరుగు - ఒక టీ స్పూన్, పచ్చి మిర్చి తరుగు - ఒక టీ స్పూను, అల్లం తురుము -ఒక స్పూను, జీలకర్ర -ఒక టీ స్పూన్, ఉప్పు - తగినంత, నూనె- తగినంత.



తయారీ విధానం :

నూనె లేకుండా సాబుదానాను రెండు నిమిషాలు బాండీలో వేయించాలి (తడి పోయి పొడి చేయడానికి వీలుగా ఉంటుంది). ప్లేట్‌లో పోసి చల్లారాక మిక్సీలో వేసి మెత్తగా పొడి చేయాలి. ఈ పొడి పిండిలో కొద్దికొద్దిగా నీళ్లు పోస్తూ, దోసెల పిండి కంటె కొద్దిగా గట్టిగా కలుపుకోవాలి.

ఒక పాత్రలో ఆలూ వేసి మెత్తగా చేసుకోవాలి. సగ్గు బియ్యం పిండి జత చేసి కలపాలి. కొత్తిమీర తరుగు, పచ్చి మిర్చి తరుగు జత చేసి మరోమారు కలుపుకోవాలి. అల్లం తురుము, జీలకర్ర, ఉప్పు జత చేసి మరోమారు బాగా కలపాలి. కొద్దిగా నీళ్లు జతచేసి దోసెల పిండిలా అయ్యేలా కలిపి మూత ఉంచి, సుమారు అర గంట సేపు నానబెట్టాలి. స్టౌ మీద పొంగనాల స్టాండ్ ఉంచి, నూనె పూసి, ఒక్కో గుంటలోను తగినంత పిండి వేసి, మూత పెట్టాలి. మీడియం మంట మీద సుమారు పది నిమిషాలు ఉంచాక, పొంగనాలను తిరగేసి, మరో ఐదు నిమిషాలు ఉంచి తీసేయాలి.

కట్లెట్

కావలసిన పదార్థాలు: సాబుదానా - ఒకటిన్నర కప్పులు, ఉడికించిన ఆలుగడ్డ - ఒకటి, పచ్చిమిర్చి - రెండు, పల్లీల పొడి - అర కప్పు

జీలకర్ర - అర టీస్పూను, ఉప్పు, నూనె - సరిపడా, కొత్తిమీర, పుదీనా - కొద్దిగా.



తయారీ విధానం:

సాబుదానా మునిగేలా నీళ్లుపోసి 3 గంటలు నాన బెట్టాలి.

కొత్తిమీర, పుదీనా సన్నగా తరగాలి..

ఒక గిన్నెలో ఆలుగడ్డ, పచ్చిమిర్చి ముక్కలు, పుదీనా, కొత్తిమీర తురుము, పల్లీల పొడి, ఉప్పు, నానిన సగ్గుబియ్యం వేసి బాగా కలపాలి. అందులో నీళ్ల పోయకూడదు. పొయ్యి మీద నాన్ స్టిక్ పాన్ పెట్టి వేడిచేయాలి. సగ్గుబియ్యం ముద్దను కొద్దిగా చేతిలోకి తీసుకుని వెడల్పుగా వత్తి పాన్ మీద ఉంచి నూనె పోసి రెండు వైపులా కాల్చాలి. సాస్ లేదా చట్నీతో వేడివేడిగా తింటే భలేగా ఉంటాయి.

బూరెలు

కావలసిన పదార్థాలు:

సాబుదానా : పావు కిలో, మైదా 100 గ్రా., బెల్లం -పావు కిలో, యాలుకలు 10, కొబ్బరి తురుము - 2 స్పూన్లు, పాలు- ఒక గ్లాసు, నూనె - సరిపడా



తయారీ విధానం:

సాబుదానాను పాలల్లో మూడు గంటలు నానబెట్టాలి. మైదా పిండిని జల్లించి పెట్టుకోవాలి. బెల్లం సన్నగా తరగాలి. యాలుకలను పొడికొట్టి పెట్టుకోవాలి. మైదాపిండి, బెల్లం తురుము, కొబ్బరి తురుము, యాలకుల పొడి, సగ్గుబియ్యంలో వేసి బాగా కలపాలి.

బాండీలో నూనె పోసి కాగాక సాబుదానా మిశ్రమంతో ఉండలుచేసి బూరెల్లా నూనెలో వేయించుకోవాలి. ఇవి సాగుతున్నట్టుగా ఉంటాయి. అయినా చాలా రుచిగా ఉంటాయి. ఇవి వారం రోజులపాటు నిల్వ ఉంటాయి.

కాంగ్రెస్ నారీ న్యాయ్ గ్యారంటీ

(మొదటిపేజీ తరువాయి)

పోస్ట్‌లో షేర్ చేసిన వీడియోలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. ఇప్పటికే భాగస్వామ్య న్యాయం, రైతు న్యాయం, యువత న్యాయంపై కాంగ్రెస్ తన హామీలను ప్రకటించిందని ఖర్గే వివరించారు. ప్రత్యర్థులు పుట్టినప్పుడు మేం మేనిఫెస్టోలు రూపొందించి, ఆ ప్రకటనలను నెరవేరుస్తున్నామనీ, ఇది 1926 నుంచి ఇప్పటి వరకు మా రికార్డు అని ఆయన వీడియోలో చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడే ఈ పోరాటంలో మీరందరూ కాంగ్రెస్ పార్టీకి మీ ఆశీస్సులు అందిస్తూ, బలోపేతం చేయాలని ఖర్గే అన్నారు. మహారాష్ట్రలోని ధూలేలో జరిగిన 'మహిళా సదస్సు'లో కాంగ్రెస్ మాజీ చీఫ్ రాహుల్ గాంధీ ప్రకటనలు చేశారు.

- "మహాలక్ష్మి" హామీ కింద, ప్రతి పేద కుటుంబం నుంచి ఒక మహిళకు ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా సంవత్సరానికి రూ. 1 లక్ష రూపాయల సహాయం అందనున్నది.
- "ఆదీ ఆబాదీ పూరా హక్" కింద కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 50 శాతం కొత్త రిక్రూట్‌మెంట్‌లలో మహిళలకు రిజర్వ్ చేయనున్నది.
- "శక్తి కా సమ్మాన్" హామీ కింద ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులకు నెలవారీ వేతనానికి కేంద్రం ఇచ్చే సహకారం రెట్టింపు అవుతుందని ఖర్గే తెలిపారు.
- "అధికార్ మైత్రి" హామీ కింద, కాంగ్రెస్ ప్రతి పంచాయతీలో "అధికార్ మైత్రి"ని నియమిస్తుంది. ఇది మహిళలకు వారి చట్టపరమైన హక్కుల గురించి అవగాహన కల్పించటానికి, వాటిని అమలు చేయటంలో వారికి సహాయం చేయటానికి పారా లీగల్ కార్యకర్తగా పని చేస్తుంది.
- "సావిత్రి బాయి పూలే హాస్టల్స్" హామీ కింద, దేశంలోని వర్కింగ్ ఉమెన్ హాస్టళ్ల సంఖ్యను రెట్టింపు చేస్తుంది. ప్రతి జిల్లాలో కనీసం ఒకటి ఉంటుంది.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటు

- బడుల్లో వసతులు, నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం
- స్వయం సహాయక బృందాలకు నిర్వహణ బాధ్యత
- ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ(ఏఏపీసీ)లను ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. పాఠశాలల నిర్వహణ బాధ్యతలను స్వయం సహాయక బృందాల (ఎస్‌హెచ్‌జీ)కు అప్పగించింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం బుధవారం ఉత్తర్వులు విడుదల చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపర్చడమే కాకుండా వాటిలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని తెలిపారు. విద్యాశాఖపై ప్రత్యేక దృష్టిసారించామని పేర్కొన్నారు. అందులో భాగంగానే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసి, వాటిద్వారా బడులను బలోపేతం చేస్తామని వివరించారు. అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలనీ, ఆ పనులను పర్యవేక్షించాలనీ, బడులను బలోపేతం చేసేందుకు ఆ కమిటీల సేవలను వినియోగించుకుంటామని తెలిపారు. బాలికలకు మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని పేర్కొన్నారు. విద్యార్థులకు తాగునీటి సౌకర్యం, తరగతి గదుల్లో విద్యుత్ సౌకర్యం, పాఠశాలల్లో పారిశుధ్యం నిర్వహణ వంటి పనులను ఆ కమిటీలు పర్యవేక్షిస్తాయని వివరించారు. భారీ, చిన్న తరహా మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. విద్యుత్ బిల్లులను తగ్గించడం కోసం సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు, యూనిఫారాలను కుట్టడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటాయని తెలిపారు. ఎస్‌హెచ్‌జీ సభ్యులతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. గ్రామసంఘం/ఫెడరేషన్ ప్రాంత స్థాయి అధ్యక్షులు ఆ కమిటీలకు అధ్యక్షులుగా, ఆ పాఠశాల హెచ్‌ఎం సభ్యకార్యదర్శిగా వ్యవహరిస్తారని వివరించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పర్యవేక్షించడంతోపాటు పాఠశాల నిర్వహణ బాధ్యత పూర్తిగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలే చూస్తాయని పేర్కొన్నారు.

22,217 బాండ్లు జారీ

(మొదటిపేజీ తరువాయి)

తీర్పు ఇచ్చిన తేదీ) 22,217 బాండ్లు జారీ చేశానని ఎస్‌బీఐ తన అఫిడవిట్‌లో పేర్కొంది. వీటిలో రాజకీయ పార్టీలు 22,030 బాండ్లను నగదుగా మార్చుకున్నాయని చెప్పింది. నిబంధనల ప్రకారం మిగిలిన 187 బాండ్లను నగదుగా మార్చి ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధిలో జమ చేశామని తెలిపింది.

రద్దయిన ఎన్నికల బాండ్ల పథకం కింద దాతలు ఏదైనా రాజకీయ పార్టీకి విరాళం అందించేందుకు ఈ బాండ్లను కొనుగోలు చేయవచ్చు. అయితే ఆయా పార్టీలు వాటిని పదిహేను రోజులలో నగదుగా మార్చుకోవాల్సి ఉంటుంది. లేకుంటే ఆ మొత్తాన్ని ప్రధానమంత్రి సహాయ నిధికి జమ చేస్తారు.

కాగా ఎన్నికల బాండ్లను ఎవరు కొనుగోలు చేశారు? ఏ తేదీన కొనుగోలు చేశారు? వాటి విలువ ఎంత? ఆ బాండ్లను ఏయే రాజకీయ పార్టీలు నగదుగా మార్చుకున్నాయి? ఏ తేదీన మార్చుకున్నాయి? వాటి విలువ ఎంత? వంటి వివరాలన్నింటినీ ఎన్నికల కమిషన్‌కు అందజేశానని సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో ఎస్‌బీఐ తెలిపింది. అయితే ఎన్నికల బాండుపై ఉన్న యూనిక్ కోడ్ విషయాన్ని మాత్రం అందులో ప్రస్తావించలేదు. పార్టీలకు అందిన ప్రతి విరాళాన్నీ ఈ యూనిక్ కోడ్‌తో సరిపోల్చాల్సి ఉంటుంది.

ఎస్‌బీఐ అందజేసిన పీడీఎఫ్ ఫైల్స్‌ను పరిశీలించడానికి ఒక కమిటీని నియమించే అవకాశం ఉన్నదని ఎన్నికల కమిషన్ వర్గాలు తెలిపాయి. ఎస్‌బీఐ అందజేసిన ఫార్మట్‌లోనే సమాచారాన్ని ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తామని చెప్పాయి. ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించేందుకు జమ్మూకాశ్మీర్ పర్యటనకు వెళ్లిన ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ గురువారం ఉదయం ఢిల్లీలోని కార్యాలయానికి చేరుకుంటారు.

లేఖ రాసేందుకు ఆయనకు అధికారం ఇవ్వలేదు
సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ వివరణ

ఎన్నికల బాండ్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిలిపివేయాలంటూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అదిష్ అగర్వాల రాసిన లేఖ గందరగోళం సృష్టించిన నేపథ్యంలో ఆ సంఘం వివరణ ఇచ్చింది. రాష్ట్రపతికి లేఖ రాసేందుకు తాము అగర్వాలకు అధికారం ఇవ్వలేదని స్పష్టం చేసింది. ఎన్నికల బాండ్ల వ్యవహారంపై న్యాయస్థానం మరోసారి విచారణ జరిపే వరకూ సుప్రీంకోర్టు తీర్పును నిలిపివేయాలని మంగళవారం ముర్ముకు రాసిన లేఖలో అగర్వాల విజ్ఞప్తి చేశారు.

'రాజ్యాంగపరమైన ప్రతిష్టంభనను కలిగించే విధంగా తీర్పులు వెలువరించడానికి సుప్రీంకోర్టును అనుమతించకూడదు. పార్లమెంట్ ఔన్నత్యాన్ని దెబ్బతీసే విధంగా తీర్పులు ఇవ్వడాన్ని అనుమతించకూడదు. పార్లమెంటులో ప్రజాప్రతినిధులందరూ కలిసి తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా తీర్పులు ఇవ్వడాన్ని అనుమతించకూడదు. రాజకీయ పార్టీల పనితీరును ప్రశ్నించేలా తీర్పులు ఇవ్వకూడదు' అని ఆయన ఆ లేఖలో అభిప్రాయపడ్డారు. వివిధ రాజకీయ పార్టీలకు విరాళాలు అందించిన కార్పొరేట్ సంస్థల వివరాలను బహిర్గతం చేస్తే అవి కక్షసాధింపు చర్యలకు గురయ్యే అవకాశం ఉన్నదని తెలిపారు.

ఈ లేఖపై బార్ అసోసియేషన్ స్పందిస్తూ ఓ తీర్మానాన్ని ఆమోదించింది. ఆల్ ఇండియా బార్ అసోసియేషన్ ఛైర్మన్ హోదాలో అగర్వాల ఈ లేఖ రాసినట్లు కన్పిస్తోందని తెలిపింది. అయితే కమిటీ సభ్యులు ఆయనకు అలా లేఖ రాసే అధికారం ఇవ్వలేదని, అంతేకాక ఆ లేఖలో ఆయన వ్యక్తం చేసిన అభిప్రాయాలను వారెవ్వరూ సమర్థించడం లేదని స్పష్టం చేసింది. అగర్వాల్ చర్య, ఆయన రాసిన లేఖలోని వివరాలు సుప్రీంకోర్టు అధికారానికి భంగకరంగా ఉన్నాయని, ఈ చర్యను తాము నిర్ద్వంద్వంగా ఖండిస్తున్నామని బార్ అసోసియేషన్ ఆ తీర్మానంలో తెలియజేసింది.

డాక్టర్ ఎన్.సుధాకర్ రావు మరణం

- హరీశ్ రావు సంతాపం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ మాజీ చైర్మెన్ డాక్టర్ ఎన్.సుధాకర్ రావు బుధవారం సాయంత్రం మరణించారు. ప్రముఖ వైద్యులు సుధాకర్ రావు మూత్రపిండ సమస్యతో హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించింది. ఆయన్ను వెంటనే ఐసీయూకి తరలించినప్పటికీ ఫలితం లేకపోయింది. ఆయన రెండు సార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిథ్యం వహించారు.

సంతాపం

మాజీ శాసన సభ్యులు, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ మాజీ చైర్మెన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్‌రావు మరణం బాధాకరమంటూ మాజీ మంత్రి హరీశ్ రావు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

హీట్ పెంచుతున్న ఎంపీ సీట్లు..

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకరరావు, బస్వరాజు సారయ్య తదితరులు వరంగల్‌లో ఆరూరితో నిర్వహించిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో వారు ఆయన్ను బలవంతంగా హైదరాబాద్‌లోని కేసీఆర్ వద్దకు తీసుకెళ్లారు. మాజీ సీఎంతో మంతనాల అనంతరం ఆయన మెత్తబడ్డారు. మరోవైపు కడియం శ్రీహరి సైతం కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నారనీ, ఆయన్ను వరంగల్ నుంచి పోటీ చేయించేందుకు ఆ పార్టీ అధిష్టానం అంగీకరించిం దంటూ గుసగుసలు సైతం వినిపించాయి. తనకు ఎంపీ టిక్కెట్ ఇచ్చి, తాను ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న స్టేషన్ ఘన్‌పూర్ నుంచి తన కూతురికి అవకాశమివ్వాలంటూ కడియం కోరినట్టు కూడా తెలిసింది. దీనికి అధికార పార్టీ అంగీకరించిందనే సమాచారంతో టీవీ ఛానళ్లలో కథనాలు కూడా ప్రసారమయ్యాయి. చివరికి కేసీఆర్ ఆయనతో జరిపిన చర్చలు ఫలప్రదం కావటంతో కడియం వెనక్కు తగ్గారు. ఇది జరిగిన కొన్ని గంటల వ్యవధిలోనే ఆయన కూతురు డాక్టర్ కావ్య పేరును వరంగల్ ఎంపీ అభ్యర్థిగా కేసీఆర్ ప్రకటించటం గమనార్హం. మరోవైపు ప్రస్తుత ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్-బీఎస్పీ మైత్రిని మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్న మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సంగతి విదితమే. ఆయన ఇప్పుడు మరో అడుగు ముందుకేసి బీఆర్ఎస్ సిర్పూర్ కాగజ్‌నగర్ జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. గురువారం మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్నట్టు కోనప్ప ప్రకటించారు. ఈ రకంగా బీఆర్ఎస్‌లో అలకలు, అసంతృప్తులు, బుజ్జగింపులు కొనసాగుతున్నాయి. ఇలాంటి పరిణామాల నేపథ్యంలోనే కేసీఆర్ బుధవారం మరో నాలుగు లోక్‌సభ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నిజామాబాద్ - బాజిరెడ్డి గోవర్ధన్, జహీరాబాద్ - గాలి అనిల్ కుమార్, వరంగల్ -డాక్టర్ కడియం కావ్య పేర్లను ఆయన ప్రకటించారు. ఇప్పటికే ఖమ్మం -నామా నాగేశ్వరరావు (సిట్టింగ్), మహబూబాబాద్ -మాలోత్ కవిత (సిట్టింగ్), మహబూబ్‌నగర్ -మన్నె శ్రీనివాసరెడ్డి (సిట్టింగ్), కరీంనగర్ -బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లి -కొప్పుల ఈశ్వర్ పేర్లను ప్రకటించిన సంగతి విదితమే. వీటితో కలిపి బీఆర్ఎస్ మొత్తం తొమ్మిది లోక్‌సభ స్థానాలకు తన అభ్యర్థులను ప్రకటించింది.

పెంబర్తి వద్ద హైడ్రామా

(మొదటిపేజీ తరువాయి)

తీసుకువెళ్లడానికి ప్రయత్నిస్తున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు, బసవరాజు సారయ్యలతో ఆరూరి అనుచరులు వాగ్వాదానికి దిగారు. అయినా బలవంతంగా బీఆర్ఎస్ నాయకులు రమేష్ ను హైదరాబాద్‌కు తీసుకెళ్లారు.

పెంబర్తి వద్ద తోపులాట..

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసేందుకు ఆరూరిని తీసుకొని ఎర్రబెల్లి దయాకర్ రావు, బసవరాజు సారయ్య హైదరాబాద్ వెళుతున్న క్రమంలో వారి వాహనాన్ని జనగామ జిల్లా పెంబర్తి వద్ద బీజేపీ నాయకులు దశమంత రెడ్డి, ఉడుగుల రమేష్ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు అడ్డుకొన్నారు. వాహనం నుంచి రమేష్‌ను బలవంతంగా దింపి తమ వాహనంలోకి ఎక్కించే ప్రయత్నం చేశారు. దాంతో బీఆర్ఎస్ నాయకులు వారిని అడ్డుకున్నారు. ఈ తోపులాటలో ఆరూరి చొక్కా చినిగింది. అయితే రమేష్ బీజేపీ వాళ్ల వాహనంలోకి ఎక్కకుండా తాను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నానని చెప్పారు. దాంతో బీజేపీ నాయకులు ఉడుగుల రమేష్.. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి ఫోన్ చేసి ఆరూరి రమేష్‌తో మాట్లాడించారు. తనను ఎవరూ బలవంతంగా తీసుకెళ్లడం లేదని, తన వ్యక్తిగత పనిమీద వెళుతున్నానని, మాట్లాడి వస్తానని ఆరూరి రమేష్ ఫోన్‌లో కిషన్‌రెడ్డికి సమాధానం ఇచ్చారు. అనంతరం వారంతా హైదరాబాద్‌కు వెళ్ళిపోయారు. కాగా, హైదరాబాద్‌లో కేసీఆర్‌తో ఆరూరి భేటీ అయ్యారు. ఈక్రమంలో ఆరూరి.. చివరికి బీఆర్ఎస్‌లోనే ఉన్నానని, బీజేపీ అగ్రనేత అమిత్ షాను కలవలేదని ప్రకటించారు. అయితే ఆయనకు వరంగల్ టికెట్‌ను బీఆర్ఎస్ పార్టీ కేటాయించలేదు. కడియం శ్రీహరి కూతురు కావ్యకి కేటాయించడం గమనార్హం.

కలెక్టర్లూ... బడులను తనిఖీ చేయాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

నాణ్యతను పరిశీలించాలని కోరారు. అధికారులకు సమాచారం ముందే ఇవ్వకుండా ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించినట్టు సమాచారం. జాయింట్ కలెక్టర్లు, డీఈవోలు పాఠశాలల పర్యవేక్షణకు ఉన్నా కలెక్టర్లు తనిఖీ చేస్తే ఆ ప్రభావం వేరుగా ఉంటుందని ముఖ్యమంత్రి భావిస్తున్నట్టు తెలిసింది. దానివల్ల ఉపాధ్యాయుల్లో బాధ్యత పెరుగుతుందనీ, బోధనకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని సమాచారం. ఇంకోవైపు ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు మెరుగవుతుందని ప్రభుత్వం భావిస్తున్నది. మరోవైపు బడుల్లో ఉండే సమస్యల గురించి కలెక్టర్ల ద్వారా నివేదిక రూపంలో వస్తే వాటికి విలువ ఉంటుందనీ, వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చే ఆస్కారముంటుందని సీఎం భావిస్తున్నట్టు అధికారవర్గాల ద్వారా తెలిసింది. రాష్ట్రంలో ఆశ్రమ పాఠశాలలతో కలిపి 27,441 సర్కారు బడుల్లో 21,19,439 మంది విద్యార్థులు చదువుతున్నారు.

చరిత్రను వక్రీకరించడమే..

(మొదటిపేజీ తరువాయి)

హత్యాకాండ చేశాయని తెలిపారు. భయంకరమైన అణచివేత సాగించారని పేర్కొన్నారు. ఈ వాస్తవాల నుంచి కొత్తతరం ప్రజలను పక్కదోవ పట్టిస్తూ, ఆనాటి పోరాటానికి మతం రంగు పులిమే ప్రయత్నాన్ని అడ్డుకోవాలని ఆయన కోరారు.

సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి

- రాష్ట్ర ప్రణాళికా సంఘంఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం పకడ్బందీగా ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి అర్థ గణాంక శాఖ అధికారులకు సూచించారు. బుధవారం హైదరాబాద్‌లోని అర్థ గణాంక శాఖ, ప్రణాళిక అభివృద్ధి సొసైటీ కార్యాలయాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల్లోని వివిధ విభాగాలను నిశితంగా పరిశీలించారు. ఆయా శాఖల్లో జరుగుతున్న పనుల తీరు శాఖల కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పాలనలో వివిధ శాఖలకు గణాంకాలు సర్వే వివరాలు ఇతర సమాచారాన్ని అందించడంలో ప్రణాళిక శాఖ కీలక పాత్రను పోషిస్తోందన్నారు.



ఫైనల్‌కు ఢిల్లీ

చివరి లీగ్‌లో గుజరాత్‌పై ఏడు వికెట్ల తేడాతో గెలుపు

న్యూఢిల్లీ: మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్) సీజన్-2 ఫైనల్లోకి ఢిల్లీ క్యాపిటల్స్ మహిళలజట్టు దూసుకెళ్లింది. అరుణ్‌జైట్లీ స్టేడియంలో గుజరాత్ జెయింట్స్‌తో బుధవారం జరిగిన చివరిలీగ్ మ్యాచ్‌లో ఢిల్లీ జట్టు ఏడు వికెట్ల తేడాతో గుజరాత్ జెయింట్ మహిళల జట్టును చిత్తుచేసింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 126పరుగులకే పరిమితం కాగా.. ఆ లక్ష్యాన్ని ఢిల్లీ జట్టు 13.1ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి 129పరుగులు చేసి ఛేదించింది. షెఫాలీ వర్మ(71; 37బంతుల్లో 7ఫోర్లు, 3సిక్సర్లు) ధనాధన్ బ్యాటింగ్‌తో రాణించగా.. రోడ్రిగ్స్(38నాటౌట్) మ్యాచ్‌ను ముగించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ షెఫాలీ వర్మకు లభించింది.



అంతకుముందు టాస్ గెలిచి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్‌ను కాప్, జొన్నాసెన్ కట్టడి చేశారు. దీంతో గుజరాత్ జట్టు 16పరుగులకు టాపార్డర్ వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో లిచ్‌ఫీల్డ్(21) కాస్త ఫర్వాలేదనిపించినా.. గార్డినర్(12) నిరాశపరిచింది. దీంతో గుజరాత్ జట్టు 48పరుగులకు సగం వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ తర్వాత భారతి(42), బ్రైస్(28నాటౌట్) ఆచి తూచి ఆడి గుజరాత్‌ను ఆదుకున్నారు. వీరిద్దరూ 6వ వికెట్‌కు 68పరుగులు జతచేశారు. ఆ తర్వాత గుజరాత్ మళ్లీ వరుసగా వికెట్లను కోల్పోయింది. దీంతో నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యేసరికి ఆ జట్టు కేవలం 126పరుగులే చేయగల్గింది. కాప్, శిఖా పాండే, మిన్ను మణికి రెండేసి, జొన్నాసెన్‌కు ఒక వికెట్ దక్కాయి. గుజరాత్, యుపి మహిళల జట్లు ప్లే-ఆఫ్‌నుంచి ఇప్పటికే నిష్క్రమించగా.. ఢిల్లీ, బెంగళూరు, ముంబయి జట్లు ప్లే-ఆఫ్‌కు చేరిన సంగతి తెలిసిందే. ఈ గెలుపుతో ఢిల్లీ జట్టు 12పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి ఫైనల్‌కు చేరగా.. ముంబయి-బెంగళూరు జట్ల మధ్య ఏకైక సెమీస్ 15న జరగనుంది.

స్కోర్‌బోర్డు...

గుజరాత్ జెయింట్స్ మహిళల ఇన్నింగ్స్: వోల్వోడార్ట్ (సి)షెఫాలీ వర్మ (బి)కాప్ 7, మూనీ (బి)కాప్ 0, హేమలత (బి)జొన్నాసెన్ 4, లిచ్‌ఫీల్డ్ (సి)రాధా యాదవ్ (బి)మిన్ను మణి 21, గార్డినర్ (బి)మిన్ను మణి 12, ఫుల్మలి (బి)శిఖా పాండే 42, బ్రైస్ (నాటౌట్) 28, తనుజ కన్వార్ (బి)శిఖా పాండే 0, షబ్నమ్ (రనౌట్)షెఫాలీ/తానియా భాటియా 1, మేఘన సింగ్ (రనౌట్) తానియా భాటియా/జొన్నాసెన్ 4, మన్నత్ కశ్యప్ (నాటౌట్) 0, అదనం 7. (20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి) 126పరుగులు.

వికెట్ల పతనం: 1/1, 2/12, 3/16, 4/39, 5/48, 6/116, 7/116, 8/118, 9/122

బౌలింగ్: కాప్ 4-0-17-2, శిఖా పాండే 4-0-23-2, జొన్నాసెన్ 4-0-32-1, రీచా యాదవ్ 2-0-17-0, అరుంధతి 3-0-20-0, మిన్ను మణి 2-0-9-2, అలైస్ కాప్సీ 1-0-3-0

ఢిల్లీ క్యాపిటల్స్ మహిళల ఇన్నింగ్స్ : లానింగ్ (రనౌట్)వోల్వార్డ్ట్/మూనీ 18, షెఫాలీ వర్మ (సి)లిచ్‌ఫీల్డ్ (బి)తనూజ కన్వార్ 71, కాప్సీ (సి)మన్నత్ కశ్యప్ (బి)తనూజ కన్వార్ 0, రోడ్రిగ్స్ (నాటౌట్) 38, కాప్ (నాటౌట్) 0, అదనం 2. (13.1ఓవర్లలో 3వికెట్ల నష్టానికి) 129పరుగులు.

రసపట్టులో రంజీ ఫైనల్

● విదర్భ లక్ష్యం 538, ప్రస్తుతం 248/5 ● కరుణ్ నాయర్, అక్షయ్ పోరాటం ● కీలకంగా మారిన చివరిరోజు ఆట

ముంబయి: విదర్భ-ముంబయి జట్ల మధ్య వాంఖెడే స్టేడియంలో జరుగుతున్న రంజీ ట్రోఫీ ఫైనల్ రసవత్తరంగా సాగుతోంది. 538పరుగుల భారీ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన విదర్భ జట్టు నాల్గోరోజు ఆట ముగిసే సమయానికి 5వికెట్ల నష్టానికి 248పరుగులు చేసింది. విజయానికి విదర్భ జట్టు చివరిరోజైన గురువారం మరో 290పరుగులు చేయాల్సి ఉండగా.. మరో ఐదు వికెట్లు కూల్చితే ముంబయి విజయం సాధించనుంది. ఈ క్రమంలో విజయం కోసం ఇరు జట్లూ హోరాహోరీగా పోరాడుతున్నాయి. ముంబయి నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో నాలుగో రోజు 92ఓవర్లు ఆడి 5వికెట్లు కోల్పోయి 248పరుగులు చేసింది. ఓవర్ నైట్ స్కోరు 10 పరుగులతో నాల్గోరోజు ఆటను కొనసాగించిన విదర్భ.. తొలి వికెట్‌కు 64 పరుగులు జోడించింది. ఓపెనర్లు అథర్వ తైడే(32), ధ్రువ్ షోరే(28)లు 18.5 ఓవర్ల పాటు నిలబడ్డారు. శామ్స్ ములానీ 19వ ఓవర్లో అథర్వను ఔట్ చేసి ముంబయికి తొలి బ్రేక్ ఇచ్చాడు. ఆ మరుసటి ఓవర్లోనే తనుష్ కొటియాన్.. ధ్రువ్ వికెట్ తీసి విదర్భకు షాకిచ్చాడు.



అమన్ మొఖడే(32) ఎక్కువసేపు క్రీజులో నిలువలేకపోయాడు. యశ్ రాథోడ్(7)ను ముషీర్ ఖాన్ ఔట్ చేశాడు. 133 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయిన విదర్భను కరుణ్ నాయర్ తో పాటు కెప్టెన్ అక్షయ్ వాడ్కర్ (91 బంతుల్లో 56 నాటౌట్) ఆదుకున్నాడు. కరుణ్ నాయర్.. 220 బంతులాడి 74పరుగులు చేశాడు. ఐదో వికెట్‌కు అక్షయ్‌తో కలిసి 90 పరుగులు జోడించాడు. నాలుగో రోజు మరో ఐదు ఓవర్లలో ముగుస్తుందనగా ముషీర్ ఖాన్.. విదర్భను మరోసారి దెబ్బతీశాడు. కరుణ్ నాయర్‌ను అతడు పెవిలియన్‌కు పంపాడు. దీంతో విదర్భ ఐదో వికెట్ కోల్పోయింది. క్రీజ్‌లో అక్షయ్ వాడ్కర్(56)తో పాటు హర్ష్ దూబే(11) ఉన్నారు. వీరిద్దరిమీదే విదర్భ గెలుపు అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో మ్యాచ్ ఎలాంటి మలుపులు తిరుగుతుందనేది ఆసక్తికరంగా మారింది. ఇక ముంబయి జట్టు రికార్డుస్థాయిలో 41సార్లు ఈ టైటిల్‌ను చేజిక్కించుకోవడంతోపాటు వరుసగా 15సార్లు టైటిల్‌ను చేజిక్కించుకొన్న చరిత్ర కలిగి ఉండగా.. విదర్భ జట్టు మూడుసార్లు మాత్రమే ఈ ట్రోఫీని సాధించింది.

టాప్‌లో అశ్విన్

ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్ విడుదల

దుబాయ్: టెస్టుల్లో ప్రపంచ నంబర్‌వన్ బౌలర్‌గా స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ నిలిచాడు. ఇంగ్లండ్‌తో జరిగిన ఐదో టెస్టులో అశ్విన్ తొమ్మిది వికెట్లు పడగొట్టడంతో అతని ర్యాంక్ మెరుగైంది. అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) బుధవారం విడుదల చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో అశ్విన్ టాప్‌లో ఉండగా.. జస్ప్రీత్ బుమ్రా మూడోస్థానానికి స్థానానికి పడిపోగా.. కుల్దీప్ యాదవ్ తన ర్యాంక్‌ను మెరుగుపరుచుకున్నాడు. ఇంతకుముందు ఈ స్థానంలో బూమ్రా కొనసాగాడు. అశ్విన్‌కు 870 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియాకు బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ 847 రెండో స్థానంలో, జస్ప్రీత్ బుమ్రా మూడోస్థానంలో కొనసాగుతున్నారు. కగిసో రబడ నాలుగు, పాట్ కమిన్స్ ఐదో స్థానంలో నిలిచారు. కుల్దీప్ 15స్థానాలను మెరుగుపరుచుకొని.. 16వ స్థానంలో నిలిచాడు. టెస్టు బ్యాటర్ల జాబితాలో రోహిత్, యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ ర్యాంకింగ్స్‌ను మెరుగుపరుకున్నారు. రోహిత్ శర్మ ఐదు స్థానాలు ఎగబాకి ఆరో స్థానానికి, జైస్వాల్ రెండు స్థానాలు మెరుగుపరుచుకొని ఎనిమిదో స్థానంలో ఉండగా.. విరాట్ కోహ్లీ తొమ్మిదవ స్థానానికి పడిపోయాడు. ఇక శుభ్‌మన్ గిల్ 21వ ర్యాంక్‌కు చేరుకోగా.. న్యూజిలాండ్ ఆటగాడు కేన్ విలియమ్సన్ టాప్‌లో కొనసాగుతున్నాడు. జో రూట్(ఇంగ్లండ్) రెండో స్థానం, పాకిస్తాన్ ఆటగాడు బాబర్ ఆజం మూడో స్థానంలో, న్యూజిలాండ్ క్రికెటర్ డారిల్ మిచెల్ నాలుగో స్థానంలో, ఆస్ట్రేలియాకు ఆటగాడు స్టీవ్ స్మిత్ ఐదో స్థానంలో ఉన్నాడు. ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అశ్విన్ రెండో స్థానంలో ఉన్నాడు. బంగ్లాదేశ్‌కు చెందిన షకీబ్ అల్ హసన్ మూడో స్థానంలో, ఇంగ్లండ్‌కు చెందిన రూట్ నాలుగో స్థానంలో ఉన్నారు. వెస్టిండీస్‌కు చెందిన జాసన్ హెూల్డర్ ఐదో స్థానంలో ఉన్నాడు. అదే సమయంలో అక్షర్ పటేల్ ఒక స్థానం కోల్పోయి ఆరో స్థానానికి చేరాడు.



అల్-హిలాల్ జట్టు ప్రపంచ రికార్డు

● వరుసగా 28 మ్యాచుల్లో గెలుపు ● సౌదీ ప్రొ లీగ్



దుబాయ్: సౌదీ ప్రొ లీగ్‌లో అల్-హిలాల్ జట్టు ప్రపంచ రికార్డును నెలకొల్పింది. ఈ లీగ్‌లో వరుసగా 28మ్యాచుల్లో గెలుపొందిన జట్టుగా ఈ రికార్డును సాధించింది. సౌదీ ప్రొ లీగ్‌లో భాగంగా ఆసియా ఛాంపియన్స్ లీగ్ క్వార్టర్‌ఫైనల్లో అల్ హిలాల్ జట్టు 2-0తో అల్-ఇత్తిహాద్‌ను ఓడించింది. గతంలో 2016-17 సీజన్‌లో వేల్స్ ప్రీమియర్ లీగ్‌లో ఛాంపియన్ షిప్‌లో జార్జి జీసస్ జట్టు 27 మ్యాచుల్లో నెగ్గి రికార్డు నెలకొల్పింది. అంతకుముందు 44ఏళ్ల క్రితం 26మ్యాచుల్లో గెలిచిన అజాక్స్ ఆమ్‌స్టర్‌డామ్ రికార్డును జీసస్ జట్టు ఎనిమిదేళ్ల క్రితం బ్రేక్ చేయగా.. తాజాగా అల్-హిలాల్ జట్టు ఆ రికార్డును చెరిపేసింది. ఫుట్‌బాల్ చరిత్రలోనూ గతంలో ఏ జట్టు వరుసగా 28మ్యాచుల్లో గెలుపొందిన దాఖలాలు లేవు. ఇక సౌదీ లీగ్‌లో జీసస్ జట్టు 65పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా.. స్టార్ ఆటగాడు క్రిస్టియానో రొనాల్డో ప్రాతినిధ్యం వహిస్తున్న అల్-నాసర్ జట్టు కంటే 12పాయింట్ల ఆధిక్యతలో ఉంది. 2022 రన్నరప్ అల్-హిలాల్‌తో సెమీస్‌లో అల్-ఐన్ జట్టు తలపడనుంది.

ఐపీఎల్ నుంచి తప్పుకుంటున్నా: హ్యారీ బ్రూక్



న్యూఢిల్లీ: ఢిల్లీ క్యాపిటల్స్ స్టార్ ఆటగాడు హ్యారీ బ్రూక్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఈ సీజన్ ఐపిఎల్ నుంచి తప్పుకుంటున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపాడు. ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్, జో రూట్, జాసన్ రాయ్ ఈ సీజన్ ఐపిఎల్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకోగా.. తాజాగా హ్యారీ బ్రూక్ ఆ జాబితాలో చేరాడు. వ్యక్తిగత కారణాలతో ఈ లీగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించాడు. దీంతో ఢిల్లీ ఫ్రాంచైజీ అతని స్థానంలో ఫ్రేజర్ మెక్‌గుర్క్‌ను ఎంపిక చేసింది. బ్రూక్‌ను 2023 ఐపిఎల్ మినీ వేలంలో రూ.4 కోట్లకు ఢిల్లీ క్యాపిటల్స్ దక్కించుకోగా.. అంతకుముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ ఏకంగా 14కోట్లు పెట్టి బ్రూక్‌ను కొనుగోలు చేసి భారీ మూల్యం చెల్లించుకున్న సంగతి తెలిసిందే.

నవచిత్రం


రావు రమేష్

ఆద్యంతం వినోదాత్మకం

తెలుగు ప్రేక్షకులు మెచ్చిన నటుడు రావు రమేష్. వైవిధ్యమైన పాత్రలు, విలక్షణ నటనతో ప్రేక్షకుల్ని అలరించిన రావు రమేష్... 'మారుతి నగర్ సుబ్రమణ్యం' సినిమాతో హీరోగా ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు.

రావు రమేష్ కథానాయకుడిగా, టైటిల్ రోల్‌లో నటించిన సినిమా 'మారుతి నగర్ సుబ్రమణ్యం'. లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. రావు రమేష్ సరసన ఇంద్రజ నటించారు. అంకిత్ కొయ్య, రమ్య పసుపులేటి, హర్షవర్ధన్ కీలక పాత్రధారులు. పీబీఆర్ సినిమాస్, లోకమాత్రే సినిమాటిక్స్ సంస్థలపై ఈ సినిమా రూపొందుతోంది. బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య నిర్మాతలు. ప్రేక్షకులే ముఖ్య అతిథులుగా వినూత్నంగా ఈ రోజు సినిమా ఫస్ట్ లుక్ విడుదల చేశారు.

సాధారణంగా సినీ ప్రముఖుల చేతుల మీదుగా ఫస్ట్ లుక్ విడుదల చేయించడం కామన్. 'మారుతి నగర్ సుబ్రమణ్యం' టీమ్ కొత్తగా ఆలోచించింది. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఫస్ట్ లుక్ విడుదల చేయమని ప్రేక్షకుల్ని కోరింది. సినిమా ఇండస్ట్రీలో ఈ విధంగా క్యూఆర్ స్కానింగ్ ద్వారా లుక్ విడుదల చేయడం ఇదే తొలిసారి. ఫస్ట్ టైమ్ 'మారుతి నగర్ సుబ్రమణ్యం' టీమ్ చేసిన కొత్త ప్రయత్నానికి సూపర్బ్ రెస్పాన్స్ లభించింది.

'మారుతి నగర్ సుబ్రమణ్యం' ఫస్ట్ లుక్ విడుదల చేసిన సందర్భంగా దర్శక నిర్మాతలు మాట్లాడుతూ... "ఇప్పటి వరకు రావు రమేష్ చేసిన పాత్రలకు పూర్తి భిన్నమైన పాత్రలో ఈ సినిమాలో కనిపిస్తారు. సినిమా స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు ఎంటర్‌టైన్ చేస్తారు. వినోదంతో పాటు భావోద్వేగాలు సైతం సినిమాలో ఉన్నాయి. ఫస్ట్ లుక్ విడుదల తర్వాత ఫెంటాస్టిక్ రెస్పాన్స్ వచ్చింది. రావు రమేష్ గారి లుక్ చాలా బావుందని చెబుతున్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా ఫస్ట్ లుక్ విడుదల చేయమని మేం చేసిన విజ్ఞప్తికి ఈ స్థాయిలో స్పందన వస్తుందని ఊహించలేదు. 50 వేల మందికి పైగా క్యూఆర్ కోడ్ స్కాన్ చేశారు. రావు రమేష్ గారి ప్రేక్షకులు చూపిస్తున్న ఈ అభిమానం మాకెంతో సంతోషం కలిగిస్తోంది. కుటుంబం అంతా కలిసి చూసేలా, అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా ఉంటుంది" అని చెప్పారు.

ఇంతవరకు రానటువంటి పాయింట్..

హీరో శ్రీ విష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ, 'హుషారు' ఫేమ్ శ్రీ హర్ష కొనుగంటి దర్శకత్వం వహించిన అవుట్ అండ్ అవుట్- ఎంటర్‌టైనర్ 'ఓం భీమ్ బుష్' తో ప్రేక్షకులని అలరించ బోతున్నారు. వి సెల్యులాయిడ్, సునీల్ బలుసు కలిసి ఈ సినిమాని నిర్మిస్తుండగా, యువి క్రియేషన్స్ సమర్పిస్తుంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. 'ఓం భీమ్ బుష్' మార్చి 22న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు శ్రీ హర్ష కొనుగంటి విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు.


శ్రీ హర్ష

ఒకప్పుడు బ్యాంకులు లేనప్పుడు మన దగ్గర వున్న డబ్బు, బంగారం ఒక బిందెలో పెట్టి భూమిలో దాచేవారు. ఈ కథలో యూనిర్సిటీలో చదువుకున్న ముగ్గురు ఓ గ్రామంలో అలాంటి గుప్తనిధుల కోసం చేసిన అన్వేషణ ఎలా జరిగిందనేది చాలా క్రేజీగా చూపించడం జరిగింది. 'ఓం భీమ్ బుష్' అనేది ఓ మ్యాజికల్ ఫ్రేజ్. చిన్నపిల్లలు ఆడుకున్నప్పుడు కూడా సరదా ఆ మాట వాడుతుంటారు. ఈ కథలో కూడా చాలా మ్యాజిక్ వుంటుంది. పారానార్మల్ యాక్టివిటీస్, ఆత్మలు, లంకె బిందెలు ఇలాంటి మిస్టీరియస్ ఎలిమెంట్స్ వుంటాయి. ఈ కథకు 'ఓం భీమ్ బుష్' అనేది యాప్ట్ టైటిల్.

ఇందులో కూడా కొంచెం స్టూడెంట్ ఎపిసోడ్ ఉంటుంది. పెద్ద యూనిర్సిటీలలో ముప్పై ఏళ్లకు దాటిన వారు కూడా ఏదో పీహెచ్డీ చేస్తూ అక్కడే వుంటారు. ఇందులో ముగ్గురు కూడా అలా యూనివర్సిటీలో రిలాక్స్‌గా వుండేవారే. అలాంటి ముగ్గురు బయటికి వచ్చిన తర్వాత ఏం చేస్తారనేది కథ. ఈ కథలో చాలా లాజిక్ వుంటుంది. ప్రతి సన్నివేశం లాజిక్‌తో ముడిపడి వుంటుంది. ఇందులో చాలా బలమైన కథ వుంది. కానీ ఇప్పుడు రివీల్ చేయడం లేదు. ఈ సినిమాకి కథే హైలెట్. ఇందులో మంచి ఎమోషన్ కూడా వుంది. అది చాలా కొత్తగా వుంటుంది. ఆ కొత్త పాయింటే సినిమాకి యూఎస్పీ. ఇలాంటి పాయింట్ ఇండియన్ స్క్రీన్ మీద ఇప్పటివరకూ రాలేదు. ఏ భాషలో చూసిన నచ్చుతుంది. ఇందులో హ్యూమన్ ఎమోషన్ కూడా ఆకట్టుకుంటుంది. చాలా క్లీన్ సినిమా ఇది. పిల్లలతో కలసి హాయిగా చూడొచ్చు.

ప్రియమైన కళ్యాణి వచ్చా వచ్చా..


మృణాల్ ఠాకూర్, విజయ్ దేవరకొండ

హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న "ఫ్యామిలీ స్టార్" సినిమా నుంచి సెకండ్ సింగిల్ 'కళ్యాణి వచ్చా వచ్చా..' రిలీజైంది. వెడ్డింగ్ సెలబ్రేషన్స్ సందర్భంగా వచ్చే ఈ పాటకు అనంత శ్రీరామ్ క్యాచీ లిరిక్స్ అందించగా...మంగ్లి, కార్తీక్ ఎనర్జిటిక్‌గా పాడారు. గోపీ సుందర్ మంచి డ్యాన్స్ నెంబర్ కంపోజ్ చేశారు. ఈ పాటలో విజయ్, మృణాల్ మేకోవర్, అప్పీయరెన్స్, బ్యూటిఫుల్ కెమిస్ట్రీ ఆకట్టుకుంది. పెళ్లి సందడిని రెట్టింపు చేసేలా సాగే ఈ పాట'ఈ సినిమాలో కలర్ ఫుల్ గా ఉండబోతోంది.

"ఫ్యామిలీ స్టార్" సినిమాను ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. హెూల్ సమ్ ఎంటర్ టైనర్ గా సక్సెస్ ఫుల్ డైరెక్టర్ పరశురామ్ పెట్ల రూపొందిస్తున్నారు. "ఫ్యామిలీ స్టార్" చిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్ గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా ఏప్రిల్ 5వ తేదీన తెలుగు, తమిళ, హిందీ భాషల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

వేసవి కానుకగా ఆ ఒక్కటీ అడక్కు

హీరో అల్లరి నరేష్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ 'ఆ ఒక్కటీ అడక్కు'. మల్లి అంకం దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. భరత్ లక్ష్మీపతి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఫారియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం ఈ వేసవిలో విడుదల కానుంది.



టైటిల్ గ్లింప్స్ సినిమా అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని హామీ ఇవ్వగా, మొదటి సింగిల్ ఓ మేడమ్ కూడా మంచి ఆదరణ పొందింది. ఈరోజు మేకర్స్ సినిమా టీజర్‌ను లాంచ్ చేశారు.

హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ.. ముందుగా 'ఆ ఒక్కటి అడక్కు' గురించి ఓ వివరణ ఇవ్వాలి. నాన్నగారి 'ఆ ఒక్కటి అడక్కు' సినిమాకి, ఈ సినిమాకి ఎటువంటి సంబంధం లేదు. ఇది ఎలాంటి సీక్వెల్ కాదు. నాన్నగారి సినిమాలో జీవితంలో సెటిల్ కాకుండా పెళ్లి చేసుకునేవాడి కథ. ఇందులో సెటిల్ అయినా పెళ్లి కాని వాడి కథ. చాలా హిలేరియస్ గా సినిమాని చేశాం. వింటేజ్ నరేష్ రావాలని చాలా మంది అడుగుతున్నారు. మళ్ళీ కామెడీ సినిమాలు చేయాలని కోరారు. చాలా ఆరోగ్యకరమైన కామెడీ చేయాలనే ఉద్దేశంతో కథపై చాలా శ్రద్ధ తీసుకొని ఈ సినిమాని చేశాం. నా బలం కామెడీ. ఈసారి మరింత నవ్వించాలని ఈ సినిమా చేశాం. మంచి కంటెంట్ వున్న కామెడీ ఎంటర్ టైనర్ ఇది. ఫారియా మంచి కామెడీ టైమింగ్ వున్న యాక్టర్. ఈ సినిమాలో చాలా అద్భుతంగా నటించారు. వెన్నెల కిశోర్, వైవా హర్ష, హరితేజ ఇలా ఇందులో పాత్రలన్నీ అలరిస్తాయి. జామీ లివర్ తొలిసారి తెలుగులో నటిస్తున్నారు. ఈ సినిమాతో తను చాలా మంచి పేరు వస్తుంది. దర్శకుడు మల్లి గారు చాలా క్లియర్ విజన్ తో సినిమా తీశారు. కొత్త నిర్మాత రాజీవ్ గారు చాలా ప్యాషన్ సినిమాని నిర్మించారు' అని కోరారు

నిర్మాత రాజీవ్ చిలక మాట్లాడుతూ.. ఈవీవీ గారి టైటిల్ ని వాడుతున్నాం. మా మీద పెద్ద భాద్యత వుంది. ఆ టైటిల్ ఇచ్చిన నరేష్ గారికి ధన్యవాదాలు. చిలకా ప్రొడక్షన్స్ తొలి చిత్రమిది. నిర్మాత కావాలనే నా ఇరవై ఏళ్ళ కల. అది ఈ సినిమాతో తీరింది. మల్లి గారు చెప్పిన కథ చాలా నచ్చింది. అల్లరి నరేష్ గారి ఈ కథని నెక్స్ లెవల్ కి తీసుకెళ్లారు. నరేష్ గారు గ్రేట్ యాక్టర్. ఆయన ప్రతిభ చూసి సర్ప్రైజ్ అయ్యాను. ఆయనతో సినిమా చేయడం చాలా ఆనందంగా వుంది. ఆయనతో మరిన్ని సినిమాలు చేయాలని వుంది. ఈ సినిమా తప్పకుండా అందరినీ అలరిస్తుంది" అన్నారు.

దర్శకుడు మల్లి అంకం మాట్లాడుతూ.. టీజర్ ఎలా అయితే నవ్వుకుంటూ చూశారో ఈ సినిమా కూడా అలానే వుంటుంది. ఫ్యామిలీతో కలసి అనందంగా నవ్వుకుంటూ చూడదగ్గ చిత్రమిది' అన్నారు.

రోటి కపడా రొమాన్స్ రిలీజ్‌కి రెడీ

'హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్ వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్.. సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం 'రోటి కపడా రొమాన్స్'. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, సువేక్ష, మేఘలేఖ, ఖుషఉ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. ఏప్రిల్ 12న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. ఈచిత్రానికి సంబంధించి ఇటీవల విడుదల చేసిన ప్రతి ప్రచార చిత్రానికి మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి ఓ మై ఫ్రెండ్ అనే లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిగ్‌బాస్ ఫేమ్, ప్రముఖ నటుడు శివాజీ, సక్సెస్‌ఫుల్ దర్శకుడు త్రినాథరావు నక్కిన, రచయిత ప్రసన్నకుమార్‌లు ఈ సాంగ్‌ను లాంచ్ చేశారు.

ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ ఇటీవల నేను ఈ సినిమా చూశాను. నేటి యూత్‌కు నచ్చే ట్రెండీ సినిమా ఇది. సాంగ్స్ చాలా బాగున్నాయి. ఈ చిత్రంలో వున్న నటీనటులు అందరూ చాలా చక్కగా నటించారు. దర్శకుడు విక్రమ్ రెడ్డి చిత్రాన్ని బాగా హ్యాండిల్ చేశాడు. ఈ చిత్రంతో తెలుగు సినీ పరిశ్రమకు మరో ప్రతిభ గల దర్శకుడు దొరికాడు. నాకు నచ్చిన ఈ సినిమా ప్రేక్షకులందరికి కూడా నచ్చుతుందని ఆశిస్తున్నాను అన్నారు.

నక్కిన త్రినాథరావు మాట్లాడుతూ ఈ సినిమా పోస్టర్ చూస్తుంటే, ఈ బ్యానర్‌లో నేను చేసిన మేం వయసుకు వచ్చాం రోజులు గుర్తుకొస్తున్నాయి. చాలా ట్రెండీ టైటిల్ ఇది. కంటెంట్ కూడా చాలా బాగుంది. ఈ సినిమా ఘన విజయం సాధించి అందరికి మంచి పేరును తీసుకరావాలని



ఆశిస్తున్నాను అన్నారు. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ సినిమా నిర్మాణం మీద, కథ మీద నాలెడ్జ్, గ్రిప్ వున్న నిర్మాత బెక్కెం వేణుగోపాల్. కొత్తవాళ్లతో సినిమా తీయడం ఈ రోజుల్లో ఎంతో గట్స్ వుండాలి. ఈ సినిమా కంటెంట్ మీద నమ్మకం వుంది. మ్యాటర్ వున్న సినిమాలా అనిపిస్తుంది అన్నారు. యానిమల్ చిత్ర సంగీత దర్శకుడు హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ చిత్రానికి సంగీతం అందించారని, ఈ పాట చిత్రీకరిస్తున్నప్పుడు నా స్నేహితులు గుర్తుకు వచ్చారని, ఆల్ ఎమోషన్స్‌తో రూపొందుతున్న ఈ చిత్రం తప్పకుండా విజయం సాధిస్తుందని చిత్ర దర్శకుడు విక్రమ్ రెడ్డి తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2014/59462.

అంతర్జాతీయ భద్రతా ప్రమాణాలకు అనుగుణంగానే..

- ఫుకుషిమా అణు ధార్మికత జలాల విడుదల : పర్యవేక్షించిన ఐఎఇఎ డైరెక్టర్ జనరల్

టోక్యో : సునామీ కారణంగా దెబ్బ తిన్న ఫుకుషిమా అణు విద్యుత్ కర్మాగారంలో అణు ధార్మికతతో కూడిన వ్యర్థజలాల శుద్ధి, నిర్వహణ, విడుదల విషయంలో పారదర్శకత పాటించడం చాలా ముఖ్యమని ఐక్యరాజ్య సమితి అణు ఇంధన సంస్థ ఐఎఇఎ డైరెక్టర్ జనరల్ రాఫెల్ గ్రాసీ జపాన్ ప్రభుత్వానికి స్పష్టం చేశారు. జపాన్ అణు విద్యుత్ సామర్ధ్యాన్ని పెంపొందించుకునేందుకు తోడ్పాటునందిస్తామని చెప్పారు.

జపాన్‌లో ఫుకుషిమా విపత్తుకు కారణమైన భూకంపం, సునామీ వచ్చి ఈ నెల 11కి 13ఏళ్లు పూర్తయింది. ఈ నేపథ్యంలో బుధవారం ఇక్కడ ఒక సమావేశంలో గ్రాసీ మాట్లాడారు. అణు ధార్మికతతో కలుషితమైన జలాలను దాదాపు దశాబ్ద కాలం పాటు ప్రక్షాళన, శుద్ధి కార్యక్రమాలు కొనసాగించిన తర్వాత ఆ జలాలను పెద్ద మొత్తంలో సముద్ర జలాలతో విలీనం చేసే ప్రక్రియను జపాన్ ప్రారంభించింది. అయితే ఈ జలాలను ఇలా విడుదల చేయడాన్ని ఫిషింగ్ కంపెనీలు, పొరుగు దేశాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ జలాలను విడుదల చేయడం ప్రారంభించిన వెంటనే జపాన్ సముద్ర ఉత్పత్తుల దిగుమతులను చైనాతో సహా పలు దేశాలు నిషేధించాయి. ఈ నేపథ్యంలో జపాన్, ఐఎఇఎ సహాయాన్ని కోరింది. ప్రజల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించేందుకు పర్యవేక్షించాల్సిందిగా కోరింది. ఆ మేరకు బుధవారం ఆయన ఆ కేంద్రాన్ని సందర్శించి, ఆ ప్రకియను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడారు. అంతర్జాతీయ భద్రతా ప్రమాణాలకు అనువుగానే ఈ జలాల విడుదల అంతా వుందని స్పష్టం చేశారు. అణు విద్యుత్ ప్లాంట్‌ను తిరిగి ప్రారంభించేందుకు సాంకేతిక సాయం కూడా అందిస్తామని ఐఎఇఎ ప్రకటించింది.

ప్రయోగించిన క్షణాల్లోనే పేలిపోయిన జపాన్ ప్రైవేట్ రాకెట్

టోక్యో : జపాన్ మొట్టమొదటి ప్రైవేట్ రాకెట్ కైరోస్ బుధవారం ప్రయోగించిన క్షణాల్లోనే పేలిపోయింది. కక్ష్యలోకి ప్రవేశపెట్టడానికి ప్రభుత్వ ఉపగ్రహాన్ని తీసుకెళుతున్న ఈ రాకెట్ సెంట్రల్ జపాన్‌లోని వాకయామా ప్రిఫెక్చర్‌లో రాకెట్ లాంచింగ్ పాడ్ నుండి ప్రయోగించిన సెకన్ల వ్యవధిలోనే గాల్లో పేలిపోయింది. ఈ మేరకు ప్రయోగాన్ని ప్రత్యక్ష ప్రసారం చేస్తున్న వీడియో ఒకటి బయటకు వచ్చింది. వెంటనే లాంచింగ్ పాడ్ ఏరియా అంతా నల్లని దట్టమైన పొగ కమ్ముకుంది. కొన్ని చోట్ల మంటలు చెలరేగాయి. ఆ వెంటనే ఆ మంటలను ఆర్పేసే నీటి స్ప్రింకర్లు కూడా పని చేయడం ఆరంభించాయి. దాంతో మంటలు అదుపులోకి వచ్చాయని వాకయామా అగ్ని మాపక విభాగం తెలిపింది. ఆకాశం నుండి శకలాలు నలువైపులా చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ వైఫల్యానికి గల కారణాలను దర్యాప్తు చేస్తున్నట్లు పబ్లిక్ బ్రాడ్‌కాస్టర్ ఎన్‌హెచ్‌కె తెలిపింది.

టోక్యోకి చెందిన స్టార్టప్ కంపెనీ స్పేస్ వన్ ఈ రాకెట్‌ను రూపొందించి, ప్రయోగించింది. కాగా ఈ ఘటనపై కంపెనీ వెంటనే స్పందించలేదు. ఇప్పటికే ఈ ప్రయోగం అనేకసార్లు వాయిదా పడుతూ వచ్చింది. రిస్క్ ఏరియాలో నౌక కనిపించడంతో చివరగా 9వ తేదీ శనివారం నాడు వాయిదా పడిందని జపాన్ మీడియా వర్గాలు తెలిపాయి. ఈ ప్రయోగం విజయవంతమైతే రాకెట్‌ను కక్ష్యలోకి తీసుకెళ్ళిన మొదటి ప్రైవేట్ కంపెనీగా రికార్డు సృష్టించేది. 2018లో ఏర్పడిన టోక్యోకి చెందిన స్పేస్ వన్ కంపెనీలో జపాన్ ప్రధాన కంపెనీలు పెట్టుబడులు పెట్టాయి.

కాల్బుర్గి నుంచి మోడీ ఎన్నికల శంఖారావం

బెంగళూరు : త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల కోసం 16న కర్నాటకలోని కాల్బుర్గి నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. ఈ విషయాన్ని కర్నాటక బీజేపీ ప్రధాన కార్యదర్శి వి.సునీల్ కుమార్ బుధవారం వెల్లడించారు. కాల్బుర్గి అనేది కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే సొంత నియోజకవర్గం. 2009, 2014 ఎన్నికల్లో ఇక్కడ నుంచి ఖర్గే విజయం సాధించారు. అయితే 2019 ఎన్నికల్లో ఓటమి చెందారు. ఈ ఏడాది ఎన్నికల్లో ఈ నియోజకవర్గం నుంచి ఖర్గే అల్లుడు రాధాకృష్ణ దొడ్డమణి పోటీచేయనున్నారని సమాచారం. ఈ నెల 16న కాల్బుర్గిలోని ఎన్‌వి ప్లేగ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభలో మోడీ పాల్గొంటారని, 18న శివమొగ్గలో జరిగే బహిరంగ సభకు మోడీ హాజరవుతారని సునీల్‌కుమార్ విలేకరులకు తెలిపారు. కర్నాటకలో బీజేపీ తరపున ఎన్నికల ప్రచారంలో ఆ పార్టీ అధ్యక్షులు జెపి నడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఇతర సీనియర్ నాయకులు కూడా పాల్గొంటారని సునీల్‌కుమార్ చెప్పారు.

పార్లమెంట్ విశ్వాసాన్ని పొందిన నేపాల్ ప్రధాని ప్రచండ

ఖాట్మండు : నేపాల్ ప్రధాని ప్రచండ బుధవారం పార్లమెంట్‌లో విశ్వాస పరీక్షలో గెలుపొందారు. 275సీట్లు కలిగిన పార్లమెంట్‌లో మూడవ అతిపెద్ద పార్టీగా వున్న నేపాల్ కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు సెంటర్)కి చెందిన ప్రచండకు 157ఓట్లు వచ్చాయి. నేపాలీ కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించుకోవడంతో ప్రచండ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ నేపాల్ (యునిఫైడ్ మార్క్సిస్ట్-లెనినిస్ట్)తో కొత్త పొత్తు పెట్టుకుని కొత్త కేబినెట్ ఏర్పాటు చేశారు. 2022 డిసెంబరులో ప్రధాని పదవిని చేపట్టిన తర్వాత ప్రచండ పార్లమెంట్ విశ్వాసాన్ని కోరడం ఇది మూడవసారి. పాలక సంకీర్ణానికి మిత్రపక్షం తోడ్పాటును ఉపసంహరించుకున్న పక్షంలో 30రోజుల్లోగా ప్రధాని సభా విశ్వాసాన్ని కోరాల్సి వుంటుంది.

18 మంది డిప్యూటీ కలెక్టర్ల బదిలీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎన్నికల బదిలీల పర్వం కొనసాగుతోంది. ఇప్పటికే పలుమార్లు డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేసిన సర్కార్ మరోసారి 18 మందికి స్థానచలనం కలిగించింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మిర్యాలగూడ, ఆర్మూర్, అదిలాబాద్, వరంగల్ బోధన్, హుజురాబాద్, హుస్నాబాద్, సిద్దిపేట, బాన్స్‌వాడ, పెద్దపల్లి, వికారాబాద్ ఆర్డీవోలుగా శ్రీనివాసరావు, స్రవంతి, వినోద్ కుమార్, సిద్ధం ధాతు, జి.అంబాదాస్, ఎస్.రమేశ్ బాబు, వి.రామ్మూర్తి, పి.సదానందం, రమేశ్ రాథోడ్, బి.గంగయ్య, మధుమోహన్‌లను బదిలీ చేసింది. నిర్మల్ (ఎల్‌పి) వి.భుజంగరావు, యాదాద్రి రెవెన్యూ ఆడిషనల్ కలెక్టర్‌గా పి.బెన్‌షాలోన్, మేడ్చల్ జిల్లా సంక్షేమ శాఖాధికారి (డిప్యూటేషన్)గా బి.రాజాగౌడ్, జగిత్యాల (ఎల్‌పి)గా బి.చెన్నయ్యను నియమించారు. కె.శంకర్‌ను వరంగల్ స్పెషల్ కలెక్టర్(ఎల్‌పి) పీఏగా, ఎ. విజయకుమారిని ఏటూరు నాగారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గాబదిలీ చేశారు.

సీఏఏను అందుకే వ్యతిరేకిస్తున్నాం : మమత

కోల్‌కత్తా : సీఏఏ అనేది జాతీయ పౌరుల రిజిస్టర్ (ఎన్‌సిఆర్)తో ముడిపడి ఉందని, అందుకే సీఏఏను వ్యతిరేకిస్తున్నామని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, టిఎంసి చీఫ్ మమతా బెనర్జీ బుధవారం తెలిపారు.

అలాగే, అస్సాంలో మాదిరిగా పశ్చిమ బెంగాల్‌లో డిటెన్షన్ క్యాంపులు (నిర్బంధ శిబిరాలు) తాము కోరుకోవడం లేదని చెప్పారు. అలాగే లోక్‌సభ ఎన్నికలకు ముందు సిఎఎను అమలు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించడాన్ని ఒక రాజకీయ జిమ్మిక్‌గా మమత విమర్శించారు. అలాగే టిఎంసి ప్రకటించిన లోక్‌సభ ఎన్నికల అభ్యర్థులకు వ్యతిరేకంగా విమర్శలు చేసినందుకు తన సోదరుడు బాబూన్ బెనర్జీపై కూడా మమత బెనర్జీ విమర్శలు చేశారు.

అతనితో అన్ని సంబంధాలను వదులుకోవాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించారు. 'నేను, నా కుటుంబం అతనితో అన్ని సంబంధాలను వదులుకున్నాం. నేను అత్యాశపరులను ఇష్టపడను. అతను చెప్పింది నేను విన్నాను. అతను బిజెపితో టచ్‌లో ఉన్నాడు. అతను కోరుకున్నది చేయగలడు. దయచేసి మాతో అతన్ని కలపవద్దు' అని మమతా బెనర్జీ తెలిపారు.

క్యాబినెట్‌లో ఉద్యోగుల ఊసే లేకపోవడం అన్యాయం

టీయుఎంహెచ్ఇయూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఉద్యోగుల గురించి చర్చించకపోవడం అన్యాయమని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ) ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాదనాయక్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చేలోపు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నెల 10న ఉద్యోగ సంఘాల నాయకులతో జరిగిన సమావేశంలో ఉద్యోగుల సమస్యలను క్యాబినెట్‌లో చర్చిస్తామని సీఎం హామీ ఇచ్చారని గుర్తుచేశారు.

వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో ఉండడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు.ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖలోని మెడికల్ కాలేజీలు, ఆస్పత్రుల్లో పనిచేస్తున్న సెక్యూరిటీ, శానిటేషన్, పేషెంట్ కేర్ ఇతర సిబ్బందికి ఐదు నెలలుగా వేతనాలు లేవని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న డాక్టర్లకు, ఏఎన్ఎంలకు, ఇతర సిబ్బందికి మూడు నెలలుగా వేతనాలు లేవని పేర్కొన్నారు. 104,108, నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులకు,ఇతర సిబ్బందికి నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో పెట్టడంతో పస్తులతో కాలం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకుని వీరందరికి వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు రావలసిన నాలుగు డీఏలను విడుదల చేయాలనీ, జీవో 317 వలన నష్టపోయిన బాధితులందరికి వెంటనే న్యాయం చేయాలని కోరారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరిని యధావిధిగా రెగ్యులర్ చేయాలని, 2023 జూలై నుండి రావలసిన పీఆర్సీని ప్రకటించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఖాళీ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలనీ, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీంను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమోషన్లు వెంటనే కల్పించాలనీ, ఉద్యోగులకు సంబంధించి ఆర్థిక శాఖలో పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

వివక్షాపూరితం

- నిబంధనలపై అధ్యయనం చేస్తున్నాం
- సిఎఎ అమెరికా, ఐరాస ఆందోళన

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)పై అంతర్జాతీయ సమాజం నుంచీ ఆందోళన వ్యక్తమవుతునది. సిఎఎ అమలు నిబంధనల నోటిఫికేషన్‌పై అమెరికా, ఐక్యరాజ్యసమితి(యూఎన్) ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ విషయాన్ని 'రాయిటర్స్' నివేదించింది. " పౌరసత్వ సవరణ చట్టం ప్రాథమికంగా వివక్షాపూరితమైనది. భారతదేశ అంతర్జాతీయ మానవ హక్కుల బాధ్యతలను ఉల్లంఘించేది" అని యూఎన్ ఆందోళన చెందుతున్నదని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హైకమిషనర్ కార్యాలయం ప్రతినిధి వివరించారు. నిబంధనలు అంతర్జాతీయ మానవ హక్కుల చట్టానికి లోబడి ఉన్నాయా లేదా అనే విషయాన్ని అధ్యయనం చేస్తున్నామని పేర్కొన్నారు. యునైటెడ్ స్టేట్స్ స్టేట్ డిపార్ట్‌మెంట్ కూడా నిబంధనల నోటిఫికేషన్ గురించి ఆందోళన చెందుతున్నట్టు వివరించింది. ఈ చట్టం ఎలా అమలు చేయబడుతుందో పర్యవేక్షిస్తున్నట్టు పేర్కొన్నది. మత స్వేచ్ఛను గౌరవించటం, అన్ని వర్గాలను సమానంగా చూడటం ప్రాథమిక ప్రజాస్వామ్య సూత్రాలు అని రాష్ట్ర శాఖ ప్రతినిధి వివరించారు.

తొలి ఎఐ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్



న్యూఢిల్లీ : సాంకేతిక ప్రపంచంలో సరికొత్త సంచలనం.. కృత్రిమ మేధ (ఎఐ) ప్రతి రంగంలోనూ అడుగుపెడుతోంది. యాంకర్‌గా మారి వార్తలు చదవడం దగ్గర నుంచి విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించడం లాంటి ఎన్నో పనులు చేసేస్తోంది. తాజాగా ఎఐ సహాయంతో రూపొందించిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ వచ్చేసింది. ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి ఎఐ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా భావిస్తున్నారు.

అమెరికాకు చెందిన టెక్ కంపెనీ కాగ్నిషన్ ఎఐ ఆధారిత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ 'డెవిన్' రూపొందించింది. ఎఐ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను ఆవిష్కరించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని కంపెనీ తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేసింది. 'డెవిన్' అత్యాధునికమైనదని, ప్రముఖ ఎఐ కంపెనీల నుంచి ప్రాక్టికల్ ఇంజనీరింగ్ ఇంటర్వ్యూలను విజయవంతంగా పూర్తి చేసిందని తెలిపింది. "ఒక ప్రాంప్ట్ ఇస్తే చాలు అలవోకగా కోడ్ రాసేస్తుంది. వెబ్‌సైట్లను క్రియేట్ చేస్తుంది. సాఫ్ట్‌వేర్‌ను సృష్టిస్తుంది" అని కంపెనీ పేర్కొంది.

సీఏఏతో వలసలు పెరుగుతాయి : కేజ్రీవాల్

న్యూఢిల్లీ : పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)పై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నిప్పులు చెరిగారు. ఎన్నికలకు ముందు ఓటు బ్యాంకు రాజకీయాలే లక్ష్యంగా కేంద్రం సిఎఎను అమల్లోకి తెచ్చిందని విమర్శించారు. 'ఇదో మురికి ఓటు బ్యాంకు రాజకీయం. పాకిస్తాన్, బంగ్లాదేశ్ నుంచి వచ్చిన వలసదారులకు పౌరసత్వం ఇచ్చి వారికి బిజెపి బలహీనంగా ఉన్న నియోజకవర్గాల్లో ఆశ్రయం కల్పిస్తుంది. దీనివల్ల భవిష్యత్‌లో బిజెపికి ఓటు బ్యాంకు పెరుగుతుంది. వారి రాజకీయ ప్రయోజనాల కోసమే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని' మండిపడ్డారు

'ఇప్పటికే దేశంలో ఉన్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం సమస్యలను పరిష్కరించకుండా సీఏఏ గురించి కేంద్రం మాట్లాడుతోంది. 2014కు ముందు భారత్‌కు వచ్చిన వారికి పౌరసత్వం ఇస్తామంటున్నారు. కాని ఒకసారి తలుపులు తెరిచిన తరువాత మిగిలినవారు ఊరుకుంటారా... పెద్ద సంఖ్యలో వలసదారులు భారతదేశంలోకి రావడం ప్రారంభిస్తారు. మూడు దేశాల్లో 30 మిలియన్లకు పైగా మైనారిటీలు నివసిస్తున్నారు. 15 మిలియన్ల మంది భారత్‌కు వచ్చినా వారు ఎక్కడ స్థిరపడతారు, వారికి ఉద్యోగాలు ఎవరు ఇస్తారు. ఇది దేశానికి ప్రమాదకరం. ఇప్పటికే బంగ్లాదేశ్ నుంచి అక్రమ వలసదారులు రావడం వల్ల అస్సాం ప్రజల భాష, సంస్కృతి ఇబ్బందుల్లో పడ్డాయని" ఆయన ఆందోళన వ్యక్తంచేశారు.

అనదర్ హార్వెస్ట్ పుస్తకావిష్కరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోహన్ కందా రచించిన అనదర్ హార్వెస్ట్ పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మాజీ గవర్నర్ ఇ.ఎస్.ఎల్.నరసింహన్ బుధవారం ఉదయం ఆవిష్కరించారు. ఆన్‌లైన్‌లో నిర్వహించిన పుస్తకావిష్కరణకు సంబంధించి ప్రచురణ కర్త దిట్టకవి రాఘవేంద్ర రావు ఒక ప్రకటన విడుదల చేశారు.

ఆగాజ్ పోయెట్రీ మూవ్‌మెంట్ వ్యవస్థాపకులు, కోశాల లిటరేచర్ ఫెస్టివల్ డైరెక్టర్ అమితాబ్ సింగ్ బాఘెల్ పుస్తకాన్ని పరిచయం చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, ది హిన్స్ ఇండియా వార్తాపత్రిక సంపాదకులు రాము శర్మ, కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ కార్యదర్శి డాక్టర్ సంజయ్ మూర్తి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం గౌరవ అతిథిలుగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని అపర్ణ కందా నిర్వహించగా, అరవింద్ కందా ముఖ్య అతిథిని పరిచయం చేశారు.

కేసీఆర్ తో బీఎస్పీ నేతల భేటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఎస్పీ నేతలు బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌తో భేటీ అయ్యారు. ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ రాంజీ గౌతమ్, రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బుధవారం హైదరాబాద్‌లో సమావేశమై రాబోయే ఎన్నికల్లో ఇరు పార్టీలు పోటీ చేసే స్థానాలపై చర్చించారు. అనంతరం పొత్తులపై బీఎస్పీ నేతలు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇరు పార్టీల మధ్య పొత్తులు సఫలీకృతమయ్యాయని పేర్కొన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతితో చర్చించిన తర్వాత పోటీ చేసే స్థానాలపై ప్రకటన చేయనున్నట్టు తెలిపారు.

16న నేషనల్ లోక్ అదాలత్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నేషనల్ లోక్ అదాలత్‌ను ఈ నెల 16న నిర్వహించనున్నట్టు తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్య కార్యదర్శి ఎస్.గోవర్ధన్ రెడ్డి తెలిపారు.

ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. లోక్ అదాలత్ రాష్ట్ర హైకోర్టు నుంచి తాలుకా స్థాయి వరకు అన్ని స్థాయిల్లో ఉంటుందని చెప్పారు.

అభ్యర్థుల ఎంపికపై చర్చ

- కాంగ్రెస్ పార్టీ స్క్రీనింగ్ భేటీ
- సీపీఐ(ఎం), సీపీఐలతో చర్చలు జరుపుతున్నాం : వైఎస్ షర్మిలా

న్యూఢిల్లీ రానున్న ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థులను ఎంపిక చేసేందుకు బుధవారం నాడిక్కడ ఎఐసిసి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ స్క్రీనింగ్ సమావేశం జరిగింది. దాదాపు 4 గంటలపాటు కొనసాగిన ఈ సమావేశంలో ఎన్నికలకు సంబంధించి కీలక అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. స్క్రీనింగ్ కమిటీ ఛైర్మన్ మధుసూదన్ నేతృత్వంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. "175 నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుంది. 1,500 అప్లికేషన్లు రావడమే కాంగ్రెస్ ఏపిలో ఉందనడానికి నిదర్శనం. అభ్యర్థుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుంది. బిజెపితో చేతులు కలిపి ప్రాంతీయ పార్టీలు నియంతలా తయారవుతున్నాయి. అసెంబ్లీ, లోక్‌సభ అభ్యర్థుల మీద సమావేశంలో చర్చ జరిగింది. గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క శాతం మాత్రమే ఓట్లు వచ్చాయి. ఈసారి అలా జరగబోదు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో అధికార పార్టీకి గట్టి పోటీ ఇవ్వగలం. సిపిఎం, సిపిఐలతో చర్చలు జరుపుతున్నాం. అందరితో కలిసి ముందుకుపోతాం. ఏపి విభజన హామీల అమలే లక్ష్యంగా ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం" అని షర్మిల పేర్కొన్నారు.

రాజ్యాంగ పునాదిపైనే దాడి



శ్రీనగర్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తాజాగా అమల్లోకి తీసుకొచ్చిన సీఏఏను 'దేశ రాజ్యాంగం యొక్క పునాదిపై దాడి'గా సీపీఐ(ఎం) నాయకులు ఎంవై తరిగామి విమర్శించారు. 'దేశ రాజ్యాంగానికి లౌకిక ప్రజాస్వామ్యం పునాది. అయితే దురదృష్టవశాత్తూ ప్రసుత్త కేంద్ర ప్రభుత్వం గత పదేండ్లుగా రాజ్యాంగంలోని లౌకిక లక్షణాన్ని లక్ష్యంగా చేసుకుని దాడికి దిగుతోంది. జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక హోదా విషయంలో కూడా అదే జరిగింది. ప్రస్తుతం అమల్లోకి తీసుకొచ్చిన సీఏఏ ద్వారా కూడా మైనార్టీలను లక్ష్యంగా చేసుకునేందుకు అడుగువేశారు' అని తరిగామి విమర్శించారు.సీఏఏ అనేది పౌరుల రాజ్యాంగ విలువలను లక్ష్యంగా చేసుకుంటుందని తరిగామి ఆరోపించారు. ఈ చట్టం వచ్చినప్పుడే దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు జరిగాయని, అయినా త్వరలో లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈ మైనార్టీ వ్యతిరేక చట్టాన్ని తీసుకొచ్చారని, ఇది ప్రజల మధ్య విభజన తేవడానికి ప్రయత్నమని విమర్శించారు. ఈ చట్టం తమకు ఆమోదయోగ్యం కాదని సీపీఐ(ఎం) ఇప్పటికే స్పష్టం చేసిందని తరిగామి గుర్తు చేశారు. కేరళ వంటి సీపీఐ(ఎం) పాలిత రాష్ట్రాలు సీఏఏను అమలు చేయబోమని తమ వైఖరిని వెల్లడించాయని కూడా తరిగామి తెలిపారు.

నో పాస్‌పోర్ట్..నో వీసా

- పౌరసత్వం కోసం ఇవి అవసరం లేదు
- సీఏఏ కింద నిబంధనలు సడలింపు

న్యూఢిల్లీ : వివాదాస్పద సీఏఏ కింద కేంద్రం నిబంధనలను సడలించింది. డిసెంబర్ 31, 2014, అంత కంటే ముందు భారత్‌లోకి ప్రవేశించిన పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌లకు చెందిన హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు, క్రైస్తవులు.. ఈ దేశాల చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్, భారత్ నుంచి చెల్లుబాటు అయ్యే వీసా లేకుండా ఇప్పుడు భారత పౌరసత్వాన్ని పొందవచ్చు. ఈ మేరకు కేంద్రం సోమవారం సీఏఏ,2019 నియమాలను నోటిఫై చేసింది. దరఖాస్తుదారు తల్లిదండ్రులు, తాతలు లేదా ముత్తాతలలో ఒకరు ఈ దేశాల నుంచే వచ్చారనేందుకు "ఏదైనా ఒక పత్రం" చూపిస్తే వారి జాతీయతను నిరూపించటానికి సరిపోతుంది. వీసాకు బదులుగా, స్థానిక సంస్థలో ఎన్నికైన సభ్యుడు జారీ చేసిన సర్టిఫికేట్ కూడా సరిపోతుంది. నోటిఫికేషన్‌తో డిసెంబర్ 2019లో ఆమోదించబడిన చట్టంలో ఊహించినట్టుగానే ఈ మూడు దేశాలకు చెందిన ముస్లిమేతరులకు భారత పౌరసత్వం మంజూరు చేసే ప్రక్రియను కేంద్రం సులభతరం చేసింది. ఈ నిబంధనలు పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ పాస్‌పోర్ట్, భారత్ జారీ చేసిన రెసిడెన్షియల్ పర్మిట్ అవసరం అనే కేంద్రీకరణను వాస్తవంగా తొలగించారు. దీనికి బదులుగా, జనన, విద్యా సంస్థ సర్టిఫికేట్ (ఏ రకమైన గుర్తింపు పత్రమైనా), ఏదైనా లైసెన్స్ లేదా సర్టిఫికేట్, దరఖాస్తుదారు తమ పౌరుడని రుజువు చేసే భూమి లేదా అద్దె రికార్డులు,

డీఎస్పీ ప్రణీత్‌రావుకు 14 రోజుల రిమాండ్

- నాంపల్లి జడ్జి నివాసంలో హాజరుపర్చిన పోలీసులు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్, ఆధారాల ధ్వంసం కేసులో ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావుకు 14 రోజుల పాటు జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తూ నాంపల్లి కోర్టు న్యాయమూర్తి బుధవారం రాత్రి ఆదేశాలు జారీ చేశారు. దీంతో ప్రణీత్‌రావును పంజాగుట్ట పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు. గతంలో ఎస్ఐబీలో ఉండగా.. ప్రణీత్‌రావు ప్రతిపక్ష నాయకులతో పాటు మరికొందరు ఐపీఎస్ అధికారులు, సెలబ్రిటీలకు చెందిన ఫోన్ల ట్యాపింగ్‌కు పాల్పడినట్టు కేసు నమోదు చేసిన పంజాగుట్ట పోలీసులు డీఎస్పీని అరెస్టు చేసిన విషయం విదితమే. కాగా, ప్రణీత్‌రావును బుధవారం రాత్రి కొంపల్లిలోని నాంపల్లి కోర్టు న్యాయమూర్తి నివాసానికి తీసుకెళ్లి పంజాగుట్ట పోలీసులు హాజరుపర్చారు. ఈ మేరకు నిందితుడికి రిమాండ్ విధిస్తూ జడ్జి ఆదేశాలిచ్చారు.

ఎస్ఐబీ కార్యాలయంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్, ఆధారాల ధ్వంసం కేసును విచారించటానికి జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి నేతృత్వంలోని నలుగురు అధికారులతో కూడిన దర్యాప్తు బృందం.. ఈ కేసును క్షుణ్ణంగా దర్యాప్తు జరిపేలా ప్రభుత్వం నియమించింది. కాగా, ఇప్పటికే ప్రణీత్‌రావును విచారించిన దర్యాప్తు బృందం.. మరోసారి కస్టడీలోకి తీసుకొని విచారించటానికి సన్నాహాలు చేస్తున్నట్టు తెలిసింది.

ముఖ్యంగా, ఫోన్‌ట్యాపింగ్‌కు ప్రణీత్‌రావు పాల్పడేలా ఎవరు ఆదేశాలిచ్చారు? ఎవరు ప్రోత్సహించారు? ఫోన్ ట్యాపింగ్ సాంకేతిక పరికరాలను ప్రణీత్‌రావు ఏ విధంగా సమకూర్చుకున్నాడు? అందుకు సహాయంగా ఎంత మందిని తన కింద పని చేసేలా ప్రణీత్‌రావు ఏర్పాటు చేసుకున్నాడు? ఈ వ్యవహారం ఎంతకాలంగా జరుగుతున్నది? మొదలైన కోణాల్లో దర్యాప్తును ముందుకు సాగించటానికి అధికారులు నిర్ణయించినట్టు తెలిసింది. అంతేగాక, ఎన్నికల సమయంలో కొందరు ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు కార్లలో డబ్బులను తరలిస్తున్న సమయంలో వాటిని ఫోన్ ట్యాపింగ్ ద్వారా సమాచారాన్ని పసిగట్టి, సంబంధిత అధికారులకు సమాచారాన్నిచ్చి పట్టుకోవటంలోనూ ప్రణీత్‌రావు చురుకుగా వ్యవహరించాడని కూడా అధికారుల దృష్టికి వచ్చింది.

ఎనిమిది రైల్వే స్టేషన్‌లపేర్లు మార్పు

- మహారాష్ట్ర సర్కారు సూత్రప్రాయ ఆమోదం : శివసేన ఎంపీ

న్యూఢిల్లీ : ముంబయిలోని ఎనిమిది రైల్వే స్టేషన్ల పేర్లను మార్చేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిందని శివసేన ఎంపీ రాహుల్ షెవాలే అన్నారు. ముంబై సెంట్రల్ స్టేషన్ పేరును నానా జగన్నాథ్ శంకర్‌షేత్ స్టేషన్‌గా, కర్రీ రోడ్‌కి లాల్‌బాగ్‌గా, శాండ్‌హర్స్ట్ రోడ్‌కి డోంగ్రీగా, మెరైన్‌లైన్స్‌ను ముంబదేవిగా, చర్నీ రోడ్‌కి గిర్‌గావ్‌గా, కాటన్ గ్రీన్ పేరు కాలాచౌకీగా, డాక్‌యార్డ్‌ను మజ్‌గావ్‌గా మరియు కింగ్స్ సర్కిల్‌కు తీర్థంకర్ పార్శ్వనాథ్ అని పేరు మార్చనున్నారు.

నగరంలో బ్రిటీష్ కాలం నాటి రైల్వే స్టేషన్ల పేర్లను మార్చాలని ముంబైకర్ల నుంచి డిమాండ్ ఉన్నదని షెవాలే చెప్పారు. ముంబయి దక్షిణ-మధ్య నియోజకవర్గానికి చెందిన శివసేన ఎంపీ మాట్లాడుతూ.."నేను ఈ భావాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశాను. ఈ డిమాండ్‌కు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేకి ధన్యవాదాలు" అని ఆయన అన్నారు. రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించిన తర్వాత ఈ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని షెవాలే తెలిపారు.

'వాటికి చరిత్ర ఉన్నది.. పేర్లు మార్చొద్దు'

ఖాకీ హెరిటేజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు భరత్ గోతోస్కర్ మాట్లాడుతూ.. రైల్వే స్టేషన్లు, రోడ్లు, కూడళ్లకు చరిత్ర ఉన్నందున వాటి పేర్లను మార్చరాదని అన్నారు. చర్నీ రోడ్, మెరైన్ లైన్స్ వంటి పేర్లకు వలసరాజ్యాల సంబంధం లేదని చెప్పారు. బ్రిటీష్ గవర్నర్ల పేరు మీద ఉన్న స్టేషన్లు గ్రాండ్ రోడ్, రే రోడ్‌లు మినహాయించబడ్డాయని తెలిపారు.

2017లో ముంబయిలోని ఎల్ఫిన్‌స్టోన్ రోడ్ సబర్బన్ రైల్వే స్టేషన్ పేరును ప్రభాదేవి స్టేషన్‌గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ స్టేషన్‌కు 1853 నుండి 1860 వరకు బొంబాయి ప్రెసిడెన్సీ గవర్నర్‌గా ఉన్న లార్డ్ ఎల్ఫిన్‌స్టోన్ పేరు పెట్టారు. 1996లో, యునైటెడ్ కింగ్‌డమ్ రాణి విక్టోరియా పేరు మీద దక్షిణ ముంబయిలోని విక్టోరియా టెర్మినస్ పేరును ఛత్రపతి శివాజీ టెర్మినస్‌గా మార్చారు. ఇది మళ్లీ 2017లో ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్‌గా పేరు మార్చబడింది.

ఎఐఎడిఎంకె-బిజెపి మధ్య రహస్య పొత్తు : స్టాలిన్

చెన్నై : ఎఐఎడిఎంకె-బిజెపి మధ్య రహస్య పొత్తు ఉందని తమిళనాడు ముఖ్యమంత్రి, డిఎంకె నాయకులు ఎంకె స్టాలిన్ విమర్శించారు. ఈ రెండు పార్టీలను ఓడించడానికి ఇండియా వేదిక కృషి చేస్తోందని అన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లోనే కాదు, ఏ ఎన్నికలు వచ్చినా ఇండియా కూటమిదే విజయమని విశ్వాసం వ్యక్తం చేశారు. పొల్లాచ్చిలో బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ స్టాలిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. కొంగు ప్రాంతాన్ని తమ కంచుకోటగా ఎఐఎడిఎంకె గొప్పగా ప్రచారం చేసుకుంటుందని, కానీ ఈ ప్రాంతానికి ఆ పార్టీ ఏమీ చేయలేదని స్టాలిన్ విమర్శించారు. పొల్లాచ్చి లైంగిక వేధింపుల కేసును అప్పటి ఎఐఎడిఎంకె ప్రభుత్వం నీరుగార్చిందని, 13 మంది ప్రాణాలు కోల్పోయిన తూత్తుకుడి కాల్పుల ఘటన ఎఐఎడిఎంకె ప్రభుత్వ హయంలోనే జరిగాయన్నారు. అలాగే తమిళనాడు ప్రజలకు మోడీ ప్రభుత్వం కూడా ఏమీ చేయలేదని, హామీలతోనే మోడీ ప్రజలను మోసగిస్తున్నారని విమర్శించారు. మదురైలో ఎయిమ్స్ ఆసుపత్రి ఏర్పాటుపై హామీని కూడా నిలబెట్టుకోలేదని ఆరోపించారు. వచ్చే వారంలో తమిళనాడు పర్యటనకు రానున్న ప్రధాని మోడీని ఈ హామీలపై ప్రశ్నించాలని ప్రజలకు స్టాలిన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 57,325 మంది లబ్దిదారులకు సంక్షేమ సహాయాన్ని స్టాలిన్ పంపిణీ చేశారు. కోయంబత్తూర్, తిరుప్పూర్, ఈరోడ్, నీలగిరి జిల్లాల్లో చేపట్టే రూ. 1,273.51 కోట్ల విలువైన వివిధ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు స్టాలిన్ శంకుస్థాపన చేశారు.

పార్టీ నామినేషన్లను గెలుచుకున్న బైడెన్, ట్రంప్

- నాలుగు రాష్ట్రాల్లో కీలక ప్రైమరీల్లో విజయం

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌లు వరుసగా డెమోక్రటిక్, రిపబ్లిక్ పార్టీల నామినేషన్లను గెలుచుకుని నవంబరులో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో మరోసారి అమీతుమీకి సిద్ధమవుతున్నారు. మంగళవారం జరిగిన మరో కీలకమైన ప్రైమరీలో ఇరువురూ విజయం సాధించడంతో వారి పార్టీ నామినేషన్లు ఖరారయ్యాయి. బైడెన్‌కు ఇప్పటికే 3,933 మంది ప్రతినిధుల మద్దతు వుంది. డెమోక్రటిక్ పార్టీ నామినేషన్ పొందాలంటే మొత్తంగా 1968మంది ప్రతినిధుల మద్దతు అవసరం. నాలుగు రాష్ట్రాలైన జార్జియా, హవాయి, మిస్సిసిపి, వాషింగ్టన్‌ల్లో, ఒక అమెరికన్ ప్రాంతంలో మంగళవారం ప్రైమరీలు జరిగాయి. ఆగస్టులో చికాగోలో జరిగే డెమొక్రటిక్ పార్టీ జాతీయ సదస్సులో బైడెన్ నామినేషన్‌ను లాంఛనంగా ప్రకటిస్తారు. మరోవైపు వాషింగ్టన్ ప్రైమరీలో గెలుపుతో ట్రంప్‌కు కూడా అవసరమైన 1215 ప్రతినిధుల మద్దతు పొందారు. జులైలో జరిగే రిపబ్లికన్ పార్టీ జాతీయ సదస్సులో ట్రంప్‌ను అధికారిక అభ్యర్థిగా ప్రకటించనున్నారు. ఈ నేపథ్యంలో తిరిగి 2020 నాటి పరిస్థితులే పునరావృతమవుతాయని భావిస్తున్నారు. 2020నాటి ఎన్నికల్లో బైడెన్, ట్రంప్‌ను ఓడించారు. కాగా మరోవైపు మార్చి 25న న్యూయార్క్‌లో ఒక క్రిమినల్ కేసులో ట్రంప్ విచారణను ఎదుర్కొనాల్సి వుంది. ఇలా విచారణను ఎదుర్కొనే మొదటి మాజీ అమెరికన్ అధ్యక్షుడు ట్రంప్‌నే. డెమోక్రటిక్ నామినీగా ఆవిర్భవించడానికి బైడెన్ పెద్దగా వ్యతిరేకతను ఎదుర్కొనలేదు. కాగా అనేక ప్రైమరీల్లో పలువురు రిపబ్లికన్ అభ్యర్థులను ట్రంప్ ఓడించారు.

వెనకబడిన కులాల అభివృద్ధి కోసమే కార్పొరేషన్లు

- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వెనకబడిన కులాల అభివృద్ధి కోసమే రాష్ట్ర ప్రభుత్వం కొత్త కార్పొరేషన్లు ఏర్పాటు చేసిందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కొత్త కార్పొరేషన్లకు నిధులు కేటాయించి అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. తమకు కార్పొరేషన్ కావాలంటూ పదేండ్లుగా ఆ కులాలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ సర్కారును అడిగారని తెలిపారు.